# బైబిలులో అధ్యాత్మిక పోరాటం

## బైబిలు ఆధారిత, సౌవార్తీకరణ దృష్టి కోణంనుండి

## ఆధ్యాత్మిక పోరాటం లోతైన శిక్షణ

"ఆయన (క్రీస్తు) నిన్ను తలమీద కొట్టును; నీవు దానిని మడిమె మీద కొట్టుదువు!" (ఆది 3:15)

**రెఫరెన్స్ గైడ్**


దేవ దూతలు పేజీ 11

ఆధ్యాత్మిక కవచం పేజీ 98-107

సర్వాంగ కవచం కోసం ప్రార్థన పేజీ 107

అధికారం మరియు శక్తి పేజీ 55

బైబిలు సత్యం పేజీ 103

అపవిత్రాత్మ పీడనకు కారణాలు పేజీ 37-41,83

మనకు వ్యతిరేకంగా శాపం పేజీ 38-39

చిన్నపిల్లలు అపవిత్రాత్మలబారిన పడుట పేజీ 57

సాతాను ఓటమి పేజీ 64

విడుదల విఫలం పేజీ 56

దయ్యాల పనులు మరియు ఉద్దేశం పేజీ 69-70

దయ్యం పట్టుట అంటే ఏమిటో నిర్వచించుట పేజీ 30

విశ్వాసులు దయ్యములచే పీడింపబడుట పేజీ 30-31

యేసు విడుదల ఉదాహరణలు పేజీ 41

శిష్యుల విడుదల ఉదాహరణలు పేజీ 63

విశ్వాసము పేజీ 63

క్షమాపణ పేజీ 87

| | |
|---|---|
| తరతరాల పీడనం | పేజీ 37-38 |
| దేవుని స్వరాన్ని వినుట | పేజీ 114 |
| స్వస్థత మరియు దయ్యాలచే పీడింపబడుట | పేజీ 47-50, 60 |
| విడుదల కోసం ప్రార్థన | పేజీ 40-41 |
| విజయం తథ్యం వాగ్దానం | పేజీ 85-87 |
| సాతాను వ్యవస్థ | పేజీ 42 |
| సాతాను పని మరియు ఉద్దేశం | పేజీ 68-70 |
| దయ్యాల పీడన దశలు | పేజీ 29 |
| దయ్యంపట్టిన వారిలో కనిపించే లక్షణాలు | పేజీ 46 |
| ఆత్మల పరీక్ష | పేజీ 113 |



Rev. Dr. Jerry Schmoyer

jerry@Christian Training Organization.org

https:www. Christiantraining online.org/

**గ్రంథకర్త గురించి...**

రెవ. డా. జెర్రీస్మోయర్ డల్లాస్ థియోలోజికల్ కాలేజీ నుండి పట్టభద్రుడు. ఆ కాలేజీ నుండి 1975లో థియోలోజీలో మాస్టర్స్ డిగ్రీ మరియు 2006లో మాస్టర్ ఆఫ్ డివినిటీ డిగ్రీని పొందారు. వీరు అమెరికా దేశంలో 2016 వరకు 35 సంవత్సరాలు సంఘకాపరిగా పనిచేశారు. వీరు క్రిష్టియన్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ అనే సంస్థను స్థాపించి వివాహ, కుటుంబ మరియు యువకుల సమావేశాలను ఏర్పాటుచేస్తూ ఉన్నారు. అంతేకాదు వీరు సంఘకాపరులకు తర్ఫీదు నిస్తూవున్నారు. 1984 నుండి ఆధ్యాత్మిక పోరాటం పరిచర్యలో నిమగ్నమై యున్నారు. భారత దేశంలో 2006 నుండి సంఘ కాపరులకు శిక్షణ ఇస్తూ ఉన్నారు.

1979లో వీరికి నాన్సిగారితో వివాహమైంది. శ్రీమతి నాన్సిగారు నర్స్‌గా పనిచేస్తున్నారు. వీరిది పెద్ద కుటుంబం, మనుమలు మనుమరాండ్రలతో వీరు సుఖజీవనం చేస్తున్నారు.

వీరిని కలుసుకొనుటకు...

jerry@Christian Training Organization.org

# బైబిలులో ఆధ్యాత్మిక పోరాటం


**బైబిలులో ఆధ్యాత్మిక పోరాటం – పరిచయం** **పేజీ 9**

**1. పాత నిబంధన** **పేజీ 10–37**

**ఎ. సృష్టింపబడిన జీవులు** **పేజీ 10**

1. సృష్టించుటకు దేవుని ప్రణాళిక (ఎఫెసీ 1:4 ) పేజీ 10
2. దేవ దూతల సృష్టి (యోబు 38:6–7) పేజీ 11
3. మానవాళి సృష్టి ( ఆది 1:27–2:7) పేజీ 11

**బి. పాపం ప్రవేశించింది**

1. దేవదూతలు పాపం చేయుట (యెషయా 14:12–15; యెహె 28:15–17) పేజీ 11
2. పాపం మానవాళిలో ప్రవేశించుట (ఆది3:1–7) పేజీ 11
3. పోరాటం ప్రారంభం (ఆది 3:8–15 ) పేజీ 14

**సి. ఆదామునుండి అబ్రాహాము వరకు**

1. కయీను మరియు హేబేలు (ఆది 4:1–8) పేజీ 14
2. నోవహు కాలము (ఆది6:1–8 ) పేజీ 15
3. నిమ్రోదు మరియు బాబేలు (ఆది11:1–9) పేజీ 16
4. యోబు (యోబు 1:6–12; 2:1–7) పేజీ 17

***ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు*** పేజీ *19*

**డి. ఇశ్రాయేలు ఆవిర్భావం** **పేజీ 19**

1. అబ్రాహాము (ఆది 11–24 అధ్యా) పేజీ 19
2. ఇస్సాకు, యాకోబు, యోసేపు (ఆది 25–50) పేజీ 20
3. మోషే (నిర్గమ – ద్వితియోపదేశం) పేజీ 20

***ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు*** పేజీ *25*

4. యెహోషువ (యెహోషువ గ్రంథం) పేజీ 26
5. న్యాయాధిపతులు (న్యాయాధిపతుల గ్రంథం) పేజీ 29

**ఈ. ఐక్య రాజ్యం** **పేజీ 30**

1. సౌలు (1 సమే 1-15) పేజీ 30

2. దావీదు (1 రాజులు 16- 2 రాజులు 2) పేజీ 31

3. సొలోమోను (1 రాజులు 2-11) పేజీ 32

*ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 32*

**యఫ్. విభాగింపబడిన రాజ్యం పేజీ 32**

1. ఇశ్రాయేలు, యూదా ( 1 రాజులు 12- 2 రాజులు 24) పేజీ 33

2. ఆక్రమణ ( 2 రాజులు 25, యిర్మీయా, దానియేలు) పేజీ 34

3. పునరుద్ధరణ ( ఎజ్రా, నెహెమ్యా) పేజీ 36

*ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 37*

**2. యేసు జీవితం**

**ఎ. యేసు జననం** పేజీ 38

1. 400 ఏండ్ల నిశ్శబ్ద కాలం

2. యేసు జననం ( మత్తయి 1-2; లూకా 1-2) పేజీ 38

**బి. యేసు బహిరంగ ప్రవేశం** పేజీ 39

1. యేసు బాప్తీస్మం (మత్తయి 3:1-17) పేజీ 39

2. యేసు శోధింపబడుట (మత్తయి 4:1-11) పేజీ 39

**సి. యేసు పరిచర్యలో ఆధ్యాత్మిక పోరాటం**

1. యేసు చేసిన మొదటి విడుదల (మార్కు 1:21-28;లూకా 4:31-37 ) పేజీ 42

*ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 45*

2. నిజమైన శిష్యత్వానికి పరీక్ష (మత్తయి 7-21-23) పేజీ 45

3. ఇంటిని నింపడం (మత్తయి 12:43-45 ) పేజీ 46

4. సత్యాన్ని లాక్కొనిపోవడం ( మార్కు 4:3-34; మత్తయి 13:1-15; లూకా 8:4-13) పేజీ 47

5. గదరేనులో అపవిత్రాత్మలు (మార్కు 5:1-20; మత్తయి 8:28-34; లూకా 8:26-37) పేజీ 47

*ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 54*

*6. అధికారం మరియు శక్తి (లూకా 9:1;10:1,17-18) పేజీ 55*

*7. చిన్నపిల్లలు అపవిత్రాత్మలతో పీడింపబడుట (మత్తయి 15:21-28, మార్కు 7:24-30)* *పేజీ 57*

*8. విడుదల విఫలత (మత్తయి 17:14-19, లూకా 9: 37-45; మార్కు 9:14-29)* *పేజీ 58*

*9. భిన్నంగా చేయువారు ( మార్కు 9:38-40; లూకా 9:49-50)* *పేజీ 59*

***ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు*** *పేజీ 60*

*10.విడిపించుటకు, బంధించుటకు అధికారం (మత్తయి 16:13-19;మార్క్ 8:27-29;లూకా 9:18-20)* *పేజీ 60*

*11.ఇతరుల ద్వారా సాతానుడు దాడిచేయును (మత్తయి16:21-23;లూకా 9:22-27)* *పేజీ 61*

*12.యూదాలో సాతాను ప్రవేశం (యోహాను 6:70)* *పేజీ 61*

*13. హస్తనిక్షేపణ (లూకా 13:10-17)* *పేజీ 61*

***డి. యేసు చివరి వారంలో ఆధ్యాత్మిక పోరాటం*** ***పేజీ 65***

*1. యూదాలో సాతాను నివాసం (లూకా 22:3-4)* *పేజీ 65*

*2. సాతానుకు వ్యతిరేకంగా రెండు శాసనాలు (యోహాను 12:31; 16:7-11)* *పేజీ 65*

*3. సిలువ మీద సాతాను ఓడించబడెను (హెబ్రీ 2:14-15)* *పేజీ 66*

*4. పునరుత్థానంచే సాతాను ఓటమి (ఎఫెసీ 4:8)* *పేజీ 66*

***యేసు జీవితానికి ముగింపు*** *పేజీ 67*

*సువార్తలలో ఆత్మల లోకం గురించిన రెఫరెన్స్‌లు* *పేజీ 67*

**3. నూతన నిబంధన** పేజీ 68

**ఎ. సంఘటనలు (అపొ.కా.)** పేజీ 69

1. పెంతుకొస్తు మరియు అనంతరం (అపొ.కా. 1-4) పేజీ 69

2. అననీయా సప్పీరాలు (అపొ.కా. 5) పేజీ 70

3. పేతురు నీడ విడుదల కల్గించింది (అపొ.కా.5) పేజీ 72

4. అనేకులకు స్వస్థత మరియు విడుదల (అపొ.కా.8:1-8) పేజీ 75

5. గారడివాడైన సీమోను (అపొ.కా.8) పేజీ 76

6. బర్ యేసు - ఎలుమ (అపొ.కా.13) పేజీ 77

7. పుతోను అను దయ్యం పట్టిన చిన్నది (అపొ.కా. 16:16-18) పేజీ 78

8. విగ్రహారాధన ఏథేన్స్ మరియు కొరింథీ (అపొ.కా.17) పేజీ 80

9. ఎపేసులో పౌలు (అపొ.కా.19) పేజీ 80

*ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 84*

***బి. పౌలు రచనలు (పత్రికలు) పేజీ 84***

*1. గలతీ పత్రిక పేజీ 84*

*2. 1 థెస్సలోనీయులకు పేజీ 85*

*3. 2 థెస్సలోనీయులకు పేజీ 87*

*4. 1 కొరింథీ పత్రిక పేజీ 87*

*5. 2 కొరింథీ పత్రిక పేజీ 91*

*6. రోమీయులకు పేజీ 94*

*7. ఎఫెసీయులకు పేజీ 95*

***ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 98***

ఆధ్యాత్మిక పోరాటం కోసం మనకు దేవుడు ఇచ్చిన సర్వాంగకవచము పేజీ 98

దేవుని సర్వాంగ కవచానికి నేపథ్యం పేజీ 100

రక్షణ అను శిరస్త్రాణము (ఎఫెసీ 6:17) పేజీ 100

నీతియను మైమరువు (ఎఫెసీ 6:14) పేజీ 101

సత్యమను దట్టి (ఎఫెసీ 6:14) పేజీ 101

సమాధాన జోళ్లు (ఎఫెసీ 6:15) పేజీ 101

విశ్వాసమను డాలు (ఎఫెసీ 6:16) పేజీ 102

దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గము (ఎఫెసీ 6:17) పేజీ 103

దేవుని వాక్యాన్ని వాడాలి పేజీ 103

ఆధ్యాత్మిక పోరాటంలో పొందే బహుమానం పేజీ 105

ప్రార్థన (ఎఫెసీ 6:18) పేజీ 106

సర్వాంగకవచం యొక్క ప్రార్థన పేజీ 107

***ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 109***

*8. కొలొస్సయులకు పేజీ 109*

*9.1 తిమోతి* *పేజీ 110*

*10. 2 తిమోతి* *పేజీ 110*

**సి. పేతురు రచనలు ( పత్రికలు) పేజీ 91**

1. 1 పేతురు పేజీ 111

2. 2 పేతురు పేజీ 111

**డి. ఇతర రచనలు (పత్రికలు)**

1. యాకోబు పేజీ 111

2. హెబ్రీయులకు పేజీ 112

3. యూదా పేజీ 112

4. 1 యోహాను పేజీ 113

5. ప్రకటన పేజీ 115

**4. సంఘ చరిత్ర**

ఎ. సంఘ పితరులు ( క్రీ.శ 100–500) పేజీ 116

బి. మధ్యయుగము ( క్రీ.శ 500–1300) పేజీ 116

సి. పునరుజ్జీవన యుగము ( క్రీ.శ 1300–1500) పేజీ 120

డి. సంస్కరణ యుగము ( క్రీ.శ 1500–1700) పేజీ 121

ఈ. జ్ఞానోదయ యుగము ( క్రీ.శ 1700–1800) పేజీ 122

**అల మారింది** (16 –19 శతాబ్దాలు) పేజీ 125

*యఫ్. 19వ శతాబ్దం* ( క్రీ.శ 1800–1900) పేజీ 125

జి. 20వ శతాబ్దం ( క్రీ.శ 1900–2000) పేజీ 125

1. కాథొలిక్ సంఘంలో దయ్యాలను వెళ్లగొట్టడం పేజీ 126

2. తూర్పు ఆర్తోడాక్స్ సంఘంలో విడుదల పేజీ 126

3. ప్రొటస్టెంట్ సంఘాలలో విడుదల పేజీ 126

ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ ప్రశ్నలు పేజీ 127

ఆధ్యాత్మిక పోరాటం విజయాన్ని సాధించుట కోసం

# బైబిలులో ఆధ్యాత్మిక పోరాటం

Rev. Dr. Jerry Schmoyer
Jerry Christian Training Organization.org
https:www. Christian training online.org/

పోరాటాన్ని ఎవరు ఇష్టపడతారు? కొంత మందే పోరాటాన్ని ఇష్టపడి, ఆస్వాదిస్తారు. అలాంటివారు వింతైన వారు. అయినా క్రైస్తవ జీవితం అలాంటిదే. మనం దేవుని సేనలో చేరినప్పుడు, సాతాను శక్తులను ఎదిరించినప్పుడు మనం మన స్వాతంత్రాన్నికాపాడుకొనుటకు పోరాడేందుకు సిద్ధంగా ఉండాలి. మన రక్షణకు ఢోకా లేదు గాని మన అనుదిన జీవితంలో విజయం మనం పోరాడినప్పుడే లభిస్తుంది. దీనినే ఆధ్యాత్మిక పోరాటం అంటాం. ఇది క్రొత్తేమి కాదు, ఆది నుండి ఉన్నదే, ఆదాము హవ్వల కంటేముందునుండే ఉన్నది. ఈ పోరాటము మనతో నిత్యము ఉంటుంది, యేసుక్రీస్తు వచ్చేంత వరకు. మనము లోకముతోను, శరీరంతోను మరియు సాతాను, అతని శక్తులతోను పోరాడుతూనే ఉంటాం.

ఆదాము హవ్వలు పాపానికి గురైనప్పటినుండి సాతాను ఈ లోకవ్యవస్థను ఏలనారంభించెను (యోహాను 12:31; 14: 30;16:11; ఎఫెసీ 6:10-13). రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువైన యేసు క్రీస్తు రాకడతో సాతాను రాజ్యంలోకి దేవుని రాజ్యం చొరబడింది (మత్తయి 12:28-29). అయితే ఇది ఎంతో యుక్తిగా జరిగింది శత్రువు సరిహద్దు వెనుకాల జరిగింది, అందు కే ఆయన మీద దాఢి జరిగింది. యేసు వెళ్లిపోయాడు గాని ఆయన ప్రజలు ఆ పనిని కొనసాగాంచాలి. చీకటి లోకంలోకి మనం వెలుగును తెస్తున్నాము గాని చీకటి ఆ వెలుగును వ్యతిరేకిస్తుంది. మనం జీవిస్తున్న ఈ లోకం ఇంకా సాతాను ఆధీనంలోనే ఉంది (1 యోహాను 5:19). శత్రువు పనికి ఆటంకం కలిగించుటకు మరియు చీకటిలో బంధింపబడిన అనేకులను విడిపించుటకు మనం ఇక్కడ నాటబడినాం. మన పోరాటం అదే. చివరి దినాలు సమీపిస్తూ ఉండగా, యుగాంతం దగ్గరపడుతూ ఉండగా ఈ పోరాటం తీవ్రమౌతుంది.

అయినా దేవుని ప్రజలు కొన్ని సార్లు ఈ పోరాటం గురించి ఎరుగక ఉన్నారు. వారు పోరాటంలో ఉన్నప్పుడు వాస్తవాన్ని తెలుసుకొని కంగారు పడుతున్నారు. కొన్ని సార్లు ఇతరులను విడిపించడం అటుంచి, మనకు మనమే సంరక్షించుకోలేము ( 2 కొరింథీ 2:5-11). ఈ గ్రంథంయొక్క ఉద్దేశం దేవుని ప్రజలకు ఈ పోరాటం గురించి సరైన అవగాహన కల్గించి, విజయం సాధించేలా చేయడం. నేను ఇంతకు ముందు విడుదల చేసిన గ్రంథం అంశాల వారిగా వివరిస్తుంది, ఈ గ్రంథం లేఖనాలలో నుండి వనరులను సేకరించి మీకందిస్తున్నాం. మన జీవనానికి మరియు విజయానికి బైబిలు పాఠ్యగ్రంథం. పోరాడడానికి మరియు విజయాన్ని సాధించుటకు సన్నద్ధులగుటకు ఈ గ్రంథం ఏమి చెబుతుందో మనం తెలుసుకోవలసి ఉంది. మరే విధంగా మనకు మనం కాపాడుకోగలం? ఇతరులను ఏ విధంగా విడిపించగలము?

## బైబిలులోని ఆధ్యాత్మిక పోరాటానికి పరిచయం

బైబిలులో ఆధ్యాత్మిక పోరాటమనే ఈ గ్రంథం ఇంతకు ముందు నేను వ్రాసిన **"ఆధ్యాత్మిక పోరాటం చేతి పుస్తకం"** అనే గ్రంథానికి ఇది ఫాలో అప్. ఇంతకు ముందు విడుదలైన పుస్తకంలో ఆధ్యాత్మిక పోరాటానికి సంబంధించి ప్రాథమిక అంశాలను చర్చించాను. పోరాటం గురించి నేర్చుకునే వారి కోసం అది వ్రాయబడింది. ఈ గ్రంథం మరింత లోతైన సమాచారం కోసం వ్రాయబడింది. బైబిలులోని చరిత్ర. దినవృత్తాంతాలు, సృష్టాదినుండి నేటి వరకు, అన్ని వచనాలన్నింటిని వివరిస్తూ, అన్వయిస్తూ ఆధ్యాత్మిక పోరాటం గురించి బోధింస్తున్నాం. **"ఆధ్యాత్మిక పోరాటం చేతి పుస్తకం"** లో కూడా ఇదే సమాచారం క్లుప్తంగా వివరించడం జరిగింది. ప్రారంభికులకు అది సరిపోతుంది గాని మరింత లోతైన జ్ఞానం కోసం ఈ గ్రంథాన్ని అందిస్తున్నాం.

**"ఆధ్యాత్మిక పోరాటం చేతి పుస్తకం"** అనే గ్రంథాన్ని మీరు ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. jerry@Christian Training Organization.org, https:www. Christian training online.org

# 1. పాత నిబంధన

ఆధ్యాత్మిక పోరాం, క్రొత్తేమి కాదు మనతోనే ఉంది. యేసు భూమిమీదికి వచ్చినప్పుడు ప్రారంభం కాలేదు. సాతాను దేవుని మీద తిరుగుబాటు చేసి పరలోకంనుండి క్రిందికి త్రోసివేయబడినప్పుడే ప్రారంభమైంది. ఆదాము హవ్వలు సృష్టంపబడ గానే సాతానుడు వారిమీద దాడి చేశాడు. అప్పటినుండి ఆ దాడి కొనసాగుతూనే ఉంది. నీవు పోరాటంలో ఉంటే శత్రువు మనల ను నాశనం చేయాలని చూస్తున్నాడు. అతడు ఏ విధంగా దాడి చేస్తాడో మనం ముందే తెలుసుకుంటే అతన్ని జయించుట మన కు సాధ్యమౌతుంది. అందుకే మనకు బైబిలు ఇవ్వబడింది. బైబిలులో ఆధ్యాత్మిక పోరాటం ఒక ముఖ్య ఆంశం. బైబిలులో ఈ అం శాన్నే మనం కనుగొందాం. ప్రారంభంనుండి ఆరంభిద్దాం.

## ఎ. సృష్టింపబడిన జీవులు

### 1. సృష్టించడంలో దేవుని ప్రణాళిక (ఎఫెసీ 1:4)

దేవుడు మానవాళిని సృష్టించక ముందే దేవదూతలను సృష్టించెను. దేవుడు దేవ దూతలను మరియు మానవులను స్వేచ్ఛా చిత్తంతో సృష్టించుటకు ఎన్నుకున్నాడు. రోబోలలాగా చెప్పిందే చేసే వారినిగా గాక ఎంపిక చేసుకునే అవకాశాన్ని దేవుడి చ్చాడు. ఆయనను వెంబడించుటకు ఇష్టపూర్వకంగా ఎంపిక చేసుకోవాలని దేవుడు కోరుతున్నాడు.

నా చిన్నప్పుడు నా యొద్ద ఒక కర్రతో చేసిన కుక్క ఉండేది. దానిని నేను ఒక దారం కట్టి లాగే వాడిని నేను దాని లాక్కొని పోయినప్పుడు ఆ కుక్క నాతో పాటే వచ్చేది. నేను ఎలాగు లాగితో లటు వైపుకు వచ్చేది. అది ఎప్పుడు అవిధేయత చూపలేదు, ఎదురుతిరుగలేదు. ఎలాంటి సమస్యలను ఎన్నడు కల్గించలేదు. కొన్ని సంవత్సరాల తరువాత నేను నిజమైన కుక్కను తెచ్చుకున్నాను. ఈ కుక్క కొన్నిసార్లు నా వెంట వచ్చేది, నన్ను తన నాలుకతో నాకేది, నాతో ఉండుటకు ఇష్టపడేది,

కొన్ని సార్లు సమస్యలను తెచ్చిపెట్టేది, కష్టపేట్టేది. ఈ నిజమైన కుక్క కర్ర కుక్కలా ఉండేది కాదు.అయితే ఊహి ంచండి, ఏ కుక్క అంటే నా కిష్టం? అవును, నన్ను వెంబడించుటకు, నాతో ఉండుటకు ఇష్టపడే కుక్కలో ఒక ప్రత్యేకత ఉంది.అం తేగాని గత్యంతరం లేక వెంబడించాలనుకునే కుక్కలో ప్రత్యేకత ఏమి లేదు.దేవుడు కూడా ఆయనను ఇష్టపూర్వకంగా వెంబడించు టకు సిద్దపడేవారిని కోరుతున్నాడు. వేరే గత్యంతరం లేక వెంబడించేవారిని కాదు. దేవుడు మానవులను స్వేచ్ఛా చిత్తంతో సృజిం చాడు, వారు ఆయనను వెంబడించుటకు ఇష్టపూర్వకంగా ఎంపిక చేసుకోవాలని కోరుతున్నాడు.

అయినప్పటికి, మానవులను స్వేచ్ఛా చిత్తంతో సృజించుట వలన సమస్య వస్తుందని దేవునికి తెలుసు. మానవు లు ఆ స్వేచ్ఛను తిరుగుబాటు చేయుటకు మరియు పాపం చేయుటకు వాడుకుంటారని ఆయనకు తెలుసు. దేవుడు పరిశుద్ధుడు గనుక పాపభూయిష్టమైనదేదియు ఆయనను సమీపింపలేదు గనుక, ఆయన సన్నిధికి చేరుటకు మనకు అనుమతించడు. స్వేచ్ఛా చిత్తాని వాడుకొని మనం పాపం చేసినప్పుడు ఆయన మనలను శిక్షించుటకు నరకం పాలు జేస్తాడు. అప్పుడు ఆయనతో సహవా సాన్ని , ఆయన సన్నిధిని పోగొట్టుకుంటాము.

దీనికి దేవుని యొద్ద ఒక చక్కటి పరిష్కారం గలదు. మన పాపముల కొరకు తానే భూమ్మీదికి వచ్చి మన పాప ముల నిమిత్తం సిలువ మీద చనిపోవుట. ఆయన మానవునిగా మారి మనకు ప్రత్యామ్నాయ మవుతాడు. ఆ విధంగా ఈ ఉచిత వరాన్ని పొందిన వారంతా నిత్యం ఆయనతో ఉండే విధంగా ఏర్పాటు చేశాడు. ఇప్పుడు మానవునికి స్వేచ్ఛ ఉంది తాను ఇష్టపడి ఆ ఉచిత వరాన్ని స్వీరించి ఆయనతో నిత్య సహవాసంలో గడపవచ్చును లేదా తిరస్కరించవచ్చును.

యేసుక్రీస్తు సిలువలో చేసిన త్యాగాన్ని బట్టి మనం రక్షణ పొందగలం, మరే మార్గం లేదు. యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించి, ఆయన యందు విశ్వాసముంచిన వారందరికి ఈ ఉచిత వరం అందుబాటులో ఉంది. జగతికి పునాది వేయబడక ముందే దేవుని గొప్ప ప్రణాళిక ఇది (ఎఫెసీ 1:4). ఈ విధంగా రక్షణ పొందిన వారంతా ఆధ్యాత్మిక పోరాటానాకి సిద్ధంగా ఉండాలి. అవిధేయత చూపుటకు, పాపంచేయుటకు మనలో ఇంకా ఆ పాపస్వభావం పనిచేస్తూ ఉంటుంది.

### 2. దేవ దూతల సృష్టి (యోబు 38:6-7)

మానవాళి ఈ పోరాటంలో ప్రవేశింపక ముందే, సృష్టింపబడిన దేవదూతలలో ఈ పోరాటం ప్రారంభమైంది. దేవుడు దేవదూతలను లోకం సృష్టింపబడక ముదే సృజించాడు (యోబు38:6-7). వారి లెక్క కోట్లకొలదిగా ఉండెను (హెబ్రీ 12:22; ప్రకటన 5:11). అప్పటినుండి క్రొత్తగా ఏ దేవదూతను సృజించలేదు, నాశనం చేయలేదు. దేవ దూతల సంఖ్య పెరగలేదు తరగ లేదు. చనిపోయిన మనుష్యులు దేవదూతలుగా మారరు. నిత్యత్వంలో మనం దేవదూతలకంటె గొప్ప హెదాను కలిగి ఉంటాము (1 కొరింథీ 6:3). దేవదూతలు కూడా మనలాగే దేవుని పోలిక చొప్పున , వ్యక్తిత్వంతో ( మేదస్సు, చిత్తం, ఉద్వేగాలం) సృజింపబడ్డారు. అయితే దేవ దూతలు మనవలె దేహాలు కలిగి ఉండరు. వారు దేహరహిత ఆత్మ జీవులు.

### 3. మానవాళి సృష్టి (ఆది 1:27-2:7)

ఆ తరువాత దేవుడు మానవాళిని సృజించాడు. చాలా విషయాలలో మనం దేవదూతలవలె ఉన్నాము గాని భిన్నమైన పనికోసం, ఉద్దేశంతోదేవుడు మానవులను సృజించాడు. దేవుని అనుసరించుటకు లేదా తిరస్కరించుటకు స్వేచ్ఛా చిత్తంతో దేవదూతలు మరియు మనం సృజింపబడినాము. అయితే విశేషం ఏమంటే మానవులు దేవునితో అన్యోన్యసంబంధాన్ని కలిగి ఉండే విధంగా సృజింపబడ్డారు (యోహాను 3:16). దేవ దూతల ముఖ్యమైన పని ఆయనను సేవిస్తూ ఆరాధించడం (హెబ్రీ 1:14). వాస్తవానికి, మనకు పరిచారము చేయుటకు మరియు మన అనుదిన పోరాటంలో సహాయపడుటకు దేవదూతలు సృజింపబడ్డారు (హెబ్రీ 1:14)

## బి. పాపం ప్రవేశం

### 1. దేవదూతలు పాపం చేశారు (యెషయా 14:12-15; యెహె 28:15-17)

మానవులను సృజింపక ముందు, దేవదూతలను సృజించాక, దేవుడు వారికి తమ స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకునే అవకాశం కల్పించాడు. అప్పటి వరకు దేవదూతలు స్వచ్ఛందంగా దేవునికి సేవ చేశారు. ఎప్పుడైతే లూసీఫర్ తన స్వేచ్ఛా చాత్తాన్ని వాడి దేవునిక వ్యతిరేకంగా తిరుగుబాటు చేశాడో, మూడో వంతు దేవదూతలు అతనిని అనుసరించారు ప్రకటన 12:4). దేవదూతలలో ప్రధానులను వారు వెంబడించారు (యెహె 28:12-15). అందులో ప్రముఖుడు లూసీఫర్ , దేవుని సింహాసనానికి అతి సమీపంగా ఉండేవాడు. దేవుని సేవించుటకు ఇష్టంలేక తానే ఆరాధింపబడాలని కోరుకున్నాడు (2 థెస్స 2:4). ఆతని పాపం ఏదనగా గర్వం, స్వార్థం (యెషయా 14:12-15). దేవుడు లూసీఫర్‌ను పరలోకం నుండి నేలమీదికి త్రోసివేశాడు (యెషయా 14:12; యెహె 28:15-17; లూకా 10:18). లూసీఫర్ తన స్థానాన్ని ఆధిక్యతలను పోగొట్టుకున్నాడు. ఆ ధిక్కారంతో పాపం విశ్వంలోనికి ప్రవేశించింది. ఇప్పుడు లూసీఫర్ సాతానుగా మరియు అతని అనుచరులు దయ్యాలుగా పిలువబడుచున్నారు. ఒక్కసారి వారు తమకియ్యబడిన స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకొని నిత్వత్వపు శిక్షకు గురైయ్యారు. సృష్టింపబడిన జీవులుగా వారు జ్ఞానంలోను, సామార్థ్యంలోను పరిమితిగలవారు. దేవునితో సమానులు కాలేరు.

### 2. మానవాళిలో పాపం ప్రవేశించింది (ఆది 3:1-7)

ఆదాము హవ్వలు సృజింపబడిన తరువాత కొంత కాలానికే, వారి స్వేచ్ఛా చిత్తం కూడా పరీక్షింపబడినది. సాతాను దేవుని మాలను వక్రీకరించి హవ్వలో దేవుని మంచితనం పట్ల సందేహాన్ని కల్గించాడు ( ఆది 3:1). మనసులో పోరాటం ఆరంభమై

నేటికి కొనసాగుతుంది (2 కొరింథీ 10:3-5). దేవుడు మంచివాటిని తమకు దక్కకుండా దాస్తున్నాడు అని వారు భావించారు. సాతాను ఈ అబద్ధాన్నే నేటికి విజవంతంగా  వాడుతున్నాడు.

ఆధ్యాత్మిక పోరాటం అనే అంశం మీద బైబిలును పరిశోధిస్తూ, ఏ విధంగా  నేడు అవి మనకు అన్వయించదగినవో చూద్దాం.

**నేటి పాఠం:** పాపమనగా, “చట్టరీత్యా న్యాయపరమైన అవసరాన్ని అక్రమంగా తీర్చుకోవడం.” సమాధానం. సంతోషం, ఆదరణ, సహాయం మరియు సంతృప్తి కొరకు ఆయన తగిన సమయంలో తన విధానంలో సమకూర్చుటకు ఎదురు చూచుటకు బదులు, దేవుని ప్రణాళికకు మరియు చిత్తానికి బయట వాటిని తీర్చుకొనుటకు మార్గాలను వెదికినప్పుడు మనం పాపం చేస్తాము. దేవుని మీద ఆధారపడకుండా మనకు మనమే మన అవసరాలను తీర్చుకొనుటకు పూనుకొనుట పాపం. దేవుడు నీకు మంచిని ఇవ్వకుండా దాస్తున్నాడు నీ యంతట నీవే దానిని పొందగలవు అని నమ్మించి దైవ వ్యతిరేక కార్యక్రమాలకు పురికొల్పుతాడు. ఈ విషయంలో నేటికి సాతాను విజయం సాధిస్తూనే ఉన్నాడు. దేవుడు నిజంగా నన్ను ప్రేమిస్తే ఎందుకు నా జీవితంలో  శ్రమలను, బాధను, అన్యాయాన్ని, పేదరికాన్ని, తిరస్కారాన్ని,  తోడులేని జీవితాన్ని, సంతాన హీనతను, నిరుద్యోగాన్ని అనుమతిస్తున్నాడు అని వాపోతూ ఉంటాం. మనం శ్రమల గుండా, బాధించే పరిస్థితుల గుండా వెళ్తున్నప్పుడు దేవుని మంచితనాన్ని సందేహించేలా చేస్తాడు.

అయితే  మనం నిత్యం ఆయనతో గడపగల్గేలా పరలోకాన్ని వీడి సిలువ మీదికి వెళుట వలన దేవుడు తన మంచి తనాన్ని నిరూపించుకున్నాడు. ఆ మంచితనాన్ని ఏ మాత్రం శంకించవలసిన అవసరం లేదు.  ఆయన ప్రణాళికను, ఆయన సమయాన్ని నీవు అర్థం చేసుకోలేకపోవచ్చును  గాని ఆయనయందు నమ్మకం ఉంచాలి. మన కోసం చనిపోయిన దేవుడు మనకు శ్రేష్ఠమైనది ఇచ్చేందుకు ఏ మాత్రం వెనుకాడడనే నమ్మకాన్ని మనం కల్గి ఉండాలి (మత్తయి 7:10).

ఆయనను ఇష్టపూర్వకంగా వెంబడించుటకు ఎంపికచేసుకునే స్వేచ్ఛా చిత్తాన్ని బట్టి మనం దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి. ఆయనకు పంతోషం కల్గించేలా నడుచుకొనుటకు నేడే తీర్మాణం చేసుకొనుము. ఆయనకు విధేయత చూపుటకు, ప్రేమించుటకు ఎంపిక చేసుకొనుము. ఆయనను సేవించుటకు నీవు ఎంపకచేసుకొని నీకివ్వబడిన స్వేచ్ఛా చిత్తాన్ని సద్వినియోగపరచుకొనుము. నీవు ఆయనకిచ్చే శ్రేష్ఠమైన బహుమతి ఇదే. ఆయన మన నుండి కోరుకునేది ఇదే.

ఆదాము సాతాను అబద్ధాన్ని నమ్మి దాని ప్రకారం నడుచుకోనుటకు సిద్ధపడ్డాడు ఆ విధంగా మానవజాతిలోకి పాపం ప్రవేశించింది (రోమా 5:12). మానవాళి కూడా దేవుడిచ్చిన స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకొని పాపం చేయుటకే వాడుకుంది. వెంటనే పర్యవసానాలు మొదలైయ్యాయి: సిగ్గు, (ఆది 3:7), నిర్దోశత్వం తొలగి పోయింది (ఆది 2:25). దేవుని నుండి ఎడబాటు, దోష భావం (ఆది 3:8, 22-24). మోసం మరియు అబద్దాలు (ఆది 3:10),  అనుదిన జీవితంలో మన దోషాన్ని ఒప్పుకొని, పాప పర్యావసానాలను గమనించి నడుచుకొనుటకు బదులు (ఆది 3:16-24), ఒకరినొకరు నిందించుకోవడం పరిపాటైంది (ఆది 3:12).

**నేటి పాఠం:** దేవ దూతలకు ఒక్కసారే స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకునే అవకాశం ఇవ్వబడింది, ఇప్పుడు వారికిక అవకాశం లేదు. ఇప్పుడు వారి ఎంపికను మార్చుకునే వీలు లేదు. అయితే మానవులుగా మన జీవిత కాలం నిరంతరం ఎంపిక చేసుకునే అవకాశం మనకుంది. అయితే చనిపోయాక ఎంపిక చేసుకునే అవకాశం ఉండదు. మనం జీవించి ఉండగానే మరో అవకాశం కోసం దేవుడు తన కృపను ఇస్తాడు. దయ్యాలకు అలాంటి అవకాశం లేదు.

**నేటి పాఠం:** సాతాను హవ్వను సవాలు చేసినప్పుడు ఆమెతో చర్చకు దిగింది, పన్నాగంలో చిక్కుకుంది (ఆది 3:1-6), అయితే యేసు సాతాను శోధనకు అని వ్రాయబడి ఉందని చెబుతూ స్పందించాడు (మత్తయి 4:10). ఎప్పుడైతే దయ్యం నీ మనసులో ఒక ఆలోచననుగాని, శోధననుగాను పెట్టినప్పుడు, పాపం చేయుటకు అవకాశాన్ని కల్గించినప్పుడు, నీ కున్న వివిధ మార్గాల

ను గురించి చర్చించకుము, దాని గురించి ఆలోచన చేయకుము అందుకు భిన్నంగా ఆత్మ ఖడ్గముతో అనగా దేవుని వాక్యంతో ఎదిరించుము (ఎఫెసీ 6:17 – ఆత్మ ఖడ్గము).

**నేటి పాఠం:**హవ్వ సాతానుతో అసలు మాట్లాడకుండా ఉండాల్సింది. దయ్యంపట్టిన వ్యక్తిని విడుదల చేయుటకు పూను కున్నప్పుడు ఆ వ్యక్తి ద్వారా దయ్యాన్ని మాట్లాడనీయవద్దు. దయ్యంలో చర్చకు గాని వాదానికి గాని దిగవద్దు. వారితో ఎలాంటి సంభాషణకు పూనుకోవద్దు.మరింత వివరణకై యేసు మొదటి విడుదలను చూడండి (మార్కు 1:21–28;లూకా 4:31637).

**నేటి పాఠం:** హవ్వ సాతానుతో మాట్లాడడం మొదలు పెట్టుట ద్వారా దేవుని మంచితనం పట్ల సందేహ కల్గించేలా సాతా ను విషబీజాలను హవ్వ మనసులో నాటాడు, దేవుని మాటలయొక్క సత్యాన్ని వక్రీకరించాడు (ఆది 3:4). దేవుడు ఆ పండును తినకూడదని మాత్రమే చెబితే సాతాను దానిని ముట్టకూడదనే మాటను కల్పించి చెప్పాడు (ఆది 3:3). దేవుని వాక్యానికి సంబం ధించి సరైన అవగాహన హవ్వకు లేదని తెలుసుకొని హవ్వను మోసగించాడు. దీనినుండి మనం నేర్చుకోగల సత్యమేమిటనగా, విజయవంతమైన జీవితానికి దేవుని వాక్యం సరిగ్గా తెలుసుకోవడం అత్యవసరం (ఎఫెసీ 4:12; 2 తిమోతి 3:16–17) దేవుని పరిశుద్ధత మరియు ఆయన పాపాన్ని ద్వేషిస్తాడనే విషయాన్ని మరి ముఖ్యంగా తెలుసుకోవలసి ఉంది. సాతాను అబద్ధికుడు, మోసగాడు (యోహాను 8:44) ఏదైనా ఒక ఆలోచన దేవుని వాక్యానుకూలంగా లేకపోతే అది తప్పు.

**నేటి పాఠం:** పాపం చేయడం, దయ్యాలచే పీడింపబడడం మన మనసులోనే, ఆలోచనలో ఆరంభమగును. మానసికంగా మనం చేసుకునే ఎంపికను బట్టి చర్యకు పూనుకుంటాం. దయ్యాలచే పీడింపబడే కేసులలో సాధారణంగా కనిపించే విషయం, వ్యక్తి మనసులోకి చెడు ఆలోచనను చొప్పించడం లేదా మంచి ఆలోచనను తొలగించడం జరుగుతుంది (మార్కు 4:15). దేవుని కి ఉన్నంత స్వేచ్ఛ వాటికి లేక పోయినా మన మనస్సులోకి ఏదో ఒక విధంగా చొరబడే వీలు కొంత మట్టుకు ఉంటుంది దానిని వాడుకొని వ్యక్తిలోకి ప్రవేశిస్తాయి. విత్తువాడు మరియు విత్తనం అనే ఉపమానంలో యేసు ఈ విషయాన్ని స్పష్టం చేశాడు –" విత్త బడిన వాక్యాన్ని సాతానుడు వచ్చి ఎత్తుకొనిపోతాడు."(మార్కు 4:15). సైన్యాన్ని లెక్కించాలనే దావీదు ఆలోచన దయ్యపు ఆలోచన (1 దిన 21:1; 2 సమూ 24:1). అలాగే అననీయా, సప్పీరాల లోభం (అ.పొ 5:3), అలాగే సౌలు అసూయ, కోపం కూడాను (1 సమూ 16:14–23). అందుకే, ఆధ్యాత్మిక పోరాటం గురించి పౌలు ఈ విధంగా చెబుతున్నాడు –" ప్రతి ఆలోచనను క్రీస్తు కు లోబడునట్లు చెరపట్టాలి" (2 కొరింథీ 10:4–5).

**నేటి పాఠం:** దేవుని మాట యొక్క సత్యాన్ని ప్రక్కన పెట్టి హవ్వ తన ఉద్వేగాలను బట్టి నడుచుకున్నది గనుకనే సాతానుచే మోసగించబడింది (తీతు 2:13–15; 2 కొరింథీ 11:3). ఉద్వేగాలు మంచివే, అవసరమే, జీవితానికి మాధుర్యాన్ని ఇస్తాయి, దేవుడు వాటిని అందుకే ఇచ్చాడు అయితే నిర్ణయాలు చేసుకునేటప్పుడు వాటిని బట్టి నడుచుకోకూడదు. మన ఉద్వేగాలు హేతు బద్దమైన ఆలోచను అనుసరించి ఉండాలి. అలా లేనప్పుడు తప్పుడు నిర్ణయాలు జరుగుతాయి. వాస్తవాన్ని ప్రక్కనపెట్టి ఉద్వేగాల మీద దృష్టి పెట్టినప్పుడు మోసగించబడతాము.

**నేటి పాఠం:** బైబిలులో దేవుని సత్యాన్ని కల్గివున్న దేవుని ప్రజలు ఏ విధంగా సాతాను మరియు దయ్యములచే మోస గించబడతారు? చక్రవర్తి నూతన వస్త్రములను గూర్చిన చిన్న పిల్లల కథ నీకు గుర్తుందా? కొంత మంది దొంగలు తెలివిగల మేధావులు మాత్రమే చూడగల వస్త్రాన్ని తయారు చేశాము అని చక్రవర్తికి వారు తెలిపారు. చక్రవర్తి వారి మాటలను నమ్మినట్లు గా నటి ంచాడు. అలాగే అందరూ. వారు పేరేడ్ చేస్తూ ఉండగా ఒక చిన్న బాలుడు సత్యం పలికినప్పుడు అందరు, అబద్ధాన్ని నమ్మి మోసపోయామని భావించారు. సాతానుడు మనం అబద్ధాన్ని నమ్మేలా చేస్తాడు. ఒక వేళ నీకు సత్యం తెలిస్తే అబద్ధాన్ని ఎలా నమ్మగలవు? అబద్ధాన్ని నమ్మాలా వద్దా అనేది మన ఎంపిక, ఎవరు బలవంతం చేయలేరు, స్వేచ్ఛాచిత్తం మనకుంది.

1. మనం దయ్యాలచే పీడింపబడవచ్చును. త్రాగుబోతు అల్కాహాలును బట్టి ప్రభావితుడైనట్లు, మనం కూడా దయ్యాలచే ప్రభావితం కావచ్చును. మరింత వివరణకై యేసు మొదటి విడుదలను చూడుము (మార్కు 1:21–28;లూకా 4:31–37).

2. మనం సత్యాన్ని ఎదుర్కొనుటకు ఇష్టంలేదు గనుక మోసపరచబడుటకే మొగ్గుచూపవచ్చును. కాబట్టి అబద్ధమే సత్యమని అంగీకరిస్తాము.అది మనకవసరం గనుక నమ్ముతాము.

3. మన మనస్సు చెప్పేది గాక మన ఉద్వేగాలు చెప్పేదే కరెక్ట్ అని భావిస్తాము.

4. మన మనస్సు కూడా మోసగించబడవచ్చును, ఆఖరు నిర్ణం అదే చేస్తుందని ఆధారపడినప్పుడు, కచ్చితమైన సత్యం వ ంనలో నుండే వస్తుందని భావించినప్పుడు, దేవుని వాక్యంచే మన మనస్సు నిండి ఉండకపోతే, నియంత్రించకపోతే మనం పొరప డే ప్రమాదం ఉంది. దేవునికే వాస్తవాలు తెలుసు ఆయనకే సర్వం, గతం మరియు భవిష్యత్ తెలుసు గనుక ఆయనే సరిగ్గా అన్వం ఖంచగలడు.

5. సాతాను అతని అనుచరులు వారి మోసపు మాటలను నమ్మేలా మనలను ప్రభావితం చేస్తారు. అబద్ధాలను అబద్ధాల ని వారు నమ్మరు అనుకోండి, వారు సత్యమని నమ్మించి మనకు అంటకడతారు. మనం కొన్నిసార్లు వారు పన్నిన ఉరిలో ఇరుక్కొ ని పోతాము. ఎందకంటె వారి అబద్ధమే మనకు నచ్చుతుంది. వారు తక్షణ ఫలితాలను చూపిస్తారు. పాపం వలన తరువాత సంక్రమించే పర్యవసానాలను కాదు.

6. శత్రువును ప్రక్కనపెడితే, మన స్వంత పాప స్వభావం, మన శరీరాశ, తక్షణ సంతృప్తినే కోరుతుంది. మనకు కావల సిన దాని కోసం వేచి చూచుటకు ఇష్టపడం. ఎలాగైనా దానిని పొందాలనే కోరిక బలంగా మనలో పనిచేస్తుంది, నిగ్రహం కోల్పో యి తప్పు చేస్తాము. పాపం ఆదాము హవ్వలలో ప్రవేశించినప్పుడే మానవ జాతిలోకి ప్రవేశించింది. అంతిమ విజయం స్పష్టంగా తెలిసినప్పటికి, ఏదేనులో మొదలైన పోరాటం నేటికి కొనసాగుతుంది.

### 3. పోరాటం ఆరంభం ( ఆది 3:8-15)

పాపం ప్రవేశించడం తోనే పోరాటం ప్రారంభమైంది.“నీకును స్త్రీకిని నీ సంతానమునకు ఆమె సంతానమునకు వైరము కలుగ జేసెదను” (ఆది 3:15) అని దేవుడు సాతానుతో చెప్పెను.పోరాటం ఆరంభమైంది, యేసు ద్వారా విజయం తథ్యమని దే వుడు ముందే చెప్పెను. “అది ( ఆయన) నిన్ను తలమీద కొట్టును నీవు దాని మడిమె మీద కొట్టుదువు’ ( ఆది 3:15). ఈ పోరా టం అంతం వరకు కొనసాగును. దేవునితోను, ఆయన దూతలతోను నిరంతరం సాతాను అతని అనచరులు పోరాటం చేస్తూనే ఉంటారు. ఈ పోరాటం మధ్యలో మానవాళి ఇరుక్కు పోయింది. సాతాను పరిమితిగల విజయాన్ని సాధించగలడు. “మడిమె మీద కొట్టగలడు” అంత ప్రమాదకరమైనది కాదు, సిలువ మీద యేసు అతన్ని , అతని అనుచరులను చిత్తుగా ఓడించబోతున్నాడు – “తలమీద కొట్టును” (లూకా 10:18; ప్రకటన 20:2,10). సమాధాన కర్తయైన దేవుడు సాతానును మీ కాళ్ల క్రింద శీ ఘ్రముగా చితుక త్రొక్కించును” (రోమా 16:20).

**నేటి పాఠం:** మొదలైన ఈ పోరాటం మెస్సీయా రెండవ రాకడలో సాతాను నిర్ణయాలను కాళ్లతో చితుక త్రొక్కేంత వరకు దేవుని రాజ్యానికి మరియు సాతాను రాజ్యానికి మధ్య కొనసాగుతూనే ఉంటుంది. నీవు దేవుని వెంబడించినప్పుడు సాతాను తోను అతని శక్తులోను పోరాడవలసి ఉంటుందని గుర్తుంచుకొనుము. యేసుక్రీస్తు తనను వెంబడించువారి జీవితం పూలబాట అని వాగ్దానం చేయలేదు. అయితే ఆయన మనతో ఉంటానని వాగ్దానం చేశాడు (యోహాను 17:15-19). సంఘర్షణలు ఎదురై నప్పుడు ఆశ్చర్యపడవలసిన పనిలేదు, అవి వస్తూనే ఉంటాయి. దేవుని మీద సాతాను ప్రత్యక్షంగా దాడి చేయలేడు గాని ఆయన బిడ్డల మీద దాడి చేస్తాడు. యేసు ద్వారా విజయం పొందుట ఎలాగో నేర్చుకొంటూ ఆధ్యాత్మికంగా ఎదుగుటకు అవకాశాల కోసం దేవుడు ఈ పోరాటాలకు అనుమతిస్తాడు.

## సి. ఆదాము నుండి అబ్రాహాము

ఒక్కసారి మొదలైయ్యాక అదాము జీవితకాలమంతయు ఆ తరువాత పోరాటం అతని సంతతితో కొనసాగుతూనే ఉంది.

## 1. కయీను మరియు హేబేలు ( ఆది 4:1–8)

ఏదేను తోటను వీడిన వెంటనే, దేవుడు మరియు సాతాను మధ్య ముందే చెప్పబడిన పోరాటం తీవ్ర రూపం దాల్చింది (ఆది 3:15). విజేయుడైన మెస్సీయాను గూర్చిన ప్రవచనం వెలుబడింది. సాతాను మెస్సీయా రాకడను గురించిన ప్రవచనాన్ని వేర్చబడకుండా శాయశక్తుల ప్రయత్నం చేశాడు. తన సోదరుడైన హేబేలును చంపుటకు సాతాను కయీనును ఉసిగొల్పాడు (ఆ ది 4:1–8).

ఏదేను తోటలో పతనం తరువాత పేర్కొనబడిన మొదటి పాపం ఇది. పాపం అనే మాటకు అర్థ 'బయలుపరచేది' (ఆది 4:7) – "సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువు" అని దేవుడు కయీనుతో చెప్పెను. పాపాన్ని క్రూరమృగంతో పోల్చబడింది, ఏదేను తోటలో సర్పం వలె, కయీనును కబళించ డానికి వాకిలి యెదుట పొంచిఉంది. ఇక్కడ పాపాన్ని వివరించుటకు వాడబడిన హిబ్రూ పదం –'రాబిసమ్' అక్కాడియన్ భాషలో వాడబడే మాట, దాని అర్థం 'దయ్యం'. మెసపటోనియా సంప్రదాయంలో, ఇంటి గుమ్మం ఎదుట దయ్యం పొంచి ఉండి అందులో నివాసం చేసే వారికి మంచిని చేసి సంరక్షించడమో లేదా వారికి కీడు చేసి భయభ్రాంతులకు గురిచేయడమో జరుగుతుంది. ఏది ఏమైనా అది కయీనును పాపం చేయుటకు నడిపించింది. సాతాను ప్రమేయంతో ఎందుకంటే 1యోహాను 3:12 లో ఈ విధంగా వ్రాయబడింది –"వాడు దుష్టుని సంబంధి." కయీను దయ్యం పీడితుడు అని చెప్పలేము గాని తప్పని సరిగా సాతాను ప్రమేయం మాత్రం ఉంది. (దయ్యంచే పీడింపబడుటకు సంబంధించిన వివరణ కోసం యేసు చేసిన మొదటి విడుదలను చూడండి (మార్కు 1:21– 28;లూకా 4:31–37).

**నేటి పాఠం:** బాహ్యంగా చూస్తే కయీను హేబేలులు ఒకే రీతిగా ఉన్నారు, ఇద్దరు దేవునికి అర్పణను తీసుకొని వచ్చారు. అయితే అంతరంగంలో భిన్నంగా ఉన్నారు? ఏబేలు దేవుని పట్ల ప్రేమతో వ్యవహరించాడు, కయీను తప్పదు అన్నట్లుగా వ్యవహరించాడు. పోరాటం మన మనస్సులో మొదలౌతుంది అక్కడే గెలుపు ఓటమిలు నిర్ణయించబడతాయి. హత్యకు ముందే దేవుడు కయీనును హెచ్చరించాడు – నాశనం చేయుటకు పాపము వాకిట పొంచి యున్నది (ఆది 4:7). అయితే హెచ్చరికను పెడచెవిన పెట్టాడు."సత్క్రియ చేయనియెడల వాకిట పాపము పొంచియుండును; నీ యెడల దానికి వాంఛ కలుగును నీవు దానిని ఏలుదువు" (ఆది 4:7). పాపము అనగా దయ్యం అదును కోసం ఎదురుచూస్తూ అదును చూసి మ్రింగివేయుటకు కాచుకొని చూస్తుంది. మనం కూడా కయీనువలే స్వేఛ్చాచిత్తాన్ని వాడుకొని దేవుని వెంబడించుటకు లేదా తిరస్కరించుట చేయగలము. నిన్ను పడవేయుటకు దయ్యం లేదా దయ్యాలు తగిన సమయం కోసం ఎదురు చూస్తూ ఉన్నాయని అనుకోండి. నీవు ఎప్పుడైనా అలాంటి దాడిని ఎదుర్కొని విజయం సాధించావా? వాటిని జయించుటకు నీ వేమి చేస్తావు?

## 2. నోవహు (ఆది 6:1–8)

హేబేలు మరణం తరువాత సాతాను పథకానికి షేతు పుట్టుకతో అడ్డుపడింది. అయితే సంఘర్షణ కొనసాగుతూనే ఉంది. నోవహు కాలానికి, 1700 సంవత్సరాల తరువాత, దేవునికి సాతానుకు మధ్య యుద్ధం కొనసాగడంతో పాటు ఇంకా విస్తృతంగా మారింది. మానవ స్త్రీలు ("నరుల కుమార్తెలు") దయ్యాల కుమారులను ("దేవుని కుమారులు") పెండ్లి చేసుకున్నారు

మరో ఊహగానం ఏమిటంలే, దయ్యాలు మానవ కుమార్తెలను పెండ్లిచేసుకొని సంకరజాతిని పుట్టించారు, ఇది కచ్చితమని చెప్పలేము గాని సంభవమే. ఆది 6:1–8 లేఖనానికి వివరణగా చూడ వచ్చును. వీరిద్దరి మధ్య జరిగిన ఈ లైంగిక సంపర్కం నిషేదించబడినది. నేడు కొన్ని దయ్యాలు స్త్రీలపై లేదా పురుషులపై లైంగికపరంగా దాడి చేసే విషయంలో ప్రత్యేకత కలిగి ఉన్నాయి. దయ్యాలన్నియు దేవదూతల వలె, పురుషులు; అయితే కొన్ని సార్లు పురుషులవలెను, మరి కొన్ని సార్లు స్త్రీల వలెను వ్యవహారిస్తాయి. ఒక వ్యక్తిని నియంత్రించుటకు, బాధించుటకు లైంగికంగా ప్రేరేపిస్తాయి. చరిత్రలో దీనికి సంబంధించిన ఉదాహారణలు ఎన్నో చూస్తాం.

నోవహు కాలంలో జరిగిన లైంగిక సంపర్కం ఫలితంగా 'నెఫీలులు' అనే సంకరజాతి భూమ్మీద ఆవర్భివించింది (ఆది 6: 4). ఈ మాటకు అర్థం –'పతనమైన', బలాత్కారులు. వీరు నూటికి నూరు శాతం మనుష్యులే గాని భారీ శరీరాలతో ఉన్న ఆజాను బాహులు (సంఖ్య 13:31–33; గొల్యాతు మున్నగు వారు).

తరువాత ఏమి జరిగిందో మనకు తెలియదుగాని భారీ యుద్ధం జరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు ఈ తరం ఎక్కువగా దయ్యాలచే పీడింపబడుచున్న తరం, మహాశ్రమలకాలం దీనికి మించిన యుద్ధం జరుగును. నోవహు మరియు అతని కుటుంబం దేవుని వెంబడించింది, అందుకే ఆ కుటుంబం తప్ప మిగత వారంతా తుడిచివేయబడ్డారు. స్పష్టంగా, దేవుడు పాపాన్ని, సాతానును, చెడును తీర్పుతీర్చుతాడు.

**నేటి పాఠం:** నేటి మన లోకంలో లైంగికత మరియు లైంగికపరమైన పాపం పెచ్చుమీరుతున్న వేళ మనలతను ఓడించడానికి, నాశనం చేయడానికి బైబిలు బోధకు వ్యతిరేకమైన లైంగికతను సాతాను పరికరంగా వాడుతున్నాడు. దేవునితో మనకున్న ఒకత్వాన్నికి నిదర్శనంగా దేవుడు లైంగికతను సృజించాడు (ఎఫెసీ 5:23). కాబట్టి సాతాను మన మీద దాడి చేసి ఆ దృశ్యాన్ని అగౌరవ పరచి మనలను ఓడించాలనుకుంటున్నాడు. దేవుడు లైంగితను కఠిన నియంత్రణలో ఉంచుటకు కారణం లైంగిక సుఖాని అనుభవించ వద్దని కాదు గాని దానిని కాపాడుటకు, సంపూర్ణంగా ఆస్వాదించటుకు. లైంగిక శోధన ఎంతో ప్రలోభపెట్టేది అయితేశత్రువు ఒక వ్యక్తిని లొంగదీసుకొని బంధించే ఒక పన్నాగం అని గ్రహించాలి.

**నేటి పాఠం:** మానవాళితో లైంగిక సంపర్కం కలిగివున్న దయ్యాలు, స్త్రీలు మరియు పురుషులు దురదృష్టవశాత్తు నేటి దినాలలో కూడా సర్వసామాన్యమే. నీకు గాని లేదా నీవు పరిచర్య చేస్తున్న వారుగాని, పడకలో వున్నప్పుడు లైంగిక ఆకర్షితులమౌతున్నామని చెబితే, వింతగా భావించ వద్దు, అలా జరిగే వీలుంది కాబట్టి వారిని నమ్మండి!

**నేటి పాఠం:** సాధారణ సంభోగం అనేది ఏది లేదు. లైంగిక సంభోగం జరిగే ఏ సమయంలోనైనా దయ్యాలు ఒక వ్యక్తిని ప్రభావితం చేసే వీలుంది ( 1 కొరింథీ 6:16)

**నేటి పాఠం:** నోవహు కాలంవరకు మానవాళిపై అన్నివైపుల నుండి పాప పోరాటం చేస్తూనే ఉంది. ప్రజలు లోకంతోనో, శరీరంతోను, చెడును కల్గించే శక్తులతోను పోరాడుతూనే ఉన్నారు (1 యోహాను 2:16).“ నరుల చెడుతనము భూమి మీద గొప్పదనియు వారి హృదయము యొక్క తలంపులలోని ఊహా అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యోహోవా చూచి..” (ఆది 6:5).

### 3. నిమ్రోదు మరియు బాబేలు (ఆది 11:1–9)

జలప్రళయం అనంతరం, నోవహు అతని కుటుంబం భూమిని నింపే పనిలో నిమగ్నమైయ్యారు. వారు వేరే భూభాగాలకు చెదిరి పోయి మరోసారి భూమిని నింపాల్సిన బాధ్యత వారికి ఇవ్వబడింది. అయితే వారు చెదరిపోకుండా ఒకే చోట నిలిచిపోయారు. దేవుని అవసరంలేకుండా పరస్పర సహకారంతో జీవించసాగారు. దేవుని రాజ్యం మరియు సాతాను రాజ్యం మధ్య యుద్ధం జరుగుతూనే ఉంది. కాబట్టి జలప్రళయం అనంతరం 400 సంవత్సరాలకు దేవుడు పాపభూయిష్టమైన, అవిధేయులైన మానవాళి మీదికి దేవుని తీర్పుపంపబడింది ( ఆది 11:1–9).

నిమ్రోదు ( ఆది 10:8–9) బాబేలు గోపురాన్ని నిర్మించుటలో ముఖ్యుడు. దేవుని ఎదిరించుటకు సాతాను వాడిన క్రీస్తు విరోధికి సాదృశ్యం నిమ్రోదు. క్రీస్తు విరోధి వలె ఇతనిలో కూడా సాతాను ప్రవేశించి ఉంటాడు. ఎందుకంటె ఇతడు నరహంతకుడు, దుర్మార్గుడు, తనకు తానే దేవునిగా హెచ్చించుకున్నాడు ( ఆది 10:8–9) తల్లి వడిలో ఉన్నప్పుడే అతడు ఆరాధింపబడినట్లు చూపించే విగ్రహాలు దొరికాయి. చనిపోయన తరువాత తిరిగి బ్రతికాడని చెప్పే వృత్తాంతాలు కూడా ఉన్నాయి (హిస్సోపు రచించిన “ది టు బబిలోన్స్” అనే గ్రంథాన్ని చూడండి). ఐరోపాకు వ్యాపించిన మర్మయుక్తమైన మతానికి పునాది వేసింది ఇదే. ఈ భావ జాలం వివిధ ప్రపంచ మతాలలో, వివిధ రూపాలలో నేటికి వ్యాప్తిలో ఉంది. దేవుని కుమారునికి చెంద వలసిన మహిమను, ఘనతను పొందకుండా చేయుటకు సాతాను ముందుకు తెచ్చిన వ్యక్తి నిమ్రోదు, యేసుకు నకిలీ.

పురాతపన బబులోను ప్రాంతంలో కనుగొనబడిన అనేక జిగ్గురాట్స్ (గోపురాలు) లో ఒకటి బాబేలు గోపురము. ఈ గోపురం మతపరమైన మానవత్వానికి, విగ్రహారాధనకు, బహుదేవతారాధనకు, దైవ ధిక్కారానికి గుర్తు. ఆకాశమునంటు శిఖరము గా అది నిర్మించబడెను. మతం ఆ శిఖర కేంద్రంగా ఏర్పడి అది ఆకాశాలను సంధిచేయుటకు నిర్మింపబడెను. ఆ గోపురం పైన వక్రీకరించబడిన తార (స్టార్) ఉందని అదే ఆస్ట్రోలోజీకి ఆరంభమని కొంతమంది పండితుల అభిప్రాయం. భవిష్యత్ చెప్పడం అప్పుడే ఆరంభమైంది (జ్యోతీష్యం). ఇంకా వివరాలు అంత స్పష్టంగా తెలియకపోయినా సాతాను దేవునికి విరోధంగా తన సామ్రాజ్యాన్ని స్థాపించుకునే ప్రయత్నంలో భాగం ఇది అని తెలుసుకోవాలి. మానవుడు తన గర్వంతోను , స్వార్థంతోను తన స్వేచ్ఛాచిత్తాన్ని వాడుకొని దేవుని వ్యతిరేకించుటకు నిమ్రోదును వెంబడించుటకు ఎంచుకున్నాడు. దేవుని రాజ్యానికి వ్యతిరేకంగా క్రీస్తు విరోధి (నిమ్రోదుకు సాదృశ్యం). బబులోనును నడిపించినప్పుడు మహాశ్రమలకాలంలోను ఇదే జరుగును (ప్రకటన 17,18 అధ్యా). చివరికి ఆ రాజ్యం కూడా నాశనంచేయబడి దేవుని రాజ్యం విజేతగా నిలుస్తుంది. అయితే అప్పటి వరకు ఎంతో పోరాటం జరుగవలసి వుంది.

**నేటి పాఠం:** నేడు నిమ్రోదు మరియు క్రీస్తు విరోధి సందేశాన్ని కలిగిన వారున్నారు –"దేవుడు లేని జీవితాన్ని జీవిద్దాం" అని బోధించేవారు. దేవుడు మనకు అవసరంలేదు. క్రైస్తవ్యం సంపూర్ణసిద్ధి పొందకుండా నిరోధిస్తుంది అని మానవత్వం, న్యూ ఏజ్ ఆలోచన, అన్ని సిద్ధాంతాలను సహించి గౌరవించాలి, విశాల దృక్పథాన్ని కలిగిఉండాలి అని వారు బోధిస్తున్నారు. అనేకులు వీరిని అనుసరిస్తున్నారు. అయితే అవన్నియు శత్రువు యొక్క అబద్ధాలే (యోహాను 8:44). మనం వారి ఆలోచనలకు తావివ్వవద్దు. ఇవి ఎంతో అపాయకరమైనవి, మనకు తెలియకుండానే వారి ఉచ్చులో ఇరుక్కొని పోయే ప్రమాదం ఉంది.

### 4. యోబు (యోబు 1:6–12; 2:1–7)

సాతాను దేవుని రాజ్యాంపై ప్రపంచవ్యాప్తంగా దాడిచేయడమే కాకుండా ఆ రాజ్యంతో భాగమైన వ్యక్తులనుకూడా వదిలిపెట్టలేదు. యోబు దీనికి చక్కటి ఉదాహరణ. అబ్రాహాము కాలంలో యోబుకూడా జీవించినప్పటికి చరిత్రలో ఆయనను ఏ కాలంలో, ఏ ప్రాంతంలో గుర్తించాలో తెలియదు. దేవుని వెంబడించిన నీతిమంతునిగా పేరుగాంచాడు. అంతేగాదు తానే స్వయంగా ఆధ్యాత్మిక పోరాటాన్ని చేశాడు (యోబు 1:6–12; 2:1–7).

దేవుని రాజ్యంపై మరియు ఆయన ప్రజలపై సాతాను దాడి చేసే విధానంలో ఒకటి, విశ్వాసులను నిందించడం (జెకర్యా 3:1–3; ప్రకటన 12:10). దేవుడు పరిశుద్ధుడు గనుక, ఆయన పాపానికి తీర్పు తీర్చాలి గనుక సాతాను విశ్వాసుల పాపాలను చూపించి వారు తీర్పు ప్రకారం శిక్ష పొందాలని ప్రయత్నిస్తాడు. అయితే మనం అలాంటి శిక్షావిధినుండి తప్పింపబడ్డాము ఎందుకంటే యేసు మన పాపాలకు సిలువమీద అపరాధ రుసుమును చెల్లించాడు (రోమా 8:1) అయినా సాతాను నిత్యం మన మీద దేవుని యెదుట నేరము మోపుతూనే ఉన్నాడు.

దేవుని సముఖమునకు సాతాను ఎందుకు అనుమతించబడినాడో మనకు తెలియదు గాని, యోబుపై దేవుని యెదుట నేరము మోపటానికే కావచ్చును (యోబు 1:6–12; 2:1–7). యోబు మీద దాడి చేయుటకు దేవుడు అనుమతించాడు అయితే పరిమితితో కూడిన అనుమతి (యోబు 1:12;2:6).

**నేటి పాఠం:** మన మీద జరిగే ప్రతి సాతాను దాడి తండ్రి అనుమతితోనే, మన మంచికోసం, దేవుని మహిమార్థం ( రోమా 8:28) యోబు పొందిన బాధాకరమైన శ్రమ పరలోక జీవులందరికి మరియు బైబిలులోని యోబు గ్రంథాన్ని చదివిన కోట్లాది మందికి విశ్వసనీయత విషయంలో మంచి ఉదాహరణగా నిలిచింది.

ఈ విషయంలో ఆసక్తికరమైన విషయాలలో ఒకటి, సాతాను యోబుపై మరియు అతని కుటుంబంపై దాడి చేసిన విధానం. సాతాను దుర్మార్గులను వాడాడు (యోబు 1:13–15), ప్రకృతిని వాడాడు –మెరుపులు (యోబు 1:16), శత్రువులను ( జంతువులను దొంగిలించి, జీతగాళ్లను చంపివేశారు (యోబు 1:17),) ప్రకృతి వైపరిత్యాలను (ఇంటిని ధ్వంశంచేయుటకు పెనుగాలిని, యోబు సంతతిని చంపుటకు) (యోబు 1:18–19). యోబు మీదికి వ్యాధిని, బాధను (యోబు 2:16), మనం సాతానుకు

భయపడకపోయినప్పటికి లేదా వానికి లొంగిపోనప్పటికీ, అతనికంటె ఎక్కువ బలం మనకున్నప్పటికి, సాతానుకు ప్రకృతిని, మనుష్యులను, రోగాన్ని వాడుకునే సామార్థ్యం ఉంది, దానిని మనం తరచుగా గుర్తించుటలేదు. మనకు వ్యతిరేకంగా వాడుటకు అతని యొద్ద అనేక ఆయుధాలు కలవు.

**నేటి పాఠం:** ప్రతి ప్రకృతి వైపరిత్యం, దుర్మార్గుల దాడి లేదా శారీరక రుగ్మతలు సాతాను నుండే వస్తాయని కాదు గాని మనం ఊహించినదానికంటె ఎక్కువ మారులు సాతాను ప్రమేయం వలననే జరుగుతున్నాయి. దేవుడు గొప్పవాడు గనుకు సాతానుకు మనం భయపడవలసిన అవసరం లేదు (1 యోహాను 4:4), అయితే మనం సరిగ్గా పోరాడుటకు శత్రువు యొక్క దాడిని గర్తించాల్సిన అవసరం ఉంది ( 2 కొరింథీ 2:5-11). ఇలాంటి దాడులను ఇప్పుడు నీవు ఎదుర్కొంటూ ఉంటే, యోబు మాదిరిని అనుసరించి తప్పుచేస్తున్నాడని దేవుని దూషించే పాపాన్ని చేయకుము (యోబు 1:22; 2:9-11). ఏది జరిగిన దేవునికి నమ్మకంగా ఉండుము, ఆయన మీదనే ఆధారపడుము (యోబు 1:21).

**నేటి పాఠం:** ప్రజలు శ్రమలపాలగుటకు, సంఘర్షణ పడుటకు దేవుడు ఎందుకు అనుమతిస్తాడు? ప్రేమగల దేవుడు కీడు కొనసాగుటకు ఎందుకు అనుమతిస్తున్నాడు? దేవుడు తనను తాను సమర్థించుకోడు, ఎందుకు అనుమతిస్తున్నాడో వివరణ ఇవ్వడు. మనం ఏ రాజ్యాన్ని వెంబడించాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛా చిత్తాన్ని ఆయన మనకిచ్చాడు. ఆయననుండి వైదొలగడం వలననే పాపం మరియు కీడు సహజ పర్యవసానాలుగా వనకూడాయి.

లోకంలో వున్న బాధయొక్క వాస్తవం దేవుడు తక్కువ ప్రేమను చూపిస్తున్నాడని కాదు. అయినా నిర్దోషులు శ్రమలపాలౌతున్నారు. వీటిని బట్టి దేవుని వ్యక్తిత్వం మరియు గుణశీలాన్ని అంచనా వేయుటకు ప్రయత్నం చేయవద్దు. ఎందుకంటె పరలోకాన్ని వీడి, నరునిగా మారి, మనం చేసిన, చేయబోయే ప్రతి పాపం నిమిత్తం శిక్షను భరించుటకు సిలువ మీద బలగుట వలన ఆయన తన గుణశీలాన్ని నిరూపించుకున్నాడు. నిస్సందేహంగా అది మనపట్ల ఆయనకున్న ప్రేమను నిరూపిస్తుంది. అలా కాకపోతే మనమందరం నరకంలో నిత్యం గడిపేవారము. కాబట్టి ఇప్పటినుండి నరకం పాలుచేయనిదేదైనా కేవలం ఆయన ఉచితమైన కృప కనికరాలే. ఎందుకు దేవుడు కందరికి ఎక్కువ కొందరికి తక్కువ కృపను చూపుతున్నాడు అనేది మనం తీర్పుతీర్చకాడదు. దేవుడు మనకు లెక్క అప్పగించాల్సిన పనిలేదు. ఆయన ఎరిగినట్లుగా మనం ఎరిగినప్పుడు, ఆయన చూసినట్లుగా మనం చూసినప్పుడు మాత్రమే మనం తీర్పు తీర్చగలం. చిన్న పిల్లలకు అనేక విషయాలు న్యాయమైనవి కావని అనిపిస్తాయి అయితే వారు తమ తలిదండ్రులను నమ్మాలి. డాక్టర్‌చే సూది ఇప్పించడం లేదా గాయాన్ని కట్టుటకు పదునైన కత్తెరను వాడడంల్లాంటివి చూసినప్పుడు చిన్నపిల్లలకు తలిదండ్రుల ప్రేమ అర్థం కాదు. మనకు కూడా అలాగే అనిపిస్తుంది. మనకు అర్థం కాకాపోయినా నమ్మకం ఉంచడం మనకివ్వబడిన అవకాశంగా భావించాలి. మన విశ్వాసం బలపడుతుంది మనం ఆధ్యాత్మికంగా ఎదుగుతాము. ఆయన మనలకు విడుదల కల్గిస్తూ ఉండగా, ఏది జరిగినా ఆయనయందే నమ్మకం పెడుతూ ఉండడం మన చుట్టూవున్నవారు చూస్తున్నప్పుడు దేవుడు మహిమపరచబడతాడు. ఆధ్యాత్మి పోరాటం దానికదే గొప్ప బాధతో కూడిన పని. మన మంచికోసం, ఆయన మహిమ కోసం దేవుడు వాడుకునే అనేక శ్రమల రూపాలలో ఒకటి. కొన్ని సార్లు విడుదల ఆకాస్మత్తుగా జరుగదు, సంపూర్ణంగా జరుగదు. పోరాడుటెలాగో, దేవునియందు నమ్మకం ఉంచడం అంటె ఏమిటో మనకు నేర్పించుటకు దేవుడు శ్రమలను అనుమతిస్తాడు.

**నేటి పాఠం:** దేవుడు అనుమతించినంత మట్టుకే సాతాను చేయగలడు అనే మరో ముఖ్యమైన పాఠాన్ని ఈ లేఖన భాగము మనకు బోధిస్తుంది. యోబు మీద దాడి చేయుటకు సాతాను దేవుని అనుమతిని కోరాడు. దేవుడు పరిమితిగల అనుమతినిచ్చాడు (యోబు 1,2; 1 రాజులు22:19-23). దేవుడు సాతాను దుష్ట పన్నాగాలను మంచికోసమే వాడాడు (రోమా 8:28; ఆది 50:20). కోరుకొనిన నాశనాన్ని జరిగించుటకు దేవుడు అబద్ధప్రవక్తలను వాడుకున్నాడు (1 రాజులు22:19-23). దేవుడు సాతాను యోబుకు పెట్టిన శ్రమలు, ఇబ్బందులలో కూడా ఎంత నమ్మకమైన సాక్ష్యన్ని కలిగివున్నాడో అని లోకానికి చూపించే విధంగా వాడుకున్నాడు, కోట్లాది విశ్వాసులకు ఉదాహారణగా యోబు నిలిచిపోయాడు. ఇశ్రాయేలీయులను కాపాడుటకు దేవుడు యోసేపు శ్రమలను వాడుకున్నాడు (ఆది 50:20). అలాగే నీవు నేను వెళ్తున్న స్థితిగతులను కూడా మన ఆధ్యాత్మిక ఎదుగుదలకు మరియు ఆయన మహిమార్థం వాడుకుంటాడు. ప్రకృతిని చూచినప్పుడు దేవుడు దేనిని వృథాచేయడు గాని బహుల ప్రయోజనా

ర్థంగా ప్రతి దానిని వాడుకుంటాడు. అలాగే మన బాధలను శ్రమలను కూడా వాడుకుంటాడు. ఒక్క కన్నీటి బొట్టుగాని ఒక చిన్న సంఘర్షణగాని వృథా కాదు. మన జీవితంలో ఆయన చిత్తం నెరవేర్పుకై వాడుకుంటాడు.

**నేటి పాఠం:** మరో ప్రశ్న, దేవుడు శ్రమలు రాకుండా నిరోధించగలిగినప్పుడు ఎందుకు వాటిని అనుమతనిస్తున్నాడు? ఆయన ప్రేమ గలవాడే అయితే, మంచి వాడే అయితే ఎందుక సాతానుకు, దయ్యాలకు మనపై దాడి చేసేందుకు అనుమతి నిస్తున్నాడు? అప్పుడు మనం నిరోధించాల్సిన మరియు పోరాడాల్సిన అవసరత ఉండేదే కాదు కాదు కదా! అప్పుడు జీవితం ఎంతో తేలికగాను సరళముగాను ఉండేది. అయితే అది దేవుని ఉద్దేశం కాదు. అంతేకాదు ఆయన ఆ విధంగా పనిచేయడు. యూదులు ఎలాంటి యుద్ధాలు చేయకుండానే వాగ్దానం భూమిని ఆక్రమించుకునేలా ఎందుకు దేవుడు కనాననీయులందరిని చంపేయకూడదు? యూదులు దేవుని వెంబడించుటకు మరియు తిరస్కరించుటకు స్వేచ్ఛ ఉన్నది, వారు దేవుని వెంబడించుటకు నీవు కోరుకుంటే దేవుడు పోరాడాల్సిన విధంగా పోరాటం చేయాల్సిందే. ఓర్పు, విశ్వాసం, కలిసికట్టుగా పనిచేయడం, విధేయత ఇవన్నియు ఇబ్బందులలో శ్రమలలో నేర్చుకుంటాము. తన ప్రజల ద్వారా దేవుడు ఏ విధంగా పనిచేస్తాడో చూపించుటకు, తన నామాన్ని మహిమపరచుకొనుటకు ఆయన శ్రమలను వాడుకుంటాడు. నేటికి ఇదే సూత్రం వర్తిస్తుంది.

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:** ప్రతి ముఖ్య విభాగం తరువాత నేర్చుకున్న వాటిని గుర్తుపెట్టుకొనుటకు, అన్వయించుకొనుటకు సహాయపడు నిమిత్తము కొన్ని ప్రశ్నలు ఇవ్వబడినవి. అవసరమైతే జవాబుల కోసం మరోసారి నోట్స్ చదువుకొన వచ్చును. బైబిలు, నోట్ బుక్ మరియు పెన్ను నీకు అవసరమై ఉంటుంది.

**చర్చించుట కోసం ప్రశ్నలు:** ఈ క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము: 1. దేవుడు మానవునికి ఎందుకు స్వేచ్ఛా చిత్తాన్నిచ్చాడో నీ స్వంతమాటలలో వివరించుము.

2. మానవుని స్వేచ్ఛా చిత్తం వలన లోకంలో ఎలాంటి మార్పు కలిగినది?

3. నీకు స్వేచ్ఛా చిత్తం ఉండుట వలన నీ జీవితంలో ఎలాంటి మార్పును చూస్తున్నావు? దానిన బట్టి నీవు సంతోషిస్తున్నావా? లేదా? ఎందుకు?

4. తన ప్రజలమీద దాడి చేయుటకు దేవుడు ఎందుకు సాతానుకు, దయ్యాలకు అనుమతినిస్తున్నాడు? ఎందుకు వీటిని ఆయన ఆపడం లేదు?

5. నేడు సాతాను మన మీద దాడి ఎందుకు, ఏ విధంగా చేస్తున్నాడో యోబు నుండి ఎలాంటి పాఠాలను నేర్చుకోగలము?

6. సాతాను దాడులను జయించుటకు యోబునుండి ఎలాంటి పాఠాలను నేర్చుకోగలము?

## డి. ఇశ్రాయేలు ఏర్పడుట

బాబేలు గోపురంనుండి నరుడు చెదరగొట్టబడిన తరువాత న్యాయాధిపతుల వరకు పోరాటం కొనసాగుతూనే ఉంది. సుమారు 600 సంవత్సరాలు, సాతాను మరియు దయ్యాల దాడి తీరు మారి నేరుగా దేవుని ప్రజలైన ఇశ్రాయేలు మీద దాడిని కొనసాగించడం మొదలు పెట్టారు. మిగతా జనులందరు ఎలాగో సాతాను ఆధీనంలోనే ఉన్నారు గనుక దేవుడు ఎంపిక చేసుకున్న ప్రజల మీద దాడి చేయుట ద్వారా దేవుని రాజ్యం మీద దాడి చేయడం ఆరంభించాడు.

### 1. అబ్రాహాము (ఆది 11-24 అధ్యాయాలు)

మానవుడు దేవునికి నిరంతరం అవిధేయత చూపడం వలన విశ్వాసంతో స్పందింపక పోవడం వలన దేవుడు తాను ఎంపిక చేసుకున్న జనాంగంగా ఉండుటకు ఒక జాతిని ఏర్పాటు చేశాడు. వారి ద్వారా లోకం దేవుని గురించి నేర్చుకుంటారు, లిఖితమైన వాక్కును పొందుకుంటారు మరియు లోకానికి అవసరమైన రక్షకుని పొందుకుంటారు. మానవాళి అంతా దేవుని వెంబడించరు గనుక ఒక జాతి ప్రజలు ప్రతినిధులుగా ఉండి, మార్గం చూపిస్తారు. దానికి దేవుడు అబ్రాహామును ఏర్పరచుకున్నాడు. ఆయన నుండి వచ్చిన జాతినే నేడు మనం యూదులు అని పిలుస్తున్నాము.

ఆదాము హవ్వలు పాపం చేశాక 2000ల సంవత్సరాల అనంతరం, దేవుడు అబ్రాహామును ఊరు అను ప్రాంతంనుండి పిలిచాడు, అప్పటికే ఆ ప్రాంతం నాగరికతలో వర్ధిల్లుచుండెను. చంద్రుడు ఆరాధింపబడుచుండెను. ఆ ప్రాంతాన్ని వదిలి నూతన ప్రాంతానికి వెళ్లమని, అక్కడ నిన్ను ఆశీర్వదిస్తానని దేవుడు పిలిచెను ( ఆది 11:27-12:5). అందుకు అబ్రాహాము అనేక దాడులను ఎదుర్కొన్నాడు. ఇతన్ని గనుక నాశనం చేస్తే ఒక జాతిగాని, లిఖిత దేవుని వాక్యంగాని, రక్షకుడుగాని ఉండడు అని సాతాను భావించాడు. ఈ నూతన జాతిని ఆదిలోనే అంతం చేస్తే ఇక తనకు తిరుగే ఉండదని సాతాను భావించాడు.

మనం అబ్రాహాము జీవితాన్ని పరిశీలిస్తే, అనేక పరీక్షలను అతను ఎదుర్కొన్నట్లు చూస్తాము. అబ్రాహామును ఓడించి నాశనం చేయాలని సాతాను చూశాడు. అయితే అతడు భయపడినప్పటికి, ఇతరులు అతనిమీద దాడులు చేసినప్పటికి, శారీరక రుగ్మతలు, కష్టమైన పరిస్థితులు ఉన్నప్పటికీ దేవుడు వాటిని అబ్రాహాము విశ్వాసం దృఢపడే విధంగాను మరియు విధేత చూపడం లోవెనుకాడని విధంగా వాడుకున్నాడు (యాకోబు 1:13-15). అబ్రాహామును ఓడించి అతనికి సంతానం కలుగకుండా చేసి అతని భార్యయై శారా ఫరో వలన కుమారుని కనేలా, తరువాత తరం ఇస్సాకు రాకుండా ఆలస్యం చేయుటకు లేదా నాశనం చేయుటకు సాతాను ప్రయత్నం చేశాడు. అయితే అబ్రాహాము నమ్మకంగా లేనప్పటకి దేవుడు ఎంతో నమ్మకంగా అబ్రాహాము పట్ల వ్యవహరించి తన రాజ్యం కొనసాగేలా ప్రణాళిక నెరవేరేలా చేశాడు.

**నేటి పాఠం:** మన జీవితంలో జరిగే సంఘటనలు పరీక్షలుగా, దేవునియందు నమ్మకం ఉంచుటకు అవకాశాలుగా మనం చూడడం నేర్చుకుంటే, ఏమి జరుగుతుందో, ఎందుకు జరుగుతుందో బైబిలు దృష్టికోణంలో అర్థం చేసుకోగలం. దేవుని నిందించినప్పుడు, మనకు మనమే నిందించుకున్నప్పుడు, మనకున్న పరిమితిగల వనరులచే మన సమస్యలను పరిష్కరించుటకు ప్రయత్నించినపుడు, నిరుత్సాహంతో విరమిచుకొనుటకు సిద్ధపడినప్పుడు మనం పోరాటాన్ని గెలవలేము. మన జీవితంలో ఎదుర్కొనే ప్రతి ఆటంకాన్ని, చిన్నదైనా పెద్దదైనా మన విశ్వాసం మీద దాడిగా భావించి, ఏది ఏమైనా మన విశ్వాసంలో దృఢంగా ఉంటే మనం ఎదుగుతాము. దేవుని నిందించకూడదు, అన్ని విషయాలలో దేవునియందు నమ్మకం యుంచుము.

## 2. ఇస్సాకు, యాకోబు, యోసేపు (ఆది 25-50)

అబ్రాహాము తరువాత అతని సంతితియైన ఇస్సాకు మరొయు యాకోబులపై దాడి కొనసాగుతూనే ఉంది. నమ్మకత్వం విషయంలో పరీక్షలో వారు అనేక మారులు విఫలులయ్యారు, దేవుని పరిపూర్ణ సంకల్పం నుండి దూరమైయ్యారు. పాపం, అవిధేయత మరియు యాకోబు మనమలు వేరే జాతివారిని వివాహమాడడంలాంటి చర్యలు, యూదా జాతి పవిత్రతను కాపాడి, తద్వారా మెస్సీయా రాకడను సుగమంచేసి సాతానును అతని రాజ్యాన్ని ఓడించుటకు దేవుడు అవసరమైన కఠిన చర్యలు తీసుకునేలా చేశాయి. దేవుడు సాతాను దాడులను అతని మంచికోసమే వాడుకున్నాడు. విశ్వాససనీయతను బట్టి సాతాను యోసేపుమీద దాడి చేశాడు. కరువును వాడుకొని దేవుడు చిన్న యూదా జాతిని ఐగుప్తుకు చేర్చాడు. అక్కడ యూదులు ఐగుప్తువారిని పెండ్లి చేసుకోరు ఎందుకంటె యూదులను వారు చిన్న చూపు చేసేవారు. 400 సంవత్సరాకాలం వరకు ఐగుప్తులోనే వారు విస్తరించి గొప్ప జనాంగంగా ,నమ్మకమైన జాతిగా ఎదుగునట్లు దేవుడు అనుగ్రహించెను. బాహ్యంగా వారి పాపము మరియు అవిధేయత వారిని ఐగుప్తుకు నడిపించింది గాని దేవుడు దానిని వారి మంచికోసమే ఆయన అంతిమ ఉద్దేశం నెరవేర్చుకోసం వాడాడు (రోవా 8:28; ఆది 50: 20).

## 3. మోషే (నిర్గమ- ద్వితియోపదేశకాండం)

**ఐగుప్తు నుండి విడుదల:** మోషేకాలంలో, దేవునికి మరియు సాతాను మధ్య గొప్ప పోరాటాల పరంపర పాత నిబంధన లో నమోదు చేయబడింది. ఇది అద్భుతాల సమయం (మండుచున్న పొద,పది తెగుళ్లు, ఎర్రసముద్రం పాయలుగా చీలడం) అంధకారశక్తుల మధ్య నేరుగా పోరాటం యెన్నే, యంబ్రేల రూపంలో (2తిమోతి 3:8; నిర్గమ 7,8 అధ్యా.లు). దేవుని అపూర్వ శక్తిని చూడకుండ ఫరోకు గ్రుడ్డితన కల్గించేలా ఈ ఇద్దరు దయ్యాలచే ప్రభావితమై నకిలీ అద్భుతాలను చేశారు. ఆయన కార్యాలకు కళ్లెము వేశాడు దేవుడు (న్గిమ 8:18), అయినా ఫరో వీరిచే హృదయం కఠినపరచుకునేలా చేశాడు (నిర్గమ 8:19).

ఐగుప్తు దేవుళ్లను వారి వారి ప్రత్యేక శక్తులను ఓడించుటకు పది తెగుళ్లను దేవుడు వాడాడు. ఐగుప్తు విగ్రహాలు తమను తాము గాని, తమను ఆరాధించే వారిని గాని కాపాడేశక్తి లేక డీలా పడ్డాయి. అది గొప్ప ఆధ్యాత్మిక పోరాటాలు జరిగిన కాలం. ఆ తెగుళ్లు భౌతికంగా బాధాకరమైనప్పటికి దేవుడు తనను వెంబడించని వారిమీద దాడి చేయుటకు అనుమతినిచ్చాడు. ఈ దయ్యాలను వాడి భయాన్ని, నొప్పిని మరియు నాశనాన్ని తీసుకొని వచ్చాడు (కీర్తన 78:49). దేవుడు తన ప్రణాళికకు నెరవేరుచుకొనుటకు సాతాను ఉద్దేశించిన వినాశనాన్ని వాడిన అనేక సంఘటనలు బైబిలులో గలవు వాటిలో ఇది ఒకటి.

**నేటి పాఠం:** సాతానుతో మన పోరాటాన్ని దేవుడు నిరోధించడు గాని వాటి ద్వారా మనకు విజయాన్నిస్తాడు. దేవుడు సంరక్షించాడు మరియు సమకూర్చాడు, అయితే యూదులు తమ పోరాటాన్ని పోరాడాల్సిందే దేవుని బలంతో. దేవుడు వారికి విడుదల కలుగజేశాడు అయితే విడుదల (రక్షణ) తరువాత వారు పోరాటాన్ని నేర్చుకోవలసివుంది. మనకు కూడా ఇదే సూత్రం వర్తిస్తుంది. పోరాటం నుండి మనకు మినహాయింపు లేదు. ఎప్పటికి ఉండదు. అయితే ఆయనను వెంబడించి, ఆయనయందు నమ్మకం ఉంచినప్పుడు మనకు విజయం తథ్యం అని వాగ్దానం చేశాడు. నీకు అనుకూలంగా పోరాటం ఉండేలా చేయుమని దేవునికి ప్రార్థన చేయకుము గాని నీవు పోరాడి గెలుచుటకు గొప్ప శక్తిని ఇమ్మని దేవుని అడుగుము. పోరాటాన్ని వద్దన కూడదు. ఎదు ర్కొవాలి, రాజీపడకూడదు, విరమించకూడదు. శత్రువుకు లొంగిపోవుట వలన జీవితం తేలిక కాదు!

ఈ పోరాటాలు మోషేకు, ఫరోకు మరియు ఐగుప్తీయులకు, యూదులకు మధ్య జరిగాయని అనిపించినప్పటికి, భూమ్మీద జరిగే సంభవాలన్నియు పరలోకంలో దేవునికి, సాతాను అతని దేవదూతలకు, దయ్యాలకు మధ్య జరిగే పోరాటాలకు ప్రతిబింబాలు అని మనం గమనించాలి. దేవుని ప్రజలను బంధించి నాశనంచేయాలనుకునే ఫరో సాతానుకు సాదృశ్యం. యూదుల మగ సంతతిని నాశనం చేయుటకు ఫరో పూనుకొన్నప్పుడు ఇది ఆరంభమైంది. ఆ విధంగా ఒక దినాన సాతాను తలను ఛిదిమివేయబోయే మెస్సీయి సంతతిని లేకుండ చేసే ప్రయత్నం జరిగింది అది బానిసత్వం నుండి ఎర్రసముద్రం వరకు నిరాయుధులైన యూదులమీద సైన్యం దాడిచేసే వరకు కొనసాగింది. ప్రతి సారి దేవుడు విజవంతంగా రక్షించాడు, మెస్సీయా వంశం కాపాడబడింది. ఐగుప్తు లోకానికి, సాతాను అధికారానికి సాదృశ్యంగా ఉంది, యూదులు బంధింపబడిన దేవుని ప్రజలకు సాదృశ్యంగా ఉన్నారు. దేవుడే విజేత.

దోష పాపమును కప్పివేయుటకు నిర్దోశమైన రక్తం చిందించుట వలన విడుదల కల్గింది. పస్కా అప్పుడు, ఇప్పుడు, యేసులోవున్న రక్షణకు సాదృశ్యం. ఎర్ర సముద్రం విడుదల సాతాను మరియు లోకం మీద దేవుని విజయానికి సాదృశ్యంగా ఉంది. దేవుడు రక్తంచేత ( పస్కా గొఱ్ఱెపిల్ల, యేసు సిలువ మీద దేవుని గొఱ్ఱెపిల్ల) మరియు శక్తి (ఎర్ర సముద్రం పాయలుగా చేయుట, సమాధిని తెరచుట సజీవుడని చూపించుట ద్వారా). దేవుని ప్రజలకు విడుదల అందుబాటులో ఉంది. అయితే ఎవరైతే తమ స్వేచ్ఛ చిత్తాన్ని వాడుకొని దేవునికి వ్యతిరేకంగా ఉన్నారో వారికి మరణం మరియు తీర్పు (నిర్గమ 12:12).

**నేటి పాఠం:** జీవితంలో మనం ఎదుర్కొనే సంఘర్షణలు పరలోకంలో దేవునికి సైన్యానికి మరియు సాతాను సైన్యానికి ప్రతిబింబాలు మరియు ప్రతిధ్వనులే. ప్రతి వ్యక్తి ఏదో ఒక సైన్యంతో జతకట్టి పోరాటంలో పాల్గొంటాడు. మన నమ్మకత్వం మరియు నిబద్ధతతో క్రైస్తవులమైన మనము దేవుడు ఈ దాడులకంటె గొప్పవాడని, అంతిమంగా విజయాన్ని చేకూర్చుతాడని శత్రువుకు చూపిస్తాము.

**సీనాయి కొండకు ప్రయాణము:** యూదులు ఐగుప్తును విడిచివెళ్లినప్పుడు మాత్రమే దేవుని అద్భుత సమకూర్పు ముగియలేదు. వారికి ఆయన మన్నాను సమకూర్చాడు మరియు రోగాలపాలు కాకుండా కాపాడాడు, చెప్పులు అరిగిపోకుండా బట్టలు చిని

గిపోకుండా చేయడమే  కాకుండా అవసరమైనప్పుడు నీటిని సమకూర్చాడు (నిర్గమ 15-17). అగ్ని మేఘముచేత నడిపించాడు. షకీనా మేఘం ఆయన సన్నిధికి గుర్తు. దేవుడు సంరక్షించాడు మరియు సమకూర్చాడు గాని యూదులు ఆయన బలంతో పోరాట ంచేయాల్సి ఉంది. ఐగుప్తునుండి సీనాయికి వారి ప్రయాణంలో వారు అమాలేకీయుల భూభాగం గుండా వెళ్లాల్సి వచ్చింది. అమాలేకీయులు వారిని తరిమినప్పుడు బలహీనులు రోగులు ముఖ్య గుంపులో ఉండకుండా వేరైపోయి  చంపబడ్డారు (ద్వితి 25:17-18).

**నేటి పాఠం:** గర్జించు సింహం వలె సాతాను ఎవరైతే గుంపులో చేరక వేరుగా ఉన్నారో వారిని బలహీనులును, రోగులను  మ్రింగివేయాలని చూస్తున్నాడు (1 పేతురు 5:8). మనం ఒంటరిగా పోరాడ లేము మనం గుంపుతో కలిసి ఉండాలి.  బైబిలను నమ్మే సంఘంలో చేరి ఉండుము, పరిచర్యలో పాలిభాగస్తుడవై ఉండుము. మంచి క్రైస్తవ స్నేహితులతో కలిసి ఉండుము. వారిలో  ఎవరైనా జారిపోతూఉంటే తిరిగి సహవాసంలోకి తీసుకొని రమ్ము. నీ మీద దాడి జరుగుచున్నప్పుడు ఇతరులతో పంచుకొనము. వారు నీకేమైనా సహాయం చేయగలరు. వేరుగా ఉన్నవారు,బలహీనులు శత్రువుకు తేలికగా చిక్కిపోతారు.

**నేటి పాఠం:** అమాలేకీయులు శరీరాశలకు గుర్తు. ఈ శరీరాశ మనతో ఉండి నిరంతరం పోరాడుతుంది. దయ్యాలు ఎల్లప్పుడు నేరుగా దాడి చేయవు. వారు మన పాప స్వభావాన్ని, దురాశను వాడి దాడి చేస్తారు. చాలా సార్తు దయ్యాలు ఏమి చేయనక్కర్లేదు, మన పాపస్వభావమే మనలను ఓడించేలా చేస్తాయి. మనము కూడా యూదుల వలె ప్రార్ధన ద్వారా మరియు పోరాటం ద్వారావిజయాన్ని సాధించుటకు నేర్చుకోవాలి. మోషే తన చేతులను ప్రార్థనలో పైకెత్తినప్పుడు, యెహోషువ యుద్ధం  చేసి   నప్పుడు దేవుడు విజయాన్ని చేకూర్చాడు (నిర్గమ 17:8-15). మన కమాండర్ యేసు మనలను నడిపిస్తూవుండగా పట్టుదలతో  కూడిన ప్రార్థన మరియు పోరాటం మనలను విజయానికి చేకూర్చుతుంది.

యూదులు ఆగి పోరాటం చేయునట్లు దేవుడు అమాలేకీయులు వెంటబడి తరిమేలా చేశాడు. వీరు పోరాటాన్ని నేర్చుకోవలసి వచ్చింది. ఐగుప్తు సైన్యం సముద్రంలో మునిగిపోయాక దేవుడే వారి పక్షాన యుద్ధం చేశాడు (నిర్గమ 14:30) గాని వారు తమ ఆయుధాలను వాడడం నేర్చుకోవాలి.

**నేటి పాఠం:**  దేవుడు మనకు సర్వాంగ కవచాన్ని ఇచ్చాడు (ఎఫెసీ 6:10-20), అయితే దానిని ఏ విధంగా వాడాలో తెలుసుకోవాలి.( దేవుని సర్వాంగ కవచం గురించి తెలుసుకొనుటకు ఎఫెసీ 6 అధ్యాయాన్ని చదవండి)

**నేటి పాఠం:** మనకైతే విజయం అంటే మానక ప్రార్ధన చేయాలి (1 థెస్స 5:17) ఎందుకంటె దేవుడు మన కిచ్చే ఆయుధాలలో ఇదొకటి  (ఎఫెసీ 6:18),  ఆయన ఇచ్చిన సర్వాంగకవచాన్ని వాడి పోరాడాలి (ఎఫెసీ 6:10-17), పోరాటం చేయకుండా కేవలం ప్రార్థన వలన విజయం చేకూరదు. అలాగే ప్రార్థన లేకుండా పోరాటం చేసిన ఫలితం ఉండదు. విజయానికి విశ్వాసం మరియు పోరాటం అవసరం. శరీరంతో మన పోరాటానికి అంతంలేదు. అమాలేకీయులతో యూదులు ఎలాగు నిరంతరం పోరాడారో అలాగే మనం కూడా భూమ్మీద ఉన్నంత వరకు పోరాడాల్సిందే.

**సీనాయి పర్వతం యొద్ద:** జీవించుటకు ఆయనను సేవించుటకు దేవుని ప్రజలకు దేవుని సత్యం కావాలి. సీనాయి కొండ యొద్ద దేవుడు తన ధర్మశాస్త్రాన్ని బయలు పరిచాడు అంతేకాదు ప్రత్యక్ష గుడారము మరియు యాజకత్వాన్ని గురించి కూడాను. దేవుడు మయలుపరచిన సత్యానికి  తెలుసుకొని విధేయత చూపడం వలన విజయం చేకూరును ( కీర్తన 119:9-11).

**నేటి పాఠం:** మన జీవితంలో పాపం ఉంటే, మనము దేవుని ఆజ్ఞలకు విధేయులము కాకుంటే, విజయం సాధించలేము మరియు సంఘర్షణలోవున్న వారికి సరిగ్గా పరిచర్య చేయలేము ( 2 తిమోతి 2:5; నిర్గమ 23:21; ద్వితియో 27:10; 30:20; యిర్మీయా 7:23; 1సమూ 15:22; హెబ్రీ 11:8; యెహోషువ 24:24; యోహాను 14:15). పాపము విచారాన్నిస్తుంది (ఎఫెసీ 4:30) మరియు పరిశుద్ధాత్మను ఆర్పివేస్తుంది ( 1థెస్స 5:19). మనకు సహాయం చేసి విజయాన్ని ఇచ్చుటకు దేవుడు మనకు తోడుగా నిలువబడి ఉంటాడు అయితే మన జీవితంలో ఎలాంటి పాపానికి చోటివ్వకూడదు. మనం ఒప్పుకోవాలి (1 యోహాను 1:7-10) మరియు సంపూర్ణంగా విధేయులమై ఉండాలి.

దేవుడిచ్చిన ధర్మ శాస్త్రములో ఒక భాగము క్షుద్రవిద్యలో, దయ్యాలకు సంబంధించిన విషయాలలో పాలిభాగస్తులై యుండకూడదు. "నీ దేవుడైన యెహోవా నీ కిచ్చుచున్న దేశమున నీవు ప్రవేశించిన తరువాత ఆజనముల హేయ కృత్యములను నీవు చేయ నేర్చుకొనకూడదు. తన కుమారునినైనను కుమార్తెనైనను అగ్నిగుండం దాటించువానినైనను శకునము చెప్పు సోదెగాని నైనను, మేఘశకునములనుగాని సర్ప శకునములనుగాని చెప్పువానినైను, ఇంద్రజాలకునైనను, కర్ణపిశాచినడుగువానినైను, దయ్యములయొద్ద విచిరణచేయువానినైనను మీ మధ్య ఉండనియ్య కూడదు. వీటిని చేయు ప్రతి వాడును యెహోవాకు హేయుడు. ఆ హేయమైన వాటిని బట్టి నీ దేవుడైన యెహోవా నీ యెదుటనుండి ఆ జనములను వెళ్లగొట్టుచున్నాడు. నీ దేవుడైన యెహోవా యొద్ద యథార్థపరుడవై ఉండవలెను." (ద్వితియో 18:9-13).

వాటిని అనుసరించువానికి మరణదండన విధింపబడవలెను (లేవీ 20:2; ద్వితి 13:10). దయ్యాల దేవతకు చిన్న పిల్లను బలివ్వడం అన్నింటిలో ఘోరమైనది ( ద్వితియో 18:10; 2 రాజులు 2:1-17). తారలను ఆరాధించడం, సోదెచెప్పడం మోలెకు దేవతారాధనలో భాగము. అసహజ శక్తుల ద్వారా భవిష్యత్ చెప్పడం కర్ణపిశాచం (యెహెజ్కెలు 21:21). గ్రహాల కదలికనుబట్టి భవిష్యత్ చెప్పడం జ్యోతిష్యం (అపొ. కా. 8:9-24). భ్రమలను కలిగించే మందులను వాడడం కూడా ఇందులో భాగమే (గలతీ 5:20). పాముల లేదా పక్షుల కదలికలనుబట్టి శకునములు చూచుట, చేతబడులు - సుగంధద్రవ్యాల ద్వారా లేదా మందాల ద్వారా దయ్యాలను పిలిపించడం, తీవ్రంగా నిషేదించబడినవి ( 2 రాజులు 9:22; 2 దిన 33:6; మీకా 5:12, నహూము 3:4). ఇలాంటి వాటిలో ఎవరు పాల్గొనిన మరణ శిక్షకు పాత్రులు ( నిర్గమ 22:18; లేవీ 20:27).

నిషేధించబడిన క్షుద్రవిద్యలో ఇంకా మరికొన్ని ఉన్నవి -గారడీ విద్య (అపొ. కార్య. 16:16-18), దయ్యాలు ఎవరి ద్వారా మాట్లాడుతాయో వారిని కర్ణపిశాచులు అంటారు (యెషయా 8:19; లేవీ 19:31; 20:27) మంత్రగాళ్లు కూడా ఇలాంటి వారే. దయ్యాలను సంప్రదించి సమాచారాన్ని తెలుసుకునే పురుష మంత్రగాళ్లు. మృతులైన వారినుండి సమాచారాన్ని సేకరించేవారు. దీన్ని కూడా దేవుడు బలంగా నిషేధించాడు (లేవీ 19:31; 20:6,27; 2 రాజులు 23:24; 1దిన 10:13-14) సౌలు తన జీవిత చరమాంకంలో అలాగే చేశాడు.

**నేటి పాఠం**: నేడుకూడా దయ్యాలను సంప్రదించే అలాంటి విధానాలు ఉన్నాయి. అయితే ఇలాంటి వాటిని దేవుడు కచ్చితంగా నిషేధించాడు. అందరు ఆమోదించే విధంగా దయ్యాలు ఎంతో ఆకర్షణీయంగా వీటిని ప్రదర్శిస్తాయి. దేవుని కాకా మరే శక్తిని సంప్రదించడం కచ్చితంగా నిషేధమే. తెలిసో తెలియకో అలాంటి వాటిని ఆశ్రయించినప్పుడు సాతాను ఆ వ్యక్తిని స్వాధీనపరచుకుంటాడు. సోదెగాళ్లను సంప్రదించడం, ఓజా బోర్డును వాడడం, క్షుద్రపూజలో పాల్గొనడం ఇవన్నియు విశ్వాసికి నిషేధమే. అలాంటి వాటిలో ఎవరైనా పాల్గొని ఉంటే దేవునితో ఒప్పుకొనుట ( 1యోహాను 1:9) ద్వారా వాటినుండి విడుదల పొందవచ్చును. అలాగే పాపంవలన దయ్యాలకు ఏదైనా చోటును కల్గించి ఉంటే వెనక్కి తీసుకోవలెను.

**పదాజ్ఞలు:** దయ్యాలతో మన పోరాటంలో మరో ముఖ్యమైన లేఖన భాగం - పదాజ్ఞలు ( నిర్గమ 20:4-5). ఎలాంటి విగ్రహాలను చేసుకోకూడదని ఆజ్ఞాపించిప తరువాత దేవుడు దానికి కారణాలును ఇస్తున్నాడు - ఏలయనగా నీ దేవుడైన యెహోవానైన నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించువారి విషయంలో మూడు నాలుగు తరముల వరకు, దండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుచు నన్ను ప్రేమించి నా ఆజ్ఞలు గైకొనువారిని వెయ్యితరములవరకు కరుణించువాడనై యున్నాను (నిర్గమ 20:4-5). మన పితరుల పాపాలకు దేవుడు మనలను బాధ్యులను చేయడు (ద్వితియో24:16) అయితే వీరి పాపాలకు సంబంధించిన పర్యవసానాలు తరతరాలకు సంక్రమిస్తాయి (యెహె 18:2). పాపాలకు (వ్యక్తిగత పాపాలు) మరియు పాపం (అన్ని పాపాల సమ్మేళనం) కు తేడా కలదు.

పాపము ఒకతరం నుండి మరో తరానికి చేరేది దయ్యాల నియంత్రణ వలన. ఒక వ్యక్తి దయ్యాలచే పీడింపబడుటకు ఒప్పుకుంటే, ఆ దయ్యం అతన్ని అతనికి కల్గివున్న అంతటి తన స్వాధీనంలోకి తీసుకుంటుంది. వారికి బిడ్డలు పుడితే ఆ బిడ్డలను కూడా పీడిస్తుంది (నిర్గమ 34:6-7; ద్వితియో 5:8-9) లేఖనాలలో అనేక ఉదాహరణలు కలవు (నెహెమ్యా 1:4-9; యిర్మీయా 14:20; దానియేలు 1:1-19). యేసునామంలో ప్రార్థనచేసి విడుదల కల్గించే దాక ఇది తరతరాలుగా కొనసాగుతూనే ఉంది. విశ్వాసులముగా యేసునామంలో విడుదల కల్గించే అధికారం మనకుంది ( 1 కొరింథీ 7:14).

**నేటి పాఠం**: ఒక వ్యక్తి దయ్యాల ప్రభావానికి లొంగిపోతే, ఆ వ్యక్తి సంతతి కూడా దయ్యాల భారిన పడే అపాయం ఉంది. ఆ దయ్యం అతన్ని అతనికి కల్గివున్న అంతటి తన స్వాధీనంలోకి తీసుకుంటుంది. ఈ పాపాలు మూడు నాలుగు తరాల వరకు కొనసాగుతాయి (నిర్గమ 20:4-5; ద్వితియో 5:8-9; నిర్గమ 34:6-7). దయ్యాల బారిన పడుటకు <u>తరాల పాపలు</u> కారణమౌతాయి.

ఇది జ్యేష్ఠ కుమారుని విషయంలో నిజంగా జరుగును. దేవుడు ఈ కుమారుడు నా వాడని అంటున్నాడు (నిర్గమ 34:20). అయితే కేవలం జ్యేష్ఠకుమారునికే పరిమితం కాదు, ఏ సంతితియైన గురైయ్యే అవకాశం కలదు. నీ కుటుంబంలోని ఇతర సభ్యులలో, చిన్నాన్న, పెద్దనాన్న, అత్తలు, మామలు వారి పిల్లలలో వారికున్న సమస్యలే ఎదురౌతూ ఉంటే వారసత్వంగా దయ్యం వెంటబడుతుందని గ్రహించాలి. రక్త సంబంధులలో ఇది కొనసాగుతుంది. తన తల్లిని కొట్టె తండ్రిని చూసిన కొడుకు, పెద్దవాడైయ్యాక తన భార్యను కొడతాడు., అలాగే త్రాగుబోతు కొడుకు త్రాగుబోతుగా మారతాడు. దుర్వ్యసనాలు, ద్వేషం, భయం, గర్వం, ఇతరులను మోసం చేయడం, తిరస్కారం, లైంగిక పాపాలు, విపరీత ప్రవర్తనలు, మూఢనమ్మకాలు, చిల్లంగితనం ఒక తరం నుండి మరోతరానికి కొనసాగుతాయి.

తరతరాలుగా వస్తున్న బంధకాన్ని పాపలను గుర్తించి ఒప్పుకొనుట ద్వారా విడుదల పొందవచ్చును. యేసురక్తం రక్తసంబంధంకంటె శక్తివంతమైనది, యేసురక్తం క్రింది వాటిని తీసుకొని రావాలి (రోమా 5:15). “ కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను”( 2 కొరింథీ 5:17) అని ప్రకటించుము.. నీవు సహజ సంతతికాదని , మానవ నిర్ణయం వలన జన్మించలేదని, భర్తయొక్క ఇష్టప్రకారం కాదని కేవలం దేవుని వలన జన్మించావని ప్రకటించుము (యోహాను 1:13). అప్పుడు ఆ శాపాన్ని దీవెనగా మార్చుమని దేవుని అడుగుము (ద్వితియో 23:5).

**నేటి పాఠం**: కౌన్సిలింగ్ చేస్తున్నపుడు అలాంటి సమస్యలో వారి కుటుంబంలో ఎవరికైనా ఉన్నాయేమో కనుక్కొనుము. చిన్నప్పటినుండే ఇబ్బందిపడుతూ ఉంటే ఇది చాలా అవసరం. యేసురక్తం క్రింద వాటిని పెట్టి సాతానుకు ఇక ఎలాంటి చోటు లేకుండ చేయవచ్చును (రోమా 5:15). “ కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను”( 2 కొరింథీ 5:17) అని ప్రకటించుము తరాల బంధకాన్ని తెంచి విడుదల పొందవచ్చును, ఆ వకయక్తి అలాంటి పాపాలను చేయకుండా మానుకోవాలి. లేకపోతే ద్వారం తిరిగి తెరచుకుంటుంది.”నీవు వెళ్లి ఇక పాపము చేయకుము” (యోహాను 8:11).

వాగ్దాన భూభాగంలోకి ప్రవేశించక పోవడం. దేవుడు శక్తిని సమకూర్పును ఇచ్చినప్పటికీ, యూదులు భూభాగంలోకి ప్రవేశింపలేక పోయారు. ఎందుకంటె అప్పటికే అక్కడ నివశిస్తున్న ఆజానుబాహులను చూశారు. భయపడ్డారు. అందుకే దేవుడు ఐగుప్తునుండి వచ్చిన వారిని కాక 20 ఏండ్ల వయస్సుగల వారినే ప్రవేశింప జేశాడు, మిగతా వారంతా అరణ్యంలోనే 40 ఏండ్ల ప్రయాణంలో చనిపోయారు.

**నేటి పాఠం**: మోషేకాలంలో యూదులు వాగ్దాన భూభాగంలోకి ప్రవేశింపలేదు. <u>భయం మరియు విశ్వాస రాహిత్యం వారిని ఓడించింది.</u> వారు ఆధ్యాత్మిక విజయాన్ని గాని పరిపక్వతను గాని పొందలేక పోయారు. నేటికి భయం సాతాను యొక్క అతి గొప్ప ఆయుధము, ఈ భయమే అనేకమంది విశ్వాసులను ఆధ్యాత్మిక విజయాన్ని గాని పరిపక్వతను గాని పొందనీయడంలేదు. నీవు భయంతో సంఘర్షణలో ఉంటే పోరాటంలో గెలవాల్సిందే. బహుశా నీవు దానిని భయం అని పిలువక పోవచ్చును గాని, చింతనో, ఆందోళన అనో లేదా అతిగా పట్టించుకోవడమనో, వ్యసనమనో భావించవచ్చును. ఏ పేరుతో పిలిచిన అది భయమే. దేవుని వాగ్దానాలను నమ్మి విశ్వాంతో ముందుకు సాగిపోవాలి (సామెతలు 3:25; యెషయా 14:3; కీర్తన 34:4; యెహోషువ 1:9; 10:8; 23:9-11; లేవీ 26:8; నిర్గమ 14:13; 1 సమూ 17:45-47; 2 సమూ 22:33-35, 40-41; ఫిలి 4: 6-7; 4:13; 2 తిమోతి 1:7; నిర్గమ 14:13). వీటిలో కొన్ని వచనాలను వ్రాసిపెట్టుకొని, కంఠస్థం చేసి అవసరమైనప్పుడు వాడుకొనుము.

మన స్వాస్థ్యాన్ని స్వాధీన పరచుకొనుట: ఐగుప్తును విడిచిన యూదుల తరం వాగ్దాన భూభాగంలో ప్రవేశింపలేదు. అయితే తరువాత తరం వారు ప్రవేశించారు. సంఖ్యా 32:18-22 వారి విజయ రహస్యాన్ని తెలియజేస్తుంది. “ ఇశ్రాయేలీయులలో ప్రతి వా

డు స్వాస్థ్యము పొందువరకు మా ఇండ్లకు తిరిగి రాము" (సంఖ్యా 32:18-22). భూమిని స్వాధీనపరచుకొనుటకు వారు కంకణ ం కట్టుకున్నారు (సంఖ్యా 32:18). యుద్ధానికి ఆయుధాలను సమకూర్చుకున్నారు (సంఖ్యా 32:20). ఆ తరువాత దేవుని యం దు విశ్వాముతో ముందుకు సాగారు (సంఖ్యా 32:21). దేవుడు వారికి విజయాన్నిచ్చాడు (సంఖ్యా 32:22).

**నేటి పాఠం**: పాత నిబంధనలో యూదులు వారి శత్రువులపై చేసిన భౌతికక పోరాటం, నూతన నిబంధనలో మన శత్రు వులపై (శరీరము మరియు సాతాను) చేసే పోరాటానికి సాదృశ్యము. వారి భౌతిక దాఢులనుండి అనేక ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకోగలము. మొట్టమొదటిగా, విజయాన్ని సాధించాలనే సంకల్పం మనకుండాలి (సంఖ్యా 32:18). అందుకు తగిన మూ ల్యాన్ని చెల్లించుటకు సిద్ధపడిఉండాలి ( మత్తయి 16:24; వఱ్క 8:34; లూకా 9:23). దేవుడు నీకొరకు దాచివుంచిన వాటిని అ నుభవించుటకు నీవు ఎంత ఆసక్తితో ఉన్నావు? ఎంత ఖరీదైనా చెల్లించుటకు నీవు సిద్ధంగా ఉన్నావా?

**నేటి పాఠం**: సన్నద్ధుడవు కమ్ము! సర్వాంగ కవచం గురించి తెలుసుకొని ఏ విధంగా వాడాలో నేర్చుకొనుము (ఎఫెసీ 6: 10-20). ప్రతిరోజు దానిని ధరించుము, ఎప్పుడు తీసివేయకూడదు. విశ్వాసంతో ముందుకు సాగుము. నీకు సవాలుగావున్న శత్రువుపై దాడి చేయుము (సంఖ్యా 32:21). అయితే దేవుని శక్తితో చేయుము ( లూకా 10:17-20). నెమ్మదిగా ఉండకుము, పోరాటాన్ని తప్పించుకొనుటకు ప్రయత్నం చేయకుము. నీ బలహీనతలేవో, ఏ ఏ విషయాలలో శోధనకు తావుందో ఆయా విషయ ాలలో అప్రమత్తంగా ఉండుము. అప్పుడు దేవుడు అంతిమ విజయాన్నిస్తాడు (సంఖ్యా 32:22). వాగ్దాన భూమిని స్వాధీనపరచ ుకోవడమే యూదుల లక్ష్యం. పాపస్వభావం మన భూభాగం, దానిని లోబరచుకోవాలి, నియంత్రలోకి తేవాలి. దానిపై విజయం సాధించుటకు జీవిత కాలపు పోరాటం అవసరమైనప్పటికీ అది మనది.

ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ: ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు ఇమ్ము వాటిని నాకు పంపించండి. వాటికి కొన్ని సూచనలు సలహాలు ఇస్తాను.

1. అబ్రాహాము జీవితం మొత్తం అనేక పరీక్షలు మరియు దేవునియందు విశ్వాసముంచుటకు అనేకమైన అవకాశాలతో ఉంది.

2. ప్రస్తుతం నీవు ఎలాంటి పరీక్షను ఎదుర్కొటున్నావు?ఆయనను నమ్ముటకు ఎలాంటి అవకాశాలను ఆయన నీకు ఇసు న్నాడు ? వాటిలో నీవు గెలుస్తున్నావా? లేదా విఫలమౌతున్నావా?

3. అమాలేకీయులు (మన శరీరం) నిత్యం మన మీద దాడి చేస్తూనే ఉంటారు. నీ పాపస్వభావాన్ని బట్టి నీవు ఎక్కడ దాడికి గురౌచున్నావు? నీ బలహీనతలేవి?

4. నీ పాప స్వభావంపై విజయం సాధించుటకు నీవేమి చేయవలెను?

5. నీ కుటుంబంలో తరాల పాపాలను గురించిన లక్షణాలను చూస్తున్నావా? నీ కుటుంబస్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నీవు కూడా ఎదుర్కొంటున్నావా? విశేషంగా, తలిదండ్రులు లేదా తాత అవ్వలు?

6. అలాంటి ఏవైనా నీవు గమనించినట్లయితే ఈ క్రింది ప్రార్థన చేయుము:- " కృపగల తండ్రీ, నీ యెదుట నా తలిదండ్రుల మరియు పితరుల పాపాలను ఒప్పుకుంటున్నాను. అందరూ పాపులే గనుక వారు పాపం చేశారని నాకు తెలుసు కాబట్టి వారి పాపాలను బహిరంగంగా ఒప్పుకొనుచున్నాను. వారి పాపాలకై నేను విచారిస్తున్నాను, వారి పాపాలను యేసు రక్తంతో కప్పి వేయుమని, వాటి పర్యవసానాలను నాకు గాని , నా సంతతికిగాని సోకకుండా చేయుమని ప్రార్థిస్తున్నాను. యేసుక్రీస్తు నా పాపా లను తనమీద భరించాడు గనుక నాకు విడుదల కలదని ప్రకటిస్తున్నాను. నాకు వ్యతిరేకంగా పనిచేసే ప్రతి దయ్యాన్ని వదిలి

వెళ్లమని మరెన్నడు తిరిగి రాకూడదని ఆజ్ఞాపిస్తున్నాను. ఇప్పుడు నేను అడుగుచున్నాను, పరలోకపు తండ్రీ, నీ ఆత్మచే నింపుమని, నీకు మహిమగలుగునట్లు నా శరీరాన్ని నీతికి సాధనంగా, సజీవయాగంగా సమర్పిస్తున్నాను. ఇవన్నియు ప్రభువైన యేసుక్రీస్తు నామంలో, అధికారంతో చేస్తున్నాను, ఆమేన్!"

### 4. యెహోషువ (యెహోషువ)

బైబిలులో ఆధ్యాత్మిక పోరాటాన్ని గురించి వివరించే గ్రంథం యెహోషువ గ్రంథం.1కొరింథీ 10:1-13 ఈ విధంగా చెబుతుంది – ఐగుప్తును విడిచి వచ్చిన యూదులు తరువాత వాగ్దానం భూమిలో స్థిరపడినది మనకు దృష్టాంతంగా సంభవించిన వి. పాత నిబంధనలో సంభవించిన భౌతిక విషయాలు నూతన నిబంధనలో మనకు ఆధ్యాత్మిక సత్యాలను బోధిస్తాయి. యెహోషువ గ్రంథంలో ఇది నిజం.

ఆదికాండంలో రక్షణ అవసరతను చూస్తాం – మానవుడు పాపి. ఈ గ్రంథం ఏదేను తోటలో దేవుని సన్నిధితో ఆరంభమై ఐగుప్తులో యూదులు బానిసత్వంతో ముగిస్తుంది. నిర్గమకాండం నిర్దోశమైన రక్తం (పస్కా)తో విడుదలను మరియు అధికారంతో (ఎర్రసముద్రం తెరచుకోవడం మరియు మూసుకోవడం) గురించి తెలుపుతుంది. ఇప్పుడు విడుదల పొందారు గనుక ఏ విధంగా జీవించాలో వివరించే సూత్రాలను లేవీకాండం ఇస్తుంది. దేవుడు చెప్పిన విషయాలను పోరాటంలో వాడి ఏ విధంగా విజయంసాధించాలో సంఖ్యాకాండం వివరిస్తుంది. దేవునికి విధేయత చూపడంలో నేర్చుకున్న పాఠాలను ద్వితియోపదేశకాండం పునసమీక్ష చేస్తుంది. దేవుని బిడ్డలు గతం నుండి పాఠాలను నేర్చుకొని ముందుకు సాగాలి. ఆ తరువాత యెహోషువ వాగ్దాన భూభాగంలోకి ( వారి కొకకైన దేవుని పరిపూర్ణ చిత్తం) ప్రవేశించడం గురించి మరియు పోరాటం ద్వారా స్వాధీనపరచుకోవడం గురించి వివరిస్తుంది. మన జీవితంలో మనమున్న స్థితి ఇది: దేవుడు మనలను విమోచించాడు వాక్యాన్ని బోధించాడు. ఇప్పుడు మన జీవితాలపట్ల ఆయన పరిపూర్ణ చిత్తాన్ని మనం వెదకుచున్నాము, అయితే మనకోసం ఆయన దాచివుంచిన వాటిని పొందుటకు పోరాడాల్సి ఉంది.

**నేటి పాఠం**: నేడు మనకు అదే విధంగా జరుగుచ్నునది. – దేవుడు మనకు ఉచితంగా రక్షణ ఇచ్చాడు. ఆయన పరిపూర్ణ చిత్తంలో జీవిస్తూ ఉండగా సమాధానం. విశ్రాంతి మనకు అందుబాటులో ఉన్నాయి, అయితే ఆ ఆశీర్వాదాలను అనుభవించుటకు <u>మనం పోరాటం చేయాల్సిఉంది. </u>దేవుడు మనకోసం దాచి ఉంచిన వాటిని అనుభవించకుండా ప్రయత్నం చేసేది మన శరీర బలహీనతలు. మన పాప స్వభావంతోను మరియు సాతాను అతని సైన్యంతోను నిరంతరం మనం పోరాడాల్సిఉంది. శత్రువు స్వాధీనంలో వున్న భూభాగంలో మనం జీవిస్తూ ఉన్నాము, ఈ లోకాధికారిని పారద్రోలాలనే ఉద్దేశంతో, అతని ఆధీనంలోవున్న వారిని సాధ్యమైనంతమందిని విడిపించుటకు ప్రయత్నం చేస్తున్నాము. అయితే సాతాను మన ప్రతి ప్రయత్నాన్ని వ్యరేకిస్తాడు అనుకోండి!

దేవుడు వారికోసం సిద్ధపరచిన ఆశీర్వాదాలను అనుభవించకుండానే ఐగుప్తును విడిచిన తరం అవిశ్వాసం వలన చనిపోయారు. వారికి విశ్వాసము, విధేయత కొదువై యుండెను. వారి పిల్లలు అనుభవించారు. గత తరం ఎక్కడైతే ఆగిపోయిందో అక్కడనుండి నూతన తరం ఆరంభించాలి. వారి తలిదండ్రులు భయపడిన ఆజానుబాహులును వారు ఎదుర్కోవలసిఉంది. అయితే దేవుడిచ్చే సామార్థ్యంతోనే అది సాధ్యం.

**యోర్దాను నదిని దాటుట:** వరద ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు వారు మొదట యోర్దాను నదిని దాటాలి (యెహోషువ 3:15) మానవరిత్యా, నది దాటుటకు ఇది అనుకూల సమయం కాదు. మానవ జ్ఞానం దాటొద్దంటుంది. అయితే దేవుడు తన శక్తిని కనబరచుటకు ఈ సమయాన్నే ఎంచుకున్నాడు. దేవుని విధానాలు మన విధానాలు కావు (యెషయా 55:8-9) దేవుని అనుసరించి నదిని దాటునప్పుడు ఎలాంటి వ్యతిరేకత లేదని పించింది. ఎందుకంటె అక్కడ నివాసం చేస్తున్న కనానీయులు ఇది సరైన సమయం కాదు దాటుటకు అని భావించారు. అంతే కాదు అక్కకడ ఆహారం సమృద్ధిగా లభించే కాలం మరియు యూదుల ద్వా

రా దేవుని కార్యాలనుబట్టి కనానీయులు భయపడుచుండిరి (యెహో 5:1). దేవుడు ఎర్ర సముద్రాన్ని తెరచినట్లు క్రొత్త తరానికి యోర్దాను నదిని తెరచెను ( నిర్గమ 4:3). అయితే ఇప్పుడు ముందు నీటిలోకి కాలు మోపాలని ఆశించాడు ఆరిన నేలమీద నిలిచి చూచుట కాకుండా (యెహో 3:14-17). మన విశ్వాసంలో ఎదుగుతూ ఉండగా దేవుడు మన నుంచి ఎక్కువ విశ్వాసాన్ని ఆశిస్తాడు. అయితే వారు ప్రవేశించారు గాని తిరిగి వచ్చేందుకు వీలు లేదు!

**నేటి పాఠం**: దేవుడు వారికి అనుగ్రహించిన భూభాగాన్ని స్వాధీనపరచుకొని స్థిరపడుటకు నిరంతరం పోరాడాల్సి వచ్చింది. దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ యెహోషువ ప్రవేశించుటకు సిద్ధపడ్డాడు (యెహో 1:8) మరియు యేసును వెంబడించుట ద్వారా (యెహో 5:13-14) మనం కూడా దేవుని వాక్యాన్ని ధ్యానించాలి (కీర్తన 1:1-3) మరియు యేసును వెంబడించాలి (మార్కు 1:17; 2:14). మన తలిదండ్రుల విశ్వాసంపైన గాని మన పితరుల విశ్వాసంమీద గాని ఆధార పడకూడదు.

**ఎరికో యుద్ధం:** మొదటి యుద్ధం ఎరికో (యెహోషువ 5:12-6:27) గుర్తుపెట్టుకోవలసిన ముఖ్యవిషయ మేమంటే, అప్పుడు ఇప్పుడు ఏ రెండు యుద్ధాలు ఒకే విధంగా ఉండవు. ఎర్ర సముద్ర యొద్ద యూదులు ఊరకుండుడి దేవుని విడుదలను చూశారు (నిగ్గమ 14:3) గాని అమాలేకీయులకు వ్యతిరేకంగా ఆయుధాలను ధరించి పోరాడాల్సి వచ్చింది (నిర్గమ 17:9) ఎరికో యొద్ద కేవలం గోడల చుట్టూ ప్రదక్షణ చేయాలని దేవుడు చెప్పాడు, ఆయనే ప్రాకారాలను కూలగొడతానని చెప్పెను (యెహో 6: 1-3). దేవుని సన్నిధికి సాదృశ్యంగా ఉన్న నిబంధన మందసాన్ని వింబడించారు.

**నేటి పాఠం**: ప్రతి పోరాటం భిన్నంగా ఉంటుంది, ఒక దానికొకటి ఎలాంటి పొంతనే ఉండదు. ప్రతి సారి దేవుని నడిపింపును అనుసరించాలి. పోరాటానికి ఒకే ఒక మార్గమని లేదా శ్రేష్ఠమైన మార్గమని లేదు - దేవుని నడిపింపుకు సున్నితంగా ఉండాలి. తేలికైన మార్గం గురించి లేదా తప్పించుకొనుటకు చూడవద్దు. దేవునికి విధేయత చూపుట ద్వారానే విజయం. అవిధేయత ఓటమిపాలుజేస్తుంది.

గొప్ప ఎరికో మీద విజయం సాధించినప్పటికీ, చిన్న గుంపైన హాయి చేతిలో యూదులు ఘోరంగా ఓడిపోయారు. కారణం శిబిరంలో పాపం ఉన్నందున (యెహో 6:18-19;7:13). దేవునికి చెందిన దానిని ఆకాను దోచుకొని దాచుకున్నాడు. ఈ పాపం ఒప్పుకొని శిబిరం నుండి తొలగించబడింది. అప్పుడు మాత్రమే హాయి మీద విజయం చేకూరింది. మన జీవితంలో కూడా పాపం ఉంటే ఓటమే తప్ప విజయం చేకూరదు.

**నేటి పాఠం**: గుర్తుపెట్టుకొనుము, ఒక్కని పాపం మొత్తం కుటుంబంమీద, సంఘంమీద జాతిమొత్తమీద ప్రభావం చూపుతుంది. దోషితో పాటు నిర్దోషులు కూడా బాధపడతారు. క్రైస్తవులైన వారందరికి నేటికి ఇది వాస్తవం.

**నేటి పాఠం**: హాయి మీద విజయానికి పూర్తిగా క్రొత్త వ్యూహం వాడబడింది -పట్టణం వెనుక భాగంనుండి వారి మీద దాడి చేశారు. మాయమంత్రం ఏమి లేదు, మానవ నాయకునివలనైనది కాదు, విజయాన్ని గ్యారంటీ చేసే కర్మకాండ లేదు. దేవునినడిపింపును గ్రహించి పరిశుద్ధాత్మను అనుసరించడమే. నిన్ను నడిపించినట్లు ఇతరులను నడిపించడు ఇతరులను భిన్నంగా నడిపిస్తాడు. విజయం అనంతరం యూదులు కొంతసేపు సేదదీరి దృష్టిని భవిష్యత్ ప్రణాళికలపై నిలిపారు. యోర్దానుకు ఉత్తర దక్షిణ భాగాలపై పోరాడుటకు యూదులను ఐక్యపరిచే ప్రక్రియ జరిగింది.

**నేటి పాఠం**: సాతాను వ్యతిరేకత కొన్ని సార్లు విపరీతంగా పెరుగుతుంది. శత్రువు ఓటమిని అంగీకరించడు. దేవుని ప్రజలకు వ్యతిరేకంగా మరింత మందిని సమకూర్చుకొని బలంగా దాడిచేయుటకు ప్రయత్నం చేస్తాడు. గొప్ప విజయం తరువాత మరో గొప్ప పోరాటానికి తెరలేపబడును.

**యోర్దానుకు అవతలవున్న వారిని ఓడించుట:** మొదట యూదులు యోర్దానుకు అవతలవున్న వారిని ఎదుర్కోవలసి వచ్చింది (యెహో 9:1-2;10:5). వారి బలమైన శత్రువు భాహ్యమైనది కాదు అంతర్గతమైనది -భయం. అదే అపవాది మనలను ఓడించుటకు వాడే ఆయుధము గాని దేవుడు భయపడకుండా విశ్వాసాన్ని కలిగి ఉండమని స్పష్టంగా ఆజ్ఞాపించాడు (యెహో 10:11). విజయాన్ని చేకూర్చడానికి దేవుడు సూర్యున్ని సహితం ఆపాడు (యెహో 10:12-14).

దక్షిణంగా ఉన్న గిబియోనీయులు  మోసంతో గెలవాలని ప్రయత్నించారు. ఎంతో దూరం నుండి ప్రయాణం చేసి వస్తు న్నట్లుగా భ్రమపరచి, వారితో ఒప్పందం కుదుర్చుకొనుటకు ప్రతిపాదన చేశారు (యెహా 9:3-14). దేవుని ఆజ్ఞకు ఇది పూర్తిగా విరుద్ధమైనది.

**నేటి పాఠం**: నేరుగా శత్రువు మనతో గెలవనప్పుడు వ్యూహాత్మకంగా, మోసంతో గెలుచుటకు ప్రయత్నం చేస్తాడు. ఏదేను తోటలో మోసంతోను అబద్ధంతో ఆది దంపతులను పాపం చేయుటకు ప్రలోభ పెట్టాడు. మనం సత్యాన్ని తెలుసుకొని అన్వయిం చుకోవాలి లేదా అబద్ధం మనలను బందిస్తుంది, సత్యము మనలను స్వతంత్రులను చేస్తుంది (యోహాను 8:32).

**ఉత్తరభాగంలో వున్న వారిని ఓడించుట:** ఈ సమయంలో ఉత్తర భాగంలో వున్న వారు ఐక్యంగా బలపడిరి. (యెహా 1 1:1-5) ఉత్తరభాగంపై విజయం ఒక్కరోజున వచ్చింది కాదు. మెల్లగా క్రమంగా చేకూరింది. శత్రువు విరమించుకోలేదు, మరల యెహాషువ ఎదుర్కొనిన అంత గొప్ప సమస్య భయం. నేడు ఇదే భయం మనలను వెంటాడుతుంది. దేవుడు వారి విశ్వాస యాత్రలో ప్రోత్సాహించాడు (యెహా 11:6). వారు పోరాటం చేస్తుండగా వారికి విజయాన్ని చేకూర్చాడు.(యెహా 11:8) మనం కూడా పోరాటం చేయాలి అయితే విజయాన్నిచ్చేవాడు దేవుడే.

దేవుని ఆశీర్వాదాల స్థలమైన వాగ్దాన భూభాగాన్ని స్వాధీనపరచుకొని స్థిరపడుటకు చేయాల్సిన చివరి గొప్ప పోరాటం అనాకీయులతో, మోషే కాలంలో వారిని చూచి భయపడి యూదులు ముందుకు సాగలేకపోయారు (సంఖ్య 13:28; యెహా 1 1:21).

**నేటి పాఠం**: ఇది పున:పరీక్ష  మనం ఒకసారి ఓడిపోతే అదే శత్రువుతో మరల మరల పోరాడేలా చేస్తాడు మనం విజయ ం సాధించేంత వరకు. ఈ పోరాటం అన్నింటి కంటె కఠినమైనది ఎందుకంటె సాతాను శతవిధాల భూభాగంలోకి ప్రవేశించ కుం డా అడ్డుకున్నాడు. ఈ పాటికి యెహాషువ, కాలేబులు వృద్ధులైయ్యారు. అయినా వారు పోరాటం చేశారు చివరికి దేవుడు వారికి విజయాన్ని చేకూర్చాడు. మనం జీవించి ఉన్నంత వరకు ఎదుగుతూ, సేవిస్తూనే ఉంటాము.

**నేటి పాఠం**: యెహాషువ నుండి మనం నేర్చుకోవలసి పాఠాలు అనేకం ఉన్నాయి. యెహాషువ గ్రంథాన్ని ఎంతగా అధ్యయనం చేస్తే అంతగా లాభపడతాము.  కాబట్టి ఈ గ్రంథాన్ని పూర్తిగా క్రమంగా అధ్యనం చేయాలి. అతి స్పష్టమైన పాఠం ఏదనగా భయాన్ని  ముఖ్య ఆయుధంగా శత్రువు వాడి మనలను ఓడించుటకు ప్రయత్నం చేస్తాడు దానిని మనం గుర్తించి విశ్వాస ంద్వారా అధిగమించాలి (1 యోహాను 5:4-5). అంతేగాక ప్రతి పోరాటం భిన్నమైనదే, విజయానికి ఒకే విధమైన వ్యూహాలు ఉం డవు. పోరాటం నిరంతరం కొనసిగిస్తూ ఉండాలి, మధ్యలో విరమించుకోవద్దు, విజయ కోసం కేవలం దేవుని మీదే ఆధారపడాలి (యిర్మీయా 10:23; సామె 3:5-6; రోమా 8:28).

**నేటి పాఠం**: మన పోరాటాలను గెలుచుటకు దేవుడు మనకు కావలసిన ఆయుధాలను సరఫరా చేస్తాడు. ఆత్మ ఖడ్గం మరియు దేవుని వాక్యం మన దాడి చేసే ఆయుధాలు (మత్తయి 4:4; ఎఫెసీ 6:17).  దేవుని వాక్యాన్ని పఠించాలి, అధ్యయనం చేయాలి, కంఠస్థంచేసి వాడుకోవాలి.  నీకు దేవుని వాక్యం ఎంత తెలిస్తే అంత శక్తివంతంగా పోరాటాన్ని చేయగలవు.

**నేటి పాఠం**:  యెహాషువ గ్రంథంనుండి మనం నేర్చుకోగల మరో ముఖ్య పాఠం పోరాటం ఎన్నటికి ముగియదు. యూదులు వాగ్దాన భూభాగాన్ని క్రమక్రమంగా స్వాధీన పరచుకోవాలని దేవుని ప్రణాళిక (నిర్గమ 22:27-30; ద్వితి 7:21-22) ). చివరిగొప్ప పోరాటం ఆజానుబాహులతో అయినప్పటికి, చిన్న చిన్న పోరాటాలనెన్నో ఎదుర్కోవలసి వచ్చింది. యెహాషువ కా లంలో ఒకేసారి భూభాగాన్ని స్వాధీనపరచుకొని ఉంటే, అంత భూమిని ఒకేసారి వ్యవసాయం చేయలేక బీడుపడిపోయేది. అందు కు భిన్నంగా స్వాధీనపరచుకొనిన భూమిని సద్వినియోగపరచుకొని స్థిరపడిన తరువాత ముందుకు సాగిపోయారు. మనం కూడా ఒక్కో  పోరాటాన్ని దాటుకుంటూ ముందుకు సాగిపోవాలి.  నిరంతరం అభ్యాసంతో ముందుకు పోవాలని దేవుడు వారికి నేర్పించ ాడు.  పోరాటాన్ని కొనసాగించేలా వారు తమ పిల్లలకు నేర్పించాల్సి ఉంటుంది.

**నేటి పాఠం**: అదృష్టవశాత్తు, <u>పోరాటం నిరంతరం జరుగనప్పటికి,</u> అది వలయాలుగా వస్తుంది. ఒక్కసారి తీవ్రమైన పోరాటం, మరోసారి కొంత విరామం ఆ సమయంలో సన్నద్ధం కావడం, పున సమీక్షజరుపుకోవడం జరిగేది. ప్రతి నిమిషం ప్రతి రోజు నిరంతర పోరాటం జరుగలేదు. విశ్రాంతికి సమయం, ఎదుగుటకు సమయం, సంఘీభావానికి సమయం ఇచ్చి తరువాత పోరాటానికి సిద్ధపరిచేవాడు దేవుడు. దేవుడు నేడు కూడా అదే విధంగా వ్యవహరిస్తున్నాడు. మనకు కొన్ని సార్లు సవాళ్లు, మనం నేర్చుకున్న పాఠాలను అన్వయించుకునే సమయాలు, తరువాత పోరాటం వచ్చినప్పుడు సంసిద్ధంగా ఉండడం. పోరాటం ఆగదు అని అనుకోవద్దు ప్రతి పోరాటానికి ఒక ముగింపు ఉంటుంది పోరాటాలు వస్తూ పోతూ ఉంటాయి, వృక్షాలు జంతువుల మాదిరి మనం కూడా ఎదుగుతాము. అలాగే చిన్న పిల్లలు కూడా ఆ విధంగానే ఎదుగుతారు.

**యెహోషువ ముగింపు:** యెహోషువ తన గ్రంథాన్ని హృదయాంతరంగంలోంచి యూదులను బ్రతిమిలాడుతూ అన్య దేవతలను విడిచి ప్రభువుతట్టు తిరుగుడి అని చెబుతున్నాడు (యెహోషువ 24:14-15). కనానీయుల ఆరాధన చెడుతనంతోను దయ్యాలతోను నిండి ఉండెను. ఉదాహరణకు బయలు దేవత ముఖ్యమైన దేవుడు. బయలు అనగా ప్రభువు, యజమాని అని అర్ధం. వాతావరణానికి, ఫలసంపదను దేవుడు అని నమ్మేవారు మరియు అతని ఆరాధన రక్తసిక్తమై ఉండేది. దేవతలలో అతని భార్య అష్తారోతు దేవత ప్రముఖురాలు ( న్యాయాధి 2:13;3:7). ఆమె కూడా ఫలసంపదకు సంబంధించినామేయే. ఈమే పేరే ఈస్టర్‌గా వక్రీకరించబడింది, కుందేలను, గ్రుడ్లను, అమావాస్య పున్నమీల ప్రాధాన్యతలను గుర్తించే ఆచారాలు వాడుకోలోకి వచ్చాంయి. అయితే దేవుడు వారి అనైతికతతోను, కీడుతోను, దయ్యాల ప్రేరిత ఆరాధనను బట్టి ఆరాధించే వారికి మరణ దండనను ఆదేశించాడు

**నేటి పాఠం**: పాలస్తీనా పోరాటం కేవలం యూదులు మరియు కనానీయుల మధ్య కాదు, వాస్తవానికి ఇది సాతాను మరియు దేవుని మధ్య, వెలుగు రాజ్యం మరియు చీకటి రాజ్యం మధ్య, కనానీయుల దేవతలు అనైతికతతో కూడిన దుష్టత్వానికి మూలం. వారి విశ్వాసం ఎంతో భయంతో నిండిఉన్నది. వారి శరీరాశలతో కూడిన ఆరాధన యూదులను ఆకర్షించింది. అలాంటి వారితో ఎలాంటి సంబంధాన్ని కలిగి ఉండకూడదని, వాటిని నాశనం చేయాలని దేవుడు కచ్చితంగా ఆజ్ఞాపించాడు (యెహో 24:14-15). తరువాత వెయ్యిసంవత్సరాల వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ తప్పుడు మతాన్ని వాడి సాతాను దేవుని ప్రజలను శోధించి, నిజ దేవుని నుండి తప్పించి , ఆయన తీర్పుకు గరైయ్యేలా ప్రయత్నం చేస్తాడు. వారు అబద్ధ దేవతలను ఆరాధించినప్పుడు వారు నిజానికి వారి వెనుకాల వున్న దయ్యాలను ఆరాధిస్తున్నారు ( 1 కొరింథీ 10:20) తరువాత కాలంలో ఈ పాపాన్ని బట్టి యూదులు తమ భూభాగంనుండి తరిమివేయబడినారు. ఆ విధంగా సాతాను విజయాన్ని సాధించాడు. ఆ విధంగా దేవుని ప్రజలకు మరియు శత్రువుకు ప్రతినిధులుగా వున్న వారి మధ్య జరిగే సంఘర్షణ కేవలం మానవుల మధ్య జరిగేది కాదు అని అది పరలోకంలో దేవునికి సాతానుకు మధ్య జరిగే పోరాటానికి ప్రతిబింబంగా చూడాలి.

## 5. న్యాయాధిపతులు (న్యాయాధిపతులు)

యెహోషువ మరణానంతరం ఇశ్రాయేలు దేశాన్ని న్యాయాధిపతులు పాలించారు. యెహోషువ మరణం నుండి మొదటి రాజు సౌలు వరకు 300 ఏండ్లు ఈ కాలంలో న్యాయాధిపతులు పాలించారు. ఈ కాలంలో కూడా పోరాటాలు జరిగియి. అయితే యెహోషువ కాలంలో యూదులు దేవుని సహాయంతో విజయాన్ని సాధిస్తే, వారి అవిధేయత మరియు పాపం వలన న్యాయాధిపతుల కాలంలో భయంతోను బంధకాలలోను ఇబ్బంది పడ్డారు. ఈ గ్రంథంలో ఏడు తిరోగమన వలయాలను, ఓడిపోవడం, పశ్చాత్తాపపడం, పునరుద్ధరించబడం చూస్తాం. దేవుని సేవించుటకు వారు ఇష్టపడని కారణంగా వారు శుత్రువులపై విజయాన్ని చవిచూడలేకపోయారు.

న్యాయాధిపతుల గ్రంథంలో ఒక విషయాన్ని గమనించాలి – దేవుడు కొంతమంది కనానీయులను అక్కడక్కడ ఉంచి తరువాత తరం యూదులు తమ పోరాట పతిమను కనబరచుకునే వీలు కల్గించారు. అయితే వారు దేవుని అనుసరించకుండా వారు తమ స్వంత బలాన్ని నమ్ముకున్నారు. దేవుని సహాయం లేకుండా వారు విజయాన్ని సాధించలేరు. ఎప్పుడైతే వారు దేవునికి విధేయులైనారో అప్పుడు వారికి విజయం చేకూరింది. సమ్సోను దీనికి తగిన ఉదాహరణ (న్యాయా 14-15 అధ్యాయాలు). అలాగే వారు తమ స్వంత బలంతో పోరాడినప్పుడు ఫిలిష్తీయులు మరియు కనానీయుల చేతిలో యూదులు ఓటమిపాలైయ్యారు

(న్యాయా 4:1-2). ఒక్కసారి మందసాన్ని ముందుపెడితే అదృష్టం కలిసి వస్తుందిని భావించారు (న్యాయా 4:3) అయితే వారుఓటమి పాలైయ్యారు 40 సంవత్సరాలు మందసం పరులపాలైంది.

**నేటి పాఠం**: మన ఆధ్యాత్మిక పోరాటాన్ని తేలికగా తీసుకోకూడదు. మనం బలమైన శత్రవును కలిగి ఉన్నాము. మన స్వంత శక్తితో జయించలేము. సమస్యలలో వున్నప్పుడు దేవుని తురుపుముక్కలా, మంత్ర దండండా బయటికి తీసి వాడుకోవడానికి ప్రయత్నించకూడదు. మనం దేవునికి విధేయత చూపుటకు కట్టుబడి ఉండాలి, మన ఆలోచనలో, నిర్ణయాలలో ఆయనకే ప్రాధాన్యతనివ్వాలి. ఆచారాలమీద, పద్ధతులమీద కాక ఆయనయందు మనం విశ్వాసముంచాలి.

## ఈ. ఐక్య రాజ్యం

ఇశ్రాయేలు దేశంగా దేవునికి వ్యతిరేకంగా మారినప్పుడు, న్యాయాధిపతుల కాలంలో ఓటమి తరువాత ఓటమి ఎదురైనప్పుడు వారు తమ సమస్యల పరిష్కారం కోసం లోకం వైపు తిరిగారు. దేవున్ని వారి రాజుగా, కాపాడే వానిగా తిరస్కరించి, వారు ఇతర దేశాల ప్రకారం మానవ రాజు కావాలని కోరారు. అప్పుడు వారికి శాంతి భద్రతలు కలుగుతాయని వారు అనుకున్నారు అయితే వారు పప్పులో కాలేశారు. తరువాత 120 ఏండ్లు ముగ్గురు రాజులు, సౌలు, దావీదు, సొలోమోను పరిపాలించారు.

### 1. సౌలు (1సమూ 1-15)

ఇశ్రాయేలు మీద సౌలు మొట్టమొదటి రాజు, దేవుడు అతన్ని ఎంపిక చేశాడు ఎందుకంటె ప్రజల కోరికకు తగిన వాడు. సౌలు ఆజానుబాహుడు, సుందరుడు ( 1సమూ 10:23-24) యూదులకు కావసింది బాహ్యరూపమే. సౌలు దేవుని వెంబడించలేదు. గర్వం, అభద్రతాభావం అతన్ని స్వార్థపరునిగాను, నియంతగాను మార్చింది. అతని అభద్రతాభావం మరియు భయం అతన్ని దయ్యాల ప్రభావానికి గురిచేసింది.

**దురాత్మ పట్టుట మొదటి దశ:** మొదట దశ ఎంతో తేలికపాటిగా ఉంటుంది. సౌలు దురాత్మచే పీడింపబడినప్పుడు దావీదు సంగీతం ఉపశమనాన్ని ఇచ్చింది (1 సమూ 16:14-23). భయం, అసూయ మరియు గర్వం అనే పాపాల వలన అతడు దురాత్మబారిన పడెను. భయము కోపంగాను ఆవేశంతో ఊగిపోయేవానిగాను మార్చివేయగా మరింత దురాత్మ ఆధీనంలోకి వెళ్లిపోయి మరింత భయాందోళను గురైయ్యాడు (1 సమూ 18:10-22;19:9-10; 20:30-33). దావీదు వీణ చేతపట్టుకొని వాయిస్తూ పాడినప్పుడు అతనికి ఉపశమనం కలిగెను.

**నేటి పాఠం**: మనలను కాపాడే బాధ్యతను దేవుడు దేవదూతలకు అప్పగించాడు. అయన ఈ కార్యాన్ని అస్తవ్యస్తంగా కాకుండాఎంతో పగడిబంధిగా నిర్వహిస్తాడు,. అలాగే సాతాను కూడా దురాత్మలను ఆ విధంగానే ఏర్పాటు చేస్తాడు. కొన్ని దురాత్మలను మనలను మన కుటుంబాలను ఓడించే ఉద్దేశంతో నియమించాడు. ఆ దురాత్మలకు మన బలహీనతులు తెలుసు కాబట్టి వారికే మన మీద దాడిచేసే పనిని అప్పగిస్తే విజయవంతంగా దాడిని చేస్తాయి. దురాత్మలు ఇలాంటి దాడులు చేయుటలో వేలాది సంవత్సరాల అనుభవం ఉంది. వారికంటె దేవునికి మన గురించి ఇంకా బాగా తెలుసు కాబట్టి మనకు సహాయం చేయుటకు, విజయాన్ని చేకూర్చుటకు తగినవాడు.

**నేటి పాఠం**: పాపం దురాత్మలకు ద్వారం తెరుస్తుంది. పాపభూయిష్టమైన కోరిక ప్రార్థనల్లాంటిది, వెంటనే దురాత్మలు దానిని నింపుటకు సిద్ధంగా ఉంటాయి. అనగా మన మనసులోని ఆలోచనలను వెంటనే నెరవేర్చుతారు. ముఖ్యంగా కోపము దురాత్మల బారిన పడుటకు ద్వారం తెరచును ( ఎఫెసీ 4:26-27; మత్త 18:34; 2 కొరింథీ 2:10-11). స్వచ్ఛందంగా స్వీయనియంత్రను కోల్పోతాము కోపం ప్రార్థనగా మారిపోతుంది, దురాత్మలు ఇదే అదనుగా చేసుకొని మరింత ఉద్రేకాన్ని పెంచుతాయి. కోపాన్ని పాపంగా భావించి దురాత్మలకు తెరచిన ద్వారాలను వెనక్కి తీసుకొనుము.

**నేటి పాఠం**: దురాత్మలమీద విజయాన్ని సాధించుటకు క్రైస్తవ సంగీతం ఉపకరిస్తుంది (ఎఫేసీ 5:19; కొలొ 3:16). మన మనస్సును, ఆలోచనలను దేవుని సత్యంలో నింపడమే కాకుండా, యేసు నామాన్ని స్తుతించడం దురాత్మలకు ఇష్టం ఉండదు. స్తుతిఆరాధన జరిగే చోటులో కూడా దురాత్మలు నిలువవు. నీ వెప్పుడైన దురాత్మ బారినపడితే సంగీతంతో యైసును స్తుతిస్తే గొప్ప విడుదల కలుగును. చెడ్డ కలలతో బాధపడేవారు నిద్రకు ఉపక్రమించేముందు స్తుతి కీర్తనలు పాడడం, గదిలో శ్రావ్యమైన సంగీతం పెట్టుకోవడం శ్రేయస్కరము. నీ ఇంటిలో ఒక భాగం లేదా నీ ఆస్తిలో కొంత భాగం దురాత్మల బారిన ఉన్నట్లయితే, అక్కడ రోజంతా స్తుతికీర్తల సంగీతం వినిపించేలా చేయుము. అలాగే చీకటి లేకుండా వెలుతురు ఉండేలా ఎప్పుడు బల్బు వెలిగేలా చేయుము, ఎందుకంటే దురాత్మలకు చీకటి ఇష్టం, వెలుగంటే భయ.

**రెండో దశ– దురాత్మలచే పీడింపబడుట:** సౌలు రెండవ దశలో, సంగీతాన్ని వాయిస్తూ ఉండగా దావీదును చంపుటకు మరింత ఉగ్రుడైయ్యేవాడు (1 సమూ 18:10–11; 19:7–17; 20:30–33). దేవుని స్తుతించడం, సంగీతాన్ని వినిపించడం దురాత్మలకు ఇష్టం ఉండదు, అలా కాకుండ ఉండుటకు శాయశక్తుల కృషిచేస్తాయి. ఈ దశలో వున్నవారువారి పాపస్థితిలో హింససాత్మకంగాను, లోభంతోను, కామంతోను వ్యవహరిస్తారు.

**నేటి పాఠం**: దురాత్మలు ఎక్కడ ఉంటాయో అక్కడ హింస, ఉగ్రత ఉంటుంది, నియంత్రణ ఉండదు వారి ప్రవర్తన వారి ఆధీనంలో ఉండదు. అలాంటి స్థితినుండి స్వంత ప్రయత్నం ద్వారా బయటపడలేము కేవలం పాపాన్ని ఒప్పుకోవడం ద్వారానే, నీ జీవితంలో దురాత్మల చర్యలను గద్దించుట ద్వారానే విడుదల పొందగలము. అటుతరువాత ఆ ఖాళీని దేవుని ప్రసన్నతతో నింపమని కోరాలి. అప్పుడు దేవుడు మన పక్షాన పోరాడి మనకు విజయాన్ని చేకూర్చుతాడు.

**మూడో దశ– దురాత్మలచే పీడింపబడుట:** సౌలు జీవితంలో మూడవ దశను చూద్దాం. సలహా కోసం కర్ణపిశాచ విచారణ నిమిత్తం ఎన్డోరుకు వెళ్లడంతో, భక్తిహీనమైన ప్రవర్తన బయటపడింది ( 1సమూ 28:8–15). దేవుడు అలాంటి వాటిని నిషేధించాడని తెలిసినప్పటికీ (ద్వితి 18:9–13). తన భవిష్యత్‌ను సమూయేలు ద్వారా తెలుసుకొనుటకు చనిపోయిన వానిని రప్పించమని అడుగుటకు అక్కడికి వెళ్లాడు. దురాత్మలు సమూయేలు రూపంలో ప్రత్యక్షమైతావని అనుకొన్నాడు గాని దేవుడు సమూయేలునే పంపించాడు. ఇది చూసి సౌలు కంగుతిన్నాడు. భవిష్యత్‌ను కోరుకున్నాడు గనుక చెప్పాడు అయితే అవిధేయత వలన మరణాన్ని ఎదుర్కొన్నాడు.

**నేటి పాఠం**: దేవుడు మనకోసం ప్రణాళికను కలిగి ఉన్నాడు –జీవము, సమాధానము, ఆనందము. సాతాను కూడా ప్రణాళి కలిగి ఉన్నాడు –కష్టాలు, వినాశనం మరియు మరణము. అయితే దేవుడు అనుమతించినంత మట్టుకే సాతాను చేయగలడు (యోబు) అలాగున గాకపోతే క్రైస్తవులందరూ చనిపోయేవారు. దురాత్మలు వారు చేసేది మన మంచికే నన్నట్లు ఒప్పించుటకు ప్రయత్నం చేస్తారు గాని ఏదేను తోటలో వలె మన వినిశనానికే సాతాను మోసం చేస్తాడు (యోహాను 8:44).

**2. దావీదు (1సమూ 16– 1రాజులు 2)**

దావీదు దేవుని హృదయానుసారి (1 సమూ 13:13–14). దేవుని శక్తిచేత దావీదు సింహాన్ని మరియు ఎలుగుబంటిని చంపేశాడు. అలాగే గొల్యాతును కూడా (1 సమూ 17:45–47). బత్షెబతో అతడు పాపం చేసినప్పుడు ఆ తరువాత దానిని కప్పివేసే ప్రయత్నం చేసినప్పుడు పతనం ఆరంభమైంది. అది మోసపు విధానం అతని జీవితం ఆరంభములోనే మొదలైంది. దురదుష్టవశాత్తు, అనేక మంది భార్యలను పెండ్లిచేసుకొని కాముకత్వాన్ని బయలుపరచుకున్నాడు. సాతాను సంవత్సరాలుగా ఉచ్చు బిగిస్తూనే ఉన్నాడు. బత్షెబతో పాపం చేయడంతో అది బయలుపడ్డది. బహిరంగ దాడులలో విజేతగా నిలిచాడు గాని సాతాను ఉచ్చులో ఇరుక్కొని పోయాడు. అందుకే అతి చిన్న పాపమైన మనలో ఉండకుండా జాగ్రత్తగా ఉండాలి,వెంటనే ఒప్పుకొని తప్పుకోవాలి.

దావీదును సాతాను మోసపరచి ఓడించిన మరో సమయం –ఇశ్రాయేలీయుల జనాభాను లెక్కించుటకు సాతాను దావీదును ఉసిగొల్పింది (1దిన 21:1). దావీదు గర్వంతో యోవాబు సలహాకు వ్యతిరేకంగా సాతాను ప్రేరణచే సైన్యాన్ని లెక్కించాడు

(1దిన 21:2-7). దాని కారణంగా దేవుడు ఇశ్రాయేలీయులను తెగులుచేత శిక్షించెను (1దిన 21: 8-9). అనేకులను చంపుటకు దేవుడు దూతకు అనుమతినిచ్చెను (1దిన 21:14-27). దురాత్మవలననా, లేదా దేవ దూత వలెననా ఈ మరణాలు జరిగినవి? ఏది ఏమైనా సాతాను దావీదు మనసులో లెక్కించాలనే ఆలోచన పెట్టడం మూలాన దేవుని అనుమతితోనే ఇన్ని మరణాలు జరిగాయి.

**నేటి పాఠం**: క్రైస్తవుడు పడిపోవుటకు సాతాను అనేక ఏండ్లుగా వల పన్నుతూ ఉంటాడు. పాపం ఉన్నా ఫర్వాలేదు, అది అంత గొప్ప విషయం కాదు అనుకుంటాము, గాని అదే పెద్ద విషయమై కబలించే వరకు ఓపికతో సాతాను కనిపెడుతూ ఉంటాడు. దురాత్మలు ఎంతో తెలివితో వ్యవహరిస్తాయి, దేవుని జ్ఞానము మరియు సహాయంతో మనం విజయం సాధించగలము. ఒక అంగుళం కూడా చనువు ఇవ్వకూడదు. ఎంత చిన్న పాపమైనా నిర్లక్ష్యం చేయకూడదు అదే పెద్దదై మ్రింగివేస్తుంది. నిరంతరం నిన్ను పడేయలని కాచుకొని కూర్చుంటాయి, ఏ మాత్రం సందు ఇచ్చినా మనలను ఓడిస్తాయి. పెద్ద పోరాటాలకు మనం సిద్ధంగా ఉన్నప్పుడు చిన్నపాపాన్ని వాడి మనలను ఓడిస్తాడు (1 తిమోతి 3:7; 2 తిమోతి 2:26).

**3.సొలొమోను ( 1రాజులు 2-7)**

సొలోమోను ఎంత జ్ఞానియైనను, సంపన్నుడైనను, తన తండ్రివలె అనేక మంది స్త్రీలను పెండ్లి చేసుకొని మోసంచేత, చిక్కుల్లో ఇరుక్కొని పోయి తన పతనాన్ని తానే తెచ్చుకున్నాడు ( 1రాజులు 11:3). దావీదుకు మించి అతడు స్త్రీలోలుడై విగ్రహారాధనకు లొంగిపోయాడు (1 రాజులు 11:4). అన్ని కలిగివుండి కూడా ఓడిపోయాడు.

**నేటి పాఠం**: మనకు దగ్గరగా ఉన్నవారు మనలను తప్పుదోవ పట్టించి, ఆదాము హవ్వల వలె మనలను పాపంలో పడేయ వచ్చును (ఆది 3:6), శారా,అబ్రాహామువలె (హాగరు వలన కుమారుని కనడం) దేవుని శపించి మరణం కమ్మని పలికిన యోబు భార్యవలె (యోబు 2:9). నీకు సమీపంగా ఉన్నవారు నిన్ను శోధించి సత్యానికి దూరంగా ఉంచితే, దేవుడు నిన్ను ఏమి చేయమని కోరుతున్నాడో దానిని చేయుటకు సిద్ధంగా ఉండుము.

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:** ఈ క్రింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబులు ఇమ్ము వాటిని నాకు పంపించండి. వాటికి కొన్ని సూచనలు సలహాలు ఇస్తాను.

1.యెహోషువ గ్రంథంలో నమోదు చేయబడిన అనేక భౌతిక పోరాటాలలో నీవు నేర్చుకున్న ముఖ్యమైనపాఠాలేవి? నీ స్వంత మాటలలో క్లుప్తంగా వ్రాయుము.

2. నీవు ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆధ్యాత్మిక పోరాటాలేవి? వీటిమీద జయం సాధించుటకు యెహోషువ గ్రంథం నుండి ఏ పాఠాలు నీకు సహాయపడగలవు?

3. ఇశ్రాయేలీయులు ఎందుకు యెహోషువ కాలంలో విజయాలను సాధించి. న్యాయాధిపతుల కాలంలో ఓటమి పాలైయ్యారు? ఈ రెండు కాలాల మధ్యవున్న తేడా ఏమిటి?

4. సౌలుమీద దాడి చేయుటకు ఒక పథకాన్ని, దావీదుమీద దాడి చేయుటకు ఒక పథకాన్ని దురాత్మలు కలిగి ఉండిరి, ప్రతి పథకాన్ని క్లుప్తంగా వివరించుము?

5. నిన్ను ఓడించుటకు సాతాను ఎలాంటి పథకాన్ని వేస్తున్నాడు?

## యఫ్. విభాగింపబడిన రాజ్యం

దేవుని చిత్తానికి బయట చేసే ప్రతి కార్యం విఫలమౌతుంది. రాజును కలిగివుండుట వలన వారి కష్టాలు తీరలేదు అందుకు భిన్నంగా దేవుడు చెప్పినట్లే అధిక మైయ్యాయి. దేవునికి ఇవ్వవలనసిన స్థానాన్ని దేవునికి ఇవ్వకుండా స్వార్థాన్ని, లోభాన్ని ముందుంచారు. కొంత కాలానికే రాజ్యం రెండుగా విడిపోయింది – ఉత్తర భాగం (10 గోత్రాలు) ఇశ్రాయేలుగాను, దక్షిణ భాగం (రెండు గోత్రాలు) యూదయగాను విడపోయాయి. రెండు వందల సంవత్సరాల తరువాత ఉత్తర భాగం చెరగొని పోబడింది, తరువాత 150 సంవత్సరాల అనంతరం యూదయ ప్రాంతం కూడా చెరలోనికి వెళ్లింది. అయితే ఇవేవియు దేవుని మందస్తు హెచ్చరికలు లేకుండా జరుగలేదు.ఏలీయా అలాంటి వారిలో ఒకడు, వారు దేవుని వైపు తిరుగమని అనేక మారులు హెచ్చరించారు.

### 1. ఇశ్రాయేలు మరియు యూదా (1రాజులు 12– 2 రాజులు 24)

**ఏలీయా మరియు బయలు ప్రవక్తలు:** సాతాను అతని దురాత్మలు రక్తాన్ని, బాధను, శ్రమలను మరియు మరణాన్ని ప్రేమిస్తారు. అందుకు భిన్నంగా దేవుడు జీవాన్ని, వెలుగును, సమాధానాన్ని మరియు ఆనందాన్ని కోరుతాడు. వినాశనము మరియు ఇబ్బందులు సాతాను మరియు దురాత్మల క్రియల లక్షణాలు. ఇశ్రాయేలులో అన్య మతాచారాలు రక్తంతోను, శ్రమతోను, మరణంతోను నిండి ఉండేవి. బలిపీఠాన్ని వెలిగించుటకు బయలు ప్రవక్తలు తమను తాము గాయపరచుకుంటే, ఏలీయా తన విశ్వాసాన్ని చాటి బలిపీఠం మీద నీళ్లను క్రుమ్మరించి మరీ ఆకాశంనుండి అగ్నిదిగి వచ్చి బలిపీఠాన్ని అంటించేలా చేశాడు (1 రాజులు 18:28). వారు వారి దేవత కోసం నిర్దోషుల రక్తాన్ని ఛిందించేవారు. చిన్న బిడ్డలను బలిచ్చేవారు, రక్త దాహాన్ని ఆ విధంగా వారి దేవతలు తీర్చుకునేవారు (యిర్మీయా 32:35; 2 రాజులు 16:3; 17:17; 21:6; యెహె 20:31). దురాత్మలం బలులను కోరతారు వారు హింసపెట్టడంలో సంతోషిస్తారు, ఇబ్బందులపాలు చేయడము మరియు మరణాన్ని తీసుకొని వచ్చుటకు ప్రయత్నిస్తారు. వారు యుద్ధాలను, తెగుళ్లను, ఉగ్రవాదాన్ని, ఆత్మహత్యలను, దుర్వినియోగాన్ని వాడి మరింత కీడును కలిగించుటకు ప్రయత్నిస్తారు.

**నేటి పాఠం**: సాతాను మరియు దురాత్మలు ఇంకా రక్తాన్ని, చీకటిని, శ్రమలను, కష్టాలను ప్రేమిస్తారు. చీకటిమీద దృష్టిని నిలిపే సంగీతం, చిత్రాలు, డ్రెస్‌లు మరియు జీవనశైలిమీద వారిమనుగడ ఆధారపడి ఉంది. మానవ రక్తం అంటే పిచ్చి అందుకే కోసుకోవడం, ఆత్మహత్య అంటే వారికిష్టం (మార్కు 5:5). బాధను మరీ ముఖ్యంగా నొప్పిని కలిగించుటకు ఇష్టపడతారు (మత్తయి 17:15). బహుశా నేడు పచ్చబొట్టులు పొడిపించుకొనుటకు జనాలు ఎగబడుచున్నది అందుకేనేమో ఎందుకంటె సూదులు గుచ్చుకొని శారీరకంగా నొప్పని భరించడం అదొక దురాత్మ కార్యమే. బైబిలు స్పష్టంగా పచ్చబొట్లు వేసుకోకూడదని నిషేధిస్తుంది (లేవీ 19:28).

**మోయాబీయుల మీద విజయం:** ఇశ్రాయేలీయులు మోయాబీయులను ఓడించి వారిని తమ ప్రాకారాలుగల పట్టణంలోకి తరిమి వేశారు. యూదులు దేవునినుండి పొందిన శక్తి సాతాను మరియు దురాత్మల బలంకంటె గొప్పది. అయితే మోయాబు రాజు తన జ్యేష్ఠకుమారుని పట్టణం ప్రాకారం మీద బలిచ్చాడు (2 రాజులు 3:25–27) అప్పుడు పోరాటం తారుమారైంది. వారు యూదులను తరిమివేసేంత శక్తిని పొందారు. తేడా ఎలాగు వచ్చింది? శక్తి ఎక్కడినుండి వచ్చింది? దురాత్మలను ఈ విధంగా చేసి ప్రసన్నం చేసుకోవడాన్నిబట్టి వారు శక్తిని పొందారు. యూదులు ఈ రహస్యాన్ని తెలుసుకొని దేవుని ఆశ్రయించినట్లయితే ఆయన వారిని మించిన శక్తిని వీరికి ఇచ్చి విజయాన్ని చేకూర్చేవాడు (1 యోహాను 4:4) వారు తమ స్వశక్తితో పోరాడి ఓడిపోయారు.

**నేటి పాఠం**: <u>మనం విజయాన్ని సాధించాలంటే మనం కూడా ఆధ్యాత్మిక పోరాటాన్ని తెలుసుకొని పాటించాలి.</u> శత్రువు ఏ విధంగా పనిచేస్తాడో తెలియక, ఆధ్యాత్మిక పోరాటం ఏ విధంగా పనిచేస్తుందో దాని సూత్రాలను తెలుసుకోకుండా చాలా మంది దేవుని ప్రజలు ఓటమితో జీవిస్తున్నారు (2 కొరింథీ 2:5–11).

పాత నిబంధనలోని ప్రతి పేజీలో సాతాను అతని బలగాలు పనిచేయడాన్ని మనం చూస్తున్నప్పటికీ, ఆయనకు విధేయులైన వారిలో దేవుని అధిక బలం పనిచేస్తుందనే విషయాన్ని కూడా చూస్తాం. ఐగుప్తులో ఫరో మంత్రగాళ్ల శక్తి కంటె మోషే ద్వారా దేవుని శక్తి గొప్పదని నిరూపించబడింది. ఆహాబు, యెజెబెలు కాలంలో బయలు మరియు అష్తారోతు ప్రవక్తల మీద ఏలీయా

విజయం మరో ఉదాహరణ (1 రాజులు 18: 16-46). అబద్ధ మతాల వెనుకాలవున్న దేవతలను దేవుడు తన బలాతిశయముతో ఓడిస్తాడు.

**అబద్ధ ప్రక్తలు:** అబద్ద ప్రవక్తలను దారి తప్పించుటకు దేవుడు దురాత్మకు అనుమతినిచ్చాడు. ఇతర విషయాల మాదిరి గానే ఆయన తన ప్రజలకు సమకూడి మంచి జరిగేలా చేశాడు (రోమా 8:28). ఎందుకు అనుమతి నిచ్చాడంటే ఆయన అను మతి లేకుండా ఎవరూ ఏమి చేయలేరు (1 రాజులు 22: 19-23). సాతాను ప్రేరేపితులైన ప్రవక్తల మాటలను రాజు విన్నప్పుడు స్వీయ నాశనాన్ని కోరుకుంటున్నాడని అర్థం (1 రాజులు 22:1-28).

**నేటి పాఠం**: తెర వెనుక దృశ్యాలను చూసినప్పుడు దేవుడు సాతాను కీడును మన మేలు కొరకు వాడుతున్నాడని తెలుస్తు ంది (రోమా 8:28). అబద్ధదురాత్మచే ఆహాబు రాజుకు తప్పుడు సందేశాన్ని పంపించి దానిని బట్టి మరణం అతని మీదికి వచ్చు ట చేత దేవుని తీర్పుకు గురైయ్యాడు (1 రాజులు 22: 19-23). దేవుడు సమస్తాన్ని తన ఉద్దేశాన్ని, ప్రణాళికను నెరవేర్చుకొనుట కు వాడతాడు (రోమా 8:28). కొన్ని సార్లు దేవుడు ఎందుకు మన ప్రార్థనలకు జవాబ్విడో మనకు అర్థం కాదు అయితే దేవుడు పూర్ణ నియంత్రణలో ఉన్నాడు. మానవునికి స్వేచ్ఛచిత్తాన్ని ఇచ్చినా సమస్తం సమకూడి మేలుకరంగా జరిగేలా చూస్తాడు.

**దేవుని ధన్యకరమైన నమ్మకత్వం:** దాడిచేసి ఓడించుటకు అష్షూరు రాజైనసన్హెరీబు వచ్చినప్పుడు హిజ్కియా రాజు లంచం ఇవ్వజూపగా , డబ్బులు తీసుకొని కేడా వారి మీద దాడిచేసి ఓడించెను (2 రాజులు 18:14-17). యెహోషాపాతు కూ డా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నాడు గాని అతడు దేవుని ఆశ్రయించాడు గనుక శత్రువులనుండి విడిపించాడు (2 దిన 20:17). అప్పుడు జాతిమొత్తం దేవుని స్తుతిస్తూ కృతజ్ఞతలు చెల్లించింది (2 దిన 20:12). ఎంతగానో హింసింపబడినప్పటికి, కొన్నిసార్లు మరణానికి అప్పగింపబడినప్పటికీ, దేవుడు వారిని విడిపించనప్పటికీ దేవునికి వారు నమ్మకంగా ఉన్నారు (హెబ్రీ 11:32-38).

**నేటి పాఠం**: కొన్ని సార్లు పాపంతో రాజీపడేలా శోధింపబడతాము. శత్రువు వత్తిడి ఎక్కువగా ఉందని అనిపించినప్పుడు పోరాటం తీవ్రమైనప్పుడు వెనుతిరుగుతాము, దేవునితో మనకున్న సమర్పణ విషయంలో వెనుకంజ వేస్తాము. దేవునిపట్ల మన కున్న విధేయత విషయంలో ఉదాసీనంగా ఉండి పోరాటం మాని విశ్రమించుటకు సిద్ధపడతాము. దీని వలన శత్రువుకు ఎక్కువ ప్రాధాన్యతవిచ్చినట్లు అవుతుంది. నీవేమి ఇచ్చిన అతను తీసుకుంటాడు గాని కొంత కాలానికి రెడింతల శక్తితో దాడి చేస్తాడు. శత్రువుకు లొంగిపోవడం పోరాటంనుండి కొంత ఉపశమనం పొందినట్లు అనిపించినా, ఆధ్యాత్మిక ఎదుగుదల ఉండదు, ఆత్మఫ లం ఉండదు, నిత్యత్వంలో బహుమానాలు ఉండవు, జీవితంలో సమాధానం ఉండదు. విజయం సాధించుటకు ఒకే ఒక దారి దే వునియందు నమ్మకం ఉంచి శత్రువుకు వ్యతిరేకంగా పోరాడడవే (ఎఫెసీ 6:11-14).

**దేవదూతలు విశ్వాసులను కాపాడుతారు:** గతంలో దేవుని ప్రజల పక్షాణపోరాడిన దేవదూతలు నేడు విశ్వాసులను కాపా డుతారు. మనకు తెలియకుండానే వారు మనలను కాపాడుతారు (హెబ్రీ 1:14; మత్తయి 26:53). వారిని మనం చూడలేము లేదా ఒక వేళ చూసిన మనుష్యుల్లాగానే కనబడతారు (హెబ్రీ 13:2). వారికి మనం ప్రార్థన చేయకూడదు ఎందుకంటె దేవుని రాజ్యానికి వ్యతిరేకంగా పనిచేసే చీకటి శక్తులతో పోరాడడంలో వారు తోటి యోధులు. మనమొక్కరమే సాతానుతోను అతని శక్తులతోను పోరాడడంలేదు అని తెలుసుకోవడం మంచిది.

**సాతాను ఓటమిని ప్రవక్తలు ముందే తెలిపారు:** సాతాను రాజ్యం విస్తరిస్తుందని, దేవుని రాజ్యం ఓడిపోతుందని అనిపిం చినప్పటికి, దేవుడు సాతాను ఓటమిని అనేకసార్లు ముందే తెలియజేశాడు (ఆది 3:15) దేవుడు యెషయా ప్రవక్త ద్వారా ఈ విధంగా శాసించాడు -సాతాను పాతాళములో ఒక మూలకు త్రోయబడతాడు (యెషయా 14:12-20) తరువాత వారు చెరపట్ట బడిన వారై గోతిలోకి చేర్చబడి బంధింపబడుదురు (వెయ్యేండ్ల పాలనలో పాతాళములో) (యెషయా 24:21-23). మూడవది, దేవుని వాక్య ఖడ్గంచే సర్పము లేదా, ఘటసర్పము (సాతాను) ( ప్రకటన 12:7-12) ఓడించబడుతుంది (ప్రకటన 19:15). దే వుని శక్తిచే సాతాను పరలోకంనుండి భూమ్మీదికి త్రోసివేయబడెను (యెహె 28:11-19).

**నేటి పాఠం**: ముగింపు దగ్గరపడుతూ ఉండగా, మరింత ఉధృతంగా పనిచేయుటకు దేవుడు సాతానుకు సమయమిచ్చాడ ం, సాతానుకు తన అంతిమ గతేమిటో తెలుసు. వారి భవిష్యత్ బాగుంటుందని దురాత్మలకు సాతాను తప్పుడు భరోసానిచ్చి మోస ంచేశాడు. వారు మన మీద దాడి చేసేటప్పుడు ఓడించడానికి వారి గతిని గురించే చెప్పే ప్రకటన గ్రంథంలోని లేఖనాలను చదివి వినిపించుము (ప్రకటన 20:1-3, 7-10). వారు పొందబోయే ఓటమిని గురించి, వారి మీద దేవుని అధికారం గురించి ప్రకట న చేయుము (1 యోహాను 4:4). దేవుని శక్తిచేత వారు ఓటమిపాలు కాబోతున్నారని, వారు ఆయన అధికారానికి విధేయత చ ూ పాల్సిందే అని తెలియజెప్పుటకు దేవుని వాక్యాన్ని వాడుము. మన అనుదిన జీవన పోరాటంలో దేవుడు శక్తిమంతుడని గుర్తు పెట్టుకొనుము.

## 2. చెరపట్టబడుట (2 రాజులు 24, యిర్మీయా, దానియేలు)

**ఇశ్రాయేలు మరియు యూదా చెరపట్టబడెను:** ఇశ్రాయేలు వారి పాపం వలన ఉత్తర భాగము తరువాత దక్షిణ భాగం చెరపట్టబడెను. వారు సాతాను బలగాలకు లొంగిపోవడమే కాకుండా వారితో పాటు కలిసిపోయారు. వారు కనానీయుల దురాత్మ దేవతలను ఆరాధించడం, నక్షత్రాలను ఆరాధించడం, తమ చిన్నబిడ్డలను విగ్రహాలకు బలివ్వడం క్షుద్ర ఆచారాలకు ఆకర్షితులై య్యారు ( 2రాజులు 17:16-18). పరిశుద్ధుడై దేవుడు తన స్వంత ప్రజలలో సహితం పాపాన్ని సహించడు (1 పేతురు 4:17).

**నేటి పాఠం**: కనానీయుల మతాలలో చిన్నబిడ్డలను బలివ్వడం అతి సాధారణం. సాతాను ఈ ప్రజలను ఏ విధంగా భయంకరంగా ఆవరించాడో ఈ ఆచారం చూపిస్తుంది. సాతాను మరియు దురాత్మలు నొప్పిని, శ్రమను మరణాన్ని కలిగించడం వారికి ఇష్టం, అంతే కాదు చిన్న పిల్లలను బలిచ్చేవారికి ప్రతిఫలాలిస్తారు (1 రాజులు 18:28; మార్కు 5:5, మత్తయి 17:15) ఈ భయంకరమైన ఆచారం సాతాను ఆరాధనకు, చేతబడులకు మూలం. గర్భస్రావం – ఆధునిక శిశుబలి. పెద్దల సౌఖ్యకోసం చిన్న పిల్లలు బలివ్వబడతారు. అమాయకులు భయంకరమైన, కౄరమైన మరణాలు జరుగుచున్నవి.

70 ఏండ్లు యూదులు వారి స్వస్థలంనుండి దూరంగా చెరపట్టబడినారు. బబులోనికి చెరపట్టబడిన యువకులలో ఒకడు దానియేలు. దానియేలు తన జీవితకాలమంతా ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమై యుండెను. ఆయన జీవితంలో జరిగిన ఒక సంఘటన ద్వారా పరలోక యుద్ధం గురించిన విలువైన సమాచారాన్ని చూస్తాం ( దానియేలు 10:2-14). అతని జీవితం చివరి దశలో, దేవుని జ్ఞానం కోసం ఉపవాప్రార్థన చేస్తుండగా, కొన్ని రోజుల వరకు ఎలాంటి జవాబు రాలేదు, ఒక దేవదూత అతనికి ప్రత్యక్షమై ప్రార్థన ఆరంభించిన దినమే దేవుడు తన సందేశంతో నన్ను పంపించాడు గాని 3 వారాల వరకు పారశీక అధికారి తనతో పోరాడుతూ ఆపివేశాడని చెబుతాడు. అప్పుడు మిఖాయేలు ఈ పోరాటంలో పాల్గొని దేవుడు పంపించిన సందేశాన్ని దాని యేలుకుచేరేలా చేశాడు. ఇది ఒక వింతగా అనిపంచినప్పటికి, మనం పోరాడే ఆధ్యాత్మిక పోరాటం గురించి తెలియజేస్తుంది. ఇలాంటిది మన చుట్టూకూడా జరుగుతాయి గాని మనం అంతగా గమనించలేము.

**నేటి పాఠం:** ఈ భాగంలో మనం నేర్చుకోవలసిన పాఠాలు అనేకం ఉన్నవి. మొదటిగా, సాతాను సైన్యం ఏ విధంగా వ్యవస్థీకరించబడిందో చూస్తాం. దేవుడు ఏ విధంగా దేవదూతల సైన్యాన్ని ఏర్పాటు చేశాడో సాతాను కూడా ఆ విధంగానే ఏర్పాటు చేసుకున్నాడు – మిలటరీ వ్యవస్థవలె. సైన్యంలో సైనికులవలె – జనరల్స్, కల్నెల్స్, మేజర్స్, లెఫ్టినెంట్, సెర్గెనెట్స్, కార్పోరెల్స్, ప్రైవేట్స్ మున్నగున్నవి (ఎఫెసీ 6:12). ఒక బలవంతునికి పని అప్పగించబడుతుంది, అతనికి సహాయం చేయుటకు దురాత్మలను నియమిస్తాడు (మత్తయి 12:25-29; దానియేలు 10:2-6, 12-14). వారు ఎలాంటి ప్రభావాలను కలిగిస్తారో వాటి పేర్లే వారికివ్వబడతాయి – "భయం", "కోపం", "కామం", "గర్వం", "మోసం " ల్లాంటివి. బలమైన దురాత్మ పారశీక రాజ్యాధిపతిగా పిలువబడతాడు. అతని క్రింద ఎన్నో దురాత్మలు పనిచేస్తారు. అన్ని దేశాల వారు, అన్ని గ్రూపలవారు, బారీ ఉద్యమాలు దురాత్మల వ్యవస్థ ప్రకారం ఏర్పాటు చేయబడి నడుచుకుంటాయి. అలాగే సంఘాలు, పరిచర్యలు, కుటుంబాలు వ్యక్తులు సహితం కూడ అలాంటి వ్యవస్థల ప్రకారం ఏర్పడినవే. దేవుని కోసం సేవ చేసేవారు ప్రత్యేక గుర్తింపును పొందుకుంటారు. ఈ విషయాలన్నింటిని తెలుసుకుంటే మనం ఏ విధంగా పోరాడాలో దేవుని శక్తి కొరకు, సంరక్షణకోసం ఏ విధంగా ప్రార్థించాలో మనకు అర్థ మౌతుంది.

**నేటి పాఠం:** ప్రార్థన ప్రాముఖ్యతను, దేవుని జవాబులను కూడా చూస్తాం. ఆలస్యమైనప్పటికీ ఎడతెగక ప్రార్థించుటను గూర్చి చూస్తాం. ప్రార్థన కేవలం పోరాటానికి ప్రాధమికం కాదు, ప్రార్థనే పోరాటం. కాబట్టి ప్రార్థనలో కొనసాగుతూనే పోరాటం చేస్తూనే ఉండాలి.

**నేటి పాఠం:** పరలోకంలో జరుగుతున్న పోరాటానికి మచ్చుతునకే ఇక్కడ జరుగుచున్న పోరాటము. ఈ పోరాటంలో నీ వొక్కడివే లేవు.దేవుని ప్రజలందరి మీద దాడి జరుగుచూనే ఉంది, మన చుట్టూ అదృశ్యలోకంలో దేవదూతలు మరియు దురాత్మలు నిరంతరం సంఘర్షణ పడుతూనే ఉన్నారు. నీ వొక్కడివే పోరాటంలో ఉన్నావనుకుంటె, ఇతరులకంటె నీ మీదే ఎక్కువ దాడి జరుగుచున్నదనుకుంటె ఏదో తప్పు ఉందని అర్థం. దేవుని సేవించాలనుకునేవారి మీద, ఆయన రాజ్యాన్ని విస్తరించాలనుకునే వారి మీద ఎక్కువ దాడి జరుగును.

**యూదుల మీద బబులోను ప్రభావం:** యూదులు బబులోను చెరలో వున్నప్పుడు అనేక నమ్మకాలను అవలంభించడం నేర్చుకున్నారు. బబులోనువారు మూఢనమ్మకాలను ఎక్కువగా కలిగివుండి, వారి మతం భయం మీద ఆధారపడి ఉండేది. దేవుళ్లు దురాత్మల ద్వారా రోగాలను సమస్యలను కల్గిస్తారని, వారిని ప్రసన్నం చేసుకోవడానికి ఆచార కర్మకాండలను మరియు బలులను సమర్పించేవారు.

**నేటి పాఠం:** నేటికి భయం సాతానుయొక్క శ్రేష్ఠమైన పరికరం. దురాత్మల పేర్లు “భయం” మరియు “మరణం”. కొన్ని సార్లు రెండు దురాత్మలు కలిసి ఏకంగా దాడిచేస్తారు. భయంతోనే వ్యక్తులను నియంత్రిస్తారు ( రోమా 8:15). దావీదంటె సౌలుకు భయం పుట్టించారు ( 1సమూ 18:10-15). ఒకని శ్వాసము అతని ముఖంమీద కొట్టి ఎలీఫజులో భయాందోళన కలిగించాడు (యోబు 4:15). విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము (రోమా 14:23). దేవుడు మనకు భయాన్ని కల్గించడు (2 తిమోతి 1:7; రోమా 8:15). కాబట్టి నీలో భయం పుడితే అది దేవునినుండి కాదని సాతాను నుండి అని గుర్తుంచుకొనుము.అన్ని భయాలు దురాత్మల వలన కలుగవు గాని మన జీవితంలో భయానికి అనుమతినిస్తే, దురాత్మలు వెంటనే చెత్తమీదికి ఎలుక దూకినట్లు మన మీదికి దూకుతారు.

మనం దేవునిమీద కాక పరిస్థితులమీద దృష్టిని పెట్టినప్పుడు భయం వేళ్లూనికొని పోతుంది.పేతురు నీటిమీద నడవడం అలాంటిదే. అతని చూపు యేసుమీద ఉన్నప్పుడు అతని విశ్వాసం బలంగా ఉండెను, అయితే అతని చూపు అలలమీదికి వెళ్లగానే అతని విశ్వాం సన్నగిల్లి భయం చోటుచేసుకుంది లప్పుడు మునిగిపోవడం ఆరంభించాడు. అయినా వెంటనే తేరుకొని దృష్టిని యేసు మీదికి మళ్లించాడు. నమ్మకమే భయానికి విరుగుడు. దేవుడు మన తండ్రి మనము ఆయన బిడ్డలము. విశ్వాసాన్ని, నమ్మకాన్ని నేర్చుకొనుటకు మనం చిన్నబిడ్డలవలె ఉండాలని యేసు బోధించెను.

భయం నిన్ను వెంటాడుతుందని నీకు అనిపించగానే. లేఖనాలను వక్కానిస్తూ ఓడించుము. సాతాను శోధనలను ఎదురించుటకు యేసు లేఖనాలను ఉటంకించెను. మనకున్న ఒకేఒక ఆయుధము ఆత్మ ఖడ్గము, దేవుని వాక్యం అని పౌలు చెబుతున్నాడు . దేవుని వాక్యం ద్వారానే మనకు విజయం చేకూరుతుందని కీర్తన 119:9, 11 వచనాలు చెబుతున్నాయి. భయం మనలో అలజడి సృష్టించడం మొదలు పెట్టగానే లేఖనాలను వాడుకొనుము. విజయం నీదే. వాడుకొనుటకు దేవుని లేఖనాలను ఇమ్మని అడుగుము, వాటిని వ్రాసిపెట్టుకొనుము, కంఠస్థం చేయుము. ఆలోచన దాడి మొదలుకాగానే వచనాలను పదే పదే వల్లించుము.విజయం తథ్యం! **వాడుకొనుటకు కొన్ని వచనాలు:** సామె 3:25; యెషయా 14:3; కీర్తన 34:4; యెహో 1:9; 10:8; 23:9-11? లేవీ 26:8; నిర్గమ 14:13; 1సమూ 17:45-47; 2 సమూ 22:33-35, 40-41; ఫిలి 4:6-7; 4:13, 2 తిమోతి 1:7).

## 3. పునరుద్ధరణ (ఎజ్రా, నెహెమ్యా)

విదేశిచెరలో 70 ఏండ్లు ఉన్న తరువాత తిరిగి వారి స్వభూమికి తిరిగి వచ్చుటకు అనుమతి లభించింది. చిన్న చిన్న గుంపులుగా వారు బయలు దేరారు. అయితే ఆర్థికంగా స్థిరపడిన వారు అక్కడే నిలిచి పోయారు. తిరిగి వచ్చిన నెహెమ్యా,

ఎ[ప్రా]ల మీద బయట లోపలి దాడి జరిగినది. యూదులు తిరిగి రావడం ఇష్టంలేని పొరుగు వారి చేత విమర్శలు, అవహేళనలు, హింసలు కలిగాయి. అంతరంగంగా తోటి యూదులే వారిని విమర్శించడం, నిరుత్సాహపరచడం మొదలుపెట్టారు. రెండు వైపుల నుండి దాడి ఎదురైంది.

**నేటి పాఠం:** మనం కూడా మన శత్రువునుండి బయటనుండి, లోపలనుండి దాడులను ఎదుర్కొంటాము. భాహ్యంగా సమస్యలతోను, బాధకరమైన పరిస్థితులతోను, విమర్శలు, తిరస్కారాలతో, అడ్డులు కల్గిస్తూ శత్రువు మన తలమీద కొడతాడు. అంతరంగంలో భయం, కోపం, లోభం, కామం, గర్వం, స్వార్థం, సోమరితనం మున్నగు వాట ద్వారా దాడికి గురౌతాము. బయటనుండి వచ్చే దాడులను ఎదుర్కొవడం ఒకింత సరే గాని రెండు వైపులనుండి వచ్చే దాడులను ఎదుర్కొవడం కష్టం.

యూదులు వారి భూభాగమైన పాస్తీనాలో 500 ఏండ్లు జీవించారు. వారు నాగరికతను నిర్మించుకున్నారు గాని వారు ఎన్నడు స్వేచ్ఛనుగాని సుసంపదనుగాని సాధించలేకపోయారు. బబులోను, పారశీకుల నుండి గ్రీకులు స్వాధీనపరచుకున్నారు, వారి మతం కూడా బబులోనువారివలె ఉండెను. ఆచార వ్యవహారాలు మిళితమై ఉండెను. పురాణాలు, మంత్రోశ్చరణ, ఆవాహన, తాయెత్తులు, వివిధరకాలైన నూనెలను కలిపి తైలాన్ని తయారుచేయడం, వివిధ రకాలైన వేళ్లను దహించడం, నీటిని చల్లడం, దురాత్మలను వెళ్లగొట్టుకు వ్యక్తిమీద గాలిని ఊదడం వాటిలో భాగాలు. ఆ కాలంలో వీటిలో చాలా మట్టుకు యూదులు కూడా పాటించేవారు. ఆకాలంలో యూదులలో చాలామంది ప్రజలు కూడా సహజాతీత శక్తులను నమ్మేవారు. మంచి క్రియలను చేయుటకు దేవదూతలు ఉన్నట్లే, కీడు జరిగించుటకు , పాపాన్ని ప్రేరేపించుటకు దురాత్మలు ఉన్నారు. వారి ప్రపంచ దృష్టికోణంలో ఇవి ప్రాముఖ్యమైనవిగా ఉండెను. వారితో సమాధానంగా ఉండుటకు ప్రయత్నించడం లేదా వారిని తమకు అనుకూలంగా మలచుకునే ప్రయత్నం చేయడం దినచర్యగాను మరియు మతాచారంగాను ఉండెను.

**పాతనిబంధన ముగింపు:** పోరాటం – ఎవ్వరు ఇష్టపడరు. అయితే మనం దేవుని అనుసరించే వారమైతే అనేక రీతులు గా పోరాటాన్ని ఎదుర్కొవలసి వస్తుంది. సాతాను సైన్యంలో చేరిన వారు లేదా సాతానుచే బంధింపబడినవారు మాత్రమే పోరాటానికి అతీతంగా ఉంటారు. దేవుని వెంబడించే ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక పోరాటంలో పాల్గొనవలసిందే. అయితే దేవుడు విజయాన్నిస్తాడు. గుర్తుంచుకొనుము, నీవు చేసే పోరాటం నిజానికి దేవునిదే, ఆయన మాత్రమే విజయాన్ని ఇవ్వగలడు, ఒక రోజున తప్పక ఇస్తాడు. అప్పుడు ఇక పోరాటాలు ఉండవు. అప్పటి వరకు మనం ఆయనను నమ్మకంగా వెంబడిస్తూ సేవిస్తూ ఉండాలి.

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:**

ఈ క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము, నీవు కోరుకుంటే వాటిని నాకు పంపవచ్చును, కొన్ని సూచలను, సలహాలు ఇస్తాను.

1. చెరపట్టబడడం మరియు తిరిగి రావడం యూదుల చరిత్రలో దు:ఖకరంగా ఉండెను. దేవుడు యూదుల శత్రువుకంటె బలవంతుడైతే ఎందుకు వారు తరచుగా ఓటమిలో జీవించారు?

2. నేడు దేవుని ప్రజలు ఎందుకు ఓటమిలో జీవిస్తున్నారు?

3. పాతనిబంధనలోనుండి నీవు ఆధ్యాత్మిక పోరాటం గురించి నేర్చుకున్న పాఠాలేమిటి?

4. ఇవి నీ జీవితానికి ఏ విధంగా అన్వయించబడతాయి?

# 2. యేసు జీవితము

నిజమైన రాజైన యేసు రాకడతో దేవుని రాజ్యం సాతాను రాజ్యాన్ని స్వాధీనపరచుకుంది. ఆయన నరావతారిగా లోకం లోనికి ప్రవేశించడం, సాతాను యేసు వెనుకాల పడడం, యేసును ఆపడానికి శత్రువు శాయశక్తులా ప్రయత్నం చేశాడు. ఆదాము హవ్వల కాలంనుండి పాపంలో బంధింపబడిన మానవాళిని విడిపించుటకు యేసు వచ్చెను. ఆ బంధంకంలోనుండి బయటపడే ఒకేఒక మార్గాన్ని ఆయన వారికి సమకూర్చెను. సాతాను నిరంకుశ పాలనకు ముగింపు పలకడానికి యేసు వచ్చెను (మత్తయి 1 2:28-29). చీకటి వెలుగుతో పోరాడింది గాని దేవునికి స్తోత్రం కలుగును గాక, వెలుగు గొప్పది! (యోహాను 1:5;3-19; 8-12)!

## ఎ. యేసు జననం

### 1. 400 ఏండ్ల నిశ్శబ్ద కాలం

యూదులు 400 ఏండ్లు సాతానుకు మరియు అతని అనుచరులకు బంధీలుగాను చేయబడి ఓటమితో నానా యాతన లు పడ్డారు. లోకం సహజాతీత శక్తులతోనిండి వుందని ఆ కాలంలో జీవించిన ప్రజలకు తెలుసు : మంచిని చేయుటకు దేవదూత లు ఉన్నాయని మరియు పాపాన్ని చేయించుటకు ప్రలోభపెట్టేందుకే దురాత్మలు ఉన్నాయి. పాపం, రోగాలు మరియు ప్రమాదా లు సహితం దురాత్మల కార్యాలే.

యూదుల తాల్మడ్ ప్రకారం, యేసు భూమ్మీదికి వచ్చిన కాలంలో అసంఖ్యాకమైన దురాత్మలు ఉన్నట్లు యూదులు నమ్మే వారు. వారితో వాయుమండలం నిండిపోయిందని, ఒక ఇంటిలోనుండి, ఆహారంలోనుండి, వ్యక్తిలోనుండి దురాత్మలను పారద్రోలు టకు అనేక మంత్రాలు, తంత్రాలు అందుబాటులో ఉండేవి. గ్రుడ్డితనము, తలనొప్పి, మూర్ఛ, కుష్ఠు, జ్వరము, మతిమరుపు, పీడ కలలు, కృంగుదల, పిచ్చి మున్నగు వ్యాధులు అన్నియు దురాత్మల వలననే కలుగుతాయి అని నమ్మేవారు. దురాత్మలను పారద్రో లుటకు శపించుటను, బూరలను, ధూపములను, కొన్ని పేర్లను పలకడం, పద్యాలను, మంత్రాలను, రంగు రాళ్లను, ప్రార్థనతో చేతులను ఉంచడం, ఆజ్ఞాపించడం మున్నగు విధానాలను వాడేవారు. ఆదిమ సంఘ పితామహుడు జస్టిన్ దేవుని నామంలో యూదులు మా త్రమే దురాత్మలను పారద్రోలడంలో విజయం సాధించేవారు, అదే మాదిరి యేసు అనుచరులు కూడా విజయం సా ధించారు అని వ్రాశాడు.

### 2. యేసు జననం ( మత్తయి 1-2; లూకా 1-2)

యేసు జననం వాస్తవానికి శత్రువు భూభాగంలోకి చొచ్చుకొనిపోయినది. శత్రువును వెంటపడి తరిమేది. యేసు జననం ప్రశాంతంగా, నెమ్మదిగా జరిగినప్పటికి, పరలోకంలోను భూమ్మీదను గొప్ప పోరాటమే జరిగింది. యోసేపుతో వివాహమాడబోయే మరియ గర్భవతియన్న వార్త సమాజం వెలివేసేంతగా మారింది. బెత్లెహేములో ఉండుటకు సౌఖర్యవంతమైన స్థలమేది దొరకని పరిస్థితి సాతాను బలమైన నిరోధకం యేసు రాకడకు. యేసు ఎక్కడ పుడతాడో తెలిసికూడా మతనాయకులు యేసుని చూచుటకు రాలేదు (మత్తయి 2:1-7). హేరోదు అతని చంపుటకు ప్రయత్నించాడు (మత్తయి 2:16).

దేవుడు తానే భూమ్మీదికి వచ్చాడని ఈ బాలుని గుర్తించినవారున్నారు, మరియతో, యోసేపుతో మరియు గొఱ్ఱెల కాపరులతో గాబ్రియేలు మాటల ద్వారా దేవుడు యేసు దైవత్వాన్ని గురించి ప్రకటించాడు. వారంతా నమ్మారు. దేవాలయంలో సిమియోను అన్నా ఆయనెవరో తెలుసుకున్నారు. తూర్పు దేశపు జ్ఞానులు శిశువుగా దేవుడు భూలోకానికి వచ్చాడని నమ్మారు (మత్త 1:18 –2:12).

## బి. యేసు బహిరంగ పరిచర్య

### 1. యేసు బాప్తిస్మము (మత్తయి 3:1–17)

హేరోదు చేతిలోనుండి తప్పించుకొనుటకు యోసేపు మరియను యేసును ఐగుప్తునకు తీసుకొని పోయాడు. అక్కడ అనేక సంవత్సరాలు ఉన్నారు. తరువాత దేవుని మాటకు లోబడి యోసేపు తన చిన్న కుటుంబాన్ని నజరేతుకు తీసుకొని వచ్చాడు (మత్తయి 2:13–23) యేసు బాల్యం గురించి నమోదు చేయబడిన ఒకే ఒక సంఘటన 12వ ఏట దేవాలయానికి వెళ్లడం (లూకా 1: 41–52). యేసు తన మూలాన్ని గురించి లేదా తన భవిష్యత్‌ను గురించి ఎంతగా అతనికి తన చిన్నతనంలో తెలుసో మనకైతే తెలియదు. ఉద్వేగాలను, అనుభూతులను, శోధనలను ఎదుర్కొన్నాడు అని ధైర్యంగా చెప్పగలము (హెబ్రీ 4:15; 2:18). తన దైవత్వాన్ని వాడుకో కూడదని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సాటి మానవునిగా జీవించాడు (ఫిలి 2:7); ఆయన సర్వజ్ఞానాన్ని, అధి.కారాన్ని, సర్వాంతర్యామిత్వాన్ని ఇతరులకు లేని ఆధిక్యతలనన్నింటిని ప్రక్కన పెట్టాడు. లోతైన విశ్వాసం, అధ్యయనం మరియు శిక్షణ ద్వారా దేవుని వాక్యాన్ని స్పష్టంగా తెలుసుకున్నాడు (లూకా 2:52).

ఆయన తన దైవత్వంగురించి, రాకడ ఉద్దేశాన్ని గురించి ఆయనకెంత మాత్రం తెలుసో మనకైతే తెలియదుగాని దేవదూతలకు మరియు దురాత్మలకు తెలుసు. తన తోటివారు వివాహాలు చేసుకొని స్థిరపడుతూ ఉంటే తాను మాత్ర వివాహం చేసుకోలేదు. యాజకత్వం చేసే వయస్సు ముప్పది ఏండ్లు నిండినప్పుడు (లూకా 3:23), తన బంధువైన బాప్తీస్మమిచ్చు యోహాను బాప్తీస్మమిస్తున్నప్పుడు తన కుటుంబాన్ని విడిచి దేవుని ఆత్మ నడిపింపుకు విధేయుడై సేవకు వచ్చెను (లూకా 1:1–10).

జగత్తు పునాది వేయబడక ముందే నియమించబడునట్లుగా ఆయన తనకు తానే స్వచ్ఛందంగా దేవుని సేవకు సమర్పించుకున్నాడు ( ఎఫెసీ 1:3–4). దేవుడు మనకు స్వేచ్ఛా చిత్తాన్ని ఇచ్చాడు అయినా తనతో మనలను పరలోకంలో ఉంచుకుంటాడు. ఆయన మనకు ప్రత్యామ్నాయమైయ్యాడు యోహాను ఆయనను చెప్పినట్లుగా మన పక్షాణ దేవుని గొఱ్ఱెపిల్లగా బలైయ్యాడు ) యోహాను 1:29, 56). యేసు బాప్తీస్మము పొందినప్పుడు దేవుడు తానే పరిశుద్ధాత్మతో ఆయనను నింపి, మెస్సీయా ( క్రీస్తు) పని చేయుటకు ఆమోదించాడు (లూకా 3:21–22).

బాప్తీస్మమిచ్చు యోహాను యేసుకు బాప్తీస్మమిస్తూ ఉండగా చూస్తున్న ప్రజలకు బాప్తిస్మము యొక్క ప్రాధాన్యత ఏమిటో తెలియదు గాని ఆధ్యాత్మిక శక్తులైన దేవదూతలకు దురాత్మలకు తెలుసు. వారిని మెస్సయా ఓడించక ముందే ఆయనను ఓడించాలని శత్రువుకు తెలుసు. పోరాటం కొనసాదుతూనే ఉంది.

**నేటి పాఠం:** ఆయనను వెంబడించి సేవ చేయమని దేవుడు మనలను పిలిచినప్పుడు, బహిరంగంగా సమర్పించుకోవలసిన సమయం ఒకటి వస్తుంది. బాప్తీస్మం ద్వారానో లేదా మరో విధంగానో నీవు దేవునితో చేసుకున్న ఒప్పందాన్ని ప్రజలు తెలుసుకుంటారు. ఇలాంటి బహిరంగా ప్రకటనలు సాధారణంగా వ్యతిరేకతలను తెస్తాయి. యేసు కూడా బాప్తీస్మం ద్వారా తన సమర్పణను తెలియజేసినప్పుడు యేసు కూడా దాడికి గురైయ్యాడు.

### 2. యేసు శోధన (మత్తయి 4:1–11)

బాప్తీస్మం తరువాత వెంటనే అపవాదిచేత శోధింపబడుటకు యేసు ఆత్మచేత అరణ్యంలోకి కొనిపోబడెను (మత్తయి 4:1). రాబోయే దానిమీద దృష్టిని నిలుపుటకు సమయం అవసరమై ఉండెను. భూమ్మీద తాను జీవించినంత కాలం తన తండ్రితో ఏకాంతంగా ఉండాల్సిన అవసరం ఉండెను. ఉపవాసంలోను ప్రార్థనలోను 40 రోజులుగడిపాక యేసు సాతానుచే శోధింపబడెను. దేవుడు ఆతనిని నిరోధించాడు గనుక లేదా యేసు బలహీనంగా ఉన్నప్పుడు దాడి చేయాలని ఇన్ని రోజులు కనిపెట్టుకొని ఉండెను., దేవుని విమోచన ప్రణాళికను సాతాను ఆదినుండి వ్యతిరేకిస్తున్నాడు (ఆది 3:14-15), ఇప్పుడు తన దాడిని యేసు మీదికి మళ్లించాడు.

**నేటి పాఠం:** యేసు శోధింపబడినప్పుడు ఆయన దేవుని ప్రణాళికలో కేంద్రంగా ఉండెను ఎందుకంటె దేవుడే శోధింపబడుటకు అతనిని నడిపించెను (మత్తయి 4:1). పాపం చేయుటకు శోధింపబడడం అంటె మనం దేవుని చిత్తం లోలేమని కాదు లేదా ఆయనను సమీపంగా వెంబడించడం లేదని కాదు. భిన్నంగా, మనం దేవుని సమీపంగా ఉన్నాము గనుకనే శోధనలను ఎదుర్కొంటాము. ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. శోధింపబడడం అశుభం అని భావించ కూడదు. సాతాను తన రాజ్యానికి హాని చేస్తున్న వారినే లక్ష్యంగా దాడిచేస్తాడు. నీవు శోధింపబడుచున్నావంటె అది మంచి సూచిక. అప్పుడు జాగ్రత్తగా ఉండి శోధనను ఎదిరించాలి (లూకా 6:26).

**నేటి పాఠం:** సాతాను వెంటనే దాడి చేస్తాడు అని గమనించుము. బాప్తీస్మము పొంది సేవచేయుటకు సమర్పించుకొనిన వెంటనే శోధనకు గురైయ్యాడు. మన విషయంలో కూడా నావు దేవుని వెంబడించుటకుతీర్మాణం చేసుకున్న వెంటనే దాడి మొదలౌతుంది. నీవు దేవునికి దూరంగా జీవిస్తూవుంటే సాతాను నీకు దూరంగా ఉంటాడు. నీవు దేవునికి దగ్గరౌతూ ఉంటే సాతాను నీ వెంటపడతాడు.

**నేటి పాఠం: గమనించుము,** సాతానుతో పోరాటం యేసు విషయంలో దేవుని పరిపూర్ణ చిత్తం. "అప్పుడు యేసు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మ వలన అరణ్యమునకు కొనిపోబడెను (మత్తయి 4:1). ఎంత తీవ్రంగా ప్రార్థించినా దేవుడు మనలను పోరాటంనుండి తప్పించనప్పుడు , పోరాటంలో విజయాన్నిస్తాడు. కాబట్టి పోరాటంనుండి తప్పుకొనుట కంటె ఆయన బలంతో పోరాడి గెలవడు మంచిది. యూదులు వాగ్దాన భూభాగం కోసం యెహోషువ కాలంలో పోరాడి గెలిచినట్లు శోధనలు మనలను బలపరుస్తాయి, ఆయన కృప చాలును అని నిరూపిస్తాయి.

**నేటి పాఠం:** ఉపవాసముండి ప్రార్థనలో గడుపుటకు యేసును దేవుడు పంపిన స్థలం అరణ్యము –దురాత్మలు నివాసస్థలంగా భావించేది (మత్తయి 12:43). కొన్ని సార్లు దేవుడు మనలను దురాత్మలున్న చోటికే ఆయన కొరకు పోరాడుటకు పంపిస్తాడు . ఆయన శక్తితో విజయాన్ని పొందగలం అని ఎరిగి (1 యోహాను 4:4). అలాంటి పోరాటాలనుండి దూరంగా పారిపోవద్దు గాని దేవుని బలంతో పోరాడి గెలవాలి.

**నేటి పాఠం:** ఆధ్యాత్మిక పోరాటంలో ఉపవాసం ఎంతో పనికొచ్చే పరికరం. మనం ఆహారాన్ని తినకుండా బాధపడుతుంటే దేవుడు మన మీద కనికరపడి మన ప్రార్థనలకు వెంటనే బదులిస్తాడని కాదు గాని, శారీరక అవసరాలను ప్రక్కన పెట్టి ఆధ్యాత్మిక విషయాలకు ప్రాధాన్యత నిచ్చే విధానం అది. అది మన మనస్సును శుద్ధిచేసి పోరాటం మీద దృష్టిని పెట్టేలా సహాయపడుతుంది. ఆకలి మన బలహీనతను జ్ఞాపకం చేస్తుంది, ప్రార్థించుటకు, ఆయన బలాన్ని ఆశ్రయించడం నేర్పిస్తుంది. ఎలాంటి ఉపవాపం ,ఎంత కాలంపాటు చేయాలో జ్ఞానయుక్తంగా నిర్ణయించుకోవాలి. యేసు వాడినట్లే అది మంచి పరికరం, మనం కూడా వాడుకోవాలి.

**నేటి పాఠం:** యేసు మనవలె ఈ మానవ శోధనలను ఎదుర్కొన్నాడు, అయితే దైవత్వాన్ని వాడుకోలేదు. ఆదాము వలె తాను కూడా శోధింపబడ్డాడు, అయితే పాపం చేయలేదు గనుక ఆదాము పోగొట్టుకున్న దానిని తిరిగి సాధించాడు (రోమా 5:12-21). యేసువలె మనం కూడా దేవుని శక్తితో విజయాన్ని పొందగలము. అదే వనరులు మనకు కూడా అందుబాటులో ఉన్నవి.

**మొదటి శోధన** శారీరక అవసరం 40 రోజులు ఉపవాసం తరువాత యేసు ఆకలి గొనెను. యేసు రాళ్లను రొట్టెలుగా చేసుకోగలడు గాని దేవుని చిత్తం అది కాదు. అది చట్టరీత్యా సరైన అవసరమే గాని దానిని తీర్చుకొనుటకు అది దేవుని విధానం కాదు.

**నేటి పాఠం:** న్యాయమైన అవసరాన్ని అన్యాయంగా తీర్చుకోవడం పాపం. ఆకలి న్యాయపరమైన అవసరం అది దానిని దేవుని విధానంలోనే తీర్చుకోవాలి. అంతేగాని సాతాను లేదా మన స్వంత విధానంలో కాదు. శోధింపబడినప్పుడు, దాని వెనుకాల ఉన్న న్యాయమైన అవసరమేదో చూడుము (సమాధానం, సౌఖర్యం, తోడు, ఆనందం మున్నగున్నవి) ఆ అవసరాలు దేవుని విధానంలోనే తీర్చబడేలా చూడుము అంతే గాని మరో మార్గంలో ప్రయత్నిస్తే అది పాపము.

**నేటి పాఠం:** ఆంతకు ముందు చెప్పిన దానిని మరింత లోతుగా పరిశీలిస్తే, న్యాయమైన అవసరాన్ని వెంటనే తీర్చుకోవాలని కాదు, నేను దానిని పొందుటకు హక్కు ఉందనే భావన నేటి దినాలలో ఎక్కువగా కనిపిస్తుంది – తలిదండ్రులు, దేవుడు, ప్రభుత్వాలు లేదా జీవితం మనకు ఋణపడివున్నారు అనుకుంటాము. అది బైబిలు బోధించిన పద్ధతి కాదు, ఎంతో అపాయకరమైనది. వాస్తవానికి ఏదేను తోటలో హవ్వను మోసపుచ్చుటకు సాతాను వాడిన విధానం ఇది –అబద్ధం చెప్పింది – "ఈ పండు తినుటకు నీకు హక్కు ఉంది!"

యేసు సాతాను శోధనలమీద విజయాన్ని సాధించిన విధానం లేఖనాలను వాడాడు. మూడు సార్లు ద్వితియోపదేశకాండంల్లోంచి లేఖనాలను వల్లించాడు.

**నేటి పాఠం:** సాతాను దాడులకు వ్యతిరేకంగా యేసు ప్రతి సారి లేఖనాలను వాడి విజయం సాధించాడు. ఆత్మ ఖడ్గం, దేవుని వాక్యమే మనకున్న ఏకైక ఆయుధము అని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 6:17). దేవుని వాక్యం ద్వారానే విజయం తథ్యం అని కీర్తన 119:9-11 చెబుతుంది. నీవు వద్దనుకున్న తలంపు నీ మనసులోకి రాగానే విజయం సాధించుటకు లేఖనాన్ని వాడుకొనుము. మన మాటలలో లేని శక్తి దేవుని వాక్యంలో ఉంది (హెబ్రీ 12). శోధన వెనుక నున్న అబద్ధాన్ని నమ్మకుండా దురాత్మలకు దేవుని సత్యాన్ని జ్ఞాపకం చేయుట ద్వారా , వాక్యానికి లోబడాల్సి ఉందని గుర్తు చేయడంతో నీ విశ్వాసం కూడా బలపడుతుంది. మన ఉద్వేగాలకు వాస్తవాన్ని గుర్తుచేయడం వలన తొందరపడి నిర్ణయాలు చేసుకోము. మన మున్న పరిస్థితులకు మనం కంఠస్థం చేసిన వాక్యాలను వల్లించాలి. నీ ఆలోచనలకు వ్యతిరేకత ఎదురుకాగానే వాటిని వాడుకొనుము.

**రెండవ శోధన:** యేసు స్వాభిమానాన్ని గురిపెట్టి అపవాది శోధించాడు. ఆయనను అందరు గౌరవించాల్సిందే దానిని దృష్టిలో పెట్టుకొని దేవాలయ శిఖరం నుండి క్రిందికి దూకమని శోధించాడు, చూస్తున్న జనాల మధ్య దేవదూతలు ఆయనను చేతులతో ఎత్తిపట్టుకుంటారు. సాతాను యేసును ఓడించాలనుకుంటే, అందరు ఆయనను ఆరాధించుటకు వచ్చే విధంగా ఎందుకు సహాయపడతానంటున్నాడు? ఇది యేసుకు ఉపయోగపడే ఆలోచనయే ఇది అని అనిపించినప్పటికీ, సిలువకు పోకుండా చేసే కుట్రలో భాగమే ఇది. ఆయన రాజ్యాధికారానికి ఇది సుళువైన మార్గమై ఉండవచ్చును– ఇశ్రాయేలు సింహాసనాన్ని అధిరోహించుటకు సిలువ శ్రమ అవసరం లేకుండా. ఆ మార్గాన్ని యేసు అనుసరించి ఉంటే మనకు రక్షణ దొరికేది కాదు. సాతాను అం దుకే ఆ విధంగా శోధించాడు. మన పాపాలకు రుసుము చెల్లించకుండా తాత్కాలికంగా భూమ్మీద సింహాసనాన్ని ఎక్కితే ఫర్వాలేదనుకున్నాడు సాతాను.

**నేటి పాఠం:** గర్వమే సాతానును ప్రేరేపించి దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయించింది (యెషయా 14:13-14). మనకు వ్యతిరేకంగా సాతాను వాడు పరికరం నేటికి అదే ( 1తిమోతి 3:6). ఆధ్యాత్మిక ఎదుగుదలకు వేరే మార్గంలేదు. ఎదుగుటకు మార్గం క్రిందికి దిగడమే. దేవుడు దీనులను హెచ్చించును (యాకోబు 4:10; 1 పేతురు 5:6). తమ్ముతాము హెచ్చించుకొనువారిని తగ్గిస్తాడు (లూకా 18:14). గర్వం స్వార్థంతో కూడినది, ఇతరులకంటె మేమే మెరుగైన వారమనే భావన కలిగిస్తుంది. లేదా ఇతరులకంటె అంతా బాగా లేము అని భావిస్తాము. అతిగా తగ్గింపు భావన కూడా అహంకారమే, దీనత్వం కాదు. ఈ రెండు కూడా స్వీయ ప్రాధాన్యతను కోరడమే. నీవు పతనమైతే చాలు నీవు ఏవైపున పడితే ఏమీ అనేది సాతాను ఆలోచన.

**మూడవ శోధన:** ఆఖరు ప్రయత్నం,  ఆదాముతో చేయవలసిన అవసరంలేనిది, బహుశా యేసుకు కూడా వాడవలసి వస్తుందని భావించని ఆఖరు శోధన ఇప్పుడు మొదలైంది. మిగుల ఎత్తైన ఒక కొండ మీదికి ఆయనను తీసుకొని వెళ్లి ఈ లోక రాజ్యాలనన్నింటిని వాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటన్నిటిని నీ కిచ్చెదను అని యేసుతో చెప్పెను.అధికారాన్ని తిరిగి చేజిక్కించుకొనుటకే యేసు వచ్చెను. ఉచితంగా ఇస్తానని అంటున్నాడు అయితే ఒక షరతు –తండ్రియైన దేవుని అధికారాన్ని గుర్తించకుండా సాతానుదే అధికారం అని గుర్తించాల్సి ఉంటుంది. ఏ విధంగానైనా ఫలి తం వస్తే చాలనే భావన సరైనది కాదు అని మరో సారి గుర్తుపెట్టుకోవాలి.

**నేటి పాఠం:** ఈ లోక వ్యస్థలోకి వస్తే మీకు కావలసిప వాటన్నింటిని ఇస్తాను అని సాతాను నేడు ఆహ్వానిస్తున్నాడనిపిస్తోం ది. ఆదామునుండి సాతాను యాజమాన్యపు హక్కును పొందాడు (యోహాను 12:31; 14:30; 16:11). నేడు సాతాను మనలను కూడా మీకు కీవలసిన వాటన్నింటిని ఇస్తానని పిలుస్తున్నాడు. ఆదాము హవ్వలు అతని అబద్దాన్ని నమ్మారు, నేడు అనేకులు నమ్ముచున్నారు, బంధకంలోకి నెట్టివేయుటకు సాతాను పన్ని వల.

మూడు సార్లు ప్రయత్నించి కూడా యేసును గెలవలేక పోయినందున సాతాను అతని విడిచి వెళ్లెను దేవ దూతలు సేవ చేయుటకు దిగివచ్చారు (మత్తయి 4:11). ఇంతటితో పనైపోలేదు. అపవాది ప్రతి శోధనను ముగించి కొంతకాలము ఆయనను విడిచిపోయెను (లూకా 4:13). యేసుకు వ్యతిరేకంగా పనిచేయడం ఎన్నటికి మానడు.

**నేటి పాఠం:** <u>మనకు వ్యతిరేకంగా దురాత్మల పీడనం వలయాలుగా వస్తాయి.</u> కొన్ని సార్లు దాడి తేలికగాను కొన్ని సార్లు భారీగాను ఉంటుంది మరి కొన్ని సిర్లు అసలేమి లేనట్లుగా ఉంటుంది. అయితే తప్పక తిరిగి వస్తాయి, ఈ జీవిత కాలంలో అంతి మ విజయం అనేది ఉండదు. కష్టకాలం గుండా నీవు వెళ్లూతుంటే ఒక రోజుప కంత ఊరట ఉంటుందని భావించుము, నెమ్మది గా ఉంటే దాడి అకస్మత్తుగా జరుగవచ్చునని అప్రమత్తంగా ఉండుము. జీవిత కాలం పోరాటం జరుగును.

## సి. యేసు పరిచర్యలో ఆధ్యాత్మిక పోరాటము

సాతాను నింతరం యేసును వేధిస్తూ ఉండగా,  ఆయన బాప్తీస్మము మరియు శోధన తరువాత తన పరిచర్య మధ్యలో నేరుగా దాడి జరిగింది.

### 1. యేసు మొదటి విడుదల ( మత్తయి 1:21-28; లూకా 4:31-37)

రెండు సంవత్సరాలుగా యేసు తాను మెస్సీయాను అని ప్రకటించుకున్నాడు. కొందరు స్పందించారు గాని అనేకులు పట్టించుకోలేదు. మతనాయకులైతే ఆయనను ఆయన మాటలను తిరస్కరించారు. ఆయన శక్తిని చూపించుటకు, ఆ అధికారాన్ని ప్రదర్శించుటకు ఆయన అద్భుతాను చేశాడు. ఆయన శరీరాన్ని బాగుచేయగలిగితే ఆయన తప్పక ఆత్మను కూడా బాఆగుచేయ గలడు.

ఒక రోజున యేసు కపెర్నహూముకు వెళ్లెను (మార్కు 1:21-28;లూకా 4:31-37). ఆయన మరియు ఆయన శిష్యుల లో కొందరి స్వంత ఇళ్లు ఉన్న ఊరు అది. సబ్బాతు రోజున సమాజమందిరములో బోధిస్తూ ఉండగా, దురాత్మపట్టిన ఒక వ్యక్తి –"నజరేయుడవగు యేసూ, మాతో నీకేమి, మమ్మును నశింపజేయుటకు వచ్చితివా, నీవెవడివో నాకు తెలియును, నీవు దేవుని ప రి శుద్ధుడవని కేకలు వేసెను" (మార్కు 1:24). అందుకు యేసు ఊరకుండుము వాని విడిచి పొమ్మని దానిని గద్దింపగా ఆ అపవి త్రాత్మ వానిని విలవిలలాడించి పెద్దకేక వేసి వాని విడిచి వెళ్లెను. సహజంగానే ప్రతి ఒక్కరు ఆశ్చర్యపడ్డారు, ఆ వార్త ఆ ప్రాంతమ ం  తా వ్యాప్తిచెందింది. ఈ సంఘటనతో దేవునికి సాతానుకు మధ్య పోరాటం తారా స్థాయికి చేరింది.

**నేటి పాఠం:** అపవిత్రాత్మచే పీడించబడడం  అనగా దురాత్మల ఆధీనంలో ఉండడం. దురాత్మ బయటినుండి ప్రభావాన్ని చూప వచ్చును లేదా లోపల నుండి ప్రభావం చూపవచ్చును.  దేవుడు ఎలాంటి తేడాను చూపడు మనం కూడా చూపకూడదు.

ఎంత వరకు దురాత్మచే ఒక వ్యక్తి ఎంతగా బాధపడతాడో మనకు తెలియదు గాని కారణం, లక్షణాలు, విరుగుడు ఒకే మాదిరిగా ఉంటాయి. అయితే వ్యక్తులను బట్టి దురాత్మల ప్రభావం డిగ్రీలలో కొలువబడుతుంది. అయితే ఎవరు బయటి నుండి, ఎవరు లోపలనుండి పీడించబడుతున్నారు అని చెప్పజాలము.

"సాతాను వానిలో ప్రవేశించెను" (యోహాను 13:27) మరియు పరిశుద్ధాత్మచే విశ్వాసులు నింపబడు రీతిలో అననీయా సప్పీరాలు "హృదయం సాతానుచే ప్రేరేపించబడెను" ( అపొ. కా.5:3). ఏ వ్యక్తియైతే దురాత్మచే పీడింపబడతాడో ఆ వ్యక్తి ఏది దురాత్మ శక్తో ఏది తన స్వీయ చైతన్యమో కనుక్కొలేడు. దురాత్మ పుట్టించే తలంపులు, ఉద్వేగాలు తనవే అనుకుంటాడు. ఎప్పుడైన దేవుని వైపు మరలుటకు వ్యక్తికి స్వేచ్ఛచిత్తం ఉన్నప్పటికి భ్రమలో ఉండిపోతాడు. హిప్నోటిజానికి గురౌతాడు, దేవుని ప్రజలు అలాంటి వాటికి దూరంగా ఉండాలని దేవుని వాక్యం చెబుతుంది ( కీర్తన 54:4-5; యెహోషువ 1:8; ఫిలి 4:8).

**నేటి పాఠం:** దురాత్మలు అవిశ్వాలను ప్రభావితం చేసినట్లే విశ్వాసులను కూడా ప్రభావితం చేయగలవు. గమనించండి, దురాత్మ పట్టిన వ్యక్తి సాతానును ఆరాధించిన వాడు అన్యుడేమి కాదు. అతడు నమ్మకమైన యూదుడే, క్రమం తప్పకుండా సమాజ మందిరానికి వచ్చేవాడు. అక్కడి వారికి అతడు సుపరిచితుడే, అంతకు ముందు అతడెప్పుడు దురాత్మచే పీడింపబడలేదు. మిగతా సమయాల్లో కూడా ఈ విధంగా జరిగింది ( మార్కు 5:39). ఈ వ్యక్తియొక్క ఆధ్యాత్మిక స్థితి ఏమిటో మనకు తెలియక పోయినా, విశ్వాసి కూడా దురాత్మల ప్రభావం క్రిందికి రావొచ్చునని ఈ సంఘటన తెలుపుతుంది. విశ్వాసులు యేసుక్రీస్తుకు చెందిన వారు గనుక వారు దురాత్మల బారిన పడరు అనుకుంటారు. అయితే దురాత్మలచే పీడింపబడుట అంటె దురాత్మలకు చెందినవారిగా మారడం కాదు గాని వారి ప్రభావం క్రిందికి రావడం.

మన ఈ శరీరంతో ఉన్నంత కాలం మనలో పాపస్వభావం ఉంటుంది. రక్షణ పొందకముందు వున్నట్లే పాపంచేసే సామర్థ్యం ఉంటుంది. రక్షణ మనలో నూతన ఆధ్యాత్మిక స్వభావాన్ని పుట్టిస్తుంది. అందుకే మనం పాపం చేయవలసిన అవసరం ఉండదు, దేవునికి విధేయంగా జీవించగలము. మన నూతన స్వభావం గొప్పది అయినా ఇంకా పాపం చేయగల పాపస్వభావం మనలో ఉంటుంది. రోమా 7:15-25లో పాపస్వభావం, నూతన స్వభావాల మధ్య జరిగే సంఘర్షనను పౌలు వివరిస్తున్నాడు.

దురాత్మలచే పీడింపబడే విషయంలో విశ్వాసి, అవిశ్వాసి అని బైబిలు ఎలాంటి భేదాన్ని చూపించదు. వాస్తవానికి దురాత్మలచే పీడింపబడిన వారిని గురించి బైబిలు వివరిస్తుంది -పౌలు శరీరంలో ముల్లు దురాత్మ పీడనయే (2 కొరింథీ 12:7). సౌలు రాజు విశ్వాసియే అయితే దురాత్మ ప్రభాంతో వ్యవహరించాడు ( 1 సమూ 11:6; 1 సమూ 16:14(23), జనాభా లెక్కలను సేకరించుటకు దావీదు దురాత్మచే ప్రేరేపించబడెను (1 దిన 24:1); అననీయా సప్పీరాలు విశ్వాసులే దురాత్మ ప్రేరణకు గురైయ్యారు (అపొ. కా. 4:32-35; 5:3). సిలువకు పోకుండా యేసును శోధించుటకు పేతురు సాతాను ప్రతినిధిగా వ్యవహరించాడు ( మత్తయి 16:23). విశ్వాసులు సాతానుకు చోటివ్వకూడదని పౌలు హెచ్చరించాడు (ఎఫెసీ 4:26-27), అలాంటిది సాధ్యమని చూపిస్తూ, యేసు తానే విడుదలను "పిల్లల రొట్టెగా" అభివర్ణించాడు ' మత్తయి 15:22-28). క్రైస్తవుడు మరో ఆత్మను పొందగలడు ( 2 కొరింథీ 11:2-4) విశ్వాసులు దయ్యాలచే పీడింపబడును గురించిన ఇతర ఉదాహరణలు అనేకం గలవు (లూకా 13: 10-16; 1 కొరింథీ 5:4-5). క్రైస్తవులు వీటి విషయంలో జాగ్రత్తగా ఉండాలి అని హెచ్చరించబడుచున్నారు (1 పేతురు 5:8-9; ఎఫెసీ 6:10-18).

ఒక విశ్వాసి యేసుక్రీస్తుకు చెందిన వాడు, రక్షణకు ముందు ఆ వ్యక్తి సాతానుకు చెందిన వాడు ( 1యోహాను 4:4) అయితే ఇంకా అతన్ని ప్రభావితం (పీడించగలడు) చేయగలడు లోపలినుండైనా లేదా బయటి నుండియైనా. పీడించడం వేరు పట్టడం వేరు.

దయ్యపు పీడనం నుండి తప్పించుకొనుటకు క్రైస్తవునికి హక్కు ఉంది మరియు వనరులు కూడా ఉన్నాయి. నీ భూమిని ఎవరైనా ఆక్రమించుకొంటే దానిని విడిపించుకునే వీలు ఉంది, అయితే ఎలాగు విడిపించుకోవాలో తెలుసుకుంటే చాలు. ఆధ్యాత్మిక విషయంలో కూడా అంతే.

**నేటి పాఠం:** <u>యేసు ఉన్నప్పుడు, ఆయన బోధచేస్తున్నప్పుడు దురాత్మలు స్పందించడం కాకతాళీయం కాదు (మార్కు 5:39 చూడుము).</u> యేసు నిలువబడి వాక్యం చెబుతూ ఉంటే అపవిత్రాత్మలు స్పందిస్తారు ఎందుకంటే ఆ మాటలు వారిలో కలవరం పుట్టిస్తాయి.దేవుని వాక్యం యొక్క సరైన బోధ సంఘానికి, వ్యక్తులకు అవసరం. వ్యక్తులకు, కుటుంబానికి మరియు సంఘానికి వ్యతిరేకత ఎదురైతే ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ప్రభావం లేకుండా చేయుటకు, తన చీకటి సామ్రాజ్యంలోకి వెలుగు చొరబడకుండా చేయుటకు సాతాను తాను చేయగలిగినంత పని చేస్తాడు.

**నేటి పాఠం:** ఈ సంఘటనలో ఎన్ని దురాత్మలు పాల్గొన్నాయి? “నజరేయుడవగు యేసూ, మాతో నీకేమి, మమ్మును నశింపజేయుటకు వచ్చితివా, నీవెవడివో నాకు తెలియును, నీవు దేవుని పరిశుద్ధుడవని కేకలు వేసెను” (మార్కు 1:24). దురాత్మ ప్రభావం క్రింద వ్యక్తి ఒక దురాత్మ ఆధీనంలో కాకా అనేక దురాత్మలచే ప్రభావితుడౌతాడు. దేవుడు తన దూతలను మిలటరీ తరహాలో ఏ విధంగానైతే వ్యవస్థీకరిస్తాడో ఆ విధంగానే సాతాను తన సైన్యాన్ని వ్యవస్థీకరిస్తాడు. జనరల్స్, కొల్నెల్స్, మేజర్స్, లెఫ్టినెంట్, పెర్గెనెట్స్, కార్పోరెల్స్, ప్రైవేట్స్ మున్నగున్నవి (ఎఫెసీ 6:12). ఒక బలవంతునికి పని అప్పగించబడుతుంది, అతనికి సహాయం చేయుటకు దురాత్మలను నియమిస్తాడు (మత్తయి 12:25-29; దానియేలు 10:2-6, 12-14). వారు ఎలాంటి ప్రభావాలను కలిగిస్తారో వాటి పేర్లే వారికివ్వబడతాయి – “భయం”, “కోపం”, “కామం”, “గర్వం”, “మోసం ” ల్లాంటివి. బలమైన దురాత్మ పారశీక రాజ్యాధిపతిగా పిలువబడతాడు. అతని క్రింద ఎన్నో దురాత్మలు పనిచేస్తారు. ఈ కేసులో ఒక దురాత్మ (“నేను”) పీడిస్తున్నాడు గ్రూపు (“మేము”) వారి పక్షాణ దురాత్మ మాటలాడుచున్నాడు.

**నేటి పాఠం:** ఈ వ్యక్తిలో వున్న దురాత్మలు యేసుతో మాటలాడుటకు ప్రయత్నిస్తుండగా, ఆయన మాటలాడుటకు ఇష్టప డలేదు. దురాత్మలకు మాటలాడుటకు అవకాశం ఇవ్వవద్దు. దురాత్మ చేత ప్రభావితుడైన వ్యక్తి ద్వారా సందేశాన్నిచ్చుటకు అవకా శం ఇవ్వవద్దు. వారితో మాట్లాడకూడదు వారి నోళ్లు మూయించాలి. వారితో సంభాషిస్తే అది కర్ణపిశాచంతో మాటలాడినట్లే , అది నిషేధం (ద్వితియో 18:9-13).

దరాత్మలతో మాటలాడకూడదని దేవుడు చెప్పుటకు అనేక కారణాలు గలవు. యేసు గాని (మార్కు 1:25), పౌలు గాని (అపొ. కా. 16:17) మాటలాడనివ్వలేదు. వారు అబద్దికులు మరియు మోసగాళ్లు (యోహాను 8:44), వారు చెప్పేది మనం నమ్మలేము. దేవుడు తనతోనే ఉండాలని కోరుతున్నాడు (ద్వితీ 4:24). పరిశుద్ధాత్మ ద్వారా మనకు సర్వసత్యము మరియు శక్తి అందుబాటులో ఉన్నాయి (యోహాను 8:31-32; 1 కొరింథీ 12:7-11). దురాత్మలచే మాటలాడుట ద్వారా వారికి గుర్తింపునిస్తావు. వా రు నీ విచ్చే గుర్తింపు కొరకు ఎదురుచూస్తూ ఉంటారు, పీడింపబడే వారికి విడుదల కష్టతరమౌతుంది. వారిచ్చే సమాచారం మనకక్కరలేదు, మనం వెలిచూపుతో కాక విశ్వాంతో నడుచుకుంటాము (2 కొరింథీ 5:7). అక్కడ ఉన్న వారికి దురాత్మలు ఎందరు న్నారో, వారి కున్న బలం ఎంతో చూపించుటకు మాత్రము యేసు దురాత్మతో మాటలాడాడు (మార్కు 5:6). హవ్వ సాతానుతో మాటలాడి మోసపోయింది (ఆది 3:1-16 మరింత సమాచారం కోసం పోరాటం ఆరంభం (ఆది 3:8-15) చూడండి. నీకు ఏమైనా తెలియాల్సింది ఉంటే దేవుడు దానిని నీకు బయలుపరుస్తాడు.దురాత్మ తన స్వంత ఓటమికి కారణమైయ్యే సమాచారం నీకిస్తుందని ఆశించకుము!

**నేటి పాఠం:** అపవిత్రాత్మలు ఆ వ్యక్తిని ఊపేసి,నేలన పడేసి విడిచిపోయెను. వ్యక్తిని భయకంపితుని చేసి ఏ విధంగా వ్యవహారిస్తాయి అపవిత్రాత్మలు గాని యేసు వాటకి ఆ అవకాశం ఇవ్వలేదు. మనం కూడా అవకాశం ఇవ్వవద్దు. యేసు నామంలో బంధించి, వారి యొద్దనుండి శక్తిని తొలగించాలి, వెంటనే నెమ్మదిగా యేసు నామంలో ఆజ్ఞాపించాలి. వారి శక్తిని చూపించుకొనుటకు వారిలా భయభ్రాంతులకు గురిచేసేలా ప్రవర్తించకూడదు. దేవుడు వారి కంటె గొప్పవాడని మనకు తెలుసు ( 1యోహాను 4:4).

**నేటి పాఠం:** బైబిలులోని మొదటి సంఘటన రాబోయే వాటికి సూచికగా ఉంటుంది. కపెర్నహోములో జరిగిన ఈ విడుదల ఈ విషయాన్ని ఋజువుపరుస్తుంది. ఐదు నిర్ధిష్టమైన కేసులలో మరొయు ఒక సాధారణ కేసులో యేసు వాడిన కచ్చితమైన విధానాన్ని మనం చూడగలము.ఈ క్రింది పట్టికను చూడండి:
<u>మత్తయి 8:16</u> – “ఆయన మాట వలన దయ్యములను వెళ్లగొట్టెను”

మత్తయి 15:28 – అందుకు యేసు – అమ్మా, నీ విశ్వాసము గొప్పది; నీవు కోరినట్లే నీకు అగును గాక అని ఆమెతో చెప్పెను. ఆ గడియలోనేఆమె కుమార్తె స్వస్థత నొందెను"
మార్కు 1:25– అందుకు యేసు –"ఊరకుండుము వానిని విడిచిపొమ్మని దానిని గద్దింపగా ఆ అపవిత్రాత్మవానిని విలవిలలాడించి పెద్దకేక వేసి వానిని విడిచిపోయెను"
మార్కు 5:8– "–ఎందుకనగా ఆయన –అపవిత్రాత్మా, ఈ మనుష్యుని విడిచిపొమ్మని వానితో చెప్పెను"
మార్కు 9:25– "– మూగవైన చెవిటి దయ్యమా, వానిని వదలిపొమ్ము, ఇక వానిలో ప్రవేశింపవద్దని నీకు ఆజ్ఞాపించు చున్నాను'
లూకా 13:12-13 –" అమ్మా, నీ బలహీనతనుండి విడుదల పొందియున్నావు"

కాబట్టి, సాధారణంగా చూస్తే యేసు "మాటచేత" దయ్యాలను వెళ్లగొట్టాడు అని తెలుస్తుంది. దానితో మాట లఘు వాక్యలు మాటలాడినట్లు పైన చూసిన ఉదాహరణలు చూస్తే తెలుస్తుంది. మరికొన్ని మాటలను కూడా గమనించగలము అవేమిటి? " నీవు కోరినట్లే నీకు అగును గాక"; వానిని వదలిపొమ్ము, (3 సార్లు); "విడుదల పొందియున్నావు' యేసు నోటి మాటచేత దయ్యాలను వెళ్లగొట్టెను. మూడింటిలో వానిని వదలిపొమ్ము, ఇది ఆజ్ఞ, మిగతవి సాధింపును సూచిస్తే శాసనాలు –విడుదల పొందిఉన్నా వు మిగతావి జరుగును గాక, నీవు విడుదల పొంది ఉన్నావు , గద్దించెను అనే మాటతో దయ్యాలను వెళ్లగొట్టెను. గద్దింపు ఊర కుండుము అనే మాటతో వ్యక్తంచేసెను. ఆ విధంగా యేసు వాడిన ఆజ్ఞాపన ఆయా సందర్భాలను బట్టి వాడాడు. నిర్దిష్టమైన సూత్రాలనుగాని, మంత్రాలను గాని, ఖర్మకాండలను గాని వాడలేదు. ప్రత్యేక ప్రార్ధనలుగాని, విడుదల తంత్రాలుగాని లేవు. ప్రతి సరిస్థితి భిన్నమైనదే, విశ్వాసి యేసు శక్తిని, అధికారాన్ని వాడి విడుదల కలిగించారు. అలాంటి వాటితో వ్యహారించేటప్పుడు దేవుని ఆత్మకు సన్నిహితంగా ఉండి జరిగించుము. ఇతరులను నడిపించినట్లే నిన్ను నడిపించాలని కోరుకోకుము. అలాగే గతంలో నిన్ను నడిపించినట్లే ఇప్పుడు కూడా నడిపిస్తాడని అనుకోవద్దు. మన మాటలు మన క్రియలు విడుదలను తీసుక రావు, ఎల్లప్పుడు ఆయన శక్తి వలననే సాధ్యం.

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:** ప్రతి విభాగం చివరిలో నీవు నేర్చుకున్న వాటిని గుర్తుచేసుకొని అన్వయించుకొనుటకు కొన్ని ప్రశ్నలు ఇవ్వబడినవి వాటి జవాబుకై వెనక్కి త్రిప్పి చూడవచ్చును. బైబిలు, పెన్ను , నోట్ బుక్ అవసరమై ఉంటాయి.

1. యేసు బాప్తీస్మం యొక్క ప్రాముఖ్యత ఏమిటి? ఎలాంటి మార్పులు చోటుచేసుకున్నాయి?
2. యేసు బాప్తీస్మం నుండి ఆధ్యాత్మిక పోరాటం గురించి నీవు నేర్చుకున్న మూడు పాఠాలు ఏవి?
3. సాతానుచే శోధింపబడినప్పుడు యేసు ఏ విధంగా విజయాన్ని సాధించాడు?
4. నీవు ఏ విషయాలలో శోధింపబడుచున్నావు?
5. శోధనలను జయించుటకు యేసు మనకు చూపించిన మాదిరిని నుండి ఏమి నేర్చుకున్నావు ?
6. దయ్యముచే పీడింపబడుటకు వాడబడిన గ్రీకు పదమేది?
7. విశ్వాసి కూడా దయ్యములచే పీడింపబడగలడు అని నీవు ఎలాగు నిరూపించగలవు?
8. దయ్యములచే నీవు మాటలాడవచ్చునా? మాటలాడకూడదా? ఎందుకు?
9. యేసు దయ్యములను ఏ విధంగా వెళ్లగొట్టెను? మనం విజయం సాధించుటకు ఈ విషయం దేనిని సూచిస్తుంది.

**2. నిజమైన శిష్యత్వానికి పరీక్ష** (మత్తయి 7:21-23)

సమాజమందిరంలో యేసు ఒక వ్యక్తినుండి దయ్యాన్ని వెళ్లగొట్టిన వెంటనే ( మార్కు 1:21-28; లూకా 4:31-37), తన నామంలో దయ్యాలను వెళ్లగొట్టడం రక్షణకు ఋజువు కాదని ఆయన తన శిష్యులను హెచ్చరించాడు. "ప్రభువా, ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యంలో ప్రవేశింపడు గాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారం చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి - ప్రభువా, నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేక అద్భు తములను చేయలేదా అని చెప్పుదురు. అప్పుడు -నేను మిమ్మును ఎన్నడు ఎరుగను, అక్రమముచేయువారలారా, నా యొద్దనుండితొలగిపొండని వారితో చుప్పుదును" (మత్తయి7:21-23).

**నేటి పాఠం:** ఆధ్యాత్మిక పోరాటంలో నీ సామార్ధ్యం మీద నమ్మకం పెట్టుకోవద్దు. అలాచేసి దేవుని దృష్టిలో నీవు విశేషమైన వ్యక్తివిగాను, పరిపక్వతచెందిన విశ్వాసిగాను నీవు పరిగణించబడాలని ఆశించవద్దు. దేవునితో మన సంబంధం మన చేతలను బట్టి కాక మనము ఏమై యున్నామో అనే దాని మీద ఆధారపడి ఉంటుంది. అంతా ఆయన ద్వారానే జరుగును మనతో అయ్యేది కాదు. మన సామార్థ్యంతోనే జరిగిందనుకోవడం గర్వం. దేవుడు నిన్ను ఎంత గొప్పగా వాడుకున్నా, నీవు కేవలం పరికరానివి, ఆయన శక్తికి వాహకానివి మాత్రమే. మన వలన సాధ్యం అయ్యింది కాదు ఎల్లప్పుడు ఆయనే కర్త.

ఆధ్యాత్మిక పోరాటంలో యేసు సాధించినట్లే మనం కూడా విజయాన్ని సాధించాలని మనకందరికి ఉంటుంది. ఆయన శిష్యులు కూడా అలాగే కచ్చితంగా కోరుకున్నారు. అయితే వారిని యేసు హెచ్చరించి వారి నిపుణతను సరైన దృష్టికోణంలో చూడాలని చెప్పెను.

**నేటి పాఠం:** ఆధ్యాత్మిక పోరాటం దానికదే ముగింపు కాదు, ముగింపుకు ఒక సాధనము. ఆయన కొరకు జీవిస్తూ ఆయనను సేవించుటకు మన కియ్యబడిన మరో పరికరము. నిర్మించుటకు అనేక రకాలైన పరికరాలు అవసరమౌతాయి, సుత్తె, రంపము, స్క్రూ డ్రైవర్ మున్నగునవి. ఒకే ఒక పరికరాన్ని వాడి ఎలాంటి వస్తువును తయారు చేయలేము. ప్రతి పరికరానికి ఒక నిర్ధిష్ట మైన పని ఉంటుంది. అయితే ఏ పరికరం మరో పరికరం కంటె గొప్పది కాదు. సాతాను మీద ఈతని దయ్యాలమీద విజయం సాధించుటకు దేవుడు ఇచ్చే ఆయుధము ఆధ్యాత్మిక పోరాటము, అయితే క్రైస్తవ జీవితాన్ని జీవించుటకు దేవుడు మనకు ఇంకొన్ని పరికరాలను ఇచ్చాడు: ప్రార్ధన, బోధ, ఆరాధన, సహవాసము, ధ్యానం, ఉపవాసము, దేవుని మాటలను వినడం, దేవుని చిత్తాన్ని తెలుసుకోవడం, పరిశుద్ధాత్మచే నడిపింపబడడంలాంటివి. ఇవన్నియు అవసరమే. ప్రతి దానికి ఒక నిర్ధిష్టమైన ఉద్దేశం గలదు. అన్ని పనులు ఒకటే చేయలేదు. ఆధ్యాత్మిక పోరాటాన్ని వేరే దృష్టికోణంతో చూడకూడదు. జీవించుటకు, సేవించుటకు ఉన్నతమైన మార్గంగా దానిని చూడకుము. ఉద్దేశం విషయంలో అది గొప్పదే గాని క్రైస్తవ జీవితం సమతుల్యంగా ఉండేలా చూసుకోవాలి. ఆధ్యాత్మిక పోరాటం అనే పరికరాన్ని జాగ్రత్తగా వాడుకోవాలి. అయితే వీటితో పాటే మిగతా పరికరాను కూడా జాగ్రత్తగా వాడుకోవాలి.

**3. ఇంటిని నింపడం** (మత్తయి 12:43-45) ఈ సమయంలోనే దేవుడు ఆధ్యాత్మిక పోరాటం గురించి మరికొన్ని విషయాలను చెప్పెను - "అపవిత్రాత్మ ఒక మనుష్యుని వదిలిపోయిన తరువాత అది వవిశ్రాంతిని వెదకుచు నీరులేనిచోట్ల తిరుగుచుండెను. విశ్రాంతి దొరకనందున -నేను వదిలి వచ్చిన నా ఇంటికి తిరిగి వెళ్దుననుకొని వచ్చి ఆ ఇంట ఎవరులేక అది ఊడ్చి అమర్చియుండుట చూచి, వెళ్లి తన కంటె చెడ్డవైన మరి యేడు దయ్యములను వెంటబెట్టుకొని వచ్చును; అవి దానిలో ప్రవేశించి అక్కడనే కాపురముండును. అందుచేత ఆ మనుష్యుని కడపటి స్థితి మొదటి స్థితికంటె చెడ్డదగును. అలాగే ఈ దుష్టతరము వారికిని సంభవించుననెను" (మత్తయి 12:43645).

**నేటి పాఠం:** <u>ఒక వ్యక్తి నుండి దయ్యము వదిలి వెళ్లిన తరువాత ఎక్కడకి వెళ్లును? ఎక్కడకి వెళ్లాలని ఆజ్ఞాపించబడ్డారు? "నీళ్లులేని చోటుకి " అని</u> **యేసు చెప్పెను** (మత్తయి 12:43645; యోబు 30:3-8). మరికొన్ని చోట్ల "పంపబడిరి"(మార్కు 5:12-13) "నశింపజేసే స్థలం" (మార్కు 1:24), "బాధించే చోటు" ((మత్తయి 8:29). నిత్యత్వంలో వారందరు అగ్నిగుండంలో పడవేయబడుదురు (ప్రకటన 20:10-21:8). ఏ పదానైనా వాడినా, వారెక్కడికి వెళ్లాలో దేవుడే నిర్ణయిస్తాడు. ఆయన వారిని ఎక్కడికి వెళ్లమని ఆజ్ఞాపిస్తే అక్కడికే వారు వెళ్లారు. అయితే వారు తిరిగి రాకుండా చూడాలి, మరే ఇతర కుటుంబంలోకి వెళ్లవద్ద

ని చెప్పాలి వారు ఎక్కడ తమ కార్యకలాపాలను నిర్వహించాలనుకుంటే అక్కడికి వెళ్లనీయక యేసు పంపించిప చోటుకి వారు వెళ్లేలా ఆజ్ఞాపించుము.

**నేటి పాఠం:** అపవిత్రాత్మలు వెల్లగొట్టబడిన తరువాత ఆత్మచేత నింపబడుట యొక్క ప్రాధాన్యతను యేసు మాటలు తెలియజేస్తున్నాయి. ఆ వ్యక్తి దేవుని వాక్యానికి విధేయత చూపకపోతే, పరిశుద్ధమైన జీవితాన్ని జీవించకపోతే, మూయబడిన తలుపు తిరిగి వెంటనే తెరచుకుంటుంది, ఆ వ్యక్తికి వ్యతిరేకంగా పనిచేయుటకు అనేక ఇతర అపవిత్రాత్మలు ప్రవేశిస్తాయి. అపవిత్రాత్మలు వెళ్లిపోవాలని ప్రార్ధన చేసేటప్పుడు ఆత్మచేత నింపబడాలి అని, శత్రువు ప్రభావం లేకుండా చేయమని కూడా ప్రార్ధించాలి. అంతే గాక ఆత్మఫలముచే నింపబడాలని ఒక్కొక్క గుణాన్ని వర్ణిస్తూ ప్రార్ధించాలి (గలతీ 5:22-25). ఆ వ్యక్తి జీవితంలో అపవి త్రాత్మల ప్రభావాన్ని పూర్తిగా తొలగించమని, స్వస్థపరచుమని ప్రార్ధించాలి. దేవుడు తన దూతలను పంపి ఆ వ్యక్తి జీవితాన్ని శుద్ధిచేయమని ప్రార్ధించాలి. ఆయన ఆత్మ, సన్నిధితో ప్రతి భాగాన్ని వెలుగుతోను, మహిమతోను నింపమని దేవుని అడగాలి. నూతన వ్యక్తిగా దేవునికి సమర్పించాలి ( 2 కొరింథీ 5:17).

అపవిత్రాత్మలనుండి విడుదల పొందడం యొక్క ఉద్దేశం ఆ వ్యక్తి ఆధ్యాత్మికంగా ఎదగాలి. తరచుగా ఆ ఎదుగుదల క్రమ క్రమంగా జరుగుతుంది, అన్ని ఎదుగుదల అలాగే ఉంటుది. ఒక సంఘటనగా కాక ప్రక్రియగా ఎదుగుదల జరుగుతుంది. ఆయన నియంత్రణలో, ఆయన సన్నిధిలో జీవితం ఎదుగుతుండాలి, క్రీస్తు సారూప్యతలోనికి క్రమంగా రూపాంతరం చెందుతాము. యేసుకు సామీప్యంగా ఉండి ఆధ్యాత్మికంగా ఎదగాలి. ఏదైనా పాపం ప్రవేశిస్తే వెంటనే ఒప్పుకోవాలి (ఎఫెసీ 4:26-27; గలతీ 4 :7). ప్రతిదీ ప్రేమతో చేయాలి (1 కొరింథీ 13:5), క్రమశిక్షణతో కూడిన ఆలోచనలు క్రియలతో జీవించాలి (ఫిలి 4:8) ప్రతి రోజు కుటుంబ జీవితంలో దేవుని సూత్రాలను పాటిస్తూ ఉండాలి ( ఎఫెసీ 5:22-6:4).

### 4. సత్యాన్ని లాక్కొని పోవడం (మార్కు 4:3-34; మత్తయి 13:1-15; లూకా 8:4-13)

యేసు తన మూడున్నర సంవత్సరాల పరిచర్యలో మధ్యభాగానికి వచ్చాడు. తనకు తాను మెస్సీయాగా నిరూపించుటకు బోధిస్తూ అనేక అద్భుతాలను చేస్తున్నాడు. అయితే ఆయనను చిన్న గుంపు మాత్రమే అంగీకరించి, వెంబడించింది. అత్యధికులు మతనాయకులతో సహ ఆయనను తృణీకరించారు ఎందుకంటె ఆయన అవసరతను గుర్తించకుండా గర్వం అడ్డుపడింది. ఈ సవ ంయంలో ఆయన పరిచర్యలో మార్పు జరిగింది. జనసమూహాలను చేరుకోవడం మాని తన శిష్యులను తయారుచేసుకునే పనిని మొదలుపెట్టాడు. అద్భుతాల స్థానంలో బోధ, ఉపమానాలతో ఆయన బోధకొనసాగింది. ఎందుకంటె తన శిష్యులకు సత్యాన్ని వివరిస్తూ, ఆయనను తిరస్కరించువారికి, హేళనచేయువారికి మరుగుపరచాడు ( మత్తయి 13:10-17).

ఆయన ఉపమానాలలో విత్తువాడు విత్తనంతో దేవుని రాజ్య విస్తరణ గురించి ముందు ప్రస్తావించాడు. తాను ఎదర్కొనే తిరస్కారం ఊహించిందేనని తన శిష్యులకు బోధించాడు. రాజ్యం చిన్నదిగా ప్రారంభమై కాలక్రమేణా విస్తరిస్తుందిని, స్పందనను గురించి ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదని బోధించాడు.

తన శిష్యులకు విత్తువాడు విత్తనం ఉపమానాన్ని వివరిస్తూ, సాతాను ఏ విధంగా పనిచేస్తాడో వివరించాడు - "విత్తబడిన వాక్యాన్ని సాతాను ఎత్తుకొని పోతాడు"సాతాను అతని దయ్యాలు మన ఆలోచనను ప్రభావితం చేయగలరు.

**నేటి పాఠం:** వ్యక్తి మనసులో ఆలోచనలను పెట్టటడం లేదా ఆలోచనలను లాక్కొని పోవడం అనేక అపవిత్రాత్మల పీడన ంలో చూడగలము. దేవునికి మన మనసుల్లోకి ప్రేశించేంత సాతానుకు అతని అనుచరులకు స్వేచ్ఛ ఉండదు గాని కొంత మట్టుకే అనుమతి ఉంటుంది ( మార్కు 4:15). జనాభా లెక్కలు తీయాలనే ఆలోచన దావీదులో కలిగించింది అపవిత్రాత్మ (1 దిన 21:1, 2 సమూ 24:1) అలాగే అననీయా సప్పీరాల లోభత్వం ( అపొ. కా. 5:3), అలాగే సౌలు రాజు అసూయ కోపము (1సమూ 1 6:14-23). ఆధ్యాత్మిక పోరాటం గురించి పౌలు మాట్లాడుతూ "ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి (2 కొరింథీ 1 0:4-5). అపవిత్రాత్మలు కేవలం చెడు తలంపులను మన మనసులో పెట్టడమే కాదు మనం మరచిపోయేలా మంచి ఆలోచనల

ను లాక్కొని పోతాయి ( మార్కు 4:15). నీవు ఎవరికైతే పరిచర్య చేస్తున్నావో వారి మనసులు. ఆలోచలను దేవునికి లోబడే విధం గా వారి కొరకు ప్రార్థించుము. ప్రతి ఆలోచన దేవుని నియంత్రణలో ఉండేలా శ్రద్ధ తీసుకొనుము (రోమా 12:1-2).

**5. గెరాసేనులో దయ్యము** (మార్కు 5:1-20; మత్తయి 8:28-34; లూకా 8:26-37)

యేసు సమాజమందిరంలో ఒక వ్యక్తినుండి దయ్యాలను వెళ్లగొట్టిన ఆరు మాసాల తరువాత (మార్కు 1:21-28; లూకా 4:31-37), మరో అలాంటి సంఘటనను ఎదుర్కొన్నాడు. ఆయన మూడున్నర సంవత్సరాల తన పరిచర్య మధ్యలో ఉన్నాడు. మిగతా సమయాల వలె దయ్యము పట్టిన వ్యక్తి యేసునొద్దకు వచ్చిన సందర్భాలు ఉన్నాయి గాని ఈ సారి తానే ఆ వ్యక్తియొద్దకు వెళ్లెను.

తాను పరిచర్య చేస్తున్న జన సమూహాన్ని విడిచి గలిలయ సముద్రాన్ని దాటుటకు దోనె ఎక్కెను. తన యొద్దకు రానేలి ఒక వ్యక్తికి సహాయపడుటకు అతని యొద్దకు వెళ్ల దలిచెను. సాతాను ఆ వ్యక్తి విడుదల పొందడం ఇష్టంలేదు గనుక దోనె ముంచుటకు తుఫానును రేపెను. యేసు తుఫానును గద్దించి క్షేమంగా తీరాన్ని చేరుకొనెను.

యేసు ఆ చోటికి చేరుకొని దురాత్మలచే పీడింపబడుచున్న వ్యక్తిని కలుసుకున్నాడు. మత్తయి 8:28 ప్రకారం ఇద్దరు దురాత్మలచే పీడింపబడుచున్నారు అయితే మార్కు మరియు లూకా మాత్రము ఒక వ్యక్తిని గురించే ప్రస్తావించారు. ఈ వ్యక్తులు ఎలాంటా జీవితాన్ని జీవిస్తున్నారో మనం తెలుసుకుంటే దురాత్మలచే పీడింపబడినప్పుడు ఎలాంటి లక్షణాలు కనబడతాయో గమనించ వచ్చును.

దురాత్మలచే పీడింపబడే వ్యక్తిలో కనిపించే లక్షణాలు:

**లక్షణం 1: చీకటి మరియు మరణము:** వీరు సమాధుల తోటలో నివశించువారు, బహుశా, కొలను తీరంలో సున్నపు రాళ్ల సందుల్లో. ఈ గుహల్లో క్రుళ్లిపోవుటకు శవాలను ఉంచేవారు. కాబట్టి నివాసం చేయుటకు తగిన స్థలం కాదు (మార్కు 5:3, 5;లూకా 8:29). దేవుడు వెలుగు మరియు జీవమై ఉన్నాడు. అయితే సాతాను మరియు అతని దురాత్మలు మరణము మరియు చీకటి. వారెక్కడ ఉంటె అక్కడ మరణమును చీకటిని తీసుకొని వస్తారు.

**లక్షణం 2: కోపము మరియు విధ్వంసం:** దురాత్మలు కోపాన్ని విధ్వంసాన్ని కలుగజేస్తాయి (మార్కు 5:3-4; లూకా 8:29; మత్తయి 8:28). వారుతమ యొద్దకు వచ్చువారి మీద దాడి చేసేవారు. నాశనాన్ని బాధను కలిగించుటయందు వారు సంతోషిస్తారు. భౌతికంగాను, మానసికంగాను, ఉద్వేగపరంగాను హింసిస్తారు.

**లక్షణం 3: నియంత్రణ కోల్పోవడం:** ఈ వ్యక్తులు నియంత్రణ కోల్పోయి ప్రవర్తిస్తారు (మార్కు 5:5). ఏడుస్తూ బొంబలు పెడుతూ వారు నిరంతరం కీడు చేస్తూనే ఉంటారు. దురాత్మలచే పీడింపబడు వారు స్వీయ నియంత్రణను కోల్పోయి దురాత్మలు కోరిన విధంగా ప్రవర్తిస్తారు.

**నేటి పాఠం:** దురాత్మలు వ్యక్తి స్వేచ్ఛా చిత్తాన్ని నూటికి నూరుపాళ్లు తమ స్వాధీనంలోకి తీసుకోలేవు. అయితే కాలాక్రమేనా ఆ వ్యక్తిని పూర్తిగా తమ స్వాధీనంలోకి తీసుకొని ప్రభావితం చేయగలవు. ఎంతగా ఒక వ్యక్తి దురాత్మల ఆధీనంలో ఉన్నప్పటికి ఇంకా ఆ వ్యక్తి తన స్వేచ్ఛా చిత్తాన్ని వాడి దురాత్మల ప్రభావాన్ని నిరోధించ వచ్చును, సహాయం కోసం యేసును చేర వచ్చును. దురాత్మలు ఆ వ్యక్తి స్వేచ్ఛా చిత్తాన్ని తీసివేయలేవు. ఈ సత్యం విడుదలకు కీలకం. మరి విశేషంగా దురాత్మలచే అధికంగా పీడింపబడువారికి. అయితే దురాత్మలచే పీడింపబడే వ్యక్తి బయటపడుటకు ఇష్టపడాలి. వారి చిత్తానికి విరుద్ధంగా ఎవరూ వారికి సహాయం చేయలేరు, విడిపించలేరు. వారు దేవుని సహాయాన్ని కోరి విడుదల పొందే విధంగా ప్రార్థన చేయాలి అంతేగాని వారి ఇష్టానికి వ్యతిరేకంగా విడుదల పొందాలని ప్రార్థించకూడదు. దురాత్మలచే పీడింపబడుచున్న వ్యక్తికి పరిచర్య చేయుట ద్వారా విడుదల కలుగదు గాని ఆ వ్యక్తి విడుదల పొందాలనే వ్యక్తి ఇష్టానికి యేసు స్పందించుట ద్వారానే విడుదల కలుగుతుంది. యేసు ఈ పరిచర్య కోసంమనలను ఎంపికచేసుకున్నాడు అయితే ఆవ్యక్తి ఇష్టపడితేనే విడుదల సాధ్యమౌతుంది.

**లక్షణం 4: బాధ, స్వీయనాశనం:** మరో లక్షణం ఏమనగా తమకు తామే గాయపరచుకోవడం (మార్కు 5:5). బైబిలు లో ఇలాంటి దృశ్యాన్ని మరో చోట చూస్తాం, బయలు ప్రవక్తలు తమ బలులను దహించుటకు ఆకాశమునుండి అగ్నిని కురిపించ మని వారు తమను గాయపరచుకున్నారు (1 రాజులు 18:28). ఈ రెండు కూడా దురాత్మ కార్యాలే.

**నేటి పాఠం:** స్వీయనాశన క్రియకు వెనుక దురాత్మలే ఉంటాయి. సహజంగా ఎవరు తమకు తాము గాయపరచుకోరు. మనిషి సహజంగానే స్వీయ సంరక్షణ చేసుకొని మనుగడ సాగిస్తాడు.తనకు తాను కోసుకొని గాయపరచుకొంటే అది దురాత్మ కార్యమే. పచ్చబొట్లు పొడిపించుకోవడం (లేవీ 19:28), ఆత్మహత్యలకు పాలుపడడం ఇలాంటి అసహజమైన కార్యాలు దురాత్మల వలననే ప్రేరితాలు (మార్కు 9:20)

<u>ఆత్మహత్య తలంపులు తప్పని సరిగా దురాత్మల చర్యలే</u> (మత్తయి 17:14-19; లూకా 9:37-45; మార్కు 9:14-29). సాతాను ప్రవేశించి యూదా ఈ విధంగానే ఆత్మహత్యకు పురికొల్పెను (లూకా 22:3; యోహాను 13:27; అపో. కా.1:18-19) .నీకు గాని ఇతరులలోగాని ఇలాంటి తలంపులు పుడుతే వెంటనే ప్రార్థన చేయాలి. అలాంటి తలంపు పుట్టగానే ఒప్పుకొని దురాత్మలకు ఇచ్చిన ఆ స్థానాన్ని తిరిగి వెనక్కి తీసుకోవాలి. ఆత్మహత్యకు సంబంధించిన తలంపులు కోరికలు సాతానుకు చేసిన ప్రార్థనలు, ఇవి సాతానుకు అధికారాన్ని శక్తిని ఇస్తాయి. ద్వేషం,మరణం, భయం, కామం మున్నగునవి కూడా శక్తినిస్తాయి సాతానుకు. ఎంత బలంగా అలాంటి కోరికలు కలిగితే అంత శక్తిని సాతానుకు ఇస్తాయి. మనం కోరిన విధంగా జరిగేలా దురాత్మలు చూస్తా యి. ఆ వ్యక్తి తాను కోరుకున్నట్లే జరుగుతాయి, అతని ఇష్టానికి విరుద్ధంగా ఏమియు జరుగవు.

**లక్షణం 5: లైంగిక వికృతాలు:** దురాత్మలచే పీడింపబడువారు సరైన దుస్తులు కూడా ధరించరు (లూకా 8:27). సిగ్గు. అవమానం స్పృహను కోల్పోతారు. మర్యాద హుందాతనం గురించిన పట్టింపులుండవు.

**నేటి పాఠం:** నేడు అతి సాధారణంగా కనిసిప్తున్న లైంగిక పాపాలకు వైపరీత్యాలకు దురాత్మల ప్రభావమే కారణము. పెండ్లికాకుండానే కలిసి జీవించడం, వ్యభిచారము. జారత్వం, లైంగిక దుర్వినియోగం, చిన్నపిల్లలమీద, స్త్రీలమీద అగాయిత్యాలు, స్వలింగసంపర్కం, ఆడమగల తేడా తెలియక పోవడం ఇవన్నియు సాతాను అతని దురాత్మల ప్రభావ ఫలితాలే. కుటుంబాలు, నాగరికతలు వీటివలననే నాశనమౌతాయి.

**లక్షణం 6:చెడు తలంపులు** పాపపు తలంపులలోనుండి పాపాపు క్రియలు పుడతాయి. దురాత్మలు ఒక తలంపున ఒక వ్యక్తి మనసులోకి పదే పదే రప్పిస్తూ ఉంటాయి. ఆ ఆలోచన ఆ వ్యక్తికి ఇష్టమైనది కాదు, దేవుడు పెట్టిన తలంపుకాదు గాని దురాత్మ కలిగించే ఆలోచన. వ్యక్తి స్వేచ్ఛా చిత్తాన్ని బలవంతంచేయలేవు గాని పదే పదే ఒకే తలంపును మనవులో మెదిలేలా చేసి మోసంచేసి ఆ వ్యక్తి పాపం చేసేలా ఒప్పించుటకు ప్రయత్నం చేస్తాయి. ఆలోచన క్రియకు దారి తీసి తద్వారా బంధకం మరియు వినాశనం జరుగును. ఎలాంటి ఆలోచనలంటే, కోపము, భయం,విధ్వంసం, కామం, లోభం. లైంగికపరమైనవి, స్వీయనాశన కారకాలు, పగ లేదా దైవధూషణకు సంబంధించినవి కావచ్చును. కొన్ని సార్లు రక్షణకు సంబంధించిన ఆలోచనలు కావచ్చును – రక్షణను పోగొట్టుకున్నావని లేదా దేవుడు నిన్ను క్షమించడని, నీకు ఇక ఎలాంటి నిరీక్షణ లేదని, పరలోక ప్రవేశానికి అనర్హుడవనే ఆలోచనలు. భయం. అభద్రతాభావం,దేనికి పనికి రావనే భావన, వైఫల్యం, ఒంటరితనం, తిరస్కారం, పగతీర్చుకోవలనే ఆలోచనలు ఇవన్నియు దురాత్మల వలన మన మనసులో చెలరేగే ఆలోచనలు.

**నేటి పాఠం:** సాతాను మనిషితో మాటలాడుతాడు. అరణ్యంలో 40 రోజుల ఉపవాసం తరువాత సాతాను యేసుతో మాట్లాడాడు (మత్తయి 4). మనుష్యుల హృదయాలలో మోసపు విత్తనాన్ని నాటుతాడు అని పౌలు వ్రాస్తున్నాడు (2 కొరింథీ 11:3 ) అననీయా దేవుని స్వరాన్ని కాక సాతాను స్వరాన్ని విని తన భూమిని అమ్మిన డబ్బు ఇదే అని అపొస్తలులతో అబద్ధం చెప్పాడు నిజానికి అమ్మిన వెలలో కొంత భాగాన్ని తనకోసం దాచుకున్నాడు (అపో.కా. 5:3). సాతాను చెప్పేదంతా అబద్ధమే, అది అతని నైజం అని యేసు చెప్పెను (యోహాను 8:44). సాతాను వ్యక్తి మనసులోకి తన ఆలోచనలు పంపగలడు (మార్కు 8:33). అదనంగా సాతాను మన ఆలోచనలను మనసులోనుండి తీసివేయగలడు కూడాను (మత్తయి 13:19) ఆదాము హవ్వలతో వ్యవహరించిన రీతినే సాతాను మనుష్యులతో వ్యవహరించు తీరు ఎప్పుడూ మోసకరమే, విధ్వంసకరమే. మానవునితో సాతాను వివిధ మాద్యా

మాల ద్వారా మాటలాడుతాడు – ఓజాబోర్డ్, టారెట్ కార్డ్స్, చిలకజోస్యం మున్నగున్నవి. పరిశుద్ధాత్ముడు మాటలాడినట్లుగా నేరుగా కూడా వ్యక్తులో మాటలాడగలడు ( 1పేతురు 5:8).

సాతాను నకిలీలను సృష్టిస్తాడు. దేవుడు తన ప్రజలకు ఏఏవి చేస్తాడో వాటన్నిటికి నకిలీలను సాతాను చేయగలడు. యూదా సాతాను మాటలను విని యేసును అప్పగించాడు (మత్తయి 26:14–16). పేతురు సాతాను స్వరాన్ని విన్నాడు యేసు స్వరాన్ని నమ్మలేక పోయెను (మార్కు 8:31–33). యేసుచేత బాగుపడిన కుష్ఠరోగి ఎవరికి చెప్పవద్దంటె సాతాను మాట విని అందరికి చెప్పెను (మార్కు 1:40–45). దావీదు సాతానుచే ప్రేరితుడై సైన్యాన్ని లెక్కించెను (1దిన 21:1; 2సమూ 24:1) దావీదుపట్ల సౌలు అసూయ, కోపము సాతాను ప్రభావమే (1 సమూ 16:14–23). అననీయా సప్పీరాల లోభం కూడా సాతాను ప్రేరితమే (అపొ.కా. 5:3). దేవుడు సౌలుతో మాటలాడనప్పుడు కర్ణపిశాచం యొద్దకు వెళ్లమని ప్రేరేపించింది సాతానే (1సమూ 28 :4–7). అందుకే యోహాను దేవుని స్వరాన్ని జాగ్రత్తగా గుర్తించాలని మనలను హెచ్చరిస్తున్నాడు (1 యోహాను 4:1). మనం ఏవిధంగా గుర్తించగలము?

దేవుని స్వరాన్ని సాతాను స్వరాన్ని గుర్తుపట్టేందుకు మొదటి సూచన దేవుడు ఒప్పింపజేస్తాడు, సాతాను ఖండిస్తాడు. దేవుడు పాపము గురించి మనతో మాటలాడినప్పుడు దోషభావన కలుగుతుంది గాని ఇంక మనం ప్రేమించబడుచున్నాము (యోహాను 8:10–11), సాతాను ఖండిస్తున్నప్పుడు ప్రేమ ఉండదు గాని తిరస్కారము నిరాశ ఉంటుంది (ప్రకటన 12:10). దేవుడు పాపం మీద దృష్టిని బెట్టి ఒప్పింపజేస్తాడు, తొలగించుతాడు. పునరుద్ధరణ నిరీక్షణను కలిగిస్తాడు. ఆయన మన దోషాన్ని, విఫలతను నొక్కి చెప్పడు, మొత్తం వ్యక్తిత్వాన్ని తృణీకరించడు గాని సాతాను మనలను మొత్తానికే పనికిరానివారినిగా చూస్తాడు. కాబట్టి దేవుడు ఒప్పింపజేస్తాడు. సాతాను ఖండిస్తాడు.

రెండవ విధానం, దేవుడు వివరిస్తాడు గాని సాతాను తికమకపెడతాడు. దేవుడు మనతో పాపం గురించి వివరిస్తాడు వెలుగులో దానిని స్పష్టంగా చూపిస్తాడు, దానిలో సుఖం ఎంత ఉందో దాని వలన కలిగే ఇబ్బందులేవో వివరిస్తాడు, మోసాన్ని గ్రహింపజేస్తాడు. అయితే సాతాను లోకజ్ఞానంతో వాదించి గజిబిజి చేస్తాడు. ఫర్వాలేదని, సమర్ధించుకోవచ్చునని, ఇతరుల వలన జరిగినదని తప్పించుకొనేలా ప్రలోభపెడతాడు (యాకోబు 3:15). దేవుడు మాట్లాడినప్పుడు అంతా నియంత్రలో ఉన్న భావన కలుగుతుంది (1కొరింథీ 14:32). సాతాను ఉద్దేశం మనలను బానిసలుచేసి బంధించాలని (2 తిమోతి2:24–25) దేవుని స్వర ము నెమ్మదినిస్తుంది (ఫిలి 4:7) అయితే అందుకు విరుద్ధంగా సాతాను మాటలు కలవరపెడతాయి. నీవు వింటున్న మాటలో నీలో సనుగుడుగాను, విసుగును, కోపాన్ని తెప్పిస్తే అది దేవుని నుండి కాదని తెలుసుకోవాలి. దేవుడు నీ ఇత్మలో నిబ్బరాన్ని నిమ్మళతను కలిగిస్తాడు.

మూడవదిగా, దేవుడు బైబిలులో చెప్పబడిన దానిని నిర్ధారిస్తాడు, సాతాను విరోధంగా బోధిస్తాడు. దేవుని స్వరము మనతో మాట్లాడుతుంటే బైబిలులో చెప్పి ప్రకారం ఉంటుంది, ఫిలి 4:8–9 లో చెప్పబడిన పౌలు పరీక్షలో పాసవుతుంది –సత్యమైనది, మాన్యమైనవి,న్యాయమైనవి, పవిత్రమైనవి, ఖ్యాతిగలవి యై ఉంటాయి. అయితే సాతాను మాటలు బైబిలు చెప్పువాటిక, పరిపక్వత గల క్రైస్తవుడు చెప్పు వాటికి విరుద్ధంగాఉంటాయి. మనం దేవుని మాటలను కాదని సాతాను మభ్యపెట్టు మాటలను నమ్మితే పాపం చేయుటకే మొగ్గుచూపుతాము.

నాలుగవది, దేవుడు విడిపిస్తాడు, సాతాను బంధిస్తాడు , దేవుని స్వరము స్వేచ్ఛను ఇస్తుంది –" సత్యమును మీరు తెలుసుకుంటారు, సత్యము మిమ్ములను స్వతంత్రులనుగా చేస్తుంది"; సాతాను స్వరము నిర్భంధిస్తుంది ఉచ్చులో చిక్కుకుంటాము చెరపట్టబడతాము (2 తిమోతి 2:26).

అదనంగా, దేవుని వెంబడించుటకు ప్రేరేపిస్తాడు, సాతాను దేవుని వెంబడించకుండా నిరుత్సాహపరుస్తాడు. దేవుడు తన వైపున లాక్కొని ఆయన కోసం జీవించాలనే వాంఛను మనలో కలిగిస్తాడు (2 కొరింథీ 5:14) పాపంనుండి దూరమై దేవుని వైపు మళ్లడం, మన మురికిని కడుగక్కొనుటకు ఉదక స్నానం చేయాలని కోరుతాడు, సాతానుకు మనం శుద్ధులగుట ఇష్టం ఉండదు.

పరిమితులను విధించి, వత్తిడి కలిగించి మరింతగా ఊబిలో కూరుకొని పోవాలని, కృంగిపోవాలని, శక్తిహీనులం కాలాలని కోరుక ుంటాడు.

**నేటి పాఠం:** మన ఆలోచనలపై దయ్యాల ప్రభావం గురించి మరింత సమాచారం కోసం సత్యాన్ని లాక్కొనిపోవుటను గురించి చదువుము (మార్కు 4:3-34; మత్తయి 13:1-15; లూకా 8: 4-13).

**నేటి పాఠం:** ఈ మనుష్యులు అలాంటి స్థితికి ఎలా చేరుకున్నారు అని చూస్తే ఆశ్చర్యమేస్తుంది. ఎందుకు కొందరు ఎక్కువగాను మరి కొందరు తేలికైన ప్రభావానికి గురౌతారు. ఇలా ఎందుకు జరుగుతుందో బైబిలు వివరించదు గాని దయ్యాలచే పీడింపబడుటకు కారణాలను వివరిస్తుంది. ఏ పాపమైన దయ్యాలచే పీడింపబడుటకు కారణమౌతుంది అయితే మరి కొన్ని పాపాలు నిర్ధిష్టంగా కారణమౌతాయి. <u>దయ్యాలచే పీడింపబడుటకు కొన్ని ప్రవేశమార్గాలు:</u>

**దయ్యాలచే పీడింపబడుటకు కొన్ని ప్రవేశమార్గాలు:**

**ప్రవేశం -1:** మనలను నియంత్రించుటకు అనుమతించుటకు దోహదపడే పాపాలు. దేవుని విడిచి వేరే శక్తిని ఆశ్రయించినప్పుడు దయ్యాలు ప్రవేశించే అవకాశం ఉంది. దయ్యాల ప్రభావం క్రిందికి మనలను మనం అప్పగించుకున్నప్పుడు పూర్తిగా పీడనకు గురౌతాము. విగ్రహారాధనలో పాల్గొన్నప్పుడు విగ్రహం వెనుకనున్న దయ్యం ప్రవేశించి ఇబ్బంది పెడుతుంది ( 1కొరింథీ 10:20). మాదక ద్రవ్యాలను వాడుట, మద్యం సేవించుట కూడా దయ్యాల ప్రవేశానికి మార్గం సిద్దపరుస్తాయి. అబద్ధ మత కార్యక్రమాలలో పాల్గొనుట ద్వారా కూడా దయ్యాల బారిన పడే అవకాశం ఉంది. లైంకిక పాపం ద్వారా కూడాను (1 కొరింథీ 6 :15-16). గర్వం, కోపం కూడా మార్గం తెరుస్తాయి. అలాంటి ప్రార్థనలకు సాతాను శక్తులు జవాబిస్తారు.

**ప్రవేశం -2 వంశంలో పాపం:** నీవు చేసిన పాపాన్ని బట్టియే గాక నీ పితరులు గలతంలో చేసిన పాపంయొక్క ప్రభావం నేటికి నీ జీవితంలో ఉండవచ్చును. దురాత్మ ఒక వ్యక్తిలో ప్రవేశించినప్పుడు ఆ వ్యక్తికి సంబంధించిన ప్రతి దాని మీద అధికారాన్ని కలిగి ఉంటుంది. " నన్ను ద్వేషించువారి విషయములో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పింతును" (నిర్గమ 20:4;ద్వితి 5:8-9; నిర్గమ 34:6-7) దేవుడు బైబిలులో సెలవిస్తున్నాడు. తమ తలిదండ్రుల పాపాన్ని బట్టి బిడ్డలు ప్రభావితులౌతారు (యెహె 18:2) వంశపారపర్యంగా వ్యాప్తి చెందుతుంది. బిడ్డలు జవాబుదారులు కారు గాని పర్యవసానాలను ఎదుర్కొంటారు. అదే విధంగా తలిదండ్రులనుండి దైవభక్తికి సంబంధించిన సద్విషయాలు కూడా బిడ్డలకు సంక్రమిస్తాయి. వీటినే "వంశపారపర్య ప్రవేశాలు" అంటారు. దురాత్మల బారిన పడుటకు ఇదొక కారణం. (మరింత సమాచారం కోసం పాతనిబంధన -మోషే -నిర్గమ, ద్వితియో చూడండి).

**ప్రవేశం -3 మనం నివశించే చోటు:** నీవు నివశించే భూభాగంలో, నీ ఇంట్లో లేదా నీ గదిలో దురాత్మలకు ప్రవేశం కలిగించే సంఘటనలు జరిగి ఉంటాయి. క్షుద్రపూజలు కావోచ్చును విధ్వంసక చర్యలు కావొచ్చును, శాపం లేదా స్థలాన్ని ఏదైనా దేవతకు ప్రతిష్ఠచేసి ఉండవచ్చును. నీవు నీ పొరుగునవున్న స్థలానికి వెళ్లినప్పుడు, న్యూ ఏజ్ వస్తువులను అమ్మే కొట్టుకు వెళ్లినపుడు ఒక రకమైన అలజడి, కలవరం నీ ఆత్మలో కలిగితే దురాత్మ ప్రభావం ఉందని అక్కడినుండి దూరంగా వెళ్లిపోవాలి. దయ్యాల కొంపగా కొన్ని ఇండ్లను వర్ణిస్తుంటారు. అలాంటి వాటిని పరిపక్వతచెందిన సున్నితంగా ఉన్న విశ్వాసులు పసిగట్టగలరు. పరిశుద్ధాత్ముడు మన చుట్టూవున్న దురాత్మల శక్తిని మనకు తెలియజేస్తాడు. ప్రార్థన చేయండి, గద్దించండి, దేవుడు నిన్ను అక్కడే ఉండమని చెబితే తప్పా అక్కడినుండి దూరంగా వెళ్లిపొమ్ము.

ఒకవేళ అది చర్చ్‌కుగాని, నీ నివాసానికిగాని చెందినది అయితే దానిని శుద్ధిచేయుము. దేవుని బిడ్డగా ఆ స్థలాన్ని తిరిగి స్వాధీనపరచుకొనుము, దురాత్మల ప్రాబల్యాన్ని అక్కడినుండి పారద్రోలుము. యేసు రక్తం క్రిందికి దానిని తీసుకొని వచ్చి ఆయన మహిమఘనతకోసం దానిని ప్రతిష్ఠచేయుము. దాని గోడల మీద సిలువ గుర్తును వేయుము, అది యేసుక్రీస్తు ప్రభువుకు చెందినదని బహిరంగంగా ప్రకటించుము.

ప్రార్థన చేస్తూ ఆ స్థలాన్ని అభిషేకించవచ్చును. ఆ స్థలం చుట్టూ వెళ్తూ గట్టిగా ప్రార్థిస్తూ యేసు నామంలో దానిని స్వాధీనపరచుకుంటూ, దురాత్మలను అక్కడినుండి పారద్రోలాలి. దేవుని పేరట ప్రతిష్ఠచేసి ఆయన నిత్య సన్నిధిని ఆహ్వానించుము. యేసు రక్తం క్రిందికి సమస్తాన్ని తీసుకొని రమ్ము. అలాగే ఆ ఇంటిలోని గదులను కూడా ప్రతిష్ఠించుము. ఆ ఇంటి చుట్టూ దూతల కంచె వేయుమని అడుగుము. నూనెతో గదులను ప్రతిష్ఠచేయుము. నూనె దేవుని ఆత్మకు గుర్తు. నీ చేతి వ్రేలితో సిలువ గుర్తును గోడలమీద, ద్వారాలమీద, తలుపులమీద వేయుము, ప్రార్థన చేస్తూ ఆ ప్రాంతాన్ని కలియ తిరుగుము.

ఆ ఇంటిలో ఏదైనా ఒక గది ప్రత్యేకమనిపిస్తే అక్కడ రాత్రిపూట నిరంతరం వెలుగు ఉండేలా చూడుము. దురాత్మలు వెలుగును చూసి భయపడతాయి ఎందుకంటె వాస్తవం కనబడుతుంది గనుక అది వాటికి ఇష్టం ఉండదు. దురాత్మలు చీకటిలోను అబద్ధాలతోను సహవాసం చేస్తాయి. యేసు నామం స్తుతించబడడం వాటికి ఇష్టముండదు. కాబట్టి ఎప్పుడు స్తుతి పాటలు వినబడేలా ఏర్పాటుచేయుము. మన రక్షకుడు, ప్రభువు ఎవరో ఆయనను గురించి 24 గంటలు వినబడేలా శ్రావ్యమైన సంగీతాన్ని ఏర్పాటు చేయుము. బైబిలు పఠనానికి సంబంధించిన క్యాసెట్టును వాడవచ్చును. ఇది మరింత శక్తివంతంగా పని చేస్తుంది.

**ప్రవేశం –4 శాపాలు:** మనం ఇతరులను శపించవచ్చును అని బైబిలు చెబుతుంది (కీర్తన 109:17) ఒక వ్యక్తికి వ్యతిరేకంగా పనిచేయుటకు దీనిని దురాత్మలు ఒక సాకుగా చూపుతాయి, ప్రవేశించుటకు ప్రార్థనగా, పాత నిబంధనలో తమ బిడ్డలను దీవించగలిగారు శపించారు కూడాను (అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు ఆది 27:23;38; ఆది 48:20). కొన్ని సార్లు వారిని శపించారు – అబ్రాహాము ఇశ్మాయేలును, ఇస్సాకు ఏశావును. లేవీయులు దీవించడానికి నియమింపబడినారు (ద్వితియో 10:8; 21:5) నయోమి ఇశ్రాయేలు దేశానికి తిరిగివచ్చినప్పుడు తనకు తానే మారా (చేదు) గా పిలుచుకుంది. తండ్రి తన బిడ్డలను దీవించి పంపాలి అప్పుడు వారు జీవంపొంది దేవునిచే దీవించబడతారు. అందుకు భిన్నంగా శపిస్తే ఎంత ప్రమాదకరం?

క్షుద్రపూజలు, చిల్లంగి చేష్టలు ఇతరులకు కీడు జరగాలని కోరేది కూడా ఇందులో ఇమిడివున్నవి. బిలాము డబ్బు తీసుకొని ఇశ్రాయేలును శపించుటకు ప్రయత్నించాడు అయితే దేవుడు దానికి అనుమతినివ్వలేదు (ద్వితి 23:4; సంఖ్యా 22–24). శాపాలు తరతరాలు వ్యాప్తిచెందగలవు. ఒకని గురించి కీడు చేసే మాటలు పలకడం వానిని శపించినట్లే అని బైబిలు చెబుతుంది (రోమ 12:14). శాపాలు ఏ విధంగా నంటే .. "నీవు చనిపోతే బాగుండు"; ఆమె లేదా అతడు నన్ను ప్రేమించుట లేదు గనుక చనిపోతే బాగుండును"; "నీవు దేనికి పనికి రావు"; "తగిన శాస్తి జరుగును గాక!" శాపపు ("దూషణ") మాటలు పలకడం, నరకం పాలౌతావు అని ఎవ్వరినైనా తిడితే అది కూడా భయంకరమైన పాపమే. దురాత్మలు అలాంటి మాటలను వినుటకు ఇష్టపడతాయి. మాటలాడువాని మాటలోని శక్తిని వాడి ఎదుటివ్యక్తికి కీడుచేయుటకు అధికారాన్ని పొందుతాయి.

నీ మీదగాని నీ కుటుంబంమీదగాని కీడు కలుగునట్లు ఎవరైనా శపించి ఉండవచ్చును శాపపుమాటలను ప్రార్థనలుగా భావించి సాతాను వెంటనే నెరవేర్చుటకు ముందుకు వస్తాడు. అతనికి ఆహ్వానం పలికినట్లే. ఆ వ్యక్తి కోరికను తీర్చుటకు దురాత్మలు రంగంలోనికి దూకుతాయి. కడుపున చెడ పుట్టావు నీవు అని తలిదండ్రులు పిల్లలను శపించవచ్చును, వారు దేనికి పనికిరాని వారని అనవచ్చును, అది శాపపు మాటే, మనకు మనం శపించుకోగలమ (సామెతలు 5:2), నేను చనిపోతే బాగుండును, బ్రతికి ఏ సుఖం లేదు అని, ఏది కలిసిరావడం లేదు (సామెతలు 6:2).

ఇలాంటిది నీ జీవితంలో జరిగినవని నీ కనిపిస్తే వారిని ఆశీర్వదించుము. నిన్ను శపించువానిని దీవించుము (మత్తయి 5:44) కీడుకు ప్రతి కీడు చేయకుండ మేలు చేస్తే, హేతువు లేని శాపము తగులక పోవును (సామెతలు 26:2). గలతీ 3:10,13 ప్రకారం, నీకు వ్యతిరేకంగా ఉన్న శాపాలను యేసు నామంలో తొలగించుము –క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను. ఇందును గూర్చి మ్రానుమీద వ్రేలాడిన ప్రతి వాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది. ప్రతి శాపము ఆశీర్వాదముగా మార్చుమని దేవుని అడుగుము (ద్వితి 23:5).

**నేటి పాఠం:** యేసు నామంలో ప్రతి శాపాన్ని విరగగొట్టాలి, ఎందుకంటె దేవుని ప్రజలకు విరుద్ధంగా అవి నిలువలేవు (యెషయా 54:17). 1) ఏదైనా లేదా ప్రతి శాపాన్ని యేసు నామంలో విడగొట్టుము (గలతీ 3:13) మరియు 2) తన సన్నిధితో , దూతలతో నిన్ను ఆవరించి దురాత్మలనుండి, శాపాలనుండి కాపాడుమని దేవుని ప్రార్థించుము (యోబు 1:5).

గెరాసేనులో యేసు దురాత్మలు పట్టిన వారిని ఏ విధంగా విడిపించాడో చూద్దాం. యేసు గలిలయా సముద్రాన్ని దాటాక వారు ఆయన ఎదుటి మోకాళ్లనారు (మార్కు 5:1–8). దురాత్మలు ఆయన దేవుడని గుర్తించాయి. మనుష్యులు కూడా గుర్తిం చారు, ఏదో విశేషం ఈయనలో ఉందని గుర్తించాయి. దురాత్మల నియంత్రణలో వారున్నప్పటికీ వారు యేసు నొద్దకు వచ్చారు.

**నేటి పాఠం:** దురాత్మలు ఈ వ్యక్తులు యేసునొద్దకు రాకుండా చేయలేక పోయాయి. ఎన్ని దురాత్మలు, ఎంత బలమైనవి ఉన్నా, ఇష్టపడితే ఆ వ్యక్తి తన స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకుని దేవుని యొద్దకు వచ్చే విధంగా అనకూల పరుస్తాడు, నిస్సాహాయులు ఎవ్వరు కారు, బంధింపబడి ఉండరు, వారికి వారు ఇష్టపడితే తప్పా. ( దురాత్మ పట్టిన వ్యక్తి ఏ విధంగా స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకోగలడో లక్షణం 3 ను చూడండి)

ఈ ఒక్కసారి మాత్రమే యేసు దురాత్మలతో మాటలాడాడు. దురాత్మ పేరును అడిగాడు –సేనా అనగా 5 లేదా 6 వేల సైన్యం. ఎంత తీవ్రంగా ఆ వ్యక్తి వత్తిడికి గురైయ్యాడో చూడండి.యేసు తాను ఎంత శక్తివంతుడో ఒక్క మాటలో ఎంత పెద్ద సంఖ్యలో దురాత్మలను వెళ్లగొట్టగలడో జనాలు చూడాలనుకున్నాడు యేసు. దురాత్మలు పందుల మందలోకి వెళ్లుటకు అనుమతిని కోరారుఆయన ఆజ్ఞాపించిన వెంటనే దురాత్మలు ఆ వ్యక్తినుండి పారిపోయాయి.

**నేటి పాఠం:** అపవిత్రాత్మ ఈ మనుష్యుని విడిచి పొమ్మని యేసు ఆజ్ఞాపించెను. విడిచి వెళ్లుటకు వాటికి ఇష్టం లేక పోయెను. మిగతా సమయంలో వెంటనే వదిలిపోయాయి (మత్తయి 8:16). మరికొన్ని దురాత్మలు వ్యక్తిమీద గట్టి ప్రభావాన్ని చూపుతాయిఅంత త్వరగా వదిలి వెళ్లవు (మార్కు 9:29).

ఇంతకు ముందు చెప్పినట్లే, దురాత్మలు అసాధారణ విన్నపం చేశాయి– మనుష్యులలో ఉండలేవు గనుక దగ్గరలోనున్న పందుల మందలోకి వెళ్లుటకు అనుమతించమని వేడుకున్నాయి. దురాత్మలు ఎంత విధ్వంసాన్ని సృష్టిస్తాయో చూపించుటకు యేసు వాటికి అనుమతినిచ్చాడు. ఆయన వాటిని తేలికగా ఓడించాడు. యూదులు పంది మాంసాన్ని తినకూడదు గాని కొందరు దేవుని ఆజ్ఞను మీరి తింటున్నారు గనుక పందులను పెంచుతున్నారు.

**నేటి పాఠం:** దురాత్మలు ఎవరిలోనైనా నివాసం చేయాలి. ఒకరిలోనుండి వెళ్లగొట్టబడితే వేరొకరిలోకి ప్రవేశిస్తాయి. కొన్ని సార్లు ఒకరిని విడిచి మరొకరిలో లేదా అనేక మందిలో ప్రవేశించగలవు. దురాత్మల పీడనం వర్తులాకారంలో ఉంటుంది. దురాత్మల ప్రభావం బలంగా ఉండి కొద్దికాలానికి తీవ్రత తగ్గి కొంత కాలం ఆ వ్యక్తిని విడిచి వెళ్లి తిరిగి ఏ కారణం చేతనో అదే వ్యక్తిలోకి ప్రవేశిస్తాయి.

ఒకవేళ దురాత్మలు వ్యక్తులలో ప్రవేశించక పోతే జంతువులలోకి ప్రవేశిస్తాయి. బహుశా అందుకేనేమో తెలివైన తిమింగళం, అనేక విధాలుగా మానవులకు అతి సమీపంగా ఉండేది, సముద్ర తీరానకి వచ్చి తమకు తామే హానిచేసుకుంటాయి. ఇలాంటి స్వీయనాశన వైఖరీలు దురాత్మల ప్రభావం వలననే కలుగుతాయి. లేక పోతే ఎందుకు పందులు ఆత్మహత్యకు పాలుపడ్డాయి?

**నేటి పాఠం:** దురాత్మలు “ఆ ప్రాంతంనుండి” వెళ్లిపోవుటకు ఇష్టపడలేదు (మార్కు 5:10). వారికి కెటాయించబడిన ప్రాంతం ఇది కాబట్టి ఆ హక్కును వదులుకొనుటకు ఇష్టంలేదు. ఇది వారి స్వంత స్థలం, కొన్ని ప్రాంతాలు, కటుంబాలు, గ్రూపులు లౌకిక లేదా మతపరమైనవి, ప్రపంచ ఉద్యమాలు మున్నగున్నవి వారికి చెందినవి. ఆ ప్రాంతంలోనే ఉండి వారికప్పగించబడిన పనిని నిర్వర్తిస్తాయి. వారికప్పగింపబడిన పనిని శాయశక్తులా నిర్వహిస్తూ ఉంటాయి. వారు ఏ పొరపాటు చేసిన వారి పై అధికారులు తీవ్రంగా శిక్షిస్తారు.

**నేటి పాఠం:** “పాతాళంలోకి” వెళ్లుటకు కూడా ఇష్టపడరు (లూకా 8:31). మండుచున్న అగ్ని గుండంలోకి త్రోసివేయబడేంతవరకు గ్రీకు భాషలో “టార్టస్” అని పిలువబడే పాతాళంలో దురాత్మలు బంధింపబడతాయి (ప్రకటన 20:1–3). అక్కడికి వెళ్లి ఏమి చేయలేవు , దేవుని రాజ్యానికి హాని తలపెట్టలేవు గనుక అక్కడికి పంపించవద్దని వేడుకున్నాయి.

**నేటి పాఠం:** ఒకరోజున చిత్ర హింసలకు గురౌతామని దురాత్మలకు తెలుసు. అయితే ఇంకా సమయము ఆసన్నం కాలేదు (మత్తయి 8:29). రాబోయే తీర్పును బట్టి అవి భయపడుతుంటాయి. మనం యేసు శక్తితో పరిచర్య చేస్తున్నప్పుడు అవి మనకు భయపడతాయి అని ధైర్యంగా ఉండగలం.

కథ సుఖాంతం అయ్యింది. జనులు జరిగినది చూడవెళ్లి యేసునొద్దకు వచ్చి, సేన అను దయ్యములు పట్టిన వాడు బట్టలు ధరించుకొని, స్వస్థచిత్తుడై కూర్చుండియుండుట చూచి భయపడిరి (మార్కు 5:15). నేడు రసాయన సమతుల్యం, ఉద్వేగ పరమైన రుగ్మతలు, బైపోలార్ రుగ్మతలు అని మాట్లాడుకుంటున్నాము. దానికి అనేక రకాలైన మందులను వ్రాస్తున్నాము. ఈ లక్షణాలతో యేసు వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఆయన వారిలోనుండి దురాత్మలను వెళ్లగొట్టగానే వెంటనే వారు స్వస్థచిత్తులైరి.

**నేటి పాఠం:** యేసు ఒక వ్యక్తినుండి దురాత్మలను వెళ్లగొట్టినప్పుడు, లేదా వారి పాపాలను క్షమించినప్పుడు ఇక మీదట పాపము చేయకూడదని ఆజ్ఞాపించాడు (యోహాను 8:11). పాపము మనలను బంధిస్తుంది, దురాత్మ ప్రవేశానికి దారాతీస్తుంది. దురాత్మలు తిష్టవేయకుండా ఉండాలంటే పాపాన్ని పాపమని ఒప్పుసకోవాలి (1 యోహాను 1:9). తరువాత పరిశుద్ధాత్మచే నింపబడాలి (నియంత్రించబడాలి) లేకపోతే దురాత్మలు తిరిగి వచ్చి చేరగలవు ( మత్తయి 12:43-45).

**నేటి పాఠం:** నీకు వ్యతిరేకంగా ఏదైనా దురాత్మల ప్రభావం పనిచేస్తుందని నీ కనిపిస్తే వాడుకొనుటకు ప్రార్థన ఇస్తున్నాం, ఇందులోని మాటలను మార్చి ఇతరుల కోసం కూడా వాడవచ్చును. ఇది ఒక మాదిరి మాత్రమే. ప్రార్థించుటకు ఒకే ఒక్క మాదిరి అని చెప్పలేము అలాంటిదేమి లేదు. దీనిని నీకనుకూలంగా మార్చుకొని వాడుకొనుము.

"ప్రియమైన యేసూ, యేసులో నాకిచ్చిన రక్షణనుబట్టి నీకు వందనాలు. నీవు సాతాను అతని దురాత్మలకంటె గొప్పవాడవని నాకు తెలుసును. వాటిమీద నీ అధికారం శక్తిని గురించి నాకు తెలుసు. యేసు నామంలో ఆ అధికారాన్ని శక్తిని మాకిచ్చావని నాకు తెలుసు. యేసు నామంలో నాకు లేదా నా కుటుంబానికి లేదా నా సంఘానికి వ్యతిరేకంగా పనిచేసే దురాత్మలను నిషేధిస్తున్నాను. వాటి ప్రవేశానికి ద్వారాలను యేసు నామంలో మూసివేస్తున్నాను. నాకు వ్యతిరేకంగా పనిచేయుటకు ఏదైనా పాపాన్ని నేను యేసు రక్తంక్రిందికి నెట్టివేస్తున్నాను. యేసు నామంలో వెంటనే విడిచివెళ్లమని ఆజ్ఞాపిస్తున్నాను. వంశపారంపరంగా వచ్చిన ప్రభావలాను యేసు నామంలో విడగొడుతున్నాను. దేవుని కుటుంబంలో నేను నూతన సృష్టిని. నేను నివశించే స్థలాన్ని దేవుని నామంలో ప్రతిష్ఠిస్తున్నాను. ఆ స్థలంపైన ఉన్న దురాత్మల హక్కును రద్దుచేస్తున్నాను. యేసు సిలువలో శాపాలపు భరించాడు. ఆయన శక్తిని నాకు వ్యతిరేకంగా పనిచేసే శక్తులనుండి నాకు విడుదల కలుగజేయును. నాకు మరియు నా కుటుంబానికి వ్యతిరేకంగా పనిచేసే శక్తులనుండి యేసు నామంలో విజయాన్ని ప్రకటిస్తున్నాను. నన్ను నా కుటుంబాన్ని దేవునికి అప్పగించుకుంటున్నాము. నీ పరిశుద్ధాత్మచే నన్ను నింపండి! నీ దూతలను చుట్టూ కాపలాగా ఉంచండి. నీ మహిమార్థం నన్ను వాడుకోండి. యేసు నామంలో ప్రార్థిస్తున్నాను, ఆమేన్

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:** ఈ క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము. నీవు కావాలంటే జవాబులను నాకు పంపించవచ్చును, నేను కొన్ని సూచనలను చేస్తాను.

1. దురాత్మలు వెళ్లిపోయిన తరువాత ఆ వ్యక్తి విధేయతతో కూడిన జీవితాన్ని జీవిస్తూ ఆధ్యాత్మికంగా ఎదగకపోతే ఏమౌతుంది?

2. దీనిని ఏ విధంగా నిరోధించగలము?

3. ఎంత మట్టుకు దురాత్మలు మన ఆలోచనలమీద ప్రభావాన్ని కలిగిఉండగలవు? దురాత్మలు మన మనస్సులో ఆలోచనలను చొప్పించగలవా? నిరోధించుటకు మనం ఏమి చేయగలము?

4. గెరాసేనులో దురాత్మచే పీడింపబడే వ్యక్తిలో కనిపించిన నాలుగు లక్షణాలేవి?

5.దురాత్మలచే పీడింపబడుటకు సాధారణ కారణాలేవి? దురాత్మలకు ద్వారాలు తెరచేవి ఏవి?

6. యేసు దురాత్మ పేరెందుకు అడిగాడు?

7. దురాత్మలతో మనం మాట్లాడవచ్చా? ఎందుకు? ఎందుకు కూడదు?

8. సమాధులలో తిరుగుచున్న దురాత్మచే పీడింపబడుచున్న వ్యక్తుల కథనుండి నీవు నేర్చుకున్న పాఠాలేవి?

### 6.అధికారం, శక్తి ఇవ్వబడింది ( లూకా 9:1; 10:1; 17-19)

వారు దుమ్మురేగుచున్న దారిగుండా నడుస్తూ ఉండగా, శిష్యులతో కూడా కలిసి భోజనం చేస్తుండగా, దురాత్మలచే పీడింపబడుచున్న వారికి విడుదల కలుగజేస్తుండగా ఎన్నో చర్చలు జరిగి ఉంటాయి. తాను వెళ్లిపోయిన తరువాత పోరాటం కొనసాగించుటకు వారికి కావలసిన విషయాలను బోధించుటకు అన్ని అవకాశాలను యేసు వాడుకున్నాడు. మన కోసం కొంత సమాచారమే నమోదు చేయబడింది. యోహాను ఎంతో కచ్చితంగా చెప్పినట్లు - "యేసు చేసిన కార్యములు ఇంకను అనేకములు కలవు. వాటిలో ప్రతి దానిని వివరించి వ్రాసినయెడల అట్లు వ్రాయబడిన గ్రంథములకు భూలోకమైనను చాలదని నాకు తోచుచున్నది" (యోహాను 21:25).

అందువలన ఆధ్యాత్మిక పోరాటం గురించి వ్రాయబడినది అత్యంత ముఖ్యమైనది. మనకోసం నమోదు చేయబడింది ఎంచుకోవడానికి తగిన కారణాలు గలవు. మనకు అవసరమైన సమాచారం అయి ఉండవచ్చును. దేవుడే మనక కోసం కచ్చితమైన సమాచారాన్ని అందించాడు (2 తిమోతి 3:16). సాతాను మరియు దురాత్మలమీద విశ్వాసులకు వున్న అధికారం మరియు శక్తి గురించి యేసు మాట్లాడడం చాలా ప్రాముఖ్యమైన అంశం. ఈ విషయాలు నమోదు చేయబడినవి ఎందుకనగా వాటిని మనం తెలుసుకోవాలి.

"ఆయన తన పంద్రెండుమంది శిష్యులను పిలిచి,సమస్తమైన దయ్యముల మీద శక్తిని అధికారమును, రోగములను స్వస్థపరచు వరమును వారికనుగ్రహించెను" (లూకా 9:1). "అటు తరువాత ప్రభువు డెబ్బదిమంది ఇతరులను నియమించి, తాను వెళ్లబోవు ప్రతి ఊరికిని ప్రతి చోటికిని తనకంటె ముందుగా ఇద్దరిద్దరినిగా పంపెను...ఆ డెబ్బదిమంది శిష్యులు సంతోషముతో తిరిగి -ప్రభువా దయ్యములుకూడా నీ నామమువలన మాకు లోబడుచున్నవని చెప్పగా ఆయన -సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని, ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటి మీదను మీకు అధికారాము అనుగ్రహించి యున్నాను; ఏదియు మీకెంత మాత్రమును హాని చేయదు" (లూకా 10:1, 17-19).

"నేను మీకు అధికారమిచ్చితిని" అధికారము ముందే ఇవ్వబడింది. భవిష్యత్‌లో ఇవ్వబడుతుందని దాని కోసం కనిపెట్టాలని కాదు. ఇవ్వబడింది, దాని ఫలితం భవిష్యత్‌లో కొనసాగుతుంది. అధికారం మరియు శక్తి ఈ రెండింటిని యేసు వారికిచ్చాడు , అదే విధంగా మనకు కూడా ఇవ్వబడినవి.

**అధికారం** – గ్రీకులో 'ఎక్సోసియా' అనే పదం నూతన నిబంధనలో 108 సార్లు వాడబడింది. దాని అర్థ –వాడుకొనుటకు హక్కు అని. ఆయన తన ఆధ్యాత్మిక ఆజ్ఞలను మరియు చట్టాలను పాటింపజేయుటకు తన శిష్యులకు అధికారమిచ్చాడు. ప్రభుత్వచట్టాలను అమలుచేసే అధికారం పోలీసువారికి ఇవ్వబడింది, వారు ధరించే బ్యాడ్జ్ ఆ అధికారానికి గుర్తు. అది వారి స్వంత అధికారం కాదు ప్రభుత్వంద్వారా పొందుకున్నది. ప్రాతినిత్యంతో కూడిన అధికారం, భార్యమీద భర్తకు, బిడ్డలమీద తలిదండ్రులకు ఉన్నట్లు. యేసు తండ్రివలన అధికారం పొంది సమస్తాన్ని చేసెను (యోహాను 5:19). తన స్వంత దైవిక అధికారాన్ని ప్రక్కనపెట్టి సాధారణ మానవునిలా జీవించాడు (ఫిలి 2:6-8). తన కివ్వబడిన దేవుని అధికారాన్నిబట్టి యేసు సమస్తాన్ని చేసెను, అలాగే మనకం కూడా చేయాలి.

**నేటి పాఠం:** యేసు నేడు మనకు అదే అధికారాన్ని ఇచ్చాడు (యోహాను 14:12; మత్తయి 28:18-20). మనం శక్తిహీనులమైన బాధితులమని సాతాను మన మనసులో అనుకునేలా మోసం చేస్తాడు అది అబద్ధం. యేసు భూమి మీద జీవించినప్పుడు యేసు వాడుకున్న వనరులే మనకు కూడా అందుబాటులో ఉన్నాయి, మనం ఆయన బిడ్డలం గనుక దేవుడు సంపూర్ణ ఆశీర్వాదాలను అనుగ్రహించాడు. సృష్టి ప్రారంభంకంటె ముందే ఆయన రక్షణ ప్రణాళికను సిద్ధంచేసి దానిని స్వీకరించేలా మనలను ఎంపిక చేశాడు (ఎఫెసీ 1:4; యిర్మీయా 1:5). ఆయన మనలను తన స్వరూపములో ఆయన పోలిక చొప్పున సృష్టించాడు (ఆది 1:26). మనం పుట్టక ముందే ఆయన మన పాపాలకు రుసుమును చెల్లించాడు (రోమా 5:8). తల్లి గర్భంలో రూపొందించి, ఆయన మన బాగోగులను గురించి శ్రద్ధకలిగి ఉన్నాడు ( కీర్తన 139:13-15). ఆయన మనలను ఎంపిక చేసుకొని మనలను తన స్నేహితులుగా పిలుస్తున్నాడు (యోహాను 15:15-16). మనం ఆయన కుటుంబంలో జన్మించాము ఆయన మనకు తండ్రి (రోమా 8:15, గలతీ 4:6) మరియు మనం ఆయన బిడ్డలము (యోహాను 1:12; 1 యోహాను 3:2). దాస్యత్వం నుండి ఆయన మనలను విడిపించాడు (గలతి 4:4-7) మరియు మనలో ఆయన పరిశుద్ధాత్మను ఉంచాడు (యోహాను 14:17), తన కుమారుడైన యేసుతో సమానమైన స్వాస్థ్యాన్ని మనకిచ్చాడు (రోమా 8: 14-17), యేసు మన కోసం చేసిన దానిని బట్టి మనలను పరిశుద్ధులంగాచూస్తున్నాడు (రోమా 1:7, 2 కొరింథీ 5:17) ప్రార్థనలో ఆయన సన్నిధికి మనం రావొచ్చును, మనకు నిత్యజీవం నిశ్చయంగా ఇవ్వబడింది, మనకు ఏ శిక్షావిధిలేదు (రోమా 8:1), ఆయన మనలను సాతాను శక్తినుండి విడిపించాడు. ఇంకా మరెన్నిటినో ఆయన అనుగ్రహించెను.

ఆయన తన శిష్యులకు కేవలం అధికారాన్ని మాత్రమే కాదు వారికి శక్తిని కూడా ఇచ్చెను. గ్రీకు భాషలో శక్తిని దునమిస్ అంటారు. ఈ మాట నూతన నిబంధనలో 118 మారులు వాడబడింది. పోలీసుకు కేవలం అధికారం ఉంటే సరిపోదు శక్తి కూడా కావాలి -గన్ లేదా లాఠీ. దేవుడు మనకు తన అధికారాన్ని మరియుతన శక్తిని ఇచ్చాడు (అపో. కా. 1:8; లూకా 10:17).

**నేటి పాఠం:** మనకు నేడు ఇదే శక్తి అందుబాటులో ఉంది (అపో. కా. 1:8;యోహాను 14:12). ఆయన శక్తియే మనలను నూతన వ్యక్తులుగా మార్చును ( 2కొరింథీ 5:17) ఆయన మనలను నూతన వ్యక్తులుగా మార్చును (ఎఫెసీ 4:24; కొలొ 3:10) మన మాయన మీద ఆధారపడినప్పుడు ఆయన శక్తి మనలను శోధనలనుండి,పరీక్షలనుండి విడుదల కలుగజేయును (1కొరింథీ 10:13; 2 కొరింథీ 2:14). ఆయన తన దైవస్వభావాన్ని మనలో ఉంచుటకు శక్తిగలవాడు (2 పేతురు 1:4) ఇప్పుడు సమృద్ధిజీవాన్ని మరియు పరలోకంలో నిత్యజీవాన్ని మనకిచ్చాడు (యోహాను 3:16;10:10).

దురాత్మలను వెళ్లగొట్టుటకు యేసు తన శిష్యులకు అధికారాన్ని శక్తిని అనుగ్రహించాడు (లూకా 9:1) ఆయన శక్తికి మించిన శక్తులు లేవు. అయితే సమస్త రోగాలను స్వస్థపరిచే అధికారాన్ని మాత్రం తన శిష్యులకు ఇవ్వలేదు. కొందరికి స్వస్థత మన ప్రార్థనలకు ఫలితంగా కలుగుతాయి అయితే దురాత్మలను నూటికి నూరు శాతం వెళ్లగొట్టే అధికారం ఇవ్వబడింది. యేసు రెండవ రాకడలో రోగాలన్నియు తొలగిపోతాయి అయితే ఇప్పుడు మనకు సర్వాధికారం రోగాల మీద ఇవ్వబడలేదు. (మరింత సమాచారం కోసం 13. చేతులు ఉంచడం చూడండి - లూకా 13:10-17).

**నేటిపాఠం:** యేసులో నీకున్న అధికారాన్ని శక్తిని ఎప్పుడు గుర్తుపెట్టుకొనుము. ఆయన నామంలో శిక్తితో నీవు ప్రార్థించవచ్చును మరియు ప్రకటించవచ్చును. ప్రజలకు అవసరమైనప్పుడు వాడుకొనుము, దేవుని ఆత్మజ్ఞానంతో సలహాలిమ్ము, యేసు నా మంలో దురాత్మలను గద్దించుము, ఆయన చిత్తమైతే స్వస్థపరచుమని అడుగుము, నీకు నీ కుటుంబానికి భద్రతనిమ్మని అడుగుముఆయన వాక్యాన్ని అధికారంతో ప్రకటించుము బలంగా సాక్ష్యమిమ్ము, నిన్ను హింసించువారిని క్షమించుము, భేషరతు ప్రేమను చూపించుము, ఓటమిలోను, సాతానుకు భయపడుతూ జీవించనక్కర్లేదు. విజయానికి కావలసిన వన్నియు యేసు నామంలో మనకు గలవు, మన స్వంత శక్తితోమనం ఏమి చేయలేము కేవలం ఆయన శక్తిని వినియోగించి మాత్రమే చేయగలము (యోహాను15:5).

**నేటి పాఠం:** మరో ముఖ్య పాఠం ఏదనగా యేసు శిష్యులను పరిచర్య నిమిత్తం పంపాడు (లూకా 10:1). మనం నేర్చుకునే విధానం కనిపెట్టుట ద్వారా కాదు లేదా వేరొకరు చేస్తుండగా చూడడం వలన కాదు గాని మనమే స్వయంగా చేయుట ద్వారానే నేర్చుకోగలము. ఆయన మీదే ఆధారపడి చేయాలని దేవుడు మననుండి కోరుతున్నాడు. అలా గాకుండా మనం నేర్చుకో

లేముపోటీపడలేము, రాణించలేము (2 కొరింథీ 12:9). ఆధ్యాత్మిక పోరాటంలో మనం నేర్చుకోవలసినదేమనగా, సాతానుకంటె దేవుడు గొప్పవాడు ( 1యోహాను 4:4). ఆరంభించుటకు ఇది చాలు. దేవుడు నీకు తోడుగా ఉండి నీ ప్రయత్నాలను సఫలం చేయును, నీకు దగ్గర ఉండి నేర్పిస్తాడు. మనం పనిని మొదలు పెట్టినప్పుడు మనం దీనిలో ప్రావీణ్యంగల వారము కామని ఆయనకు తెలుసు, మనం చేస్తూ ఉండగా నేర్చుకుంటాము. బైబిలు ప్రకారం చేయువారినుండి అడిగి తెలుసుకోవాలి, దానికి సంబంధించిన పుస్తకాలను చదవాలి, ఆధ్యాత్మిక పోరాటం గురించి ఎంత వీలైతే అంత సమాచారాన్ని సేకరించాలి. తెలివితో పోరాడుము లేనిచో దురాత్మలు వదలిపోవు. ఒక వేళ విడిచివెళ్లిన తిరిగి మరింత బలంగా రాగలవు (మత్తయి 12:44-45; లూకా 11:25-26) దేవుని బలంతో సాధ్యమైనంత చేయుము, జ్ఞానమందును నైపుణ్యమందును ఎదుగుము.

**నేటి పాఠం:** యేసు వారిని పంపించడమే కాకుండా ఇద్దరేసి చొప్పున పంపెను. సాధ్యమైనంత వరకు ఒకరిని తోడు గా తీసుకొని వెళ్లుము - నీ కొరకు ప్రార్థించుటకు, నీకు సహాయపడుటకు, నిన్ను ప్రోత్సాహించుటకు, నేర్చుకున్నవారు ఇతరులకు శిక్షణ ఇవ్వగలిగే విధంగా నీకు జ్ఞానమిచ్చుటకు తద్వా రా వారికి నీవు శిక్షణ ఇవ్వగలవు (లేదా వారినుండి నేర్చుకొనుటకు).

దురాత్మలమీద యేసుకున్న శక్తి దేవునినుండి కలిగినది. కొందరు ఈ వాస్తవాన్ని గుర్తించుటకు ఇష్టపడనివారు దీనిని వివరించుటకు వివిధ విధానాలను వెదుకుతుంటారు ఎందుకంటె ఆ శక్తి సహజాతీతమైనది. దేవుని తరువాత మరో శక్తి వనరు సాతాను, కాబట్టి యేసు సాతాను శక్తిని వాడుకొని అద్భుతాలు చేశాడని చెప్పారు (యోహాను 7:20;8:48-52; 10:20-25). యేసు మోసగాడని, నకిలీ అని వారు అన్నారు (మత్తయి 27:63;యోహాను 7:12,47). హేరోదు అద్భుతాలను గురించి విన్నప్పుడు సహజాతీత మ్యాజిక్ అనుకున్నాడు, యోహాను చనిపోయి తిరిగి బ్రతికి వచ్చాడని అనుకున్నాడు (మత్తయి 6:14-16).

### 7. చిన్నపిల్లలో దురాత్మల పీడనం ( మత్తయి 15:21-28; మార్కు 7:24-30)

ఆధ్యాత్మిక పోరాటం కోసం శిష్యులను పంపించిన కొన్ని మాసాలకే వారు దురాత్మచే పీడింపబడుచున్న ఒక బాలికను ఎదుర్కోవలసి వచ్చింది. ఈ విషయాన్ని మత్తయి (మత్తయి 15:21-28) మరియు మార్కు (మార్కు 7:24-30) ఇద్దరు నమోదు చేశారు. అన్యురాలు తన కుమార్తెలోనుండి దురాత్మను వెళ్లగొట్టుమని యేసును కోరింది. అయితే నేను యూదులకు విడుదల కలుగజేయుటకే వచ్చానని ఆమె విన్నపాన్ని తిరస్కరించాడు. ఆమె విశ్వాసము ఎంతో దృఢంగా ఉండెను యూదులకు విడుదల కలుగజేస్తూనే తన కుమార్తెను కూడా విడుదల కలుగజేయుమని ప్రాధేయపడింది. ఆమె విశ్వాసాన్ని గౌరవిస్తూ, ఆ కుమార్తె తన ఇంట్లో మంచంమీద పడివున్న గాని దురాత్మబారినుండి ఆ అమ్మాయికి విడుదల కలుగజేశాడు ( మత్తయి 15:21-28; మార్కు 7:24-30).

**నేటి పాఠం:** చిన్న బిడ్డలు కూడా దురాత్మల బారిన పడవచ్చును. కుమార్తె అనగా చిన్న అమ్మాయి అని అర్థం ఒక వ్యక్తి దురాత్మలకు ద్వారం తెరచినట్లయితే ఆ ఇంట్లోవున్న వారందరు చిన్న పిల్లలతో సహ దురాత్మ బారిన పడే వీలుంది. వారు రక్తసంబంధాన్ని లేదా పేరును బట్టి దురాత్మలు దాడి చేస్తాయి.(**5. గెరాసేనులో దురాత్మ** అనే విషయాన్ని చూడుము మార్కు 5).

<u>దత్తత తీసుకున్న పిల్లలో</u> తిరస్కారం అనే ద్వారాన్ని వాడి వారిలో ప్రవేశించే వీలుంది. వారి తల్లిదండ్రుల చరిత్రను చూస్తే వారిలో మద్యపానం, లైంగిక పాపాలు, మాదక ద్రవ్యాల వినియోగంల్లాంటివి ఉంటాయి. అందుకే దత్తత తీసుకున్న పిల్లలో దురాత్మల ప్రభావం ఎక్కువగా ఉంటుంది.

<u>కోరుకోకుండానే పిల్లవాడు పుడితే,</u> వానిలో కూడా దురాత్మ ప్రవేశించే వీలుంది. బిడ్డలను శపిస్తే అది దురాత్మలకు చేసే ప్రార్థనగా దానిని దురాత్మలు నేరవేర్చుటకు వేగిరపడతాయి. (5. గెరాసేనులో దురాత్మ అనే విషయాన్ని చూడుము మార్కు 5).

కొన్ని సార్లు దేవుని సేవిస్తూ ఆయన కొరకు జీవిస్తున్న తలిదండ్రులను లేదా కుటుంబాన్ని ఆటంకపరచుటకు వారి చిన్న బిడ్డలమీద దాఢి జరుగును.

**నేటి పాఠం:** ఆ బిడ్డ పాపాన్ని ఒప్పుకోకుండానే యేసు సన్నిధికి రాకుండానే దురాత్మనుండి విడుదల పొందింది. తరచు గా ఇలాంటివి చిన్న పిల్లల విషయంలో జరుగుతూ ఉంటాయి. అధికారాన్ని సూచనగా ఉన్న తలిదండ్రులు తమ బిడ్డలు విడుద లకై ప్రార్థన చేయవచ్చును. చాలా మట్టుకు జరిగేది ఆ చిన్న బిడ్డలకు తెలియదు కాబట్టి వారు అక్కడ ఉండడం వలన మేలుకం టె కీడే జరుగును. సాధారణంగా కుటుంబంలో వంశపారంపర్యంగా వచ్చిన పాపాన్ని తలిదండ్రులు ఒప్పుకొని దురాత్మలకు ఇచ్చి న అకాశాన్ని తిరిగి తీసుకోవాలి.

**8. విడుదల ప్రయత్నం విఫలత** ( మత్తయి 17:14-19; లూకా 9:37-45; మార్కు 9:14-29)

అన్య బాలిక విడుదల పొందిన కొంత కాలానికి యూదా బాలుడు దురాత్మ బారిన బడిన సంఘటన కూడా నమోదు చేయబడింది ( మత్తయి 17:14-19; లూకా 9:37-45; మార్కు 9:14-29). ఆ బాలుడు కేకలు వేయుచు నురుగు కక్కుతూ, విలవిలలాడుచుండెను. చిన్నప్పటినుండి ఈ విధంగా జరుగుచుండెను. ఆత్మ హత్య చేసుకొనుటకు అగ్నిలోను, నీళ్లలోను తరచుగా పడుచుండేవాడు. వాడు మూగవాడు, చెవిటి వాడు కూడాను - దురాత్మల పనే ఇది కూడా. దురాత్మలు మరణాన్ని, వినాశనాన్ని తీసుకొని వస్తాయని ఇంతకు ముందే మనం చేశాం, ఇది మరో ఉదాహరణ (మార్కు 5:5; 1 రాజులు 18:28). ఈ దురాత్మల మీద విజయం సాధిస్తామనే నమ్మకం యూదులలో లేదని తెలిసికొని యేసు నిరుత్సహపడెను. తన స్వంత శిష్యులు సహితం దురాత్మను వెళ్లగొట్టలేక పోయా రు. వరు విశ్వాసంతో ప్రయత్నిస్తే దురాత్మను విడిపించి ఉండేవారు. యేసు దురాత్మలను గద్దిం చి మళ్లొ తిరిగి రాకూడదని ఆజ్ఞాపించెను, గత్యంతరం లేక వెంటనే దురాత్మలు విడిచి వెళ్లిపోయెను.

**నేటి పాఠం:** దేవుని యందు విశ్వాసముంచుట ద్వారానే దురాత్మలను వెళ్లగొట్టగలము. ఆయన గొప్పవాడు, విడుదల చేయగలడు, విడుదలకు ప్రార్థన ఎంతో అవసరం. మన విశ్వాసాన్ని తగ్గించుటకు భయం అనే ఆయుధాన్ని సాతానుడు వాడు తాడు. దేవుడు గొప్పవాడని, ఆయన ద్వారానే నం దురాత్మలను వెళ్లగొట్టగలమని సంపూర్ణంగా నమ్మితేనే విడుదల సాధ్యమౌ తుంది. కేవలం ప్రార్థనే విడుదల కలుగజేస్తుంది. మరే ఆచార కర్మకాండగాని, ఉద్వేగపరమైన ఎలాంటి చర్యలు గాని సాధించ లేవు. ప్రార్థన దేవుని శక్తిని వినియోగించుకొని విడుదలను సాధ్యం చేస్తుంది.

**నేటి పాఠం:** విఫలత సహజమే గాని దాని నుండి పాఠం నేర్చుకోవాలి. ఏడాదికి పైగా శిష్యులు యేసువెంటూ ప్రతి రోజు ఉంటూ, ఆయనతో ప్రయాణం చేస్తూ శిక్షణ పొందుతున్నప్పటికి గతంలో ఆధ్యాత్మిక పోరాటాలలో విజయాన్ని సాధించిన ప్పటికి కూడాను (లూకా 10:1;17-18) వారు దురాత్మను వెళ్లగొట్టలేక పోయారు. వారికి బోధించుటకు యేసు ఈ సందర్భాన్ని వాడుకున్నాడు. అపజయాలను గురించి భయపడవద్దు- శాయశక్తుల ప్రయత్నం చేయాలి, పొరపాట్లనుండి పాఠాన్ని నేర్చుకోవాలి. ప్రయత్నం చేస్తూ విఫలమగుట అసలు ప్రయత్నం చేయకపోవుట కంటె శ్రేష్ఠం.

**నేటి పాఠం:** దురాత్మలను వెళ్లగొట్టిన తరువాత తిరిగి రావద్దని గట్టిగా ఆజ్ఞాపించుము ( మార్కు 9:25). మరో దురాత్మచే ఆవరింపబడకుండా నిషేధించడం మంచిది. యేసు వారిని పంపించినట్లు మనుష్యులలోకి వెళ్ల కుండా నిషేధించుము. యేస ు నామంలో, ఆయన శక్తి ద్వారానే వెళ్లగొట్టే పనిని చేయాలి. ఆయన నడిపింపును గ్రహించేంతగా సున్నితంగా ఉండుము తగి న జ్ఞానమిమ్మని దేవుని అడుగుము.

**నేటి పాఠం:** ప్రార్థన వలె**నేగాని** దురాత్మలను వెళ్లగొట్టిన తరువాత తిరిగి రావద్దని గట్టిగా ఆజ్ఞాపించుము ( మార్కు 9:2 5). మరో దురాత్మచే ఆవరింపబడకుండా నిషేధించడం మంచిది. యేసు వారిని పంపించినట్లు మనుష్యులలోకి వెళ్ల కుండా నిషేధించుము. యేసు నామంలో, ఆయన శక్తి ద్వారానే వెళ్లగొట్టే పనిని చేయాలి.ఆయన నడిపింపును గ్రహించేంతగా సున్నితం గా ఉండుము తగిన జ్ఞానమిమ్మని దేవుని అడుగుము.

**నేటి పాఠం :** ప్రార్థన వలెనే గాని మరి దేనివలనైనను ఈ విధమైనవి వదలిపోవుట అసాధ్యము (మార్కు 9:29) అని వారు అధికారాన్ని శక్తిని వాడక పోవుట వలననే విఫలమైయ్యారని వారికి వివరించెను. ఈ విధమైన అనే మాటకు అర్థం కొన్ని తేలికగా వదలగొట్టవచ్చునని అర్థం. ఈ మూర్ఛవ్యాధిగల బాలుడు చెవిటిఆడు మూగవాడుతరచుగా తన్ను తాను చంపుకొనుటకు

నీళ్లలోను అగ్నిలోను పడేవాడు . ఈ విధమైన దురాత్మను కేవలం ప్రార్థన ద్వారానే వెళ్లగొట్టగలము. ఈ విషయాన్ని శిష్యులు గ్రహించేలా యేసు చేసెను. బహుశా వారు దేవుని అధికారంతోను మరియు శక్తితోగాక తమ స్వశక్తితో దురాత్మను వెళ్లగ్టొటాన్ని చూసి ఉంటారు

**నేటి పాఠం:** వాస్తవానికి మూర్ఛ (ఎపిలెప్సి) దురాత్మల ప్రభావం వలన కాదు గానిప్రార్థన చేసేటప్పుడు ఆ అవకాశం కూడా ఉంటుందని మనసులో పెట్టుకోవాలి. మూర్ఛ వ్యాధిగలవారిని యేసు ఎదుర్కొన్న ప్రతిసారి వారిలో నుండి ఎల్లప్పుడు దురాత్మలను వెళ్లగొట్టాడు ( మత్తయి 4:24;17:15; లూకా 9:38, 22:54;మార్కు 9:18). మనం ఇంతకు ముందు చూసినట్లు గా ఇలాంటి దురాత్మలు బలంగా ఉంటాయి, అంత తేలికగా వెళ్లగొట్టలేము గాని దేవుని శక్తితో ఆయన అధికారాన్ని వాడుతూ యేసు నామంలో వెళ్లగొట్టగలము.

**నేటిపాఠం:** అసలు విడుదలే కలుగకపోతే లేదా మందకొడిగా కలుగుతూ ఉంటే పరిస్థితి ఏంటి? మనం ప్రార్థించిన వెంటనే దురాత్మ వెళ్లిపోవడం దేవుని ప్రణాళిక కాకపోవచ్చును కొన్ని సార్లు మరో గొప్ప ఉద్దేశం ఉండి ఉంటది. కొన్ని సార్లు ఆలస్యమౌ తుంది. యేసు కూడా ఒకసారి పోరాడాల్సి వచ్చింది (లూకా 8:31). సాధారణంగా విడుదల ఒక ప్రక్రియ, ఉల్లిపాయ ఒక్కొ పొరను వలచినట్లుగా ఉంటుంది. ఒక పాపాన్ని బయటి తీసే లోగా మరొటి శక్తి వంతంగా బయటికి వస్తుంది. ఈ ప్రక్రియ ద్వారా మరో పొర తొలగించక ముందు ఆ వ్యక్తి మెల్లగా కోలుకొని సాతాను స్వాధీనం చేసుకొనిన ప్రాంతాలను మెల్లగా దేవుని పరిశుద్ధాత్మ శక్తితో తిరిగి స్వాధీపరచుకొని ఆధ్యాత్మికంగా ఎదుగుటకు సహాయకరంగా ఉంటుంది (కీర్తన 59:11;119:50,67, 71). అందుకే యూదులు యెహోషువ నాయకత్వంలో ఒకేసారి కాకుండా పాలస్తీనాను ఒక్కో ప్రాంతంగా స్వాధీనపరచుకున్నారు కనానీయులను వెంటే పారద్రోలినట్లయితే అడవి జీవాలు, సింహాలు చెలరేగిపోయి వారికి హాని చేసేవి. అదనంగా ఇతరులకు సహాయకరంగా ఉండే విధంగా నేర్చుకునే ప్రక్రియ కూడా ఉంది (2 కొరింథీ 1:3-4).

మరికొన్ని సార్లు సంపూర్ణ విడుదల అసలు కలుగదు. పౌలు శరీరంలో ముల్ల ఒక ఉదాహారణ ( 2 కొరింథీ 12:7). భరించుటకు దేవుడు కృపనిచ్చాడని పౌలు దేవుని గూర్చి సాక్ష్యమిస్తున్నాడు. ఆయన మీదే మనం ఆధారపడి ఉండాని దేవుడు కోరుతున్నాడు (కీర్తన 119:59,92). ఒక వేళ ద్వారం అలాగే తెరవబడి ఉంటే దురాత్మల ప్రవేశం కూడా కొనసాగుతుందను కోండి! (కీర్తన 94: 12-15; 81: 11-14).

## 9. భిన్నంగా చేసేవారు ( మార్కు 9:38-40;లూకా 9:49-50)

పరిచర్య ముమ్మరంగా కొనసాగుచున్నప్పుడు, యేసు నామంలో వేరొకడు వేరే విధంగా దురాత్మలరు వెళ్లగొట్టడం జరిగింది. శిష్యులు ఫిర్యాదు చేయగా యేసు వెళ్లగొట్టనియ్యమన్నాడు ఎందుకంటే మనకు వ్యతిరేకి కాని వాడు మనకు విరోధి కాడు ( మార్కు 9:38-40;లూకా 9:49-50)

**నేటి పాఠం:** నేడు విడుదల వివిధ రకాలుగా జరుగుచున్నది. ఈ పరిచర్యను చేపట్టుటకు మనం దేవుని జ్ఞానం కొరకు అడగాలి. యేసు మరియు ఆయన శిష్యలు చేసిన విధంగా ఆయన వాక్యంలో బయలుపరచిన విధంగా మనం చేయాలి. అయినప్పటికీ, మన విధానానికి భిన్నంగా వేరొకరు చేస్తూ ఉంటే మనం తీర్పు తీర్చి ఆ వ్యక్తిని దూరంగా పెట్ట వద్దు. మనం వారు చేస్తున్నదానికి సమ్మతించనవసరం లేదు లేదా మద్దదతు నియ్యాల్సిన అవసరం కూడా లేదు. అయితే ఆ వ్యక్తి రక్షణ పొందాడా లేదా అనేది కచ్చితంగా తెలుసుకోవాలి ఎందుకంటె విశ్వాసి కాకుండానే దురాత్మలను వెళ్లగొటె& అవకాశం ఉంది ( మత్తయి 7:22)

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ :** ఈ క్రింది ప్రశ్నలకు జవాబులను వ్రాయుము. కావాలనుకుంటె జవాబులను నాకు పంపవచ్చును నేను సరిచేసి సూచలను ఇస్తాను.

1. యేసు నుండి పొందే అధికారానికి మరియు శక్తికి గల తేడా ఏమిటి?
2. యేసు ఈ రెండింటిని మనకెందకిచ్చాడు?
3. నీ జీవితంలో ఎపుడు ఆయన శక్తిని వాడాలో ఉదాహారణలను ఇమ్ము?
4. నీ జీవితంలో ఎప్పుడు ఆయన అధికారాన్ని వాడాలో ఉదాహారణలను ఇమ్ము?
5. నీ బిడ్డలు కూడా దురాత్మల బారిన పడుటకు కారణాలేమిటి?
6. ఎందుకు విడుదల నెమ్మదిగా, క్రమంగా జరుగును?
7. కొన్ని సార్లు విడుదల సాధ్యం కాదని ఎందుకనిపిస్తుంది?

**10. బంధించుటకు మరియు విడిపించుటకు అధికారం ( మత్తయి 16:13-19; మార్కు 8:27-29; లూకా 9:18-20).**

భూమీమ్మద యేసు కాలం దగ్గరపడుచున్న కొద్ది మనుష్యుల నుండి, సాతాను నుండి వ్యతిరేకత తీవ్రతరం అవుతూ వచ్చింది. అయినా యేసు నిరంతరం బోధిస్తూ తన శిష్యులను సిద్ధపరుస్తూనే ఉండెను. ఒకసారి సరదాగా మాటల్లో మాటగా తనను గురించి వారేమనుకుంటున్నారు అని అడిగెను. ( మత్తయి 16:13-19; మార్కు 8:27-29; లూకా 9:18-20). అనేకమైన అభిప్రాయాలు తికమక కలిగిస్తు ఉన్నవి. పేతురు ఒక అడుగు ముందుకేసి, నీవు సజీవుడైన దేవుని కుమారుడవైన క్రీస్తువు అని చెప్పెను. యేసు అందుకు వంతో సంతోషించి ఈ సత్యము మీద నా సంఘాన్ని కడతాను, సాతాను దీనిని ఎదిరించలేడు అని చెప్పెను. అంతేగాక -- నీవు ఈ భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును అని చెప్పెను (మత్తయి 16:19).

**నేటి పాఠం:** తానే తన సంఘాన్ని కడతానని యేసు వాగ్దానం చేసెను. ఎవ్వరు దానికి కలుప లేరు అదే విధంగా ఆపను లేరు. ఎదగడానికి మన సంఘం కాదు, అది ఆయన సంఘం. పాతాళ లోక ద్వారాలనుండి వ్యతిరేకత వస్తుంది (సాతాను మరియు దుష్టశక్తులనుండి) గాని దేవుని మరియు ఆయన ప్రజలను ఏది ఓడించలేదు.

**నేటి పాఠం:** బంధించుట మరియు విడిపించుట గద్దించుటకు సమానమైన అర్థాన్నిస్తుంది. గద్దించుట అనగా దురాత్మ చేసే అరాచకాన్ని వ్యతిరేకించుట. బంధించుట అనగా ఆపుట, విడిపించుట అనగా బంధింపబడిన వారికి విడుదల కలిగించుట. ఈ భాగాన్ని (మత్తయి 16:19) అర్థం చేసుకోవడం కొంత కష్టతరమే గాని దేవుని ప్రజలకు స్పష్టమైన అధికారం ఇవ్వబడింది.

**నేటి పాఠం: దేవుడు బయలు పరచిన విధంగా పేతురు యేసుని గురించి సత్యాన్ని పలికాడు గనుక** నీవు ఈ భూలోకమందు దేని బంధించుదువో అది పరలోకమందును బంధింపబడును, భూలోకమందు దేని విప్పుదువో అది పరలోకమందును విప్పబడును అని చెప్పి తాళపు చెవిని పేతురుకిచ్చెను. ఇంతకు ముందు చెప్పబడినట్లుగా ఆయన పేరట పరిచర్య చేయుటకు అధికారం మరియు శక్తికి ఇది సూచిక (లూకా 9:1;10:1, 17-19). యేసు వెళ్లిపోతున్నాడు ఆయన పక్షాణ వారు పరిచర్యను కొన

సాగించాలి, తలిదండ్రులు తమ బిడ్డలకు బాధ్యతలను అప్పగించినట్లు ఆయన వారికి అప్పగించెను. అవి **రాజ్యానికి** తాళాలు కావ ు గాని **రాజ్యం యొక్క** తాళపుచెవులు. భూమ్మీద ఏది బంధింపబడునో లేదా విడిపించ బడునో అది మొట్టమొదట పరలోకంలో బ ంధింపబడును లేదా విడిపింపబడును. ఒకడు తన పాపములను ఒప్పుకుంటె క్షమించబడతాడు లేదా తనకు తాను తగ్గించుకొని పాపాలను ఒప్పుకోక పోతే క్షమించబడడు అని బయలుపరచ బడిన దేవుని సత్య వాక్యాన్నిబట్టి చెప్పగలము. మనం దేవుని ప్రతి నిధులముగా దేవుని పక్షాన ఈ మాటలను చెప్పగలము.

### 11. ఇతరుల ద్వారా సాతాను దాఢి (మత్తయి 16:21-23; మార్కు 8:31; లూకా 9:22-27).

యెరూషలేము వెళ్లి, శ్రమలను పొంది సిలువవేబడి మూడవ రోజున తిరిగి లేస్తాను అని యేసు అనేక మారులు తెలియ జేసెను (మత్తయి 16:21-23; మార్కు 8:31; లూకా 9:22-27). అయితే పేతురు దీనిని వ్యతిరేకించాడు ప్రభువా, ఇది నీకు దూరమగును గాక , అది నీ కెన్నడు కలుగదు అని గద్దించాడు. అందుకు యేసు – "సాతానా, వెనుకకు పొమ్ము, నీవు నాకు అభ్యంతర కారణమై యున్నావు; నీవు మనుషయల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంపక యున్నావు అని పేతురుతో చెప్పెను (మత్తయి 16:21-23; మార్కు 8:31; లూకా 9:22-27). సాతాను పేతురు ద్వారా యుక్తిగా యేసు మీద దాఢి చేస్తున్నాడు, ఏలాగైనా శిలువను తప్పించాలని. యేసు బాప్తిస్మం పొందిన తరువాత అరణ్యంలో శక్షధించిన విధంగా ఇది జరిగెను.

**నేటి పాఠం:** కొన్ని సాతాను దాఢులు మనలను ఓడించుటకు జరుగుతుంటాయి. అయితే యుక్తిగా జరిగేవి, మనం గమ నించని విధంగా దాఢులు జరుగుతాయి, పేతురు తెలియకనే సాతానుచే యుక్తిగా వాడబడి యేసును సిలువకు వెళ్లవద్దని చెప్పాడ ు. సాతాను దీని వెనుకాల ఉండి పేతురుచే చెప్పించాడని యేసు ఎరిగెను.

**నేటి పాఠం:** మనలను దారి తప్పించుటకు మనకు అతి సమీపంగా ఉన్న వారినే సాతాను వాడుకుంటాడు. మనకు అతి సమీపంగా ఉన్నవారి నిర్దోషమైన మాటలనే వాడి మనలను ప్రభావితం చేసి తాను అనుకున్న మార్గంలోకి మనలను నడిపిస్తాడు. యోబు కుటుంబ సభ్యులందరిని చంపినా అతని భార్యను మాత్రం తాక కుండా ఉంచుటకు బహుశా ఇదే కారణ మేమో? (యోబు 2:9) ఆదామును ప్రభావితం చేయుటకు సాతాను హవ్వను వాడుకున్నాడు. తాను చేస్తున్నది తప్పని తెలిసి కూడా ఆదాము దేవుని మాటను అతిక్రమించి పాపం చేశాడు (2 కొరింథీ11:3; 1 తిమోతి 2:13-14)

**నేటి పాఠం:** సాతాను పేతురును వాడుకోవాలంటె పేతురు సిద్దంగా ఉండి అందుబాటులో ఉండాలి, భయానికి సంబం ధించిన ఆలోచనలను అతడు కలిగి ఉండాలి, ఆ ఆలోచలను తన మనస్సులో నింపుకొని ఉండాలి అప్పుడు గాని యేసును శోధిం చుటకు పేతురు సాతాను చేత వాడబడగలడు. దేవుని వాక్యానసారంగా మనం ఉన్నామనుటకు ప్రతి ఆలోచన, ప్రతి భావన యే సు క్రిందికి తెచ్చుట అందుకే అవసరం (రోమా 12:1-2).

### 12. యూదాలోనికి సాతాను ప్రవేశం (యోహాను 6:70)

అదే సమయంలో, యోహాను చేత బాప్తిస్మం పొందిన మూడు ఏండ్లకు, తాను ఏర్పరచుకున్న శిష్యులలో ఒకడు తనను అప్పగించబోవుచున్నాడని యేసు బయలుపరచెను (యోహాను 6:70). లోభం మరియు గర్వం యూదాలోనికి సాతాను ప్రవేశిం చడానికి కారణమైయ్యాయి (లూకా 22:3-4). క్రీస్తు విరోధిలోకి కూడా సాతాను ప్రవేశించాడు (2 థెస్స 2:9-10).

**13. చేతులుంచడం** (లూకా 13: 10-17) ఆ తరువాత కొన్ని మాసాల అనంతరం, నజరేతులో తన వడ్రంగి షాపును విడిచి పెట్టాక, యోహాను చే బాప్తిస్మం పొంది మూడు సంవత్సరాలు పూర్తిగా నిండాక, సాతాను శక్తిమీద ఆఖరు అధికా రం యేసు కలిగి ఉన్నాడన్న సంగతి నమోదు చేయబడింది (లూకా 13: 10-17). సబ్బాతు రోజున యేసు సమాజమందిరంలో బోధిస్తూ ఉండగా, 18 ఏండ్లుగా బలహీనపరచు దయ్యంపట్టిన స్త్రీ అచ్చట నుండెను, యేసు ఆమెను చూసి దగ్గరకు పిలిచి, ఆమె మీద చేతులుంచిన వెంటనే ఆమె బాగాయెను. మత నాయకులు విశ్రాంతి దినమున స్వస్థపరచడాన్ని ఆక్షేపించారు అయితే

యేసు వారి వేషధారణను బట్టి వారిని గద్దించెను. ఇదిగో పదునెనిమిది ఏండ్లుగా సాతాను బంధించిన స్త్రీ అని ఆమెను గూర్చి చెప్పను (లూకా 13:16).

**నేటి పాఠం:** కొన్ని సార్లు నీవు ప్రార్థించే వ్యక్తిమీద చేతులు పెట్టవచ్చును, యేసు అపుడప్పుడు అలాగే చేశాడు (లూకా 4:29; 13:11-23; మత్తయి 8:15)., ఆదిమ సంఘం వారు కూడా చేతులుంచారు (1 కొరింథీ 1:14; 2 కొరింథీ 1:21; యాకోబు 5:3-16), స్పర్శ దేవుని శక్తిని మరియు సన్నిధిని నీవు ప్రార్థించే వ్యక్తిలోకి ప్రవేశపెట్టె ఒక విధానం. సాతాను దాడిని లయం చేయుటకు అది ఉపయోగపడుతుంది. ఆ వ్యక్తితో గుర్తింపబడి అతనితో సంబంధాన్ని కలిగి ఉండే మార్గం అది. దయ్యాలు తాకబడుటకు ఇష్టపడవు. కాబట్టి ఆ వ్యక్తి మీద చేతులుంచడం సాతాను నిరోధకాన్ని జయించినట్లు. ఆ విషయంలో దేవుని నడిపింపుకు సున్నితంగా ఉండుము ఆయన నడిపింపును అనుసరించి పరిచర్య చేయుము.

ఒక వ్యక్తి దయ్యముచే పట్టుబడినప్పుడు, ఆ వ్యక్తి ద్వారా దురాత్మలు శబ్దాలను వింటాయి మరియు స్పర్శను అనుభూతి చెందుతాయి. ఆ వ్యక్తి ద్వారా ప్రతిస్పందనకు తప్పక ప్రతిస్పందన ఉంటుంది, ఏది దాయబడదు, ఆ వ్యక్తిని తాకితే దురాత్మలు కూడా అనుభూతి చెందుతాయి. ఆ వ్యక్తితో మాట్లాడితే దురాత్మలు ఆ మాటలను వింటాయి, వారి అబద్దాలు, మోసాలు బయలు పరచబడతాయి.

ఒక వ్యక్తి తన మీద చేతులుంచడానికి అనుమతినిస్తే, ఆ చేతులుంచే వ్యక్తి అధికారాన్ని ఒప్పుకున్నట్లే. ఆ వ్యక్తి ద్వారా దురాత్మలు కూడా బదిలీ కావచ్చును. కాబట్టి నీవు ఎవరి ద్వారా చేతులుంచుటకు అనుమతిస్తావో ఆ వ్యక్తి ద్వారా కూడా దురాత్మలు నీలోకి రావచ్చును గనుక ఎవరిని బడితే వారిచే ప్రార్థించే టప్పుడు హస్త నిక్షేపణకు అంగీకరించ వద్దు,

ఎవరిమీదనైనా హస్తనిక్షేపణ నీవు చేస్తున్నప్పుడు నీలో పాపము లేకుండా చూచుకొనుము. ఎందుకంటె నీవు దయ్యాలకు వ్యతిరేకంగా చర్య తీసుకున్నప్పుడు వారి మొదటి లక్ష్యం నీవే. నీవు ప్రభువుకు సమీపంగా నడుచుకో వాలి, ప్రతి పాపాన్ని యేసు రక్తం క్రిందికి తేవాలి ( 1యోహాను 1:9). ఇలాంటి ఆధ్యాత్మిక పోరాటంలో పాల్గొనడం అంటె పాప జీవితాన్ని కలిగి ఉండి ప్రభువు బల్లలో పాలు పొందినట్లు, దురాత్మల కార్యకలాపాలకు ద్వారాలు తెరచినట్లు లేదా దేవుని క్రమ శిక్షణకు లేదా రెండింటికి గురౌవ్వడం జరుగుతుంది.

**నేటి పాఠం:** ఆధ్యాత్మిక విడుదలకు, శారారక స్వస్థతకు బలమైన సంబంధం కలదు. దురాత్మలు వదలి వెళ్లినప్పుడు రోగాలు నయం కావడం తరచుగా చూస్తాం. దాని బట్టి ఏమి తెలుస్తుందంటే శారీరక రుగ్మతలకు కారణం దురాత్మలు అన్న మాట. బైబిలులో దీనికి అనేక ఉదాహారణలు కలవు: నడుము వంగిపోవడం (లూకా 13:11); పౌలు శరీరంలో ముల్లు ( కంటి సమస్య కావొచ్చును? 2 కొరింథీ 12:7). చెవిటితనం కొన్ని సార్లు మూగ తనం (మత్తయి 9:32-33;12:22; మార్కు 9:17-18, 24-25) గ్రుడ్డితనము (మత్తయి 12:22); మూర్ఛ (మార్కు 1:26; 9:17-18, 20, 22, 25; మత్తయి 17:15; 18; లూకా 9:39), చెవిటి తనం (మార్కు 9:17-18,20,25); చర్మ సంబంధిత వ్యాధులు (క్యాన్సర్) (యోబు 2:7). పుండ్లు మరియు బాధకరవైన రుగ్మతలు (కీర్తనలు 78-49- ఐగుప్తులో తెగుళ్లు దురాత్మల వలననే), వివిధరకాలైన శారీరక బాధలు (ప్రకటన 9:5,10). సాతాను రోగాలను పుట్టింపగలదని మరియు మరణాన్ని సహితం తేగలదని బైబిలు చెబుతుంది (యోబు 2:7-8, 1:19).

దురాత్మల విడుదల శారీరక రుగ్మతలనుండి స్వస్థతను తీసుకొని వస్తుంది. ఏ దురాత్మ వలన రోగం వచ్చిందో ఆ దురాత్మను వెళ్లగొట్టినప్పుడు ఆ రోగం మటుమాయ మౌతుంది. దేవుడు ఎక్కువగా హృదయ స్థితిని పట్టించుకుంటాడు శారీరక వైఫల్యాలకన్నా వంశపారంపర్యంగా వ్యాధులను కలుగజేసే దురాత్మలు కూడా ఉంటాయి. మనం తరచుగా శారీరక ఉపశమనం ముఖ్యం అనుకుంటాము గాని దేవుడు ఏదో ఒక పాఠాన్ని నేర్పించాలనుకుంటాడు. పౌలు శరీరంలో ముల్లు ఇందుకు మంచి ఉదాహరణ. ఆ ద్యం వెళ్లిపోవడం దేవుని చిత్తం కాదు గాని, ఆ అనుభవం ద్వారా ఆధ్యాత్మికంగా బలపడాలనే దేవుని ఉద్దేశము.

ఎప్పుడైతే శారీరక సమస్య ఉందో , ఎప్పుడు మొదలైందో ముందుగా కనుక్కొవాలి ఆ సమయంలో పరిస్థితులేమిలో కూడా కనుక్కోవాలి. కేవలం శారీరక సమస్యలనే తొలగించాలని ప్రయత్నం చేయకుండా దాని మూల కారణాలను వెతక్కాలి - శారీరక, ఆధ్యాత్మిక లేదా దయ్యముల వలన.

యేసు తరచుగా దురాత్మలను వెళ్లగొట్టి రోగాలను బాగుచేశాడు ఒకేసారి. నేను దుయ్యాలను వెళ్లగొట్టుచూ, రోగాలను స్వస్థపరచుంటాను అని యేసు చెప్పెను (లూకా 13:32). ఆయన పరిచర్య ఆరంభములో ఆ విధంగా చేసెను (మత్తయి 4:23-24; 8:16; మార్కు 1:34; లూకా 4:41), తూరు సీదోను చుట్టుప్రక్కల ( మార్కు 3: 10-12; లూకా 6: 18-10), ఆయన పరిచర్య మధ్యలో (లూకా 7:21), ఆయనను వెంబడించిన స్త్రీలు అనేకులు దురాత్మలనుండి విడుదల పొంది శారీరక రోగాలనుండి కూడా విముక్తి పొందారు (లూకా 8:2) ఆ విధంగా యేసే చేశాడు (మార్కు 6:13), ఆదిమ సంఘ విశ్వాసులు చేశారు ( అపో . కా. 5:16); ఫిలిప్పు (అపో.కా. 8:7) మరియు పౌలు (అపో. కా. 19:12).

ఒకటి గమనించాలి, ప్రతి రోగం దురాత్మల మూలంగా కాదని. దురాత్మలతో సంబంధంలేని రోగాలను కూడా యేసు స్వస్థపరిచెను (మత్తయి 4:23-24; 8:16-17 యెషయా 53:4; మార్కు 1:34, అపో. కా.10:34 నెరవేర్పు). దురాత్మలకు ఎలాంటి సంబంధంలేని రోగాలను గురించి బైబిలు స్పష్టంగా చెబుతుంది - తీవ్రమైన నొప్పి ( మత్తయి 4:24), మూర్ఛ (మత్తయి 4:24), పక్షవాతం (మత్తయి 4:24; అపో. కా. 8:7), కుష్ఠువ్యాధి (మత్తయి 10:8), గ్రుడ్డితనం (లూకా 7:21),అంగవైకల్యం (అపో.కా. 8:7)మరెనో వ్యాధులు (మత్తయి 4:24). మూర్ఛ వ్యాధిల్లాంటివి రెండు కారణాల వలన కలుగవచ్చును- దురాత్మల వలన మరియు సహజ కారణాలు.

కాబట్టి అన్ని రోగాలు దురాత్మల వలన కాదని తెలుసుకోవాలి. ఏ శారీరక వ్యాధియైన దురాత్మలవలన కలుగ వచ్చును గాని కేవలం అదే కారణాన్ని అన్ని రకాలైన వ్యాధులకు ఆపాదించ వద్దు. ఆనాడు దురాత్మల వలన వ్యాధులు కలుగుతాయని నమ్మడం లేదు. ఎలాగు ఫలానా వ్యాధి దురాత్మల వలన కలిగినదని గుర్తించగలము? వైద్యులు ఎలాంటి ఉపశమనాన్ని ఇవ్వనప్పుడు, కుటుంబంలో వంశపారంపర్యంగా ఆ వ్యాధి కొనసాగుచున్నప్పుడు, అకారణంగా వచ్చిపోతూ ఉన్నప్పుడు, లేదా ప్రార్థనచేస్తే బాగుండునని నీకు అనిపిస్తే అప్పుడు దురాత్మ ఉనికిని కనుగొనుటకు ప్రయత్నం చేయ వచ్చును.

యేసు మాదిరిని అనుసరించి దురాత్మలను వెళ్లగొట్టుకు ప్రయత్నం చేయాలి. ఆయన జ్వరాన్ని గద్దించగానే తగ్గిపోయెను, వెంటనే శక్తి చేకూరెను (లూకా 4:39). కనీసం ఒక సందర్భంలో యేసులోనుండి ప్రభావం బయటికి వచ్చెను (లూకా 6:19). ఆయన తరచుగా చేతులుంచగా విడుదల మరియు స్వస్థత ఒకే సారి జరిగెను (లూకా 4:40; 13:13; 4:29;మత్తయి 8:15; లూకా 13:1-13).

నేడు మన విషయంలో, దేవుని బలంతోను ఆయన శక్తితోను చేయాలి. ఆయన విడుదలతో పాటు స్వస్థతను కూడా తీస ుకొని వచ్చుటకు ఇష్టపడితే అది ఆయన చిత్తము. మనం వాటిని కోరకూడదు లేదా తగిన విశ్వాసం కోసం ప్రయాసపడకూడదు. వెంటనే ఎవరినైనా లేదా అందరిని సంపూర్ణంగా స్వస్థపరిచే వరం ఎవరికి లేదు. అలాగే ఆ వ్యాధిని కలుగజేసిన దురాత్మను వెళ్లగొట్టె పని కూడా అవసరం లేదు. తరచుగా దురాత్మలు మనలను పరోక్షంగా ప్రభావితం చేస్తాయి. ఎలాగంటే మనం అధికంగా తినేలా చేసి ఆ విధంగా మన ఆరోగ్యం దెబ్బతినేలా దురాత్మలు చేయగలవు. వీటన్నింటిని యేసు నామంలోనే మనం చేయాలి ( మత్తయి 10:1). కొన్ని సార్లు దేవుడు పరిశుద్ధాత్మ స్వస్థపరుస్తాడనుటకు సూచనగా నూనెతో అభిషేకించుటకు నిన్ను నడిపించవచ్చున (మార్కు 6:13). అయితే నూనెమీద లేదా ఆచారాల మీద నమ్మకం పెట్టుకోవద్దు. కేవలం దృశ్యశ్రావణ ఎఫెక్ట్ మాత్రమే.స్వస్థత గురించి మరింత సమాచారం కోసం 13. చేతులుంచడంను చేడుము (లూకా 13:10-17) భయపడవద్దు, దేవుడు అనుమతినిచ్చినంత వరకే దయ్యాలు వ్యాధులను కలుగజేయగలవు (యోబు 1:6-12).

**హెచ్చరిక మాట:** దురాత్మలు రోగాలను తేగలవు మరియు నకిలీ స్వస్థతలను కూడా కలిగించ గలవు ఎలాగంటే శారీరక వ్యాధులను కలుగజేసి తామే ఆపేయడం ద్వారా ( మత్తయి 12:24; 2 థెస్స 2:9; ప్రకటన 16:14). దీని బట్టి మనకు తెలిసేది ఏమిటంటే, చెప్పుకుంటున్న **"అద్భుత" స్వస్థలన్నియు** దేవుని చిత్త ప్రకారము, ఆయన వాక్యం ప్రకారం జరుగుట లేదు.

**నేటి పాఠం: నేడు ప్రతి ఒక్కరు స్వస్థపరచబడడం దేవుని చిత్తమా?** యేసు సిలువమీద పాప రుసుమును చెల్లించడమే గాక మన రోగాల రుసుమును కూడా చెల్లించాడు అని కొందరు నమ్ముచున్నారు. పొందుటకు నీకు తగినంత విశ్వాసముంటే పొందగలవు. దేవుని సార్వ భౌమత్వమా లేదా మానవుని స్వేచ్ఛా చిత్తమా ఏది నిర్ణయించేది? దేవుని సార్వభౌమత్వమే గదా! యేసు కొరకు జీవించుటకు ప్రేరణ రక్షణ పోతుందనే భయంతో కాదు, స్వేచ్ఛా జీవితం మన లక్ష్యం కాకూడదు. దేవుడు దాని ని తొలగించేలా బాధను, శ్రమలను భరించుటకు అధిక విశ్వాసాన్ని కూడగట్టుకొనుటకు ప్రయత్నం చేయవద్దు. (తగినంత విశ్వాం లేక పోవుట వలననే మనం ఓటమి భావనతో జీవిస్తున్నాము). విశ్వాస స్వస్థతలు కలిగించే వారి ఈ మాటల సంగతేమిటి ? ఈ విష యంలో బైబిలు ఏమి చెబుతుంది?

**నేడు స్వస్థపరిచే వరం ఉందా?** యేసు మరియు అపొస్తలలు స్వస్థపరిచారు అనేది వాస్తవమే గాని వారు దేవుని నుండి వచ్చారని నిరూపించుటకు అవి జరిగించబడినవి ( మత్తయి 12 39) వారి చుట్టూవున్న నకిలీల మధ్య ప్రజలు వారి మాటలను వినేలా చేయుటకు దేవుడు అనుమతించాడు. వారు దేవునిచే పంపబడిన వారని నిర్ధారణ అయ్యాక సూచనల అవసరమేముంది. క్రీ. శ. 35లో అందరు స్వస్థత నొందారు గాని క్రీ. శ 60లో కొందరు స్వస్థత పొందలేదు (ఎఫ్రప్రోదీతు, పౌలు శరీరంలోముల్లు . తరువాత క్రీ.శ. 67లో చాలా కొద్ది మంది మాత్రమే బాగయ్యారు ( తిమోతి కడుపు బాగుగాలేదు , త్రోఫిమస్ రోగియై మిలేత ంలో విడిచిపెట్టబడెను. యెరూషలేములో అనేక అద్భుతాలకు నిలయమైనది ఒకప్పుడు గాని స్తెఫను రాళ్లతోకొట్టబడి చంపడిన తర ంవాత ఒక్క అద్భుతం కూడా జరుగలేదు. ప్రజలకు రుజువులు చూపించబడిన గాని వారు నమ్మక తృణీకరించారు. బైబిలులో అతి పురాతన గ్రంథ యాకోబు పత్రిక – ఎవడైనను రోగియైతే తలకు నేనె వ్రాసి ప్రార్థన చేయాలి అని బోధిస్తుంది ( యాకోబు 5 :14).

**బైబిలు కాలంలో చూసినట్లు నేడు కూడా అద్భుతాలను చూడాలా?** వాస్తవానికి బైబిలులలోని అద్భుతాలను మనం గమ నిస్తే వాటన్నింటిని మూడు కాలాలకు సంబంధించినవిగా విభజింపవచ్చును.. 1. మోషే మరియు యెహోషువ కాలంలో జరిగిన వి. 2. ఏలీయా మరియు ఎలీషాల కాలంలో జరిగినవి. 3. యేసు మరియు అపొస్తలుల కాలంలో జరిగినవి. ప్రతి కాలంలోను నూతన అంశాలు ఉనికిలోకి వచ్చాయి అందుకే దేవుడు నూతన సందేశకుని ద్వారా నూతన సందేశాన్ని పంపించాడు. ఆ సందేశ కుని అద్భుతాల (సూచక క్రియల) ద్వారా రుజువు పరిచాడు. మహా శ్రమలు అని పిలువబడే మరో అద్భుతాల కాలం రాబోవు చున్నది.

**స్వస్థపరచ బడుటకు విశ్వాసం అవసరమా?** యేసు ఆ విధంగా చెప్పలేదు. స్వస్థపరచబడిన వారిలో చాలా మంది విశ్వా సులు కారు. కోనేరు దగ్గర స్వస్థపడిన వ్యక్తికి యేసు ఎవరో కూడా తెలియదు. కడుపు ఉబ్బరంగల వ్యక్తి, చేతులు ఎర్రగా మారిని వ్యక్తులు మత నాయకులకు సూచనగా స్వస్థత పొందారు గాని వారు అడుగ లేదు. దేవాలయం బయట పేతురు యోహానులు బాగుచేసిన వ్యక్తికి ఎలాంటి విశ్వాసాన్ని ప్రకటించలేదు. అలాగే దురాత్మలనుండి విడుదల పొందిన వారు, చనిపోయి తిరిగి బ్రతికించబడిన వారు ఎలాంటి విశ్వాసాన్ని ప్రకటించ లేదనుకోండి. బలమైన విశ్వాసం కలిగివున్న వారు స్వస్థత పొందలేదు కూడాను :స్తెఫను, పౌలు. తిమోతి, యోబు, దావీదు. ఎలీషా మున్నగు వారు.

**నేటి స్వస్థతలు బైబిలు కాలంలో జరిడినట్లుగానే జరుగుచున్నవా?** అప్పుడు జరిగించబడినట్లుగానే ఇప్పుడు జరిగించు చున్నామని చెప్పుకునేవారు యేసు మరియు అపొస్తలుల గుణ లక్షణాలను కలిగి ఉండాలి. యేసు మరియు అపొస్తలులు తాకి లేదా మాట ద్వారా ఎప్పుడైనా ఎక్కడైనా స్వస్థపరిచారు. ఒక ప్రత్యేకమైన స్థలం గాని సమయం గాని లేదు. సంగీతంగాని, మంత్రోచ్ఛరణగాని అవసరం లేదు. ఈనాటి స్వస్థత వరం గలవారు హాస్పిటల్ లోకి ప్రవేశించి అందరిని స్వస్థపరచి హాస్పటల్‌ను ఖాళీ చేయించగలరా? యేసు, పేతురు అలాగు చేశారు. అలాగే బైబిఉలో అద్భుతాలు వెంటనే జరిగాయి, నెమ్మదిగా, క్రమక్రమం గా కాదు, స్వస్థత సంపూర్ణంగా జరిగేది, పాక్షికంగా కాదు. ఒక్క సారి బాగయ్యాక మళ్లీ రోగం తిరుగబడేది కాదు. అందరూ బాగైపోయేవారు. స్క్రీన్లు లేవు అవసరాన్ని బట్టి కాకా అందరూ బాగైపోయేవారు. అంగవైకల్యం గల వారు కూడా బాగైయ్యేవారు. కుంటివారు నడిచిరు, గ్రుడ్డివారు చూపుపొందారు, కుష్ఠు తక్షణమే తగ్గిపోయి నిగనిగలాడే చర్మం వచ్చేది. ఇంకా చనిపోయిన వా రు సహితం లేచారు. నేటి వాశ్వాసంతో స్వస్థపరిచేవారు ఈ లక్షణాలును కనబరచరు.

దేవుడు స్వస్థపరచడా? స్వస్థపరుస్తాడు. సార్వభౌముడైన దేవుడు ఎల్లప్పుడు స్వస్థపరుస్తాడు. ఆయన ఎల్లప్పుడు స్వస్థ పర చుటకు ఇష్టపడడు. స్వస్థత గ్యారంటీ కాదు. తగినంత విశ్వాసముంటె బాగుపడం, యేసు మరియు అపొస్తలులు చేసిన అద్భుతాలు అదృశ్యమైన ఆత్మను బాగుచేయగల వానిని ఋజువుపరచుటకు అద్భుతాలు ఉద్దేశించబడినవి. దేవుడు స్వస్థపరచగలడు, స్వస్థపరుస్తాడు గాని అందరిని కాదు.

రోగంపాలైనప్పుడు మనం ఏమి చేయాలి? ఆ రోగం అవిధేయత వలన లేదా పాపం వలన రాలేదని స్పష్టంగా తెలుసుకోవాలి. ఒక వేళ పాపం ఉంటే దేవుడు నా వ్యాధి ద్వారా నీలో ఉన్న పాపాన్ని చూపిస్తున్నాడుని అర్థం; వెంటే ఆ పాపాన్ని ఒప్పుకొనుము దేవుడు నీ వ్యాధిని బాగుచేస్తాడు (రోమా 8:28). చిత్తమైతే బాగుచేయమని దేవునికి ప్రార్థన చేయాలి. ఆయన చిత్తానికి అప్పగించుకోవాలి గాని డిమాండ్ చేయకూడదు. బాధను, శ్రమను ఆయన మహిమార్థం వాడుకొనుమని వేడుకోవాలి ( ఆయన సమకూర్పును, సమాధానాన్ని నీవు నీ చుట్టూవున్న వారు చూడగల్గునటు) మన విశ్వాసం దృఢపరచబడును, క్రీస్తు స్వారూప్యంలోనికి మార్చబడతాము. మంచి ఆహారము,తగినంత విశ్రాంతి, వ్యాయామం, వైద్యసహాయాన్ని పొందుకోవాలి. ఏ విధంగానైనా స్వస్థత దేవుని నుండే వస్తుందని గుర్తుపెట్టుకొనుము. అయితే ఫలితాన్ని ఆయన చిత్తానికే వదిలి వేయాలి.

## డి. యేసు ఆఖరు వారంలో ఆధ్యాత్మిక పోరాటము

### 1. యూదాలోనికి సాతాను ప్రవేశం (లూకా 22:3-4)

“ అంతట పంద్రెండుమంది శిష్యుల సంఖ్యలో చేరిన ఇస్కరియోతు అనబడిన యూదాలో సాతాను ప్రవేశించెను”(లూకా 22:3-4). దయ్యంపట్టడం భయంకరం, సాతాను ప్రవేశించడం అర్థంచేసుకోలేని విషయం. సాతాను ప్రవేశించిన మరో వ్యక్తి క్రీస్తు విరోధి ( ప్రకటన 13:2, 14-15). యేసును చంపే క్రమాన్ని యూదా అనుసరించాలని సాతాను కోరుకొనెను.

### 2. సాతానుకు వ్యతిరేకంగా రెండు శాసనాలు (యోహాను 12:31; 16: 7-11)

గాడిదమీద యెరూషలేములోకి ప్రేవేశించి తనకు తాను మెస్సీయాగా ప్రకటించుకున్నాక, యూదులు యేసును తిరస్కరిస్తూనే ఉన్నారు. సిలువ వేయబడడం తప్పదని ఎరిగి, జరుగబోవుచున్న దానిని బట్టి ఆశ్చర్య పడకూడదని, నిరుత్సపడకూడదని తన శిష్యులకు తెలియజేసెను. “ఇప్పుడు ఈ లోకమునకు తీర్పు జరుగుచున్నది; ఇప్పుడు ఈ లోకాధికారి బయటికి త్రోసివేయబడును” (యోహాను 12:31). సాతాను మీద, ఈ లోకం వ్యవస్థ మీద రాబోయే తీర్పు ఆరంభమైందని యేసు పలుకుచున్నాడు. బయటికి త్రోసివేయబడును అనే మాట దయ్యాలను వెళ్లగొట్టుటకు వాడబడిన మాట ఒకటే. గ్రీకులో ఎడబల్లే అనే పదాన్ని వాడారు.

కొన్ని రోజుల అనంతరం, ఆఖరు రాత్రి భోజనం అనంతరం, గెత్సెమనే తోటలో మాటలాడుతూ, యేసు ఇదే సత్యాన్ని నొక్కి చెప్పెను. “ ఈ లోకాధికారి తీర్పు పొంది యున్నాడు” (యోహాను 16:11). సాతాను సలహాను పాటించి ఆదాము పాపం చేసినప్పుడు సాతాను ఈ లోకంమీద అధికారాన్ని పొందెను. ఇప్పుడు యేసు తిరిగి తీసుకుంటున్నాడు (రోమా 5:12-21). సిలువ మాద యేసు సాధించిన విజయాన్నిబట్టి సాతాను శిక్షింపబడెను. జరుగ వలసినది జరిగియున్నదని ముందుగానే సెలవిచ్చెను.

**నేటి పాఠం:** సాతాను ఓటమిపాలైన శత్రువు అనే విషయాన్ని ఎప్పుడు గుర్తు పెట్టుకోవాలి. గర్వాన్నిబట్టి పరలోకంలో నుండి స్థానభ్రంశం కలిగించి భూమ్మీదికి త్రోసివేయబడెను (యెహె 28:16; లూకా 10:18; యెషయా 14:12), తీర్పు ఏదేను తోటలో ప్రకటింపబడెను (ఆది 3:14-15). సాతాను సిలువచేత ఓడింపబడెను (యోహాను 12:31). శ్రమల కాలంలో భూమ్మీదికి త్రోసివేయబడును (ప్రకటన 9:1; 12:7-12), వెయ్యేండ్ల పాలనలో బంధింపబడును (ప్రకటన 20:1-3). తరువాత మండుచున్న అగ్నిగంధకంలో పడవేయబడును (ప్రకటన 20:7-10; యెషయా 27:1; 40: 23-24; 2 థెస్స 2:8).

**3. సాతాను సిలువ మీద ఓడించబడెను** (హెబ్రీ 2: 14-15) దేవునికి, సాతానుకు మధ్య ఏదేను తోటలో ప్రారంభమైన పోరాటం దేవుడు ప్రవచించిన విధంగానే సాతాను యేసును గాయపరిచెను గాని యేసు సాతానును ఓడించాడు (ఆది 3:15). అది భయంకరమైనది, తీవ్రమైనది. మానవునిగా యేసు ద్వేషాన్నింతటిని, దౌర్జన్యాన్ని, సాతాను మరియు అతని అనుచరుల కీడంతటిని భరించెను, యేసు మానవునిగా దేవునికి పూర్తిగా వేరై నరకపు లోయలో కొన్ని గంటలపాటు లాగబడెను. అయినా మనం చేసిన, చేయబోయే ప్రతి పాపనికి వెలచెల్లించి సమ్మకంగా ఉండి సమస్తాన్ని భరించెను (హెబ్రీ 2:14-15;కొలొ 2:15).

**నేటి పాఠం:** సాతాను అతని అనుచరులు ఓడించబడిన శత్రువులు. యేసును సిలువమీద చంపుటకు శాయశక్తుల ప్రయత్నం చేశారు. అయితే ఆయనచే ఓడింపబడినవారైరి (హెబ్రీ 2:14-15; 1 పేతురు 3:18-22) ఇప్పుడు దేవుడు ఇంకా మానవుని స్వేచ్ఛా చిత్తాన్ని గౌరవిస్తున్నాడు ఎవరిని సేవించలో వారే నిర్ణయించుకొనే వీలును బట్టి గనుక సాతాను అతని అనుచురులు ఇంకా తమ పనిని కొనసాగించుటకు అనుమతించబడినారు. వారు శిక్షార్హులు, నేరస్తులు గాని ఆ శిక్షా విధి అమలు కొరకు ఎదురు చూస్తున్నారు.వారుతమ సమయం ఆసన్నమైనదని ఎంచి దేవునికి ఆయన ప్రజలకు వ్యతిరేకంగా చేయవలసిన దంతా చేయుట కు వేగిరనడుచున్నారు. యేసు తిరిగి వచ్చినప్పుడు సాతాను అతని దురాత్మల గుంపు మండుచున్న అగ్ని గంధకంలో పడద్రోయబడుదురు (మత్తయి 25:41; ప్రకటన 20:1-15).

యేసు సిలువ మీద మరణాన్ని ఓడించెను. ప్రతి పాపానికి వెల చెల్లించి "సమాప్తమైనదని పలికెను" (యోహాను 19:30) . అప్పుడు మాత్రమే తన శరీరాన్ని స్వచ్ఛందంగా విడిచిపెట్టెను ఎందుకంటె ఇక అవమానంతో శ్రమపడాల్సిన అవసరం లేదు గనుక (యోహాను 15:30). ప్రతి పాపానికి వెల చెల్లించబడింది. సాతాను అతని సైన్యం ఓటమి పాలైంది. సాంకేతికంగా యేసు మన పాపాలకొరకు చనిపోలేదు వారి కోసం శ్రమపొంది మరణించెను ఎందుకంటె ఆయన కార్యం నెరవేరింది. పాపం ఆయనను చంపలేదు, సాతాను చంపలేదు. యేసు తిరిగి లేస్తాడనేది కేవలం కనిపెట్టడం మాత్రమే. యేసు స్వచ్ఛందంగా చనిపోయాడు మరియు ఆయన స్వచ్ఛందంగానే తిరిగి లేచెను.

**4. యేసు పునరుత్థానంచే సాతాను ఓడించబడెను** (ఎఫెసీ 4:8)

యేసు పునరుత్థానం మరియు ఆరోహణము సిలువపై సాతాను మీద విజయాన్ని చూపిస్తుంది. ఆయన మనలను పాపంనుండి విడుదల చేసి నిత్య జీవాన్ని ఇచ్చెను ( ఎఫెసీ 4:8). చరిత్రలో నిరూపించదగిన వాస్తవం ఇది. యేసు తిరిగి లేవక పోతే, ఆయన శరీరానికి మరేం జరిగి ఉండేది? కొందరంటారు శిష్యులు ఆయప శరీరాన్ని ఎత్తుకొని పోయారని అంటారు. అలాంటప్పుడు ఇంతకు ముందు లేని విధంగా వారు ధైర్యంగా ఎలాగు ప్రకటించగల్గారు? అబద్దం కోసం వారు హతసాక్షులుగా మారుతారా? మరి కొందరు అంటారు శత్రువు శరీరాన్ని దొంగిలించారని, అలాంటప్పుడు పనరుత్థానం గురించి ప్రకటిపబడుచున్నప్పుడు వారు శరీరాన్ని చూపించి కొట్టిపారేయవచ్చును గదా. యేసు సిలువ వేయబడిన తరువాత 500 మంది ప్రత్యక్ష సాక్షులు ఆయునను చూచారు అనే సంగతిని ఎలాగు కొట్టి పారేయగలము. మరో అతి సాధారణమైనది స్పృహకోల్పోయాడు చనిపోలేదు అనే వాదం. ఆయన ప్రక్కలోకి బల్లెమును దూర్చి ఆయన చనిపోయాడని రోమన్ అధికారి ధృవీకరించాకే ఆయనను సిలువమీద నుండి క్రిందకు దించారు, ఆయన సార్థివ శరీరం 100పౌండ్ల సుగంధ ద్రవ్యాలతో పూయబడి మూడు దినములు ప్రేత వస్త్రాలతో చుట్టబడి, ఆహారం నీరు లేకుండా సమాధిలో గడిపెను. ఆయన ప్రేత వస్త్రముల నుండి కూసం విడిచిన రీతిలో బయటికి వచ్చెను. అతి పెద్దరాయిని తన గాయపరచబడిన చేతులతో దొర్లించుకొని, రోమా సైనికులను జయించి, మేకులు దూర్చబడిన కాళ్లతో అనేక మైళ్లు నడిచి తనను కలుసుకున్న వారికి తన మహిమ శరీరాన్ని చూపించాడు. పునరుత్థానాన్ని నమ్ముటకంటె ఆ సిద్ధాంతా న్ని నమ్ముటకు ఎంతో ఎక్కువ విశ్వాసం కావాలి.

పునరుత్థానానికి అదనపు ఋజువు కూడా గలవు. యేసు 10 మారులు 500 మందికి పైగా జనాలకు అగుపడెను. ఒక వేళ పునరుత్థానం లేక పోతే శిష్యులలో జరిగిన మార్పును, ఆదిమ సంఘ విస్తరణను, పౌలు మారుమనసును, ప్రభువు ఆఖరు భోజన సంస్కారము మరియు బాప్తిస్మం, ఆరాధన ఆదివారానికి మార్చబడడాన్ని ఏ విధంగా వివరించగలము. రాల్ఫ్ వాల్డో ఎమర్సన్ ఇలా అన్నాడు - "ప్రపంచ చరిత్రలోకి దున్నబడినట్లు యేసు నామం అంతగా వ్రాయబడ లేదు." ఒక అబద్ధికుడు లేదా పిచ్చివాడు అలాగు చేయలేడు.

**యేసు జీవితానికి ముగింపు :** సాతాను మరియు అతని దయ్యాలపై ఏ విధంగా విజయం సాధించాలో యేసే మన మాదిరి. ఆయన పరిచర్య ఆరం భం నుండి అనేక దురాత్మలను వెళ్లగొట్టాడు ( మత్తయి 4:23-24; మార్కు 1:39;34). గేరాసేనులో ఇద్దరిలో నుండి వేలాది దయ్యాలను వెళ్లగొట్టెను ( 8:28-34 , మత్తయి మార్కు 5:1-17, లూకా 8:20). కనాను స్త్రీ కుమార్తెలో నుండి దయ్యాన్ని వెళ్లగొట్టెను ( మత్తయి 15:21; మార్కు 7:20). అలాగే దురాత్మ పీడితున్ని బాగుచేసెను (మార్కు 1:21-28; లూకా 4:31-36), ఆయన మూర్ఛవ్యాధితో బాధపడుచున్న బాలున్ని బాగుచేశాడు ( మత్తయి 17: 14-20). మేరీ మగ్దలేనే నుండి ఏడు దయ్యాలను వెళ్లగొట్టెను మరియు అనేక మంది ఇతర స్త్రీలనుండి కూడా (లూకా 8:2; మార్కు 16:9).

**నేటి పాఠం:** ప్రజలను దయ్యాల బారినుండి విడిపించుటకు యేసే మన మాదిరి. ఆయన దయ్యాలను వెళ్లగొట్టక ముందు ఆయన గద్దించెను (వాటి శక్తిని నిర్వీర్యం చేసెను (మత్తయి 17:18; లూకా 9:42) తరువాత బయటికి వెళ్లగొట్టాడు (మార్కు 1:39). నోటి మాటచేత (మత్తయి 8:16) అంతేగాని ఆచారకర్మకాండతో కాదు. దురాత్మలను మాటలాడనివ్వలేదు ( మార్కు 1:34; లూకా 4:41). పేరును తెలుసుకొనుటకు సేనాను తప్ప, జరుగుచున్న దేమిటో ఇతరులు తెలుసుకొనునట్లు (మార్కు 5:9). మరే విధంగాను దురాత్మలతో ఆయన ఎన్నడు మాటలాడ లేదు. ఎలాంటి సమాచారాన్ని సేకరించలేదు. తనను గురించి చెప్పనీయలేదు ( మార్కు 1:25;లూకా 4:35; మార్కు 3:11-12) "ఊరకుండి, బయటికి రమ్మని " పలికెను (లూకా 4:35; మార్కు 1:25) మరి కొన్ని సార్లు వెళ్లిపొమ్మని పలికెను (మత్తయి 8:32). కొన్ని సార్లు దయ్యంచే బాధపడుచున్న వ్యక్తి దూరంగా ఉండగా అతనిలోనుండి దయ్యాన్ని వెళ్లగొట్టెను (మత్తయి 15: 21-28; మార్కు 7:24-30) ఆయన దయ్యాలను వెళ్లగొట్టాక మరెన్నడు తిరిగి రాకూడదని ఆజ్ఞాపించెను (మార్కు 9:25).

**రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువైవాడు సాతాను రాజ్యంలోకి ప్రవేశించెను.** అయితే ఒక వ్యక్తిగా ఆయన ఆ పని చేసెను. ఆయన మొదటి రాకడ సమయంలో తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కొన్నాడు. ఆయన మానవులను పాపపర్యవసానాలనుండి విడిపించుటకు వచ్చెను. చీకటి ఆయనను వ్యతిరేకించింది గాని ఆయన విజేయుడై నిలిచాడు ( యోహాను 1:5; 3:19, 8:12).

సాతాను అతని దయ్యాలు ఓటమి పాలైయ్యారు. యేసు ఆ విజయాన్ని మనతో పంచుకున్నాడు. అయితే యేసు రెండవ సారి వచ్చేంత వరకు సాతాను అతి దురాత్మలు పూర్తిగా తొలగించబడే వరకు పోరాటం కొనసాతుగూనే ఉంటుంది. సాతాను ప్రత్యక్షంగా యేసు మీద దాఢిచేయలేడు అందుకే దేవుని ప్రజలమీద తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు- యూదులమీద ఎందకంటే వారు దేవుని ఎంపిక చేయబడిన ప్రజలు మరియు క్రైస్తవుల మీద ఎందుకంటె దేవుని బిడ్డలు గనుక. అయితే మనం విజయం సాధించవచ్చును ఎందుకంటె ఓడిపోయిన శత్రువుతో మనం పోరాడుచున్నాము! అయితే ఆధ్యాత్మిక పోరాటం గురించి నేర్చుకోవాలి. నూతన నిబంధనలో మిగతా గ్రంథాలన్నియు శత్రువు మీద విజయాన్ని ఏ విధంగా పొందాలో వివరిస్తాయి.

సువార్తలో ఆత్మలోకం గురించిన రెఫరెన్స్లు: మత్తయి: 4:1-11,24; 6:13, 7:22; 8:16, 28-34; 8:32-35; 10:1, 25; 11:18; 12:22-30, 43-45; 13: 19,24, 28, 37, 39; 15:21-28; 16: 18-23; 17: 14-21

మార్కు: 1:12,13, 21-28, 32, 34, 39; 3:11-15, 22-30; 4:15; 5:1-20; 6:7, 13; 7:24-30;; 8:33; 9:14-29, 38-40; 16:9,17 లూకా: 4:1-13,33-37,41; 6: 18; 7:21,33; 8:2, 12, 26-39; 9:1, 37-43, 49-50 10:1-20; 11:14-26; 13:10-17, 32; 22:3, 31-32, 53; యోహాను 6:70; 7:20; 8:44, 48-52;10:20-21, 12:31; 13:2,27; 14:30;16:11.

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ :** ఈ కింద ఇవ్వబడిన ప్రశ్నలకు జవాబిమ్ము. నీవు కోరినట్లయితే నాకు పంపించండి. నేను కొన్ని సూచలను, వ్యాఖ్యానాలను చేస్తాను.

1. ఎందుకు సాతాను మనకు అతి సమాపంగావున్నవారిని వాడి తప్పు చేయుటకు మనలను ప్రేరేపిస్తాడు?

2. నీ ప్రార్థన ప్రభావబరితంగా ఉండుటకు ఆ వ్యక్తి మీద ఎందుకు చేతులుంచవలెను.

3. యేసుచేత సాతాను ఓడించబడెను అని తెలిపే కొన్ని బైబిలు వచనాలను ఇమ్ము? వ్రాసిపెట్టుకొనుము, కంఠస్థం చేయుము, నీతో ఉంచుకొని మరచిపోకుండ చూసుకొనుము.

4. ఈ అధ్యయనం ద్వారా ఆధ్యాత్మిక పోరాటం గురించి, ఇతరులకు విడుదల కల్గించుటను గురించి ఏమి నేర్చుకున్నావు? నీవు నేర్చుకున్న పాఠాలను సాధ్యమైనవన్ని వ్రాయుము.

# 3. నూతన నిబంధన

యేసుమొదటి రాకడ శత్రువు ఆక్రమించిన ప్రాంతంలోనికి దేవుని ఆక్రమణ. చెరపట్టబడిన వారిని విడిపించే పనిని ఆరంభించుటకు శత్రువ వెనుకాలే దిగిపోయాడ (యెషయా 42:7; 49:9; లూకా 4:18-21). ఆయన సిలువ కార్యం ద్వారా బంధకాలనుండి వారికి విడుదల కలుగజేశాడు (లూకా 13:12; రోమా 6:18;22). వెలుగు ద్వారా చీకటిని జయించుట ఎలాగో వారికి చూపించాడు.(యోహాను 1:5; 3:19; 8:12). ఆయన పనిని ముగించి పరలోకానికి ఆరోహణమాయెను.

అయితే ఆయన వెడలిపోయాడంటే యుద్ధం ముగిసిందని కాదు, సాతాను ఓడించబడి ఆఖరు పతనానికై ఎదురు చూస్తున్నప్పటికీ, ఆయన ప్రజల ద్వారా ఇంకా దేవుని మీద దాఢి చేయుటకు స్వేచ్ఛను కలిగి యున్నాడు. ముగింపు త్వరలోనే ఉందని ఎరిగి దేవుని పనిమీద మరియు ఆయన బిడ్డల మీద తన అక్కసునంత వెళ్లగ్రక్కుచున్నాడు. దేవుడు మానవునికి స్వేచ్ఛా చిత్తాని ఇచ్చి, అందులో భాగంగానే సాతానుడు దాడి చేయుటకు స్వేచ్ఛను కలిగి యున్నాడు. సాతాను కీడును వాడి మానవులకు తన అవసరతను చూపిస్తున్నాడు, అలాగే విశ్వాసంలో ఎదుగుటకు, ఆయనయందు నమ్మకం ఉంచి పోరాడుట ఎలాగో నేర్చుకొనుటకు అనుమతినిచ్చాడు.

ఇప్పుడు క్రైస్తవులమైన మనం శత్రువు ఆక్రమించిన ప్రాంతంలో ఉన్నాము. యేసు మనలను లోకానికి వెలుగైయుండమని పిలిచాడు. ఆయన విడుదల సందేశాన్ని ప్రకటించుట మనవంతు కర్తవ్యం. ఆ వెలుగుకు ఎవ్వరూ ఆకర్షితులు కాకుండునట్లు చీకటి వెలుగును కప్పివేస్తుంది (యోహాను 1:5; 3:19; 8:12). సాతాను అతని దయ్యాలు మనలను మళ్లీ బంధకాలలోకి మరియు ఇబ్బందుల్లోకి లాగాలని ప్రయత్నం చేస్తున్నారు. దీని కొరకు రాత్రింబగల్లు వారి శక్తియుక్తులనన్నింటిని వాడుచున్నారు. దేవుడు గొప్పవాడని , ఆయన రాజ్యం నిత్యం నిలుచును అని మనకు తెలియును (ప్రకటన 19:22) గాని ప్రస్తుతానికి పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

కాబట్టి క్రైస్తవ జీవితం పోరాట జీవితం. అపొ.కార్యాల గ్రంథం ఇదే చెబుతుంది. మనం పోరాటం చేస్తున్నాము, పాప స్వభావంతోను, లోకంతోను మరియు సాతాను అతని సైన్యంతోను నిరంతరం పోరాడుతూనే ఉన్నాం. యేసు పరలోకానికి వెళ్లినప్పుడు క్రైస్తవులు ఇలాంటి అనుభవాన్నే కలిగి యుండిరి. ఆదిమ సంఘం ఎదుగుచున్నప్పుడు పోరాటం ఇంకా కఠినమై పోయెను. సాతాను నియంత్రణగల లోకంలో మనం జీవస్తున్నాము (1యోహాను 5:19) దేవుడు మనకు అవసరమైన ఆయుధాన్ని ఇచ్చాడు గనుక మనం పోరాడాల్సిందే (2 కొరింథీ 10:4; ఎఫెసీ 6: 10-20).మన ముందున్న వారి విజయాలను, ఓటమీలను అధ్యయనం చేయుట ద్వారా విజయాన్ని ఎలా సాధించగలమో నేర్చుకోగలము. అపొ.కార్యాలు ఆధ్యాత్మిక పోరాటం చేసిన వారి మాదిరిలను చూపిస్తుంది. లూకా, పౌలు, పేతురు మరియు యోహాను రచనలు యేసు విజయాన్ని మన జీవితాలకు ఎలాగు అన్వయించుకోవా లో నేర్చుకొనుటకు సహాయపడతాయి.

అపొ.కార్యాల గ్రంథం ఆదిసంఘం ఏ విధంగా వర్థిల్లిందో నమోదు చేస్తుంది. సౌవార్తీకరణ ద్వారానే విస్తరణ జరిగింది. క్రైస్తవులందరు యువ విశ్వాసులు మరీ ముఖ్యంగా ఆధ్యాత్మిక పోరాటాన్ని గురించి ఎంతో నేర్చుకోవలసి ఉంది. సంఘం విస్తరించి బలపడక ముందే నాశనం చేయాలని సాతాను శాయ శక్తుల ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. కేవలం అపొ.కార్య.లోనే ఆత్మలోకం గురించి సుమారు 178 రెఫరెన్స్‌లు గలవు, సువార్తలో మరి ఎన్నో. ఆరోహణంతో ఆధ్యాత్మిక పోరాటం ముగిసిపోలేదు సాతాను యుక్తులు సువార్తలకు మరియు అపొ.కా, మధ్య ఏదైన మార్పు ఉందంటే, సువార్తలలో యేసుమీదే నేరుగా దాడిచేయ

డం.  అందుకు భిన్నంగా యేసు వెడలి పోయాక సాతాను ఆయన బిడ్డలైన యూదులు మరియు క్రైస్తవుల మీద దాడి మొదలు పెట్టాడు.

అపొ. కా.లో నాశనం చేయుటకు ఎంతో కుట్రపూరితంగా, యుక్తిగా సాతాను పనిచేయడం చూస్తాం. అది మరింత అపాయకరంగా అనిపిస్తుంది. నమ్మబలికి నాశనానికి తీపుకొని వస్తున్నాడు – ఉద్వేగపరమైన రుగ్మతలని, రసాయన అసమతుల్యత అని, బయటినుండి కాకుండా లోపలినుండే దాడి చేయడం మొదలుపెట్టాడు. ఇప్పటికి హింసలను వాడుతూనే ఉన్నాడు గాని కుటుంబాలను, సంఘాలను మరియు దేశాలను విడగొట్టడంల్లాంటివి చేస్తూనే ఉన్నాడు. పోరాటం కొనసాగుతూనే ఉంటుంది గాని     కొద్ది మార్పుతో. అయితే కంటికి కనబడుతూపోరాడువానితో కన్న, యుక్తిగా పోరాడువానిని, దొంగదెబ్బతీసేవానితో పోరాడి గెలవ డం కష్టం.

ఆధ్యాత్మిక పోరాటం తగ్గలేదు. శతాబ్దాలుగా అది పెరుగుతూనే ఉంది. యేసు తిరిగి వచ్చేదాకా ఈ పోరాటం మరింత తీవ్ర రూపం దాల్చి కొనసాగుతూనే ఉంటుంది. ప్రకటన గ్రంథంలో సుమారు 86 రెఫరెన్స్‌లు సాతాను మరియు దురాత్మలను గురించి గలవు. యుగాంతం దగ్గరపడుచున్నా కొద్ది సాతాను అతని సైన్యం మరింత ఉదృతంగా కొనసాగుతూనే ఉంటుంది. పోరాటం అధికమౌతున్న వేళ ఏ విధంగా జీవించాలో తెలియజెప్పుటకు దేవుడు తన వాక్యాన్ని మనకిచ్చాడు. అపొ. కార్యాలు మరియు పత్రికలలో ఎన్నో సూచనలు ఇవ్వడినవి.

## ఎ సంఘటనలు (అపొ. కార్యా.)

### 1. పెంతుకొస్తు మరియు తదనంతరం (అపొ. కార్య. 1-4)

భూమి మీద ఉన్నప్పుడు పాపము మీద మరియు సాతానుమీద విజయం సాధించాక యేసు పరలోకానికి తిరిగి వెళ్లుటతో అపొ. కార్యాల గ్రంథం ఆరంభమౌతుంది (అపొ. కార్య. 1:1-11).  ఆ తరువాత యూదా స్థానంలో మత్తతీయను ఎంపిక చేసుకున్నాక ((అపొ. కార్య. 1:12-26), విశ్వాసులు యేసు వాగ్దానం చేసిన పరిశుద్ధాత్మను గురించిన వరం కోసం ఎదురుచూచేవారు.. ఆయన వచ్చాక వారికి జీవించుటకు మరియు పరిచర్య చేయుటకు అవసరమైన దేవుని శక్తి మరియు సన్నిధి దొరికింది (అపొ.  కార్య. 2:1-13). పరిశుద్ధాత్ముని రాకతో ఎంతో మార్పు కలిగింది యేసును ఎరుగనని బొంకిన పేతురు  (మార్కు 14:6-72). ధైర్యంగా ప్రకటించేంతగా మార్పు పొందాడు (అపొ.  కార్య. 2:14-40). యేసునందు విశ్వాసముంచుటకు మూడువేల మంది ముందుకు వచ్చారు (అపొ.  కార్య. 2:41).

నేటి పాఠం: పాపానికి మరియు సాతానుకు వ్యతిరేకంగా పోరాడుటకు దేవుని ఇత్మ మనకు అవసరము. ఆయన జ్ఞానము, నడిపింపు, శక్తి, సమాధానము మరియు సంరక్షణ లేకుండా మనకు  ఎదురయ్యే వ్యతిరేకతలను అధిగమించలేము. ఆయన చెప్పేది వినుటకు నేర్చుకోవాలి ఆయన నడిపింపుకు సున్నితంగా ఉండాలి ఆయన శక్తిని ఏవిధంగా పొందుకోవాలో తెలుసుకోవాలి.

యేసు సిలువవేయబడి, చనిపోయి పునరుత్థానం కాకుండా చేయుటకు శత విధాల ప్రయత్నం చేశాడు గాని విజయం సాధించలేక పోయెను. సిలువ మీద అతని ఓడించుటకు  మరియు ఖాళీ సమాధిని సాతాను ఆపలేక పోయెను. అయితే సువార్త సందేశాన్ని వ్యాప్తి కాకుండా ఆపగలిగితే అనేకులను ఇంకా తాను పాలించగలడు. ప్రస్తుతం అతని లక్ష్యం ఇప్పుడే పురుడుపోసుకున్న క్రైస్తవ సంఘం విస్తరించకుండా ఆపడ ము మరియు బలహీనపరచడమే.  ఆదిమ క్రొస్తవును ఓడించుటకే మరియు మానవాళిని అంధకారంలోను మరియు బంధకములోను ఉంచుటకే తన శక్తినంతా దారపోశాడు. అయితే అతని ప్రయత్నం ఎలాగు నిష్ప్రయోజనమైందో ఆదిమసంఘంయొక్క ఎదుగుదలను గమనిస్తే తెలుస్తుంది.

అతని మొదటి వ్యరేకత **భౌతిక వ్యతిరేకత.** ఆరంభ క్రైస్తవులు తిరస్కారాన్ని, శ్రమలను, హింసలను మరియు చెరశాలను అనుభవించారు (అపొ.  కార్య. 4: 1-4). అయితే ఈ వ్యతిరేకత వాస్తవంగా సాతానుకు వ్యతిరేకంగా పనిచేసింది. శిష్యులు  శ్ర

మలను రెట్టింపు అంకిత భావంతో, విశ్వాసంతో ఎదుర్కొన్నారు (అపొ. కార్య. 4:5–22). దేవుని సమకూర్పుమీద నమ్మకముంచి బలవంతులుగా మారడానికి దేవుడు శత్రువు ప్రయత్నాలను వాడుకున్నాడు (రోమా 8:28).

**నేటి పాఠం:** నేటికి సాతాను సంఘంమీద దాడి జరుపుచున్నప్పటికి, దేవుడు తరచుగా హింసలను సంఘం బలపడుటకు మరియు వారి సాక్ష్యాన్ని పంచుటకు వాడుకుంటాడు. ఆయన ఉద్దేశం నెరవేర్చబడుటకు వాడుకుంటాడు. అన్నియు వాటికవే మంచివి లేకపోవచ్చును అయితే దేవుడు తన్ను ప్రేమించు వారి మేలు నిమిత్తము వాడుకుంటాడు (రోమా 8:28) అయితే సంఘం దేనినైనా ఎదుర్కొంటుంది గాని విజయాన్ని మాత్రం భరించలేదు అని చెబుతుంటారు. ఎక్కడైతే సంఘము వ్యతిరేకతను ఎదుర్కొనదో అక్కడ రాజీపడుచున్నదని అర్థం తద్వారా సాక్ష్యమిచ్చుటలో బలహీనపడుచున్నదని అర్థం. రోమ్ మరియు అమెరికా దీనికి మంచి ఉదాహరణలుగా చెప్పవచ్చును. రెంటింపు ఉత్సాహంతో, అంకిత భావంతో ఆదిమ శిష్యులు చేసినట్లు మనం స్పందించాలి. అలా చేసి సాతాను ప్రయత్నాలను సాతానేకు వ్యతిరేకంగా పనిచేసేలా చేయవచ్చును, దేవుని రాజ్యాన్ని విస్తరింపజేయవచ్చును.

## 2. అననీయా సప్పీరాలు (అపొ. కార్య. 5)

బాహ్య హింసలు సంఘ అభివృద్ధిని ఆపలేక పోయినప్పుడు (అపొ.కా.4:4) సాతాను లోపలినుండి దాడిచేయడం మొదలం పెట్టాడు. సంఘ సభ్యుల ఆధ్యాత్మిక జీవితాన్ని కలుషితం చేయాలని ప్రయత్నం చేయడం మొదలు పెట్టాడు. (అపొ. కా. 5:1–10). వారు అమ్మిన భూమి వెలను విషయంలో వారు యథార్థంగా ఉండక పరిశుద్ధాత్మకు వ్యతిరుకంగా అబద్దమాడారు, సాతాను వారి హృదయాలను నింపాడని దేవుడు పేతురుకు బలయలుపరిచెను ( అపొ. కా. 5:3)

వారుచేసిన పాపం తమ కోసం కొంత డబ్బును దాచుకున్నారని కాదు, అలా చేస్తే తప్పేమి లేదు గాని ఇతరుల ముందం గొప్ప కోసం మొత్తం డబ్బును ఇచ్చేశాము అని అబద్దం చెప్పడం. పరిశుద్ధత యొక్క ప్రాధాన్యతను నొక్కి చెప్పుటకు దేవుడు శరీరానుసారులైన ఈ ఇద్దరి ప్రాణాలను తీసుకున్నాడు (అపొ.కా. 5:3(11). వారు పరలోకం వెళ్లారు గాని సేవ చేసి ఎదిగే అవకాశాన్ని జారవిడుచుకున్నారు. ఇక్కడ కూడా దేవుడు సాతాను ప్రయత్నాన్ని తన మహిమార్థం వాడుకున్నాడు. క్రైస్తవులకు పరిశుద్ధత ఎంత ముఖ్యమో నేర్పించబడింది దాని ఫలితంగా అవిశ్వాసులెందరో యేసునొద్దకు ఆకర్షింపబడ్డారు (అ పొ. కా. 5:42–6:1).

**నేటి పాఠం:** శోధింపబడినప్పుడు సహాయాన్ని కోరకుండా మన గర్వం దూరంగా ఉంచుతుంది. వారు ఎదుర్కొంటున్న శోధనను తోటి విశ్వాసులలో ఎవరితోనైనా పంచుకొని సలహ కోరినట్లయితే శత్రువు పనిని వానికే వ్యతిరేకంగా మార్చే వీలుండేది ప్రార్థనా సహకారం మరియు జవాబుదారితనం ఉండేది. ఇతరులతో మనం ఎదుర్కొంటున్న సంఘర్షణను పంచుకొని సహాయాన్ని పొందకుండా గర్వం మనలను దూరం పెడుతుంది.

**నేటిపాఠం:** సాతాను సంఘానికి బాహ్య దాడివలనకంటె ఎక్కువ నష్టాన్ని లోపలినుండి చేసే దాడి వలన కలిగించును.. క్రైస్తవులు ఆతర క్రైస్తవులను గాయపరచడం, సంఘాలు ఇతర క్రైస్తవులను గాయపరచడం, క్రైస్తవులు సంఘాలను గాయపరచడం –నేటికి సాతాను విజయవంతంగా వాడుచున్న వ్యూహం ఇది. ఇది ఎంతో అపాయకరం ఎందుకనగా బయటినుండి దాడి చేస్తే, శత్రువును తేలికగా గుర్తుపట్టవచ్చును. ఐక్యంగా ఎదుర్కొవచ్చును అదే లోపలినుండి దాడి జరిగితే తరచుగా దానిని గుర్తించడం కష్టమౌతుంది. ఐక్యం పోరాడడానికి బదులు విభేదాల వలన విభజనలు జరిగి నిర్వీర్యమౌతాము. గర్వం వలన ఇతరుల సహాయాన్ని కోరము, మనలను మనం తగ్గించుకోము, మన పాపాలను దేవుని యెదుట ఒప్పుకోము.

**నేటి పాఠం:** సాతాను మీ హృదయమును ప్రేరేపించెను (అపొ.కా. 5:3) అననీయా సప్పీరాలను ఆయన మందలించెను. గ్రీకు భాషలో వాడబడిన పదం 'పీరో' అనగా నింపబడుట, పరిశుద్ధాత్మ నింపుదలను గురించి చెప్పుటకు వాడబడిన పదం కూడా ఇదే (ఎఫెసీ 5:18). ఎంత వరకు దురాత్మతో నింపబడ్డారో చెప్పజాలము. వారు అనుకున్న మార్గంలో వెళ్లుటకు సిద్ధపడి సాతాను అబద్దాన్ని నమ్మి తమను తామే మోసం చేసుకున్నారు. సాతానుడు డబ్బులు లేకపోతే ఎలా అంతా ఇచ్చేస్తే మన సంగతీ, అనే భయంకరమైన తలంపులను వారి మనసులో పెట్టిఉంటాడు సాతాను. పరిశుద్ధాత్మ ద్వారా పాపపు ఒప్పుకోలుకు వ్యతిరేకంగా ఇలా చేశాడు. ఆ శోధనను నిరోధించుటకు వారికి స్వేచ్ఛా చిత్తం ఉందిగాని వారు దానిని వినియోగించుకొని పరిశుద్ధాత్మకు

వ్యతిరేకంగా నడుచుకున్నారు గనుక అంతటి శిక్షను అనుభవించారు. దురాత్మ నీలో పనిచేయుటకు అనుమతించిన పాపాన్ని వెంటనే ఒప్పుకో దాని నుండి తప్పుకో. దురాత్మలు పాపాన్ని నీలో పుట్టించవు. నీలో ఇంతకు ముందే వున్న దానిని అధికం చేస్తాయి. కాబట్టి దురాత్మల ప్రభావాన్ని తొలగించాలంటె పాపాన్ని ఒప్పుకోవాలి. ఎలుకలను దూరం పెట్టాలంటే చెత్తలేకుండా చూడాలి అనే నానుడి ఉంది కదా!

**నేటి పాఠం:** పరిశుద్ధాత్మకు అబద్దం చెప్పేలా సాతాను ప్రలోభపెట్టడం వలనవారు ఆ విధంగా ప్రవర్తించారు. సాతానే స్వయంగా ఇందులో నిమగ్నమైయ్యాడా లేదా దురాత్మ కారణమా మనకైతే తెలియదు గాని తరచుగా సాతాను ఇలా చేశాడు అని చెప్పుతాము. సాతాను తానే స్వయంగా లేదా అతని అనుచరులలో ఒకరిద్వారా జరిగించవచ్చును. బహుశా సాతాను తానే నేరుగా ఇప్పుడిప్పడే ఎదుగుచున్న సంఘాన్ని నాశనం చేయుటకు పూనుకొని ఉండవచ్చును. అగ్నిజ్వాలలు చెలరేగకముందే ఆర్పివేయాలనుకున్నాడు, సంఘాన్ని విస్తరించకుండా నిరోధించాలనుకున్నాడు. తన అనుచర గణంతో ఆగం చేయించవచ్చును. నేడు సాతానే స్వయంగా మనమీద దాడికి దిగవచ్చును. దురాత్మల సమూహాలు మన మీద దాడి చేయుటకు ఉన్నప్పటికీ సాతాను తానే స్వయంగాదాడిచేసే అవకాశం కూడా ఉంది. మనలను పాపం చేసేలా ప్రలోభపెట్టుకు సాతానే కావలసిన అవసరం లేదు, అతి బలహీనమైన దురాత్మ చాలు మనలను ప్రలోభపెట్టుటకు ఎందుకంటె మనలోనే పాపస్వభావం ఉంది గనుక, మనం సహజంగానే పాపం వైపే మ్రొగ్గుచూపుతాము.

**నేటి పాఠం:** అననీయా సప్పీరాలు ఏ పాపాన్నిబట్టి దోషులైయ్యారంటే, లోభం గర్వం, అబద్దం మరియు దానిని కప్పిపుచ్చుకొనుటకు మోసం. వారు బర్నబా పిపి చూసి అసూయచెందారు (అపో. కా. 4:32–37). దీనిలో లోభం మరియు గర్వం రెండు ఇమిడి ఉన్నవి. భౌతిక విషయాలపట్ల వారికున్న వ్యామోహం విగ్రహారాధన, దేవుని ముందు వారు డబ్బును పెట్టారు, అది ఆధ్యాత్మిక వ్యభిచారం (యిర్మీయా 3:8–10; యెహె 16:23–43; 23:24–39; ప్రకటన 17:1–5). అది దేవునిచే నిషేధించబడింది (నిర్గమ 20:3,4,23; 23:24) వారి ధారాళత్వాన్ని బట్టి బర్నబావలె అందరి ప్రశంసలు పొందాలనే కోరిక, (అపో. కా. 4: 32–37).

**నేటి పాఠం:** వారిలోకి రేపటి దినం డబ్బులేక పోతే ఎలాగు అనే భయం ప్రవేశించి ఉంటుంది. ఎక్కడో ఒక చోట పాపం పట్ల భయంలేని తనం దాగివుండి మిగతా పాపాలవలె మనస్సులోనే ఆరంభమౌతుంది. (న్యాయాధి 2:10–13; యెహె 14: 7) అటు తరువాత చర్యగా మారుతుంది. దేవునికంటె ఏదైనా మనకు ముఖ్యమనిపిస్తుందో అక్కడ దురాత్మలు ఆ ఘనతను పొంది ఆరాధనపొందుతాయి ఆ వస్తువును బట్టి (జెకర్యా 10:2; 1 కొరింథీ 10: 19–21).

**నేటిపాఠం:** దురాత్మ ఒక వ్యక్తిలోనికి ప్రవేశించుటకు అవకాశం ఉంటే ఆ వ్యక్తి ఎవరెవరితో శారీరకంగాను లేదా ఉద్వేగపరంగాను సబంధం కలిగి ఉంటాడో ఆ వ్యక్తులమీద కూడా ప్రభావం చూపగలదు ( 1 కొరింథీ 6:16). ఉద్వేగపూరిత బంధాలు లేదా లైంగిక కార్యకలాపాలు దురాత్మల పీడనకు దారి తీస్తాయి, అననీయా సప్పీరాల విషయంలో ఇదే జరిగింది.

**నేటిపాఠం:** జరుగుచున్న దేమిటో పేతురు తెలుసుకొని పాపాన్ని అరికట్టాడు. నాయకునిగా తన క్రిందవున్న వారి బాధ్యత ఆయనదే దేవుడు దురాత్మల కార్యకలాపాలను తెలుసుకునే జ్ఞానాన్ని ఇచ్చి పసిగట్టేలా చేస్తాడు. దురాత్మల కార్యకలాపాలను గురించి వ్యవహరించేటప్పుడు శత్రువు పథకాన్ని వమ్ముచేయగలుగునట్లు ప్రత్యేకమైన జ్ఞానాన్ని, సహజాతీత దృష్టికోణాన్ని ఇమ్మని దేవునికి ప్రార్థన చేయాలి. కొందరికి ఆత్మల వివేచన వరాన్ని కృపావరంలో భాగంగా పొందుకుంటార ( 1 కొరింథీ 12:10; అపో.కా. 13:6–12). అలాంటి వరాన్ని కలిగివుంటే దేవునికి పూర్తిగా లోబడుతూ ఎంతో జాగ్రత్తగా వాడుకోవాలి,

**నేటి పాఠం:** దేవుడు పరిశుద్ధుడు ఆయన పాపాన్ని ఏ మాత్రం సహింపడు. దేవుడు ఈ మొదటి స్పష్టమైన తిరుగుబాటును ఉదాహరణగా వాడుతూ పాపంపట్ల ఆయన ఏ విధంగా వ్యవహరిస్తాడో చూపించాడు. ఆయన ప్రతి తిరుగుబాటును ఈ విధంగా తన కనికరాన్ని బట్టి చూడడు. మొదటి యూదుల సమాజాన్ని ఏర్పాటుచేసినప్పుడు దేవుడు ఈ విధంగానే వ్యవహరించాడు (నిర్గమ 32:1–35). ప్రతి విషయంలోను నూతన జాతిని ఏర్పాటు చేసినప్పుగాని, సంఘాన్ని స్థాపించినప్పుడుగాని ఆయన పాపంపట్ల కఠినంగా వ్యవహరించాడు. తరువాత కాలంలో అంతే తీవ్రంగా వ్యవహరించక కనికరాన్ని ప్రదర్శిస్తాడు. నేడు ఆయన ప్రతి పాపానికి తీర్పుతీర్చలేక పోవడం బలహీనత కాదు ఆయన కనికరం చూపుటకే ఎంచుకున్నాడు.ప్రతి పాపం అబద్ధమాడడం,

లోభం, అసూయ, భయం మున్నగున్నవి అననీయా సప్పీరాలవలె మరణానికి పాత్రమైనవే. ఆయన మనలను చంపనందుకు కృతజ్ఞతలు చెల్లించాలి.

**నేటిపాఠం:** ప్రతి దానిలోనుండి మంచిని తీసుకొని వస్తానని దేవుడు వాగ్దానం చేశాడు (రోమా 8:28). ఈ సంఘటన ఆనంతరం సంఘంలో దేవునిపట్ల గౌరవం మరియు పాపభీతి కలిగింది ( అపో. కా. 5:5,11). పరిశుద్ధతపట్ల ప్రేరణతో పాటు దేవునిపట్ల భక్తిభావన అధికమైంది. సంఘం బలపరచబడి వారి ద్వారా దేవుడు మరింతగా పనిచేసేలా చేసింది (అపో.కా. 5:12, 15-16). అనేక మంది యేసువైపు ఆకర్షితులై సంఘంలో చేర్చబడ్డారు (అపో.కా. 5:14) అయితే మరి కొందరు దురుద్దేశంతో దూరంగా ఉండిపోయారు (అపో. కా. 5:15-16). దేవుని శక్తి ప్రదర్శించబడింది అనేకులు స్వస్థతనొందారు, దయ్యాలబారిన పడిన వారు విడుదల పొందారు (అపో.కా. 5:15-16). దేవుని శక్తిని నీవు అనుభవిం చాలంటె పాపంనుండి శుద్ధిచేయబడాలి, అలాగే పరిశుద్ధత కొరకు అభిలాషను కలిగి ఉండాలి. దేవుని పరిశుద్ధతను గురించి మరియు మానవుని పాపభూయిష్ఠతను గురించిన అవగాహనతోనే ఉజ్జీవం ప్రారంభమగును.

### 3. పేతురు నీడ విడుదల కలుగజేయును (అపో. కార్య. 5)

శిష్యులు తీసుకొని వచ్చిన సందేశం అధికారపూర్వకమైనదని నిర్ధారించుటకు యేసు ద్వారా జరిగించిన అద్భుతాలనే శిష్యుల ద్వారా దేవుడు జరిగించాడు. " అందుచేత పేతురు వచ్చుచుండగా జనులు రోగులను వీధులలోనికి తెచ్చి, వారిలో ఎవరి మీదనైను అతని నీడయైనను పడవలెనని మంచములమీదను పరుపులమీదను వారిని ఉంచిరి. మరియు యెరూషలేము చుట్టునుం డు పట్టణముల జనులు రోగులను అపవిత్రాత్మలచేత పీడింపబడిన వారిని మోసుకొని కూడి వచ్చిరి. వారందరు స్వస్థతనొందిరి." (అపో.కా.5:15-16).

**నేటి పాఠం:** ఇలాంటి ఆధ్యాత్మిక శక్తి ప్రదర్శనలు మరియు విడుదలలు ఆది సంఘం మొదటి రోజులలో చూడలేదు (1 కొరింథీ 13:8). సంఘం మొదలైనప్పుడు, సాతాను దాడులు జరుగుచుండగా, దేవుడు ఆ మెరుపును ఆ విధంగా కొనసాగేలా చే శాగు. అవసరమైనప్పుడు, సంఘం స్థాపించబడని చోట్ల ఆయన తన సేవకులను బలపరచి వారు తన అనుచరులే అని నిర్ధారిం చాడు. అయితే ఎక్కడైతే సంఘం స్థిరపరచబడిందో అప్పుడు శక్తి ప్రదర్శనలు ఆగిపోయాయి. ఈ ప్రదర్శనలు అన్ని చోట్ల అన్ని వేళలా జరగాలనుకోవద్దు లేక పోతే ఏదో లోపం ఉందనుకోవద్దు. దేవుని సత్యాని చీకటి ప్రాంతాలలో ప్రకాశింపజేయుటకు ఇలా ంటి ప్రదర్శనలు అవసరమే గాని ఎదిగే క్రైస్తవునికి అవసరం లేదు అతడు విశ్వాసం ద్వారా బలపరచబడతాడు. శ్రమల కాలంలో ఇలంటి అద్భుతాలను చేయగలడు (ప్రకటన11:1-5). ఈ గుర్తులకు ఇంకా స్థానం ఉంది. అయితే సంఘం స్థాపించబడిన చోట ఆ గుర్తులు అనుదిన జీవితంలో భాగం కాదు. కాబట్టి ఎప్పుడైన ఇలాంటి గుర్తులను చూసినపుడు వాటిని అర్థం చేసుకనేటప్పు డు మనం ఎంతో జాగ్రత్తగా ఉండాలి. సాతాను వీటికి కూడా నకిలీలను చేయగలడు (మత్తయి 7:22-23;24:44; మార్కు 13: 20-22; ప్రకటన 16:24). మనం వెలిచూపుతోగాక విశ్వాసంలో జీవిస్తాము ( 2 కొరింథీ 5:7).

**నేటి పాఠం:** ఆశ్చర్యకార్యాలు మరియు సూచక క్రియలు నేటికి జరుగుతాయి అని కొందరు బలంగా నమ్ముతారు. మరి కొందరు వాటికి కాలం చెల్లిందని నమ్ముతారు. ఏది సత్యము? వాటిని వెదకాలా? లేదా జరుగట లేదనుకోవాలా? విదేశాల నుండి మనం వింటున్న కొన్ని కథనాల వెనుక దేవుడు ఉన్నాడా? లేదా మనలను గందరగోళంలో పడేయడానికి సాతాను నకిలీ లా? ( 1యోహాను 4:4; నిర్గమ 7:8-13) పేతురు మాటలాడుటకు అనువుగా దేవుడు అద్భుతాలను చేశాడు (అపో. కా. 3:1- 4:4) ఎపెసీలో పౌలు కూడా ఇలాంటి అనుభవాన్నే పొందెను (అపో.కారా. 19:1-20). అవి నేటికి మనకు అన్వయింపదగినవా లేదా అపొస్తలులకు మాత్రమే చెందినవా?

అద్భుతాలను వివరించుటకు గ్రీకు భాషలో నాలుగు పదాలు వాడబడినవి: 1) "డైనమీస్ " అనగా "శక్తి" అని అర్థం, ఈ మాటలను అద్భుతాలకు లేదా సాతాను శక్తిని వివరించుటకు వడతారు. 2) "ఎర్గా " అనగా "క్రియలు" యోహాను సువార్తలో యేసు అద్భుతాలను వివరించుటకు వాడబడింది. 3) "సెమియోన్" అనగా "సూచన -గుర్తు" శారీరక ప్రదర్శన 4) "టెరాస్" అనగా "ఆశ్చర్య కార్యాలు" మిగతా మూడు పదాలతో కలిపి వాడతారు.

అద్భుతాలు సహజాతీతంగా దైవ ప్రమేయంవలన కలిగే కార్యాలు. దేవుడు వీటి ద్వారా సందేశాన్ని సందేశకున్ని నిర్థారించుటకు వారిని ఆమోదించుటకు అధికారాన్ని దృవపరచుటకు వాడుతాడు. నమోదు చేయబడిన 35 అద్భుతాల ద్వారా యేసు తన దైవత్వాన్ని నిరూపించుకొనెను. ఒక నిర్దిష్టమైన అద్భుతాలు శక్తిని ఎదుర్కోవడం, దేవుని శక్తి సాతాను అతని దురాత్మల శక్తి కంటె అధికం అని చూపించేది (అపో.కా. 19) దేవుడు దేవదూతలకు మరియు ప్రజలకు స్వేచ్ఛ చిత్తాన్ని ఇచ్చాడు గనుక. దేవుడు కీడును లోకంలోనికి తేలేదు. సాతాను మరియు మనిషి తీసుకొని వచ్చారు యేసు సిలువమీద సాతానును మరియు కీడును ఓడించాడు. అయితే దేవుడు దానిని తొలగించలేదు ఎందుకనగా దానితో పాటు మన స్వేచ్ఛ చిత్తం కూడా పోయేది (యోహాను 3 :18; 12: 48). దేవుడు ఎవరిని తనను నమ్మమని బలవంతం చేయడు గాని ఆయన గొప్ప శక్తిని చూపించుటకు అద్భుతాలను మరియు ఆశ్చర్యకరమైన సూచక క్రియలను చేస్తాడు. వాటిని చూసి తమ స్వేచ్ఛ చిత్తాన్ని వాడి ఆయనను నమ్మాలని ఆయన కోరిక. ప్రజలు దేవునియొద్దకు వచ్చుటకు సంచలన ప్రదర్శనలు మాత్రమే సరిపోవు (లూకా 16:31). యేసు కాలంలో ప్రజలు అనేక అద్భుతాలను విడుదలను చూశారు గాని చాలా మంది నమ్మలేదు. ఇదే విధానం ఆదిమ సంఘ కాలంలో కూడా కొనసాగింది. ఆదిమ సంఘ నాయకులు సూచక క్రియలు మరియు అద్భుతాలను చేసి వారి పరిచర్యలు అధికార పూర్వకమైనవని నిరూపించమని దేవుని అడిగారు. (అపో.కా. 4:30). నేడు మనం కూడా అలాగే చేద్దామా?

అద్భుతాలు గతానికి సంబంధించినవని చెప్పే లేఖన భాగాలు కూడా గలవు. మొదటిగా, అద్భుతాలు అపొస్తలుల చేతుల మీదుగా జరిగాయని లూకా వ్రాస్తున్నాడు ( అపో. కా.2:43; 5:12; 14:3; 15:12). అలాగే కొరింథీయులకు పౌలు తన అపొస్తులలత్వాన్ని నిరూపించుటకు తాను చేసిన అద్భుతాలను చూపించాడు ( కొరింథీ 12:12). అందరు సూచక క్రియలను చేస్తూబోతే అందులో విశేషమేముంటుంది? అదనంగా, సూచక క్రియలు ఆశ్చర్య కార్యాలు సంఘంలో ప్రత్యేక సమయాలకోసమే గాని నిరంతరం కొనసాగేవి కావు అని హెబ్రీ 2:4 చెబుతుంది. యేసు పరిచర్య విశిష్టమైనది అలాంటి పరిచర్య నేటి దినాలలో పునరావృతం కాదు. ఉదాహారణకు మత్తయి 10లో యేసు శిష్యులను పంపించాడు, 5 వ.లో అన్యుల లేదా సమరయుల దగ్గరకు వెళ్లొద్దని చెప్పాడు అయితే మత్తయి 28లో ప్రతి వ్యక్తి యొద్దకు మరియు ప్రతి స్థలానికి వెళ్లమని చెప్పెను. మొదటి సారి ఇచ్చిన ఆజ్ఞ తాత్కాలికమైనదని, రెండవ ఆజ్ఞ పునరుత్థానం తరువాత ఇవ్వబడిందని, ఆయన రెండవ రాకడ వరకు ఆ ఆజ్ఞకు విధేయత చూ పాలని యేసు శిష్యులు గ్రహించారు. అలాగే రోగులను స్వస్థపరచుమని యేసు ఇచ్చిన ఆజ్ఞ ( మత్తయి 10:7-8) కూడా తాత్కాలికమైనదే. ఆఖరుగా యేసు చేసిన అద్భుతాలకు మరియు అపొస్తలులుచేసిన అద్భుతాలకు మధ్య పోలిక ఉన్నది. మొండి రోగాలను సహితం వెంటనే సంపూర్ణముగా స్వస్థపరిచారు. అలాంటివి తరువాత కాలంలో జరిగినట్లు సంఘచరిత్రలో వ్రాయబడలేదు. నేడు అద్భుతాల కోసం ప్రార్థించడం సరికాదనే వాదనను కొట్టిపారేయలేము.

నేటికి దేవుడు సూచక క్రియలను, అద్భుతాలను వాడుకొంటాడని ఇంకా కొన్ని ఉదాహారణలను బైబిలులలో చూస్తాము. లూకా 9:2లో యేసు అపొస్తలులను దేవుని రాజ్యమును గురించి ప్రకటించుటకు మరియు స్వస్థపరచుటకు పంపెను. అటు తరువాత లూకా 10:9లో 72 మంది అనుచరులను (60 మంది ఇతరులు) అదే పనిని చేయుటకు పంపెను. మత్తయి 24:14లో రాజ్యము లోకమంతట ప్రకటింపబడును అటు తరువాత యుగాంతం వస్తుందని చెప్పెను. యేసు తన అనుచరులకు ఏదైనా చేయమని చెబితే, ఆపమని ఎలాంటి సూచనలు ఇవ్వకపోతే, ఇంతకు ముందు చేసినట్లే చేయమని అర్థమిస్తుంది. రెండవదిగా, స్తెఫను, ఫిలిప్పు మరియు బర్నబా ( వీరు అపొస్తలులు కారు) కూడా ప్రజల మధ్య సూచక క్రియలను చేశారు. పేతురు యోహానులు అకడి వెళ్లి ఇంతకు ముందే జరిగించిన పనులమీద నిర్మించారు. (అపో.కా. 8:15-17). అపొస్తలుల ద్వారా అది జరుగక పోయినప్పటికీ, ఫిలిప్పు ప్రకటించుటనుగాని అద్భుతాలు చేయుటనుగాని వారు ఆపలేదు. గలతీ 3:5 ప్రకారం దేవుడు గలతీయులకు నేరుగా పరిశుద్ధాత్మను అనుగ్రహించెను- అపొస్తలుడైన పౌలు ద్వారాగాక. పౌలు వారితో లేకపోయినా, అద్భుతాలు జరిగాయి. ఆఖరుగా 1 కొరింథీ 12:8-10 దేవుని నుండి అనేక కృపావరాల పట్టికను ఇస్తుంది దానిలో స్వస్థతలు మరియు అద్భుతాలు కూడా అందులో వున్నవి. తరువాత 27-28 వచనాలలో సంఘంలో స్వస్థతలు మరియు అద్భుతాలకు కూడా స్థానం ఉందని పేర్కొన్నాడు. ఇవి అపొస్తలుల మరియు ప్రవక్తల పాత్రలకు వేరుగా, అంత మాత్రానా అవి నేటికి కొసాగాలని కాదు అయితే ఆదిమ సంఘ పరిచర్యలో అద్భుతాలు మరియు స్వస్థతలు సాధారణంగా జరిగేవి.

కాబట్టి, అద్భుతాలు, సూచక క్రియలు ఉన్నాయా లేదా లేవా? నూటికి నూరు శాతం ఏమి చెప్పలేము గాని విశ్వాసుల మధ్య వివిధ రకాలైన వివరణలు ఉండవచ్చును - ఎత్తబడుట విషయంలోను, భాషలతోమాటలాడే విషయంలోను , రెండవ

రాకడ విషయంలోను ఉన్నట్లే. అయితే బైబిలు స్వీయ విరుద్ధతను ప్రకటించదు. అయితే భిన్నమైన వివరణలకు తావు నిస్తుంది. అయితే మనం వ్యక్తిగతంగా దేవుని నడిపింపు ప్రకారం నడుచుకోవాలి.

వ్యక్తిగతంగా, నేడు విశ్వాసులందరికి అద్భుతాలు మరియు సూచక క్రియలు ప్రమాణాలు కావు అని నా అభిప్రాయం. అయితే పరిస్థితులను బట్టి దేవుడు వాటిని వాడుకోగలడు. కొరింథీయులు సాతాను శక్తి ప్రదర్శనను ఎరుగని వారు కారు అందుకే దేవుడు ఇతర ప్రాంతాలలో చూపక పోయిన అక్కడ వారికి చూపించాడు. ఇతర సంఘాలకన్న వారికి ఎక్కువ విశ్వాసముందని కాదు గాని వారికి తక్కువ విశ్వాసమున్నందుకు. అందుకే అక్కడే ఈ వరం వాడబడింది. భారత దేశంలో దేవుని సహజాతీత పని ని చూశాను అనుభవించాను (సూచక క్రియలు మరియు ఆశ్చర్య కార్యాలు), విశేషంగా యేసు నామం ఎరుగని స్థలాలలో. శారీర క స్వస్థత పొందిన వారు తెలుసుకోవలసిన విషయమేమంటే దేవుడు ఆధ్యాత్మికంగా కూడా స్వస్థపరచగలడు. దేవుని ఎరుగని వారు మరియు దేవుని గురించి చెప్పేవారు లేని వారికి స్వప్నం ద్వారా, దర్శనాల ద్వారా తెలుసుకుంటారు. సువారత తెలిసిన దేశాలలో అమెరికా లాంటి చోట స్వప్నాలు దర్శనాలు అవసరం లేదు లేదా అంతా ప్రభావం ఉండదు. లూకా 16:27-31లో ధనవంతుడు తన సహోదరుల యొద్దకు ఎవరినైనా పంపితే కనీసం వారైనా మారుమనసు పొందుతారు అని విజ్ఞప్తి చేశాడు అందుకు దేవుడు - మృతులలోనుండి మోషేయు ప్రవక్తలు చెప్పిన మాటలు వారు వినని యెడల మృతులలోనుండి ఒకడు లేచిన ను వారు నమ్మరని అతనితో చెప్పెను. వారి సాక్ష్యము సరిపోతుంది.

ఇప్పుడు మన సంస్కృ తి అప్పటి ఇశ్రాయేలు ప్రజలలా ఉందని నా కనిపిస్తుంది.- యేసు నామము అందరికి తెలుసు మరియు దేవుని గురించి, బైబిలును గురించిన సమాచారం అందరికి అన్నిచోట్ల అందుబాటులో ఉంది, దేవుడు సాతానుకంటె బల వంతుడని చూపించుటకు ఇంకా ఏదో అవసరం లేదు. మన సంస్కృ తి సాతానును పమ్మదు అయితే భారత దేశం, చైనా మరి యు ఆఫ్రికా దేశాలలో యేసును గురించి జ్ఞానము లేదు సాతాను భయ పెట్టి తన శక్తిని ప్రదర్శించి ఏలుతున్నాడు అక్కడ సూచ క క్రియలు మరియు ఆశ్చర్య కార్యాలు అవసరం మరియు సరిపోతాయి. అయినా అక్కడ కూడా మినహాయింపు మాత్రమే నియ మం కాదు. యేసు విషయంలో కూడా ఇదే జరిగింది. యేసు అనేక సంచనాత్మక కార్యాలు చేసినప్పటికి ( 5000మందికి భోజన ం పెట్టడం (మత్తయి14:13-21) ఆయన సంచనలకర్త కాదు ( ప్రార్ధన చేయుటకు ఒంటరిగా వెళ్లెను - లూకా 5:15). సువార్త పట్ల చల్లగావున్న హృదయాన్ని సంచలనాలు నమ్మేలా చేయలేవు (లూకా 16:27-31) మరీయైతే వాడిపోయి చనిపోయే త్వరగా మొలకెత్తె విత్త నాల్లాంటి వారు ( మత్తయి 13:1-9; 18:23). వారు ఇంతకు ముందే కలిగివున్న సత్యానికి స్పందించే విధంగా వారి హృదయాలు మెత్తబడే విధంగా చేయమని దేవునికి ప్రార్ధించాలి.

అప్పుడు చేసినట్లే సాతాను నేడుకూడా సంఘంలో అలజడిని సృష్టించడానికి ప్రయత్నం చేస్తూనే ఉన్నాడు. వత్తిడి, అసూ య మరియు పోటీతత్త్వం కేవలం అననీయా సప్పీరాలలో మాత్రమే కాదు మిగతా వారితో కూడా వేళ్లూనికొని ఉన్నవి. భూములు అమ్మి తీసుకొని వచ్చిన డబ్బుతో వారిలో నిరుపేదలకు సహాయపడాలని గాని మాకు రావలసిన ఆహారము, వస్త్రములు మాకు అందడం లేదని కొందరు సణిగారు ( అపొ.కా. 6:1). అక్కరలోవున్న వారికి సమానంగా పంచిపెట్టుటకు పరిచారకులను నియ మించారు (అపొ. కా. 6:1-7).

**నేటి పాఠం:** <u>విభజన తీసుకరావడానికే సాతాను నేడు కూడా వ్యూహం పన్నుతున్నాడు</u>. క్రైస్తవులుగా మనకున్న విశేష గుర్తింపు ప్రేమ కలిగి ఉండడం అని యేసు సెలవిచ్చెను (యోహాను 18:35). స్నేహితులను, దంపతులను , కుటుంబాలను, సంఘాలను విడగొట్టే అనేక కుయుక్తితో కూడిన ప్రభావం చూపే విధానాలు సాతాను యొద్ద ఉన్నవి. కొన్ని సార్లు ఈ విధంగా జరగడానికి కారణం మన స్వంత పాప స్వభావమే దయ్యాల ప్రమేయం ఏమి ఉండదు. అయినా సాతాను దయ్యాలు ఏ మాత్రం అవకాశం దొరికినా వెంటనే రంగంలోకి దూకేయాలని కాచుకొని ఉంటాయి. క్రమంగా ప్రార్ధించుము. ఇతరులు కూడా ప్రార్ధన చేయాలని ప్రోత్సహించుము. అయితే చిన్న సమస్యల విషయంలో అప్రమత్తంగా ఉండుము ఎందుకంటె అవి పెద్ద సమస్యలుగా మారగలవు. ప్రార్ధించుము, సలహాలిమ్ము, ప్రోత్సహించుము మరియు అందరిపట్ల ప్రేమతో నడుచుకొనుము.

ఆదిమ సంఘం విస్తరిస్తూ ఉండగా సాతాను లోపలినుండి మరియు బయటినుండి దాడిని కొనసాగిస్తూనే ఉండెను. రాజకీయ, మత నాయకులలో హింసను ప్రేరేపించి యాకోబు చావునకు కారకుడైయ్యాడు (అపొ. కా. 12:1-2). పేతురు చంపబడుటకు అరెస్తు కాపాడెను (అపొ.కా. 12:3-4).

ఈ వ్యూహాని శిష్యులు ఏ విధంగా ఎదుర్కొన్నారు? లేదా బయటినుండి, లోపలినుండి కలిగే హింసలను దేవుని ఆత్మ సాతాను శ్యూహాన్ని ఎదుర్కొనుటకు ఏ విధంగా నడిపించాడు? యేసు తనమీద దాడి జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కొన్నాడో వారు కూడా ఆయన మాదిరినే అనుసరించారు. వారి కర్తవ్యాన్ని నమ్మకంగా కొనసాగించారు. వారి దృష్టిని మరల్చకుండా లక్ష్యం మీదే పెట్టారు. ఇద్దరు ఇద్దరుగా వెళ్లి సువార్తను వ్యాప్తిచేశాడు. ఎక్కువ సంఖ్యలో ప్రజలు రక్షణ నిమిత్తం యేసు వైపు మళ్లా రు. తద్వారా ఎంతో బలమైన దురాత్మల వ్యతిరేకతకు దారితీసింది మరియు అనేకులు దురాత్మలనుండి విడుదల పొందారు (అపొ. కా. 8:5-13). వారు యేసు నామంలోనే సమస్తాన్ని సాధించారు (అపొ. కా. 4:7).

## 4. అనేక మంది స్వస్థతనొందారు మరియు విడుదల పొందారు (అపొ. కార్య. 8:1-8)

తరువాత రెండు సంవత్సరాతు హింసలు చెలరేగినప్పటికి సంఘము ఎదుగుతూనే ఉంది. వాస్తవానికి హింసలలో సంఘం మరింతగా విస్తరించింది. విశ్వాసులు యెరూషలేమును వదిలి వెళ్లాల్సిరాగా, వారు వెళ్లిన చోటికి సువార్తను వారితో కూడా తీసుకొని వెళ్లారు (అపొ .కా. 8:1). హింసలు చెలరేగుటకు దేవుడు అనుమతించుటకు ఒక కారణమేదనగా, వారు బృహత్తర ఆజ్ఞను నెరవేర్చులాగునా ప్రజలు తరలి వెళ్లేలా చేయుటకు ( మత్తయి 28:18-20; అపొ. కా. 1:8). మరలా దేవుడు సాతాను దాఢిని తన ఉద్దేశం నెరవేర్పుకోసం వాడెను ( రోమా 8:28; ఆది 50:20).

**నేటి పాఠం:** సాతాను కీడు కోసం పథకం వేస్తే దేవుడు మంచి కోసము దానిని వాడుకుంటాడు అని మరో సారి చూస్తాం ( రోమా 8:28; ఆది 50:20). దేవుడు నిర్ధిష్ఠమైన వ్యక్తిగత సంఘటనను వాడుకొని ఆ వ్యక్తి జీవితంలో ఆయన చిత్తాన్ని నెరవేర్చుకుంటాడు. ఆయన శరీరంమాద దాఢిని వాడుకొని మంచిని తీసుకొని వస్తాడు. దేవుడు సాతాను మీద సార్వభౌముడు (1 యోహాను 4:4) సాతాను పనికి పరిమితిని విధించాడు (యోబు 1:6-12; 2:1-6). సాతాను మరియు అతని దయ్యాలు తమ పరిధిని దాటి వ్యవహారం చేసినప్పుడు వారు ఎవరిమీద లేదా ఏ గుంపు మీద దాఢి చేస్తున్నారో వారు జాగురూకులై సహాయం కోసం దేవుని వైపు తిరుగుతారు, వారు ఆధ్యాత్మిక పోరాటంలో వున్నట్లు వారు గ్రహిస్తారు ( 2 కొరింథీ 2:5-11) దయ్యాలు గెలుస్తున్నప్పుడు కంగారు పడవద్దు. దేవుడు నింతరం నియంత్రణలో ఉన్నాడు. నిరంతరం ఉద్దేశం మరియు ప్రణాళికను కలిగి ఉన్నాడు.

సంఘం వేరే సంస్కృతులోకి వ్యాప్తిచెందినప్పుడు భిన్నమైన ప్రపంచ దృష్టికోణాలను ఎదుర్కొవలసి వచ్చింది. ఆధ్యాత్మిక శక్తులతో ముఖాముఖిగా పోరాడాల్సి వచ్చింది. దురాత్మలు అన్ని చోట్ల ఉన్నాయని ప్రతిచెడు వెనుక దురాత్మలే ఉన్నాయని నమ్మేవారు. దురాత్మలను త్రోలివేయుటకు అనేక పద్దతులను వాడేవారు గాని ప్రయోజనం ఉండేది కాదు.

గ్రీకు మరియు రోమా ప్రపంచంలో తంత్రంములు చాలా ప్రసిద్ధిగాంచాయి మరియు గుర్తింపు పొందాయి, సహజాతీత శక్తులతో సంబంధం కలిగివుంటే రోగాలు రావని భావించేవారు, శత్రువును గాయపరచుట ద్వారా పగను తీర్చుకునేవారు. ప్రేమలో పడేయడం లేదా ఇతరుల మీద అధికారాన్ని కలిగి ఉండుట లేదా భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పడం సర్వసాధారణం. హేరోదు రాజు యేసుని గురించి ఆయన చేసిన అద్భుతాలను గురించి విని, తాను చంపిన బాప్తిస్మమిచ్చు యోహాను తిరిగి వచ్చాడని నమ్మేలా గ్రీకో రోమన్ ప్రపంచ దృష్టికోణం చేసింది (మత్తయి 6:14-16).

ఎప్పుడైతే యూదులు ఈ సంస్కృతి లోనికి వచ్చారో దుష్ట శక్తులను గురించిన లోతైన అవగాహనను వాటి మీద అధికారాన్ని తీసుకొని వచ్చారు. తత్ఫలితంగా కొందరు దేవుని శక్తిని తమ స్వంత ప్రయోజనాలకు వాడడం యూదులను బాగా ఆకర్షించింది. ఎప్పుడైతే క్రైస్తవులు ఈ సంస్కృతిలోనికి వచ్చినప్పుడు వారు ఇంతకు ముందు వారెరుగని శక్తిని అనగా యేసు నామాన్ని తీసుకొని వచ్చారు. ఇది శారీరక స్వస్థతతలో పాటు దేవుని యొద్దనుండి వారి సందేశం వచ్చిందని నమ్మేలా చేసింది.

**నేటి పాఠం:** మనమెవరికి పరిచర్య చేస్తున్నామో వారి ఆధ్యాత్మిక ప్రపంచ దృష్టికోణాన్ని తెలుసుకోవాలి. పాశ్చాత్య ప్రపంచం జరుగుచున్న వాటి వెనుక వున్న శక్తులను గుర్తించకుండా ఉంది. మూడవ ప్రపంచ దేశాలు మరి విశేషంగా ప్రకృతి ఆరాధన చేసే వారు తమ చుట్టూ సహజాతీత శక్తులు పనిచేస్తున్నాయని నమ్ముతారు. దురాత్మలు తమకు నియమింపబడిన సంస్కృతికి అలవరచుకొని పని చేస్తాయి. పాశ్చాత్య దేశాలలో ప్రజలు తమ ఉనికిని మరచిపోయేలా చేస్తాయి, అదే ప్రకృతి ఆరాధికలు మధ్యలో తమ ప్రభావాన్ని ప్రదర్శిస్తాయి ఆ విధంగా వారి చుట్టువున్న వారిలో భయాన్ని పుట్టిస్తాయి.

అందుకే ఫిలిప్పు సమరయకు వెళ్లినప్పుడు వారి గ్రీకోరోమన్ ప్రపంచ దృష్టికోణంతో వెళ్లినప్పుడు భిన్నమైన శ్రోతలో మాటలాడాల్సి వచ్చింది. " జనసమూహములు విని ఫిలిప్పు చేసిన సూచక క్రియలను చూచినందున అతడు చెప్పిన మాటల యందు ఏక మనస్సుతో లక్ష్యముంచగా అనేకులకు పట్టిన అపవిత్రాత్మలు పెద్ద కేకలు వేసి వారిని వదిలి పోయెను. పక్షవాయువు గల వారును కుంటివారును అనేకులు స్వస్థత పొందిరి. అందుకు ఆ పట్టణంలో మిగుల సంతోషము కలిగెను" (అపో. కా. 8:6 –8).

**నేటి పాఠం:** క్రైస్తవ వారసత్వం లేదా సువార్త సాక్ష్యం లేని చోట్ల దేవుడు ఇంకా శారీరక స్వస్థతలను మరియు విడుదలను వాడుతున్నాడు, ఆయన శక్తిని చూపుటకు స్వప్నాలను మరియు ఇతరులను తన సత్యం వైపు మళ్లిస్తున్నాడు. నేను వ్యక్తిగతంగా ఎన్నోసార్లు భారతదేశంలో, మరి విశేషంగా ఉత్తర భారత దేశంలో విశేషంగా చూశాను.

## 5.సీమోను అను గారడీ వాడు (అపో. కార్య. 8)

యేసు నామంలో శక్తివుదని నమ్మే క్రైస్తవుల మాట వ్యాప్తిచెందగా, సిమియోనులను గారడివాడు ఆ మాటను విన్నాడు ( అపో.కా. 8:9). దయ్యాల ప్రభావమును తొలగించుటకు స్థానిక సాంప్రదాయాన్ని మరియు అన్యమతాచారాలను అతడు వాడు చుండెను గాని అంతగా విజయం సాధించలేక పోయెను. దయ్యాల ప్రభావాన్ని తగ్గించుటకు అతడు వాడే శక్తి ఇతర దయ్యాల నుండి పొందినదే కాబట్టి ఇదంతయు దేవుడు నిషేధించినదే (లేవీ 19:26; ద్వితి 18:10; 2 రాజులు 16:5; 7:17). గారడీ అనే మాటకు గ్రీకు భాషలో వాడబడిన పదం 'మాగోస్' మ్యాజిక్ అనే మాట ఈ పదం నుండే వచ్చింది. అయితే చేతి వావటం ద్వారా జరిగించే మ్యాజిక్ కాదు గాని సహజాతీత శక్తులను అది సూచిస్తుంది. 'మ్యాగీ' అనే పదానికి అర్థం – గారడీ, మాయా మంత్రం, హస్తసాముద్రీకుడు లేదా జ్ఞాని (మత్తయి 2) అని. తూర్పు దేశపు జ్ఞానులు అనగా బబులోను నుండి వచ్చిన వారు అనే మాటతో ఈ పదం యొక్క వాడకం ఆరంభమైంది. వీరు చదువుకున్నవారు, ప్రతిభావంతులు వారి కాలంలో మహా మేధావులు అందువలన వారిని సహజాతీత శక్తులుగల వారిగా వారి వంక చూసేవారు. దానియేలు ఈ కోవకు చెందిన వాడు (దాని 2:12–48,4:6;18; 5:7–8, 15). గ్రీకు సంస్కృతి విస్తరించుచుండగా ఎవరైన ప్రత్యేక ప్రతిభను కనబరుస్తూవుంటే వారికి మ్యాగీ అనే బిరుదుతో గౌరవ పూర్వకంగా పిలిచేవారు.

సీమోను దయ్యపు శక్తులతో తన చుట్టూవున్నవారిని ఆకట్టుకున్నాడు ( అపో. కా. 8:10). అయితే ఎప్పుడైతే ఫిలిప్పు గొప్ప శక్తితో సమరయకు వచ్చాడో అప్పుడు అనేకులు యేసునొద్దకు ఆకర్షింపబడి సీమోనుతో సహా బాప్తిస్మం పొందారు. మరియు సీమోను ఫిలిప్పును అనుసరించి అతని వెంట తిరిగాడు. ఎందుకంటె ఈ క్రొత్త శక్తి ఇతను వాడిన శక్తికంటె గొప్పదని గ్రహించాడు (అపో. కా. 8:13). సీమోను తన పాపస్వభావాన్ని అనుసరిస్తూ ఫిలిప్పు వాడతున్న శక్తిని కొనాలనుకున్నాడు (1పో. కా. 8:18–19). సమరయలో జరుగుచున్న గొప్ప పరిచర్యను గురించి పేతురు తెలుసుకొని ఫిలిప్పుకు సహాయం చేయుటకు పేతురు యెరూషలేమునుండి సమరయకు వచ్చి సీమోను అనే గారడి వాడిని గట్టిగా మందలించెను, అతడు వెంటనే పశ్చాత్తాపపడెను (అపో. కా. 8:20–24). దేవుడు తన శక్తిని ఉచితంగా అనుగ్రహిస్తాడే గాని ఎక్కువ ఖరీదుతో అమ్మడని ఆయన అనుచరులకు బోధిస్తూ ఉండెను.

**నేటి పాఠం:** దురదృష్టకరమైన విషయం ఏమంటే నేడు సంఘములో దేవుని శక్తిని దేవుణ్ణి తమ స్వంత ప్రయోజనార్థం వాడుకోవాలనుకునే సీమోనుల్లాంటివారు ఎందరో ఉన్నారు. అద్భుత ఆశ్చర్యకార్యాలనుబట్టి ఆకర్షితులౌతున్నారు. సహజాతీత శక్తుల మీద వారు దృష్టిని నిలుపుచున్నారేగాని వాటి వెనుకాల వున్న దేవుని మీద దృష్టిని నిలుపుట లేదు. గర్వం సీమోనువలె అపాయకరమైన దిశలో వారిని ప్రలోభపెట్టి నడిపిస్తుంది. అప్పుడు చెప్పినట్లే ఇప్పుడు కూడా దేవుని సందేశం ఒక్కటే – పశ్చాత్తాపప

డి దేవున్ని నీ గొప్పతనం కోసం వాడుకొనే ప్రయత్నాన్ని మానుకోవాలి. యేసుకు మాత్రమే మహిమ చెల్లించేలా నీ దృష్టిని నిలుపు, నిన్ను మోసంచేసే దయ్యాల శక్తులనుండి బయటపడాలి. ఆధ్యాత్మిక పోరాటమే దేవుడు కాదు. ఆధ్యాత్మిక పోరాటం ద్వారా దేవుని మహిమపరచాలి గాని పోరాటమే దేవుడు కాదు.

### 6. బర్ యేసు (ఎలుమ) (అపో. కార్య. 13)

యేసు పునరుత్థానం చెందిన 15 సంవత్సరాల తరువాత సీమోను సంఘటన తరువాత కొన్ని సంవత్సరాల అనంతరం జరిగిన స్పష్టమైన మరో ఆధ్యాత్మిక పోరాటం అపొస్తలుల కార్యాలు గ్రంథంలో నమోదు అయ్యింది. పౌలు రక్షణ పొంది శిక్షణ పొందుచున్నాడు (అపో.కా. 9), పేతురు సువార్తను అన్యులకు చేరవేయుచున్నాడు (అపో.కా. 10.11), హింసలు కొనసాగుతూనే ఉన్నవి, యాకోబు చంపబడెను, పేతురు చెరసాలలో బంధింపబడి మరణం కోసం ఎదురుచూస్తున్నాడు (అపో. కార.12:1-4) దేవుడు సహజాతీతంగా కల్పించుకొని పేతరును విడిపించాడు (అపో.కా. 12:5-19). అప్పుడు పౌలు మరియు బర్నబా మొదటి మిషనరీ ప్రయాణానికి వెళ్లారు (అపో.కా. 13:1-3). వారు కుప్రకు వెళ్లినప్పుడు వారికి గట్టి సాతాను వ్యతిరేకత ఎదురైంది (అపో.కా 13:4-12). యేసు సాతానుతోను మరియు దయ్యాలతోను అనేక మారులు శక్తుల మధ్య పోరాటాన్ని ఎదుర్కొన్నాడు గనుక ఆయన అనుచరులు కూడా అలాంటి అనుభవాల గుండా వెళ్లాల్సి ఉంది ఇందులో ఆశ్చర్యమేమిము లేదు.

బర్ యేసు గారడీవాడు అబద్ధ ప్రవక్త, యూదుడు, అధికారులకు సువార్తను అందించుటకు పౌలు బర్నబాలు ప్రయత్నం చేసినప్పుడు అడ్డుకున్నాడు (అపో. కా. 13:4-12). బర్ యేసుకు మరో పేరు గలదు 'ఎలుమ' అనగా "గారడీవాడ"ు అని అర్థం, సీమోను విషయంలో వాడబడిన పదం – 'మాగోస్' (అపో. కా. 8). సీమోను మాత్రం అన్యుడు గాని బర్ యేసు యూదుడు ఇతడు దయ్యముపట్టిన వాడు (అపో. కా. 13:10). దేవుని రాజ్యానికి ( ఆది 3:15) మరియు ఆయన కార్యాలకు వ్యతిరేకంగాపనిచేసే సాతాను చేతిలో పనిచేసే కీలుబొమ్మగా అతడు మారిపోయాడు. దేవుడు పౌలు ద్వారా మరియు సాతాను బర్ యేసు ద్వారా పోటీపడినప్పుడు కుప్రలోవున్న నాయకులు మరియు ప్రజల మీద ఎవరు ఎక్కువ ప్రభావం చూపగలరో తేలిపోయింది. చీకటి రాజ్యం వెలుగు రాజ్యంపై సవాలు విసురుతుంది (యోహాను 1:5; 3:19; 8:12).

సౌలు భయపడకుండా ధైర్యంగా బర్ యేసు కండ్లలోకి తేరి చూశాడు (అపో. కా. 13:9). సమస్త కపటముతోను సమస్త దుర్మార్గతతోను నిండినవాడా, అపవాది కుమారుడా, సమస్త నీతికి విరోధి, నీవు ప్రభువుయొక్క తిన్నని మార్గాన్ని చెడగొట్టుట మానవా? ఇదిగో ప్రభువు తన చేయి నీ మీద ఎత్తియున్నాడు; కొంత కాలం గ్రుడ్డివాడవై సూర్యుని చూడకుందువు అని చెప్పెను (అపో.కా. 13:9-11). పౌలుకి అతని విషయాలు ఎలాగు తెలిశాయి? అననీయా సప్పిరా గురించి పేతురుకు తెలియజేసినట్లు బర్ యేసుని గురించి పౌలుకు దేవుని ఆత్మ బయలుపరిచాడు (అపో.కా. 5; 1 కొరింథీ 12:10).

**నేటి పాఠం:** ఆధ్యాత్మిక పోరాటంలో నీవున్నప్పుడు దేవుడు నీతో మాటలాడుచుండగా జాగ్రత్తగా వినుము. నీ కమాండర్ చెప్పేది వినుటకు నీవు ఆయనకు అతిసమీపంగా ఉండడం చాలా ముఖ్యం. ఆయన చెప్పినట్లు చేయుము, దవుని ఆత్మకు సున్నితంగా ఉండుము, ఆయన చెప్పేది విని పోరాటంలో దయ్యపు శక్తుల మీద విజయాన్ని సాధించుము. దేవుడు మనతో మాటలాడ గోరుచున్నాడు, నిజంగా ఆయన మాట్లాడుతాడు, పరిశుద్ధాత్మద్వారా దేవుడు మనతో మాట్లాడుతాడు, మనం ఆయన స్వరాన్ని వినగలము, అది శబ్దం కాదు స్వరము, అది నీ చెవులతో వినేది కాదు నీ మనస్సుతో వినేది. ఒక్కసారి ఆయన స్వరాన్ని గుర్తించి వినగల్గితే నీవు తరచుగా ఆయన స్వరాన్ని గుర్తించగలవు.

1 రాజులు 19 అధ్యయంలో ఆయన మెల్లని స్వరాన్ని గురించి చదువుతాము. దేవుని స్వరం ఎలాగుంటుందో వివరించబడింది. –అందుకాయన– నీవు పోయి పర్వతం మీద యెహోవా సముఖమందు నిలిచియుండుమని సెలవిచ్చెను. అంతట యెహోవా ఆ వైపున సంచరింపగా బలమైన పెనుగాలి లేచెను, యెహోవా భయమునకు పర్వతములు బద్దలాయెను. శిలలు ఛిన్నాభిన్నములాయెను గాని యెహోవా ఆ గాలి దెబ్బయందు ప్రత్యక్షము కాలేదు. గాలి పోయిన తరువాత భూకంపము కలిగెను గాని ఆభూకంపమందు యెహోవా ప్రత్యక్షము కాలేదు. ఆ భూ కంపమైన తరువాత మెరుపు పుట్టెను గాని ఆ మెరుపునందు యెహోవాప్రత్యక్షము కాలేదు, మెరుపు ఆగి పోగా మిక్కిలి నిమ్మళముగా మాటలాడు ఒక స్వరము వినబడెను. ఏలియా దానిని విని తన దుప్పటితో ముఖము కప్పుకొని బయలు దేరి గుహవాకిట నిలిచెను. అంతలో – ఏలియా, ఇచ్చుట నీవు ఏమి చేయుచున్నావని

యొకడు పలికిన మాట అతనికి వినబడెను." (11-13). దేవుడు మిక్కిలి నిమ్మళముగా మాటలాడుతాడు. మనం ఉద్వేగంతోను, స్పనలాత్మంగాను, జీవితాన్ని మార్చే అనుభంతో మనలను ఎదుర్కొంటాడు అనుకుంటాము అందుకే చాలాసార్లు ఆయన స్వరాన్ని వినలేము, గుర్తించ లేము.

దేవుడు మిక్కిలి నిమ్మళమమైన స్వరంతో మాటలాడునప్పుడు ఆయన వ్యక్తిత్వం స్పష్టంగా వ్యక్తంచేయబడుతుంది ఆ విధంగా ఆయన స్వరాన్ని గుర్తించటుకు నేర్చుకుంటాము. ఏ మాత్రం ఏమరుపాటుగా వున్న ఆయన స్వరాన్ని గుర్తుపట్టలేకపోతాము, ఆ ఆలోచన మనదే అనుకునే ప్రమాద ముంది. ఇతర సంబంధాలలోవలె ఆయన స్వరాన్ని ఎంత ఎక్కువగా వింటూ వుంటే అంత ఎక్కువగా గుర్తుపట్టగలుగుతాము మరియు అంత ఎక్కువగా ఆయన గురించి తెలుసుకోగలుగుతాము.

నెమ్మదిగా వినుము, వినాలనే ఉద్దేశంతో వినుము ఎందుకంటె ఆమన స్వరం మిక్కిలి నిమ్మళంగా ఉంటుంది. ఆయన స్వరాన్ని గుర్తుపట్టగలిగితే ఆయన స్వరం ఎంతో అద్భుతమైన ఆలోచనలను మన ఆత్మలతో పంచుకుంటాడు. దేవుడు నేరుగా నూతన ఆలోచనలను మన మనసులోకి వెంటనే రప్పించగలడు. ఏదైనా ఒక విషయాన్ని ఏ విధంగా చూడాలో నూతన దృష్టికోణాన్ని ఇవ్వగలడు. మన హృదయాలలో నూతన కోరికలను ఉంచగలడు. మనకు అవసరమైనప్పుడు మన జ్ఞాపకాలలోనుండి విషయాలను మన మనసులోకి తేగలడు. దేవుని మిక్కిలి నిమ్మళమైన స్వరము ఆయన ఆలోచలను మన ఆలోచనలుగా పుట్టించ గలడు. నీ మస్తిస్కంలోని వున్నపాటున మెదిలే ఈ ఆలోచలనలను గుర్తించుటకు నేర్చుకొనుము,

దేవుడు నీ హృదయంతో మాటలాడునప్పుడు నీవు ఆ సమయంలో దానిని గురించి ఆలోచిస్తున్న ఆ ఆలోచనలను తన ఆలోచనలను సరితూగేలా చేయగలడు. ఆయన స్వరం నీతో మాటలాడుతూ ఉండగా నీవు మంత్రముగ్డుడవై పోతావు. కేవలం ఆయన మీదే దృష్టిని నిలపాలని కోరుతున్నాడు. ఆయన చెప్పేదాంట్లో కచ్చితత్వం ఉంటుంది. ఆయన చెప్పేదే సరైనది. ఆయన మాటలలో సమతుల్యత ఉంది. ఆయన మనకు చూపించే ప్రతిది ఒకదానికి ఒకటి ఇమిడిపోయి ఉంటుంది. ఆయన ఇచ్చే వాక్కు సంపూర్ణమైనది. ఆయన మనకు చూపించే దానికి అనుగుణంగానే ఆయన మాటలాడుతాడు.

తరచుగా ఆయన మిక్కిలి నిమ్మళమైన స్వరం మన హృదయాలను మండింపజేస్తుంది. ఎమ్మాయి మార్గంలో మొదటి పునరుత్థాన దినమున యేసుతో నడిచిన శిష్యులు ఈ మంటను అనుభవించారు. లూకా 24:32 ఈ విధంగా చెప్పుచున్నది: " అప్పుడు వారు –ఆయన త్రోవలో మనతో మాటలాడుచు లేఖనములను మనకు బోధపరచునప్పుడు మన హృదయము మనలో మండుచుండ లేదా అని యొకనితో ఒకడు చెప్పుకొనిరి" కీర్తన 39:3 – " నా గుండె నాలో మండుచుండెను, నేను ధ్యానించుచుండగా మంట పుట్టెను"

కాబట్టి మిక్కిలి నిమ్మమైన ఆయన స్వరం గంభీరమైన ఆలోచనలను మనలో పుట్టించడంతో పాటు మన హృదయంలో మంట పుట్టిస్తుంది. ఆయన ఏ విధంగా మాటలాడుతాడు? మిక్కిలి నిమ్మళమైన స్వరంతో. ఆయన మన మనసులలోకి గంభీరమైన ఆలోచనలను తీసుకొని వచ్చినప్పుడు మన హృదయాలలో మంట పుడుతుంది. ఆయన మన మేధస్సును (ఆలోచలనతో) మరియు మన ఉద్వేగాలను ( మంటతో) తాకుతాడు. ( **మరింత సమాచారం కోసం జెర్రీ స్మోయర్ వ్రాసిన "దేవుని స్వరాన్ని వినుట"** అనే గ్రంథాన్ని చదువుము)

బర్ యేసుకు దేవుని తీర్పు సరిపోయింది. అతనికి ఉన్న ఆధ్యాత్మిక గ్రుడ్డి తనానికి తోడు శారీరక గ్రుడ్డితనం కల్గింది ( అపొ.కా. 13:11-12). అక్కడ వున్న వారంతా దేవుని శక్తి సాతాను శక్తిని ఓడించడం చూశారు, ఆ విధంగా ఆ ప్రాంతంలో సువార్త ప్రబలమగుటకు మార్గం తెరువ బడింది. బర్ యేసు యేసులో వున్న వెలుగును గ్రహించగల్గాడు, సత్యాన్ని తెలుసుకున్నాడు.

## 7. ఫిలిప్పీలో సోదె (అపొ. కార్య. 16:16-18)

పౌలు మరియు బర్నబాలు ఏడాదిన్నర సంవత్సరకాలంపాటు తమ మిషనరీ ప్రయాణాన్ని కొనసాగిస్తూ, వారు వెళ్లిన చోట్లలో అనేకులైన అన్యజనులు మరియు యూదులు రక్షణ పొందుటకు యేసునందు విశ్వాసముంచారు (అపొ. కా. 13:13-14:28). వాస్తవానికి అనేక మంది అన్యజనులు విశ్వాసులుగా మారడం వలన క్రైస్తవులైన యూదా నాయకులు యెరూషలేములో

సమావేశమై అన్యులు క్రైస్తవులుగా మారితే వారు మొదట యూదులుగా మారాలా? అని సందేహాన్ని వ్యక్తం చేశారు ( అపొ. కా. 15). మారాల్సిన అవసరం లేదని తేల్చేశారు. తరువాత పౌలు తాను స్థాపించిన సంఘాలను దర్శించుటకు సీలాను మరియు తిమోతిని వెంటబెట్టుకొని వెళ్లెను (అపొ.కా. 16:1–5). దేవుడు వారిని చిన్నాసియా గుండా ఐరోపాలోవున్న ఫిలిప్పి పట్టణానికి తీసుకొని వచ్చాడు (అపొ. కా. 16:6–12). లూదియా గృహంలో వారు ఒక చిన్న సంఘాన్ని స్థాపించారు (అపొ. కా. 16:13–15). అంతకు ముందు బర్ యేసుతో జరిగిన ఎన్‌కౌంటర్ తరువాత దేవుని ప్రజలకు మరియు సాతాను శక్తులకు మధ్య జరిగే అధికార పోరాటానికి ఇది నేపథ్యాన్నిచింది.

ఫిలిప్పిలో పౌలు మరియు అతనితో వున్న వారు ప్రార్థనా స్థలానికి వెళ్లుచుండగా సోదె చెపుతూ తన యజమానురాలికి లాభం చేకూర్చుచున్న దయ్యం పట్టిన ఒక యువతి ఎదురుపడెను (అపొ.కా.16:16). గ్రీకు భాషలో ఆ దయ్యము పేరు 'పైథాన్' (పుతోను) గ్రీకు దేవత అపొల్లో ఆ యువతి సోదె చెప్పేలా ప్రేరేపించింది. అపొల్లో ఒక సర్పము పేరు, ఈ అపొల్లో మహారాణిని సంరక్షించే డెల్ఫిన్‌ను చంపివేసి, సోదె చెప్పుటకు ప్రేరేపించింది. సెంట్రల్ గ్రీసులో డెల్ఫా పుణ్యక్షేత్రంలో అపొల్లో పైతాను గాఆరాధింపబడేది. అపోల్లో ఆత్మతో తాను ఆవరించిన వ్యక్తి ద్వారా సోదె చెప్పించేది. వారు పురుష స్వరంతో వింటున్నారు గనుక అపొల్లో దేవత మాట్లాడుచున్నదని భావించే వారు. నేడు భాషలు మాటలాడుట విషయంలో అనేక వివరణలు నేడు ఉన్నప్పటికి ( 1కొరింథీ 111–13 అధ్యా) కొరింథీలో జరుగుచున్నది నేడు జరుగుచున్నది ఒక రకమైన దయ్యపు చేష్టలు అని భావించే వారున్నారు. అందుకే మనం ఆత్మలను పరీక్షించాలి ( 1 యోహాను 4:1) ఆ యువతి సోదె దయ్యపు చేష్టలే అని పౌలు బాగుగా ఎరిగియుండెను. ఆ అమ్మాయి కేవలం మాధ్యమం మాత్రమే.

దయ్యము ఎవరి ద్వారా మాట్లాడుతుందో ఆ వ్యక్తినే మాధ్యమం అంటారు (యెషయా 8:19, లేవీ 19:31; 20:27; ద్వితి 18:9–13, అపొ.కా. 16:16–18) అనేక దినాలు –" ఈ మనుష్యులు సర్వోన్నతుడైన దేవుని దాసులు; వీరు మీకు రక్షణ మార్గము ప్రచురించువారై యున్నారు" అంటూ కేకలు వేస్తూ వారిని వెంబడించెను (అపొ.కా. 16:17). దయ్యాలు వెంటనే యేసు దేవుడని గుర్తించాయి, ఆయన ఏమై యుండెనో, ఉన్నాడో ఆ విషయాన్ని ఒప్పుకోక తప్పలేదు. దయ్యాల ద్వారా ఆయన ఏమై యున్నాడో ఆ యువతి తెలుసుకొని ఆ దయ్యాలనుండి బహువా విడుదల పొందాలనుకొని ఉంటుంది.

ఏదిఏమైనా ఆ అమాంమయి ఆ విధంగా వ్యాఖ్యానిస్తూ ఉంటె పౌలు వ్యాకులత చెందెను. ఆ అమ్మాయి చెబుతున్నందుకు కాదు గాని ద్యంతో ఆ అమ్మాయి పీడింపబడుతున్నందుకు. గ్రీకు భాలో వ్యాకులతకు వాడబడిన పదం "డిస్పోనియో' అనగా వేదన, దు:ఖము మరియు కోపం అన్నింటి సమ్మేళనం –వ్యాకులత. యోహాను పేతురు బోధిస్తున్నప్పుడు యూదా నాయలకులు వ్యాకులత చెందారు అప్పుడు కూడా వాడబడిన పదం ఇదే (అపొ.కా. 4:2). ఆ అమ్మాయి మరియు ఆమె యజమాని ఇద్దరు ద్యపు బాధితులే అందుకే పౌలు వ్యాకులత చెందాడు. అందుకే పౌలు వెనకకు తిరిగి –" నీవు ఈమెను వదలివెళ్లమని యేసు క్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నాను అని ఆ దయ్యంతో చెప్పెను వెంటనే అది ఆమెను వదలిపోయెను " (18)

**నేటి పాఠం:** దయ్యాపు చేష్టలను అరికట్టడానికి పౌలు పనికట్టుకొని అటువైపు వెళ్లలేదు గాని దారిలో అడ్డుపడడం వలన వెళ్లగొట్టెను. ఎప్పుడైతే దయ్యాలు తన పరిచర్యను లేదా తాను పరిచర్య చేస్తున్నవారికి ఇబ్బంది కలిగిస్తుందో అప్పుడు మాత్రమే వెళ్లగొట్టాడు. మనం కూడా అలాగే చేయాలి. దాడి చేయించుకొనుటకు దయ్యాలను వెతుక్కుంటూ మనం వెళ్లకూడదు. మన దిన పరిచర్యలను కొనసాగిస్తూ జీవింసూ ఉండాలి, ఎప్పుడైతే దయ్యాలు మన పనులలో జోక్యం కలిగించుకుంటే మాత్రం వెళ్లగొట్టాలి.

**నేటి పాఠం:** యేసు నామంలో పౌలు దయ్యాన్ని వెళ్లగొట్టాడనే విషయాన్ని గమనించుము (అపొ.కా. 16:18) మనకు మనం ఎలాంటి అధికారాన్నిగాని శక్తిని గాని కలిగిలేము గాని యేసు నామంలో మనకు అధికారం కలదు. నేడు యేసు అదే అధికారాన్ని మనకిచ్చాడు (యోహాను 14:12; మత్తయి 28:18–20). మనం శక్తిహీనులమైన బాధితులం అని నమ్మేలా సాతాను ప్రయత్నం చేస్తాడు గాని అది అబద్ధం. యేసు ఈ భూమ్మీద జీవించినప్పుడు ఎలాంటి వనరులను కలిగివుండెనో అవే వనరులు నేడు దేవుని బిడ్డలముగా మనకు కూడా అందుబాటులో వున్నవి. మరింత సమాచారం కోసం : **2. యేసు జీవతం, సి. యేసు పరిచర్యలో ఆధ్యాత్మిక పోరాటం, 6. అధికారం మరియు శక్తి ఇవ్వబడింది** (లూకా 9:1; 10:1; 17–19).

నేడు మనకు కూడా అదే శక్తి అందుబాటులో ఉంది ( అపో.కా. 1:8; యోహాను 14:12). ఆ శక్తే మనలను నూతన సృష్టిగా మార్చుతుంది (2 కొరింథీ 6:17), అలాగే నూతన జీవాన్నిస్తుంది (ఎఫెసీ 4:24; కొలొ 3:10). మనం ఆయన మీద ఆధారపడినప్పుడు ఆ శక్తి మనం శోధనలను పరీక్షలను జయించుటకు సహాయం చేస్తుంది (1 కొరింథీ 10:13; 2 కొరింథీ 2:14), దైవి స్వభావాన్ని మనలో ఉంచుతుంది ఈ శక్తే ( 2 పేతురు 1:4) అంతేగాక ఇప్పుడు సమృద్ధి జీవం మరియు పరలోకంలో నిత్య జీవాన్నిస్తుంది (యోహాను 3:16, 10:10).

**నేటిపాఠం:** అపొస్తలులు దయ్యాలను ఏ విధంగా వెళ్లగొట్టారు?యేసు వెళ్లగొట్టిన మాదిరి పౌలు మాటచే వెళ్లగొట్టెను, అందుకే పౌలు వెనకుకు తిరిగి –" నీవు ఈమెను వదలివెళ్లమని యేసు క్రీస్తు నామమున ఆజ్ఞాపించుచున్నాను అని ఆ దయ్యంతో చెప్పెను వెంటనే అది ఆమెను వదలిపోయెను " (18), దయ్యాలను వెళ్లగొట్టుటకు మనకొక మాదిరిని స్థాపించలేదు – వస్త్రమును వాడాలని. పౌలు తన అధికార ప్రతినిధియని అక్కడ వున్నవారందరు తెలుసుకొనునట్లు చూపించాడు. అయితే పౌలు వాడిన వస్త్రమును ముట్టుకున్న విడుదల పొందిన సందర్భాల గలవు (అపో. కా. 19:12). అదొక ప్రత్యేకమైన సంఘటన అంతేగాని అనుసరించే విధానం కాదు. దేవుడు నిర్దేశించగా, పౌలు ఎలుమ దేవుని పనిలో జోక్యం చేసుకోకుండా ఆపేందుకు పౌలు దయ్యాలను ఓడించెను (అపో. కా. 13:6–12)

అపొస్తలులు దయ్యాలను వెళ్లగొట్టిన సందర్భాలు ఎన్నోగలవు.. దేవుడు వాడుకోమని అధికారాన్ని శక్తిని అనుగ్రహించెను (మత్తయి 19:1; లూకా 10:17;మార్కు 6:7; 16:17). వారి పరిచర్యలో భాగంగా వారు దయ్యాలను వెళ్లగొట్టారు (మార్కు 9:38; లూకా 10:17). సౌలు దయ్యాలను వెళ్లగొట్టాడు (అపో.కా. 16:16–18; 19:12), అలాగే పిలిప్పు కూడా (అపో.కా. 8: 7) వారు ఎప్పుడైతే తమ స్వంత శక్తితో చేయుటకు పూనుకున్నారో (దేవుని మీద ఆధారపడకుండా) వారు విఫలమైయ్యారు ( మార్కు 9:18; 28:29).

## 8. ఏథెన్స్ మరియు కొరింథీలో విగ్రహారాధన (అపో. కార్య. 17)

కొరింథీలో సంఘాన్ని స్థాపించుటకు సౌలు మరియు మరికొందరు వెళ్లారు, అక్కడ ప్రజల జీవితాలలో దయ్యాల ఆరాధన ప్రభావం ఎక్కువగా ఉండి పాపభూయిష్టంగా ఉండెను. వారు రక్షణ నిమిత్తం యేసునొద్దకు వచ్చినప్పటికి వారిలో ఇంకా దయ్యాల ప్రభావం అధికంగా ఉండెను. కొరింథీయులకు వ్రాసిన పత్రికలలో ఈ విషయం ఎంతో వివరంగా వ్రాసెను. అందులో ముఖ్యంగా వ్రాసినది ఏమనగా వీరు ఇచ్చె బలులు దయ్యాలకే అని స్పష్టం చేశాడు.( 1కొరింథీ 10:20–21).

**నేటి పాఠం:** నేడు కూడా దయ్యాలు ఆధునిక విగ్రహాల వెంట వెళ్తాయి, ఆరాధనను, స్తుతిని తీసుకుంటాయి. మరింత కీడు చేయుటకు శక్తిని ప్రసాదిస్తాయి. అబద్ధపు మతశాఖలు ఈ విధంగా చేస్తాయి. కొందరిని దేవుళ్లుగా భావిస్తాం, కొన్ని వస్తువులను దైవత్వం కలిగియున్నవని విశ్వసిస్తాము. దేవుడు రోషముగల దేవుడు ఆయన మనలను ఎలాంటి విగ్రహారాధన చేయకూడదని హెచ్చరిస్తున్నాడు (నిర్గమ 20:5; 34:14; ద్వితి 4:24; 5:9; యెహోషువ 24:19).

## 9. ఎఫెసీలో పౌలు (అపో. కార్య. 19)

ఎఫెసీలో అర్తెమీదేవిని ఆరాధించే వారు. అక్కడి ప్రజలు ఆసియా ఖండానికి చెందినవారు ప్రకృతి ఆరాధికులు గనుక వారు నిజానికి దయ్యాలను ఆరాధించువారు. ఎఫెసీలోవున్న ఆ దేవత గుడి ప్రపంచ వింతతలో ఒకటిగా ప్రసిద్ధిచెందింది. విశ్వంలోనే అత్యంత శక్తిగల దేవతగా ఈమె పేరు గాంచింది. రక్షకురాలిగాను, మహారాణిగాను ప్రభువుగాను భావించబడేది. అనేక పండుగలతో ఆరాధించేవారు. ఆమె సందేశాన్ని వ్యాప్తిచేయుటకు మిషనపీలను సహితం పంపేవారు. ఆ మత శాఖ ఎంతో సుసంపన్నమైనదియు మరియు ప్రభావం గలదై యుండెను.

అర్తెమీదేవి వెనుకాల వున్నది దయ్యమే అనుకోండి, ఆమె ఆరాధనను ప్రోత్సహించేవారికి ఆ విషయం తెలుసు. ఆమె ప్రసిద్ధికెక్కడానికి ఆ దయ్యపు శక్తినే వాడుకునేవారు. అండర్ వరల్డ్ మీద దేవతగా గుర్తింపబడినది. ఇతర దయ్యాల మీద అధికా

రం గలదిగా పేరు గాంచినది. ఆమెను సేవించే దయ్యాల పేర్తు యూదా, గ్రీకు మరియు ఐగుప్తు పేర్లు ఇవ్వబడెను. ఆమెకున్న మ్యాజిక్ పవర్ సహజాతీతమైనది మరియు దయ్యాపు శక్తి.

అర్తెమీదేవి వలననే ఎఫెసీ దయ్యాల ఆరాధన కేంద్రంగా పేరుగాంచినది. చిన్నాసియాలో కేంద్రంగా ఉండి సాంస్కృతిప రంగాను, భౌగోళికంగాను ప్రభావం కలిగి ఉన్నందున పౌలు రెండు దఫాలుగా ఈ పట్టణాన్ని దర్శించెను ( అపొ. కా. 18:19-21; 19:1-20:1) తదుపరి క్రైస్తవ్యానికి ముఖ్య కేంద్రంగా మారిపోయింది, యెరూషలేమునుండి ఆ తరువాత రోమ్ కేంద్రంగా మారిపోయింది. యోహాను, మరియలు ఎఫెసీలో నివశిం చారు, ఎఫెసీ ముఖ్య కేంద్రం గనుక సువార్త వ్యాప్తిచెందకుండా ఆపుటకు సాతాను శాయశక్తుల ప్రయత్నించా డు. అందుకే ఆధ్యాత్మిక పోరాటం విపరీతంగా ఉండేది. ఈ విషయాన్ని అపొ.కా. గ్రంథంలోను మరియు ఎఫెసీ పత్రికలోను ఎక్కువగా చూడగలము. ఈ పత్రిక కేవలం ఎఫెసీలోనే కాదు అన్ని సంఘాలలో చదువుకొనుటకు సంచార పత్రికగా వ్రాయబడెను.

పౌలు మొదటి పర్యటన సమయంలో దేవునికి మరియు సాతానుకు మధ్య జరిగిన అనేక ముఖాముఖి పోరాటాలను గురించిన వివరాలను లూకా నమోదు చేశాడు. పౌలు దేవుని వెలుగు రాజ్యాన్ని సాతాను చీకటి రాజ్యంలోకి తీసుకొని వచ్చెను. ఆ ప్రాంతం అంతం తన ఆధీనంలోనే ఉండాలని సాతాను శాయ శక్తుల ప్రయత్నం చేశాడు. అయితే దేవుడు పౌలుకు సూచక క్రియలను, అద్భుతాను చేయుటకు శక్తినిచ్చెను (అపొ.కా. 12:12; రోహ్ 15:19). అక్కడ పౌలు కాలం ముగింపులో పౌలు దేవుని యొక్క శక్తిని, సందేశాన్ని అక్కడి ప్రజలకు ప్రత్యేకమైన రీతిలో చూపించెను (సూచక క్రియలు మరియు అద్భుతాలు చూడుము).

**నేటిపాఠం:** క్రైస్తవ వారసత్వంలేని సంస్కృతిలో, బలమైన సువార్త సాక్ష్యంలేని చోట, <u>దేవుడు నేటికి శారీరక స్వస్థతలను, దయ్యాలనుండి విడుదలను మరియు ఆయన శక్తికి సంబంధించిన స్వప్నాలతో ఇతరులకు తన సత్యాన్ని తెలియజేస్తున్నాడు</u>.

**శక్తి పోరాటం: చేతి రుమాలు స్వస్థతలు –** అర్తెమీదేవిని అడ్డంపెట్టుకొని ఆమెకు సంబంధించిన విగ్రహాలను, తాయితులను అమ్ముకుని డబ్బుసంపాధించేవారు ఆమెకు స్వస్థపరిచే శక్తి ఉందని ప్రచారం చేశారు. చాలా మట్టుకు రోగాలు మరియు స్వస్థతల కూడా దయ్యాలకు సంబంధించినవే.

**నేటిపాఠం:** సాతాను రోగాలను తేగలడు- కుంటికాటు (లూకా 13:11) పౌలు శరీరంలో ఒక ముల్లు (కంటిరోగం) (2 కొరింథీ 12:7). మూగ తనం కొన్నిసార్లు చెవిటొతనం కూడాను (మత్తయి 9:32-33; 12:22; మార్కు 9: 17-18, 24-25). గ్రుడ్డితనము ( మత్తయి 12:22), మూర్ఛ (మార్కు 1:26; 9:17-18, 20,22,25; మత్తయి 17:15, 18; లూకా 9:39), చెవుడు (మార్కు 9: 17-18, 20,25), పుండ్లు (చర్మ సంబంధింత క్యాన్సర్ (యోబు 2:7), పొప్పి కలిగించే వ్యాధులు (కీర్తన 78:49- ఐగుప్తు తెగుళ్లు అవన్నియు దయ్యాలవలననే కలిగెను, అన్నిరకాలైన శారీరక బాధలు (ప్రకటన 9:5,10, యోబు 1:19), సాతాను వీటన్నిటికి సాతానే కారణం మరియు తాను పుట్టించిన రోగాలకు తానే వాటి ప్రభావాన్ని తగ్గించి బాగుచేశాను అని చెప్పుకుంటాడు. దేవుడు మాత్రమే స్వస్థపరచగలడు గాని సాతాను నకిలీ స్వస్థలను తీసుకరాగలడు. అర్తెమీదేవి ద్వారా పనిచేసే దయ్యాల శక్తికంటె పౌలు ప్రకటించే దేవుడు శక్తిమంతుడైతే, అప్పుడు అర్తెమీదేవి చేసిననట్లుగా చేయడమే గాక ప్రజలను స్వస్థపరచగలడని అందరు భావిస్తారు. “మరియు దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములను చేయించెను, అతని శరీరమునకు తగిలిన చేతి గుడ్డయైనను నడికట్లయినను రోగులయొద్దకు తెచ్చినప్పుడు రోగములు వారిని విడిచెను, దయ్యములు కూడా వదలిపోయెను” (అపొ.కా. 19:11-12). పౌలు వాడిన ఈ వస్తువులు సాతాను నకిలీల కంటె మెరుగ్గా పనిచేసెను.

**నేటి పాఠం:** <u>సొవార్తీకరణకు లేదా దయ్యాలను వెళ్లగొట్టుటకు ఇది ప్రమాణం కాదు</u>. వాస్తవానికి అతడు ఆరంభించినప్పుడు పౌలుకు ఈ సంగతే తెలియదు. బహుశా సహాయకులు, స్నేహితులు అవసరమైనవారికి ఇచ్చివుంటారు. దేవుడు వారి విశ్వాన్ని గౌరవించాడు మరియు తన సేవకుడైన పౌలు ద్వారా తన శక్తిని ఋజువు పరచుకున్నాడు. స్వస్థపరచింది పౌలు కాదనుకోండి, దేవుడే స్వస్థపరిచెను. అయితే తన యొద్ద శ్రేష్ఠ మైన అవసరమైన శక్తిగలదని చెప్పే మాటలను దృవీకరించిందీ శక్తి. పౌలు యేసుక్రీస్తు సువార్తను వ్యాప్తిచేయాలంటె ముందు అతనియందు లక్ష్యముంచాలి గదా! సహజాతీత శక్తులుగలవని నమ్మే వస్తువుల మీద మనం దృష్టిని పెట్టకూడదు.

**శక్తి పోరాటం -2:** స్కెవయ కుమారులు : పౌలు ద్వారా దేవుని శక్తిని గురించిన మాటలు వ్యాప్తిచెందుచుండగా, యేసునామం మంత్రంలా పని చేస్తుందని చూచినవారిలో కొందరు ఆ నామాన్ని వాడుటకు ప్రయత్నించారు. "అప్పుడు దేశసంచారులును మాంత్రికులునైన కొందరు యూదులు - పౌలు ప్రకటించు యేసు తోడు మిమ్మును ఉచ్చాటన చేయుచున్నాను అను మాటను చెప్పి దయ్యములు పట్టినవారిమీద ప్రభువైన యేసు నామము ఉచ్చరించుటకు పూనుకొనిరి. యూదుడైన స్కెవయను ఒక ప్రధాన యాజకుని కుమారులు ఏడుగురు ఆలాగు చేయుచుండిరి. అందుకు ఆ దయ్యము నేను యేసును గుర్తెరుగుదును, పౌలును ఊడ ఎరుగుదును గాని మీరెవరని అడుగగా ఆ దయ్యము పట్టినవాడు ఎగిరి, వారిమీద పడి వారిలో ఇద్దరిని లొంగదీసి గెలిచెను అందుచేత వారు దిగంబరులై గాయము తగిలి ఆ ఇంటనుండి పారిపోయిరి" (అపో. కా. 19:13-16).

యూదుడైన స్కెవ తన్నుతానే ప్రధానయాజకునిగా ప్రకటించుకున్నాడు, దయ్యాలను వెళ్లగొట్టె యూదునిగా ప్రకటించుకున్నాడు గాని అతడు దేవుని నామంలో కాక అన్యదేవతల నామంలో ఆ పని చేయుచుండెను. యేసు నాయంలో ఉచ్చాటన చేసి దయ్యాలను విజయవంతంగా వెళ్లగొట్టి అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చుననుకున్నాడు. అయితే వారు విశ్వాసులు కానందున యేసునామంలో ఉచ్చాటన చేయడం వారికి బెడిసికొట్టింది. యేసు నామం మంత్రంలా ఎవరుబడితే వారు వాడుకునేది కాదని ప్రజలు గ్రహించారు. యేసుతో వ్యక్తిగత సంబంధం కలిగినవారు మాత్రమే విజయం సాధించగలరు.

**నేటిపాఠం:** కొన్నిసార్లు దయ్యాలు మానవులతో కలిసి పనిచే వారు దయ్యాలను వెళ్లగొట్టె శక్తిని కలిగివున్నారని భ్రమింపజేస్తాయి. ఒక దయ్యము ఒక వ్యక్తిమీద దాడిచేస్తుంది మరో దయ్యాం విడుదల కలిగిస్తాను అని చెప్పుకునే మరో వ్యక్తిలో చేరి నకిలీ విడుదలను కలిగిస్తుంది. దీని వలన ప్రజలు మోసపోతారు. అయితే ఒక్కోసారి దయ్యంనట్టిన వ్యక్తి దయ్యాన్ని వెళ్లగొట్టుకు వచ్చిన వ్యక్తిపై దాడిచేసి గాయపరచగలదు. అయినా దయ్యాలు అన్ని కలుసుకట్టుగా పనిచేయవు. దయ్యాలలో కూడా అసూయ ద్వేషాలు ఉంటాయి వారు ఒకరినొకరు గాయపరచుకుంటారు.

**నేటిపాఠం:** మన మనసులో తికమక ఏర్పడితే అది దురాత్మకార్యమని గ్రహించాలి. కొన్ని సాసార్లు ఈ తికమక ఇరు దయ్యాల మధ్య అధికారం మరియు ప్రభావం కోసం సంఘర్షణ కావొచ్చును. వారిలోవున్న స్వార్థం, అహంభావం మనకు వ్యతి రేకంగానే కాక వారువురి మధ్యలో సంఘర్షణగా భావించాలి. భయం వలననో లేక ఓడిపోతామనో ఒకరికొకరు సహకరించుకుంటారు అంతేగాని మరే ఇతర కారణము ఉండదు.

**నేటిపాఠం:** యేసు నామంలో శక్తి మరియు అధికారం గలదు గాని ఆయన నామాన్ని మంత్రంగా వాడకూడదు. మన జీవితంలో పాపంలేకుండా చూసుకోవాలి, మరియు దేవునితో సరైన సంబంధాన్ని కలిగిఉండాలి. యేసు క్రీస్తునందు విశ్వాసముంచాముగను మనం అయన బిడ్డలమే!

**శక్తి పోరాటం 3: మాంత్రిక విద్యకు సంబంధించిన పుస్తకాలను తగులబెట్టుట:**

పౌలు ద్వారా ప్రదర్శించబడిన శక్తి అర్తెమీదేవి శక్తికంటె అధికమని స్పష్టంగా తెలిసిపోవడం వలన అనేకులు రక్షణ కోసం దేవునియొద్దకు వచ్చారు - " ఈ సంగతి ఎఫెసీలో కాపురమున్న సమస్తమైన యూదులకును గ్రీసు దేశస్థులకును తెలియవచ్చినప్పుడు వారికందరికి భయము కలిగెను గనుక ప్రభువైన యేసు నామముఘనపరచబడెను. విశ్వసించిన వారు అనేకులు వచ్చి తాము చేసిన వాటిని ఒప్పుకొనిరి. మరియు మాంత్రిక విద్యను అభ్యసించినవారు అనేకులు తమ పుస్తకములు తెచ్చి అందరి యెదుట వాటిని కాల్చివేసిరి. వారు లెక్క చూడగా వాటివెల ఏబదివేల వెండి రూకలాయెను. ఇంత ప్రభావముతో ప్రభువు వాక్యము ప్రబలమై వ్యాపించెను" (అపో.కా. 19:17-20).

**నేటి పాఠం:** "మాంత్రిక విద్యకు సంబంధించిన పుస్తకాలు" - వీటి వెనుకాల దురాత్మల శక్తి దాగివుంటుంది. నేటికి ఇవి చెలామణి అవుతున్నవి కాబట్టి వీటికి దూరంగా ఉండాలి. నీవు ఎవరికైతే పరిచర్య చేస్తున్నావో ఆ వ్యక్తి యొద్ద ఈ పుస్తకాలు ఉంటె - వారి జీవితామీద ప్రభావం చూపుటకు ప్రవేశం కలిగించే దేదైనా వెంటనే వాటిని ధ్వంసం చేయాలి ఎందుకంటె అవి ఆ కుటుంబాన్ని పూర్తిగా నాశనం చేయగలవు.

యెహోషువ నాయకత్వంలో ఎప్పుడైతే యూదులు కనాను దేశాన్ని స్వాధీనపరచుకున్నారో వారు స్వాధీనపరచుకున్న దేదియు నామరూపాలు లేకుండా ధ్వంసం చేయాలని హెచ్చరించబడ్డారు. జంతువులు, చిన్నపిల్లలు సహితం నాశనం చేయాలి. ఉందుకంటె వారు సాతానుకు ప్రతిష్టింపబడ్డారు గనుక. ఆ వస్తువులను వాడువారు దయ్యాలకు ద్వారాలు తెరచినట్లుగా ఉంటుంది. నేడు మన యొద్ద ఇతర మతాచారాలకు సంబంధించిన ఏ వస్తువుగాని గ్రంథాలుగాని, తాయత్తులుగాని, బోర్డులుగాని ఉండకుండా చూసుకోవాలి. అంధకార శక్తులకు సమర్పింపబడిన గుడ్డలుగాని, నీలి చిత్రాలు, మద్యం, మాధకద్రవ్యాలు మున్నగు వాటిని ప్రేరేపించే సాహిత్యం ఉండకుండా చూచుకోవాలి.

వీటికి పరిష్కారమేదనగా వాటిని సమూలంగా ధ్వంసం చేయడమే. వాటిని కలిగివున్నందుకు క్షమాపణను కోరాలి. శత్రువునుండి ప్రవేశాన్ని వెనక్కి తీసుకోవాలి, గదిని శుభ్రపరచాలి. ఆ స్థలాన్ని మరియు నిన్ను నీవు యేసుకు సమర్పించుకోవాలి. ఇంకా ఏమైనా తొలగించాల్సినవి ఉంటె చూపించమని దేవుని అడగాలి.

గదిగాని వస్తువులుగాని దయ్యాల ఆధీనంలో ఉంటె, వ్రేలును నూనెలో ముంచి లేదా పేయింటుతో సిలువ గుర్తును వేసి దేవునికి ప్రతిష్ఠచేయుము. క్రైస్తవ సంగీతాన్ని వినిపించడం, చిన్న బల్బును నిరంతరం వెలిగేలా చేయడం మంచి పద్ధతి. వెలుగును , క్రైస్తవ భక్తి సంగీతం అంటె దయ్యాలకు హడలు. సిలువ గుర్తును వేసేటప్పు ప్రార్ధన చేయుము లేదా లేఖనాలను వల్లించుము.

**నేటి పాఠం:** క్రైస్తవులముగా ప్రజలను ఆశీర్వదించుటకు గొప్ప శక్తిని కలిగివున్నాము. మన స్వంత కుటుంబాలను మరి విశేషంగా. దేవుడు మిమ్మును దీవించుగాక అనేది ఊత పదం కాదు. ఆ పదంలో శక్తి వుంది. దేవుడు నిన్ను దీవించు గాక అని పలకడం ఒక ఆధిక్యత, తరచుగా ఆ పదాన్ని వాడాలి. ఎంత దూరంలోవున్న వారినైనను మనం దీవించవచ్చును. ఇంకా వారిని తాకుతూ దీవిస్తే మరింత ప్రభావంబరితంగా ఉంటుంది. ప్రార్థించినప్పుడు లేదా దీవించమని దేవుని అడిగినప్పుడు దూరంగా వున్నవారికి కూడా పనిచేస్తుంది. సర్వవ్యాప్తమైన దేవునిలో శక్తివుంది. ఈ విషయంలో సాతాను అతని దయ్యాలు పరిమితి కలిగి వున్నచోటనే ప్రభావం చూపగలరు గాని దేవుడు అన్నిచోట్ల ఒకేసారి ఉండి ప్రభావం చూపుతాడు.

ఎఫెసీలో పౌలు సుదీర్ఘకాలం ఉండడం స్వేచ్ఛగా తిరుగుటకు ఆఖరు సమయం, ఇక్కడినుండి పౌలు యెరూషలేము వెళ్లాడు (అపొ.కా.21) అక్కడ తప్పు ఆరోపణలతో బంధించబడ్డాడు (22) అనేక సంవత్సరాలు చెరసాలలో గడిపాడు, చివరికి రోమ్ కు తరలించబడెను 23-28) అంతటితో అపొ.కా.ల గ్రంథం ముగించబడింది. తరువాత మరి కొన్ని ప్రాంతాలను దర్శించుటకు అనమతింపబడెను. అయితే అతని ఆరోగ్యం పరిచర్య భారంతో క్షీణించెను. అనేకమంది సువార్తికులు, మిషనరీలు తయారుచేయబడి వారి ద్వారా పరిచర్య ప్రబలంగా వ్యాప్తి చెందుచుండెను. కొంత కాలం తరువాత పౌలు అరెస్టు చేయబడెను మరియు రోమ్ లోచంపబడెను. అయితే ఆయన చెరలోవున్నప్పుడు, ప్రయాణాలు చేస్తున్నప్పుడు పత్రికల ద్వారా నిరంతరం సంఘంతో టచ్‌లో ఉండెను. ఈ పత్రికల ద్వారా ఆధ్యాత్మిక పోరాటం గురించి ఎన్నో విషయాలను నేర్చుకోగలము.

**నేటి పాఠం:** వ్యక్తిగతంగా చూడాలనుకున్న వారికి చెరలోవుండి పత్రికలు వ్రాయడం చాలా కష్టమే, దేవునికి ఎలాంటి ఉద్దేశం గలదో అని ఆశ్చర్యపడుచుండెను. అయితే నూతన నిబంధనలో అధిక మొత్తంలో ఈ పత్రికల ద్వారానే సమకూర్చబడినవి. ఆయన నేరుగా ప్రజలను కలుసుకున్న దానికంటె అధికంగా చెరలో నుండి వ్రాయబడిన పత్రికల ద్వారా గత రెండువేల సంవత్సరాలుగా ఈ పత్రికల ద్వారా బోధ ద్వారా కోట్లాది మంది ప్రభావితం అవుతున్నారు, దేవుడు తాను చేసే ప్రతి పనికి ఒక ఉద్దేశాన్ని కలిగి ఉంటాడు. జరుగుతన్నుది నీకు అర్థంకాకపోయిన ఆయన చేస్తున్న దేమిటో దేవునికి తెలుసు (రోమా 8:28; ఆది 50:20)

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ:**

ఈ గ్రంథంలో ప్రతి విభాగం ముగింపులో నీవు నేర్చుకున్నవి జ్ఞాపకం చేసుకోవడానికి, అన్వయించుకొనుటకు కొన్ని ప్రశ్నలు ఇవ్వబడినవి. జవాబులకై మరో సారి నోట్స్‌ను తిరిగేయవచ్చును, బైబిలును వాడవచ్చును.

1. పెంతుకొస్తునాడు పరిశుద్ధాత్ముడు దిగివచ్చుటకు అగత్యమేమి?
2. అననీయా సప్పీరాలు ఎలాంటి పాపం వలన దోషులైరి?
3. అననీయా సప్పిరానుండి ఎలాంటి పాఠాన్ని నేర్చుకోగలవు?
4. పౌలు మరియు అపొస్తలులు దయ్యాలను ఏ విధంగా వెళ్లగొట్టారో నీవు ఎలాంటి పాఠాలను నేర్చుకోగలవో పేర్కొనుము?
5. అపొ. కా. 19 లో 3 శక్తి పోరాటాలేవి? వాటి ఫలితాలేవి? ఎందుక?
6. సాతాను శక్తులతో నీవెప్పుడైన ముఖాముఖిగా పోరాడావా? విజయం సాధించుటకు నీవు 19వ అధ్యాయంనుండి ఎలాంటి పాఠాలను నేర్చుకోగలవు?
7. ఎందుకు మంత్రాలకు సంబంధించిన గ్రంథాలు తగులపెట్టారు? దయ్యాల ప్రభావంనుండి తప్పించుకొనుటకు ఎలాంటి వాటిని నేడు తగులబెట్టాలి?

# బి. పౌలు రచనలు (పత్రికలు)

## 1. గలతీయులకు వ్రాసిన పత్రిక

పౌలు మొదటి మిషనరీ ప్రయాణం తరువాత, యెరూషలేములో సంఘనాయకులు కలుసుకున్నప్పుడు, రక్షిణ పొందుటక ు అన్యులు యూదులుగా మారాల్సిన అవసరం లేదని తీర్మాణం చేశారు (అపొ.కా. 15). పౌలు తన మొదటి పత్రికను నూతన ని బంధనలో మొదటి పత్రికను వ్రాసెను. చిన్నాసియాలో వున్న సంఘాలకు ఈ సందేశాన్ని చేరవేయాలనే ఉద్దేశంతో ఈ పత్రికను వ్ర ాసెను. రెండవ మిషనరీ ప్రయాణంలో ఈ సంఘాలను ఆయన దర్శించాడు (అపొ. కా. 16–18). ఈ గ్రంథంలో ఆధ్యాత్మిక పో రాటానికి సంబంధించిన అనేక అంశాలు గలవు.

దయ్యాలు దేవుని సత్యానికి నకిలీలను సృష్టిస్తాయి. "మేము మీకు ప్రకటించిన సువార్తకాక మరియొక సువార్తను మేమైన ను పరలోకమునుండి వచ్చిన ఒక దూతయైనను మీకు ప్రకటించిన యెడల వాడు శాపగ్రస్తుడగును గాక!" (గలతీ 1:8). "పరలో కంనుండి వచ్చిన దూత" అనగా దేవుని దూత కావొచ్చును లేదా దురాత్మ కావొచ్చును. పరలోకంనుండి వచ్చిన దేవుని దూత వేరొక సువార్తను ప్రకటించిన కూడా నమ్మవద్దు అని పౌలు హెచ్చరిస్తున్నాడు. వేరొక సువార్తను తీసుకొని వచ్చే దురాత్మలు నకిలీ లు –క్రియలు, ఆచారాలు, దీక్షలు దేవునికి దగ్గరగా నరలను తీసుకొని రాలేవు. దేవుడు సత్యం, కృప మరియు సాత్వీకత ద్వారానే కనుగొనగలము.

యేసు మన శాపాన్ని తన మీద వేసుకొని దానిని తొలగించెను. "(మాను మీద వ్రేలాడు ప్రతి వాడును శాపగ్రస్తుడు)) (గ లతీ 3:10–13) అని పౌలు ద్వితి 21:23ను ఉల్లేకించెను. మనలను యేసు ప్రతి శాపమునుండి, దయ్యాలనుండియైన, తెలిసో తెలియకనో శపించే వ్యక్తులనుండి వచ్చినదైనా విమోచించెను.

**నేటి పాఠం:** శాపము గురించిన మరింత సమాచారం కోసం, యేసు జీవితము, గెరాసేను దయ్యముపట్టినవాడు (మార్కు 5:1-20; మత్తయి 8:28-34; లూకా 8:26-37) చూడండి.

## 2. థెస్సలోనీయులకు వ్రాసిన మొదటి పత్రిక

ఈ రెండవ మిషనరి ప్రయాణం మరింత తూర్పు దిక్కుకు తీసుకొనిపోయింది. తన మొదటి మిషనరి ప్రయాణంలో చిన్నాసియాలో (గలతీ) స్థాపించిన సంఘాలను దర్శించిన తరువాత దేవుడు వారిని గ్రీసుకు మరియు ఐరోపా దేశాలకు నడిపించాడు. అక్కడ ఆయన దర్శించిన స్థలాలలో థెస్సలోనిక య ఒకటి. ఆయన దర్శించిన కొద్ది కాలానికి మొదటి పత్రికను థెస్సలోనీకయ సంఘానికి వ్రాశాడు. క్రీస్తులో వారు పొందిన నూతన జీవాన్ని నమ్మకంగా జీవించాలని ప్రోత్సాహించుటకు ఈ పత్రికను వ్రాశాడు.

**పౌలు ప్రణాళికలను సాతాను అడ్డుకున్నాడు:** దేవుడు సార్వభౌముడై అన్నింటి మీద అధికారం కలిగివున్నప్పటికి, సాతాను వ్యతిరేకత వలన మళ్లీ మళ్లీ దర్శించాల్సా వచ్చింది (1 థెస్స 2:18) దేవుడు ఓడిపోలేదు గాని మంచి కోసమే వాడుకున్నాడు.

**నేటి పాఠం:** సాతాను ఎలాంటి అడ్డంకిని సృష్టించాడో మనకు తెలియదు గాని పౌలు అక్కడ లేకున్న దేవుడు అక్కడ ఒక సంఘం స్థాపించబడేలా అదే అడ్డంకిని వాడుకున్నాడు. అంతేగాక అనేక సంవత్సరాలు పౌలు పత్రికను ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు వాడుకొని లబ్ధిపొందే విధంగా ఒక పత్రికను వ్రాయుటకు పురికొల్పాడు. దేవుని ఉద్దేశాన్ని ఎవ్వరు ఆపలేరు ( రోమా 8:28). సాతాను వ్యతిరేకత వలన దేవుని కార్య ఆగిపోయిందని అనిపించవచ్చును గాని ఆయన చిత్తం నెరవేరే విధంగా దానిని దేవుడు వాడుకుంటాడు. దేవుడే అంతిమ విజేత. ఆయన సమస్తాన్ని తన ఆధీనంలో ఉంచుకొని నియంత్రిస్తుంటాడు.

**సాతాను శోధకుడు:** ప్రాధమికంగా సాతాను ప్రజల విశ్వాసాలమీద దెబ్బకొట్టుటకు ప్రయత్నిస్తూ ఉంటాడు. వారు సాతాను చేత శోధింపబడుచున్నారేమో, వారు ఆధ్యాత్మికంగా ఎలాగున్నారో తెలుసుకోవాలనుకున్నాడు (1 థెస్స 3:5). విశ్వాసులను ఆధ్యాత్మికంగా ఎదగనీయకుండా సాతాను వారి మీద దాడి చేస్తాడని పౌలు కు తెలుసు.

**నేటి పాఠం:** లోకాన్నంతటిని తన గుప్పెట్లో ఉంచుకోవాలని సాతాను ఉద్దేశము. ఆదాము పాపము చేసినప్పుడు ఈ లోక వ్యవస్థకు అధికారాన్ని అప్పగించెను ( కొరింథీ 4:4; ఎఫెసీ 2:2). ఇప్పుడు ఈ లోక వ్యవస్థ సాతాను ఆధీనంలో ఉంది ( 1యోహాను 5:19). అతడు పరిపాలిస్తూ ఉన్నాడు ( మత్తయి 4:8-9; యోహాను 12:31; లూకా 4:5-6; యోహాను 14:30; 16:11) సాతాను దనాఇ విలువల వెనుక, ప్రపంచ దృష్టి కోణం వెనుక ఉన్నాడు( యాకోబు 3:15). ప్రస్తుతం దేశాలను మోసపరిచే పనిలో నిమగ్నమై ఉన్నాడు (దానియేలు 10:13,20; మత్తయి 4:8; ఎఫెసీ 6:12; ప్రకటన 2o:3, 7-8; 16:14; 1రాజులు 22:6-7) సాతాను మానవాళిని విగ్రహారాధనకు నడిపిస్తాడు ( కీర్తన 96:5; 106: 36-38; లేవి 17:7; ద్వితీ32:17). దేవుని ప్రత్యేక ప్రజలైన ఇశ్రాయేలు ప్రజలను మరియు సంఘాన్ని నాశనం చేయాలని చూస్తున్నాడు ( ప్రకటన 12:13-17;20:10; 2 థెస్స 2:9).

**సాతాను అందరికి వ్యతిరేకంగా పనిచేస్తాడు.** సువార్తకు వ్యతిరేకంగా పనిచేసి దేవుని సత్యానికి హృదయాలను కఠినపరచు తుంటాడు (మత్తయి 13:19-220 వారి మనస్సులను బందిస్తాడు ( 2 కొరింథీ 4:3-4; 2 థెస్స 2:7-10; లూకా 8:12; కొలొ 2:18). సత్యాన్ని విన్నప్పుడు సాతాను వారి నుండి విన్న వాక్యాన్ని దొంగిలిస్తాడు ( మార్కు 4:15; మత్తయి 13:19). సాతాను సత్యాన్ని ఒప్పుకోడు (ఆది 3:1; 2 తిమోతి 4:3-4) తప్పుడు బోధను ప్రచేరం చేస్తాడు ( 1తిమోతి 4:1-2; 2 థెస్స 2:9). నకిలీలను తయారు చేసి ప్రజలను మోసం చేస్తుంటాడు..లేఖనాల అధికారాన్ని, యేసుక్రీస్తు వ్యక్తిత్వం మరియు ఆయన చేసిన క్రియలను మరియు కృప ద్వారానే రక్షణ అనే సత్యాన్ని అతడు ఒప్పుకోడు అందరి మీదికి అణచివేతను తీసుకొని వస్తాడు. వ్యాధుల ద్వారా -మూగతనం (మార్కు 9:17-29), గ్రుడ్డితనం (మత్తయి 12:22), అంగవైకల్యం (లూకా 13:11-17, మూర్ఛ (లూకా 9:17-42) మున్నగు వ్యాధుల ద్వారా అణచివేతను తీసుకొని వస్తాడు. మానసిక వ్యాధుల ద్వారా ( మార్కు 5:1-20; 9:14-2

9; లూకా 9:39); పాపం (ఆది 3:13-24; ఎఫెసీ 2:2) ధర్మవిరోధ కార్యక్రమాల ద్వారా (2 కొరింథీ 6:15) మరియు మరణం (ప్రకటన 18:2? 9:13-18).

**సాతాను విశ్వాసులకు వ్యతిరేకంగా పనిచేస్తాడు:** సాతాను ప్రాథమిక లక్ష్యం దేవునియొక్క పనులను మరియు ఆయన ప్రజలను వ్యరేకించడం, యూదులను అణచి వేసి హింసలకు నాయకత్వం వహిస్తాడు. (ప్రకటన 12:13-17; 20:10; 2 థెస్స 2:9). సాతాను మరి విశేషంగా విశ్వాసులకు వ్యతిరేకంగా బలంగా పనిచేస్తాడు. ఎందుకనగా తన అంధకార సామ్రాజ్యంలో వెలుగులు ప్రసరింపజేస్తాము మరియు అతని రాజ్యానికి వ్యతిరేకంగా పనిచేస్తారు. యేసు మీద నేరుగా దాడిచేయలేడు గనుక ఆయన బిడ్డలమైన మన ఛమీద దాడి చేస్తాడు. అతడు మన పాపాలను దేవునికి ఎత్తి చూపిస్తాడు (యోబు 1:6-21;2 కొరింథీ 2:11; ప్రకటన 12:9-10; జెకర్యా 3:1-2) గాని యేసు మన పక్షాన వ్యాజ్యెమాడుతాడు ( 1 యోహాను 2:1). దేవునికి మన సేవను ఎలాగైనా ఆపాలని శాయశక్తుల ప్రయత్నిస్తూ ఉంటాడు (2 కొరింథీ 4:4; 1 థెస్స 2:18; 2 కొరింథీ 12:7, జెకర్యా 3:1, మత్తయి 13:19) తప్పడు బోధతో సంఘంలోకి చొచ్చుకుని రావాలని ప్రయత్నిస్తూ ఉంటాడు ( 1తిమోతి 4:1-2; 2 థెస్స 2:9,) తపప్పుడు బోధకులు (1 తిమోతి 4:1-3, 1యోహాను 4:1, 2 పేతురు 2:1-2) మరియు అబద్ద క్రైస్తవులు (మత్తయి 13:38-40) అన్ని శోధనలు సాతాను మరియు దురాత్మల మూలంగా కలుగకపోయినా, పాపము చేయుటకు మనలను ప్రలోభపెట్టేది మాత్రం సాతానే ( 2 కొరింథీ 2:11; 1 తిమోతి 3:7; 2 తిమోతి 2:26; 1 కొరింథీ7:5) యేసును శోధించినప్పుడు చేసినట్లు. అతడు మన పాపా స్వభావాన్ని వాడుతాడు (యాకోబు 1:14-15), లోక వ్యవస్థను (1యోహాను 2:15-16) లేదా దురాత్మల ద్వారా నేరుగా దాడిచేయిస్తాడు ( 1కొరింథీ 7:5) అతడు కోపాన్ని తెప్పించి వాడుకోగలడు (ఎఫెసీ 4:27), గర్వాన్ని ( 1తిమోతి 3:6; 1 దిన 21:1, అనైతికత ( 1 కొరింథీ 7:5), అబద్దాలు (అపొ. కా. 5:1-3), దేవుని వాక్కును ఆయన మంచి తనాన్ని సందేహించుట (ఆది 3:1-5; లూకా 4:9-12), మోసం చేయుటకు అద్భుతాలు ( మార్కు 4:8-9; 2 కొరింథీ 11:13-15; 2 థెస్స 2:3, 9-11), వేషధారణ (యోహాను 8:44; అపొ.కా. 17:22); సాధికారత ( 1దిన 12.:1-7, చింత మరియు భయం ( 1పేతురు 5:7-9; హెబ్రీ 2:14; కీర్తన 23:4; విశ్వాస రాహిత్యం ( లూకా 22: 31-32; 1పేతురు 5:6-10) శారీరక రుగ్మతలు (యెాబు 1:6-22; 2:1-7; యోహాను 8:44, 1 కొరింథీ 5:5; 1 తిమోతి 1:20) మరియు ఏ రకమైన పాపం (1 థెస్స 3:5; మత్తయి 4:3; 1 కొరింథీ 11:3, 13-15; 1 యోహాను 3:8).

**దయ్యాలు వ్యతిరేకంగా పనిచేస్తాయి:** దయ్యాలు సాతాను ఆజ్ఞనలను పాటించి పనిచేస్తాయి. ఆదాము హవ్వలు పాపం చేసేలా ప్రలోభపెట్టాక, వారినుండి అధికారాన్ని చేజిక్కించుకొని, దేవుని నుండి ఆరాధనను లాక్కొనుటకు నిరంతరం పనిచేస్తున్నారు. అవిశ్వాసుల కన్నులకు గ్రుడ్డితనాన్ని కలిగిస్తున్నారు ( 2 కొరింథీ 4:4) వారి హృదయంలో నాటబడిన వాక్యాన్ని ఎత్తుకొని పోతున్నారు (లూకా 8:12). దేవుని పనిని ఆపుటకు వారు శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నారు ( ప్రకటన 2:13) వారు దేవుని మీద దాడి చేయలేరు గనుక దేవుని ప్రజల మీద (నేడు యూదులు మరియు క్రైస్తవులు) తమ కోపాన్ని వెళ్లగ్రక్కుతారు. సాతాను మరియు అతని శక్తులు క్రైస్తవులను అబద్దమాడేలా శోధిస్తారు (అపొ. కా. 5:3) దేవుని యెదుట వారిమీద నిందారోపణ చేస్తారు ( ప్రకటన 12:10); వారి పనులకు ఆటంకం కలిగిస్తారు (1 థెస్స 2:18), వారిని ఓడించుటకు శాయ శక్తుల ప్రయత్నిస్తారు ( ఎఫెసీ 6:11-12) అనైతికతకు శోధిస్తారు (1 కొరింథీ 7:5), వారికి వ్యతిరేకంగా హింసలను ప్రేరేపిస్తారు (పకటన 2:10), వారు మానవజ్ఞానాన్ని ప్రోత్సహిస్తారు (1 కొరింథీ 2:12; 2 కొరింథీ 11:4; 1యోహాను 4:5-6), వారు దేశాలను ప్రభావితం చేసి నియంత్రించుతారు (దానియేలు 10:13; 20; ఎఫెసీ 6:12) వారిని నాశనం చేసే విధంగా వక్రమార్గాన నడిపిస్తారు (యెషయా 9:14), అయితే జ్ఞాపకం పెట్టుకోవలసిందేమనగా దేవుడు సార్వభౌముడు నియంత్రణలో ఉన్నాడు. దేవుని అనుమతి లేకుండా వారు ఏమియు చేయలేరు (యోబు 1:6-12).

**భౌతికంగా వారు సహజాతీత శక్తిని ఇవ్వగలరు (**మార్కు 5:4), వ్యధకు గురిచేయగలరు (ప్రకటన 9:5, 10) ఉద్వేగ పరంగా బాధపెట్టగలరు (1 సమూ 16:14-23), అద్భుతాలు చేయగలరు (ప్రకటన 16:14-14; 13:12-15); రోగాలపాలు చేయగలరు (మత్తయి 9:33; లూకా 3:11;16). ప్రజలలో నివాసం చేయగలరు (మత్తయి 8:28-34), జంతువులలో కూడా నివాసం చేయగలరు ( మత్తయి 8:31-32)

**ఉద్వేగపరంగా వేదనకు గురిచేయగలరు** (1 సమూ 16:14-23); భయాన్ని పుట్టించగలరు ( 1సమూ 18:12; 15; 2 కొరింథీ 11:4; 2 తిమోతి 1:7; రోమా 8:15; యోబు 4:14-15), కోపాన్ని రేపగలరు ( 1సమూ 18:10-11). అసూయను పుట్టించగలరు ( 1సమూ 18:10-15) మనస్సాక్షిని కఠిన పరచగలరు ( 1 తిమోతి 4:2),

**లైంగిక అనైతికతకు నడిపిస్తారు** (ప్రకటన 9:21-22; 2 తిమోతి 3:1-9; 1తిమోతి 4:2-3) మరియు అన్ని రకాలైన అపవిత్రతకు కారణమౌతారు (జెకర్యా 13:2)

**మానసికంగా వారు బంధకాలను సృష్టిస్తారు** ( 2కొరింథీ 11:4); మనసును ప్రభావితం చేయగలరు ( ఆది 3:15; ఎఫెసీ 6:10-20; 2 కొరింథీ 4:4; కొలొ 1:13); మనస్సును నియంత్రించగలరు (1 కొరింథీ 10:20; 2 కొరింథీ 4:4) మరియు ప్రజలను మోసంచేసి మభ్యపెట్టి అబద్ధంలోకి నెట్టివేయగలరు (1 తిమోతి 4:1,6; 1రాజులు 22:22-23; 2 దిన 18:20-23).

**మతపరంగా వారు అబద్ధ సిద్ధాంతాలను వ్యాప్తి చేస్తారు** ( 1యోహాను 4:1-3; 1తిమోతి 4:1; 1 రాజులు 22:22; ప్రకటన 16:13) సత్యానికి నకిలీలను పుట్టించగలరు ( 2 కొరింథీ 10:20-21), వేషధారణను ప్రోత్సాహిస్తారు ( 1తిమోతి 4:2) క్రియల ద్వారా రక్షణ సిద్ధాంతాన్ని బోధిస్తారు (1 తిమోతి 4:3), అబద్ధ బోధకులను, ప్రవక్తలను వాడుకుంటారు ( 1యోహాను 4:1; 1 రాజులు 22:22-23; 2 దిన 18: 20-23) జ్యోతిశ్యాన్ని, మంత్ర తంత్రాలను ప్రోత్సహిస్తారు (16:16-18) విగ్రహాల ఆరాధనను స్వీకరిస్తూ విగ్రహారాధనను వ్యాప్తి చేస్తారు (లేవి 17:7; ద్వితియో 32: 17; కీర్తన 106:37; ప్రకటన 9:20; హోషెయా4:10-12; 5:4; అపొ. కా. 16:16; 1 కొరింథీ 10:20).

**దురాత్మలు విశ్వాసులకు వ్యతిరేకంగా పనిచేస్తాయి**: దేవుని పరిపూర్ణ చిత్తాన్ని నెరవేర్చకుండా విశ్వాసులను ఆటంక పరచుట ద్వారా దురాత్మలను విశ్వాసులకు వ్యతిరేకంగా పనిచేస్తాయి ( అపొ.కా. 16:16-18); దేవుని అనుసరించువారికి అడ్డంకి కలిగించుట ద్వారా (1 థెస్స 2:18; రోమా 15:22), ఇతర విశ్వాసులను దారి తప్పించుట ద్వారా (మత్తయి 16:22-23), అసూయ, గర్వం , విభజనలను సంఘంలో కలిగించుట ద్వారా (యాకోబు 3:13-16). విశ్వాసులు దేవుని కొరకు కాక తమ కొరకే జీవించునట్లు ప్రేరేపిస్తారు (1 తిమోతి 4:1), శారీరకంగా బాధను కలిగించవచ్చును (2 కొరింథీ 12:7) మన మీదే మనం నమ్మకం కలిగి జీవించేలా చేయగలవు ( 2తిమోతి 3:5) యేసు రెండవ రాకడ దగ్గరపడుతున్నా కొద్ది ఈ రకమైన చేష్టలు పెచ్చుమీరుతూ ఉంటాయి.

## 3. థెస్సలోనీయులకు వ్రాసిన రెండవ పత్రిక

మొదటి పత్రిక అనంతరం పౌలు థెస్సలోనికయలో వున్న విశ్వాసులకు రెండవ పత్రికను వ్రాశాడు. దేవుని ప్రజలను మరియు దేవుని రాజ్యాన్ని నాశనం చేయుటకు అంత్య క్రీస్తును సాతాను వాడుకుంటాడని విశ్వాసులను హెచ్చరిస్తూ ఈ పత్రికను వ్రాశాడు ( 2థెస్స 2:1-12). యేసు రెండవ రాకడ దగ్గరపడుచున్నా కొద్ది చేయవలసిన నష్టాన్ని చేయుటకు సాతాను శాయ శక్తుల ప్రయత్నం చేస్తాడు అని పౌలుకు తెలుసు.

## 4. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక

రెండవ మిషనరీ ప్రయాణాన్ని ముగించిన తరువాత, పౌలు కొంత కాలం గడుపుటకు అంతి యొకయకు వెళ్లెను. ఆ తరువాత మూడవ మిషనరీ ప్రయాణానికి బయలు దేరాడు. ఈ సమయంలో సమస్యలలో కూరుకొని పోయిన కొరింథీ సంఘానికి పత్రికను వ్రాసాడు. కొరింథీ సంఘంలోవున్న విశ్వాసులు అవిశ్వాసుల వలె ఆలోచన చేస్తూ జీవిస్తున్నారు. గర్వం, అనైతికత, స్వార్థం, అసూయ సంఘంలో విచ్చల విడిగా కనబడుచుండెను. పౌలు వారికి కనీసం నాలుగు పత్రికలను వ్రాశాడు గాని నూతన నిబంధనలో కేవలం రెండింటినే చేర్చేలా దేవుడు ప్రేరేపించాడు.

**పాప క్రమశిక్షణ:** ఒక వ్యక్తి తన తండ్రి భార్యతో కలిసి జీవిస్తుండెను. ఇలాంటి విశాల దృక్పథం కలిగి వున్నందుకు ప్రజలు గర్విస్తుండిరి (1 కొరింథీ 5:1-2) సంఘ సహవాసం ద్వారా లభ్యమైయ్యే ప్రయోజనాలు అతనికి దక్కకుండా అతనిని సంఘం నుండి బహిష్కరించాలని పౌలు చెబుతున్నాడు, అది ఎంత తీవ్రమైన పాపమో, ఇతరులు అలాంటి పని చేయకుండా ఉండేలా ఆ విధంగా వ్యవహరించాలని వ్రాశాడు (1 కొరింథీ 5: 3-5). "అట్టి వానిని సాతానుకు అప్పగించవలెను" (5:5). ఎందుకంటె శరీరేచ్ఛలు నశించుటకు. సాతాను లోక వ్యవస్థ అతనికి పనికి రాదు, సంఘం ద్వారా లభించే ప్రయోజనాన్ని అతడు దూరం చేసుకుంటున్నాడు గనుక వాడు తప్పు తెలుసుకొని పశ్చాత్తాప పడి తిరిగి వచ్చేలా ఈ బహిష్కరణ ఉపయోగపడుతుంది. ఇక్కడ నిత్య రక్షణకు భంగం కలుగదు గాని అనుదిన సహవాసం మరియు నిత్య ప్రతిఫలం పోగొట్టుకుంటాడు. దేవుని సంరక్షణ లేకపోతే దురాత్మల దాడినుండి మనకు మనం కాపాడుకోలేము. ఇదే విషయాన్ని 1 తిమోతి 1:18-0 లో చూస్తాం.

**లైంగిక సంబంధం ఏకత్వాన్ని ఇస్తుంది:** విశ్వాసికి యేసుకు మధ్యవున్న ఏకత్వాన్ని చూపించుటకు దేవుడు లైంగిక కలయికను సృష్టించాడు (ఎఫెసీ 5:25-32). ఈ లైంగిక మాదిరిని మరి విశేషంగా భార్యభర్తల మధ్యవున్న సంబంధాన్ని నాశనం చేయుటకు సాతాను శాయశక్తుల ప్రయత్నం చేస్తున్నాడు.

**నేటి పాఠం:** మానవ లైంగికత ఒక్క శక్తి సాతానుకు తెలుసు, అందుకే వారి పాపాన్ని బట్టి వారి మీద అధికారం చెలాయించుటకు ప్రయత్నం చేస్తుంటాడు (ఎఫెసీ 5:3-6; 1కొరింథీ 6:13-20; ప్రకటన 2:14; 29-21). దురాత్మలు ఇరువురిలో ఒక వ్యక్తిలో ప్రవేశించగలిగితే, ఆ వ్యక్తి ద్వారా భాగస్వామిలోకి దురాత్మలు ప్రవేశించగలవు. వారివురి మధ్య వివాహ బంధమే ఉండాల్సిన అవసరం లేదు, ప్రేమ సంబంధం కావలసిన అవసరం లేదు. వ్యభిచారిణితో లైంగిక సంబంధం కలిగివున్న సరే (1కొరింథీ 6:16), కాబట్టి వివాహానికి ముందుగాని లేదా వివాహేతర లైంగిక సంబంధంగాని ఉంటే నేరుగా దురాత్మలకు ద్వారం తెరచినట్లే. నీవు ఎవరితోనైతే అనైతిక లైంగిక సంబంధాన్ని కలిగివున్నావో ఆ వ్యక్తి దురాత్మల బారినపడినట్లయితే ఆ వ్యక్తి ద్వారా ఆ దురాత్మ నిన్ను చేరుకుంటుంది. అది ఆధ్యాత్మిక ఏయిడ్స్ వ్యాధిలాగా సోకుతుంది. అయితే దానికి నిరోధకం లేదు సురక్షితమైన సెక్స్ లాంటిది ఏమి లేదు.

విడుదలకోసం ప్రయత్నం చేస్తున్నప్పుడు నీలో గాని నీవు ఎవరికైతే విడుదల కల్గించాలనుకుంటున్నావో ఆ వ్యక్తిలో గాని ఎలాంటి పాపం లేకుండా చూసుకోవాలి. వెంటనే లైంగిక పాపాన్ని ఒప్పుకోని విడిచిపెట్టాలి, యేసు రక్తం క్రిందికి తీసుకొని రావాలి. యేసు నామంలో దురాత్మను వెళ్లిపొమ్మని గద్దించి తిరిగి రాకూడదని ఆజ్ఞాపించాలి. ఆయన సన్నిధితో నింపమని దేవుని కోరాలి మరియు ఆయన కనికరాన్ని బట్టి కృతజ్ఞతలు చెల్లించాలి.

**నేటి పాఠం:** శారీరకంగా దగ్గరగా ఉండడం అదే విధంగా మానసికంగా అన్యోన్యంగా ఉండడం కూడా దురాత్మల ప్రవేశానికి దారి తీస్తుంది. గతంలో వున్న ఆత్మ బంధం కూడా దురాత్మల ప్రవేశానికి అనుకూల పరచును. లైంగిక కలయిక ద్వారా ఒక వ్యక్తినుండి మరో వ్యక్తిలోకి ప్రవేశించగలవు. అదే మాదిరి మానసిక కలయిక ద్వారా కూడా. శరీరం ఎలాగో ఆత్మ బంధం కూడా అలాగే దురాత్మల ప్రవేశానికి అనుకూలమే. ఒకరి మీద పూర్తిగా నమ్మికయుంచినప్పుడు బంధం ఏర్పడుతుంది. తల్లిదండ్రుల మధ్య, పిల్లల మధ్య, దైవ భక్తిగల విశ్వాసుల మధ్య బంధం మంచిదే, అవసరమే గాని దురాత్మల బారిన పడిన వారితో అయితే ప్రమాదమే (2 కొరింథీ 6:14-16). ఆత్మలు బంధింపబడతాయి, ఇలాంటివి గతంలో వుంటే వెంటనే ఒప్పుకొని యేసు నామంలో త్రెంచుకోవాలి.

**భాషలతో మాటలాడుట:** రక్షింపబడక ముందు కొరింథీ విశ్వాసులు ఆర్తెమీదేవి శక్తితో అనేక సోదెలు, ప్రవచనాలు శాపాలు, కొలువులు, ఉచ్ఛాటనలు, ప్రత్యక్షతలు కలిగివుండేవారు. మరింత సమాచారం కోసం 9. ఎఫెసీలో పౌలు (అపొ. కా. 19) చూడండి. వారి అన్యదేవతారాధనలో ఇవన్నియు క్రమంగా జరుగుచుండేవి. సంఘంలో కూడా ఈ విధంగానే జరుగుచుండెను. గతంలో దురాత్మల ప్రభావం వలన పలికే మాటలకు విశ్వాసులు పరిశుద్ధాత్మ ప్రభావంతో పలికే భాషలకు తేడాను వారు ఎరుగక యుండురి ( 1 కొరింథీ 12:1-3). వారికి తెలియకుండానే దేవ దూషణ చేయుచుండిరి, పరిశుద్ధాత్ముడు పలికించినవి కావనుకోండి! పౌలు 1కొరింథ్ 12-14 మూడు అధ్యాయాలలో "భాషలు" మాటలాడుటకు స్థలము, ఉద్దేశము మరియు పరిమితులను గురించి వివరించాడు.

**నేటి పాఠం:** నేడు మనలను దేవుడు భాషలలో మాటలాడాలను కోరుతున్నాడా? భాషలు పరిశుద్ధాత్మ ద్వారానా? లేదా దురాత్మల ప్రభావం వలననా? లేదా రెండింటి వలననా? ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమైన వారు భాషల గురించి సరైన వివరాలు తెలుసోవలసిన అవసరం ఉంది

**రక్షింపబడినప్పుడు ప్రతి విశ్వాసి పరిశుద్ధాత్మచే ఇంపబడతాడు అని బైబిలు చెబుతుంది ( 1కొరింథీ 10:1; 12:3; 6:19; ఎఫెసీ 4:5; రోమా 5:5)**. వారిలో పరిశుద్ధాత్ముడు నివాసం చేయకుండా ఎవరుకూడా రక్షింపబడలేదు (యోహాను 7:37-39 ; 14:16-17; 1కొరింథీ 6:19-20). అప్పటి నుండి పరిశుద్ధాత్మను ఎక్కువగా పొందడం కాదు పరిశుద్ధాత్మకు ఎక్కువగా మనం విధేయులమై ఉండడం ముఖ్యం. మనం పరిశుద్ధ జీవితం జీవించుటకు ఆయనకు సంపూర్ణంగా సమర్పించుకుంటే ఆయన మనలను నింపి మన ద్వారా పని చేస్తాడు.

విశ్వాసులైన వారి మీదికి పరిశుద్ధాత్ముడు దిగివచ్చిన సందర్భాలను అపో. కా. 2, 8, 10 మరియు 19లో గలవు. అపో. కా. 2 లో ఒక సారి జరిగినది మళ్లి మళ్లి జరిగేది కాదు అపో. కా. 2, 8, 10 మరియు 19లో కూడా జరుగలేదు. త్రిత్వంలో రెండవ వ్యక్తి ఏ విధంగానైతే ఒకేసారి కన్య గర్భం ద్వారా పశువుల తొట్టిలో ఈ లోకంలోకి ప్రవేశించాడో ఆ విధంగానే త్రిత్వంలోని మూడవ వ్యక్తి కూడా విశిష్టంగా, ఒక్కసారి 2వ అధ్యాయంలో ఈ లోకంలోకి వచ్చాడు. యేసు పునరుత్థానం తరువాత ఆయన భూమ్మీద అగుపడినప్పుడు పత్మాసు ద్వీపంలో యోహాను లేదా ఇతర చోట పౌలుకు, యేసు కన్యక, పశువుల పాక ద్వారా ప్రవేశించలేదు. అలాగే అపో. కా. 2లో జరిగినట్లు మళ్లీ జరుగదు.

అపో. కా. 2 పాతనిబంధన కాలంలో పరిశుద్ధాత్ముడు తాత్కాలికంగా దిగివచ్చి వెళ్లిపోయేవాడు అది ధర్మశాస్త్ర కాలం, నూతన నిబంధనలో కృపాయుగంలో పరిశుద్ధాత్ముడు దిగివచ్చి విశ్వాసి హృదయంలో శాశ్వతంగా నివాసం చేస్తాడు. అపొస్తలులు యేసు మాటలను అంగీకరించారు పాత నిబంధన ప్రకారం రక్షింపబడ్డారు, క్రొత్త నిబంధన ఆరంభమైనప్పుడు పరిశుద్ధాత్మను ముందుగా స్వీకరించింది వారే. ఆ ప్రక్రియ తిరిగి జరుగదు. అపో.కా. 8 అధ్యాయంలో సగం యూదులు, సగం అన్యులైన విశ్వాసులకు జరిగింది కూడా ఇదే. అపో. కా. 10 లో పాలస్తీనాలో అన్యులైన విశ్వాసులకు జరిగింది. అపో. కా. 19 లో పాలస్తీనా బయట అన్యులైన విశ్వాసులకు జరిగింది. యూదులు మరియు అన్యులు ఒకే శరీరంలో పమానులు, వారికి పరిశుద్ధాత్మను గురించి ఒకే రీతిగా జరిగింది అని అపో.కా. 2లో చూస్తాము. ప్రతి సంఘటన పాతనిబంధన ధర్మశాస్త్రము నుండి క్రొత్త నిబంధన కృపకు మారే క్రమంలో జరిగిన ప్రక్రియ. మార్పు జరిగినదని ఆ విశ్వాసులు కూడా అంగీకింపబడ్డారు అని చూపించుటకు కచ్చితమైన మార్పు జరిగినదని చూపించడం. అయితే అపో.కా.2 పునరావృతం కాదు. మిగతా వారంతా రక్షింపబడే సమయంలో పరిశుద్ధాత్మను పొందుకున్నారు.

**భాషలు మాటలాడడం పరిశుద్ధాత్మ బాప్తిస్మమునకు ఋజువు కాదు.** అనేకులు పరిశుద్ధాత్మను పొందుకున్నారు గాని అందరు భాషలలో మాటలాడలేదు : పెంతుకొస్తునాడు 3000 మంది (అపో.కా. 2:38-41). ఆదిమ సంఘ విశ్వాసులు (అపో. కా. 4:31), సమరయులు (అపో. కా. 8:14-17), పౌలు (అపో. కా. 9:17-18), బాప్తిస్మ మిచ్చు యోహాను (లూకా 1:15-16),యేసు (లూకా 2:21-22; 4:1, 14,18, 21) మరియు అనేకులు (అపో. కా. 4:8, 31; 6:5; 7:55; 11:24; 13:9; 52). తీతులో లేదా తిమోతిలో నాయకుని లక్షణాలలో భాషలలో మాటలాడుట గురించి పేర్కొనబడలేదు. పరిశుద్ధాత్మ నివాసానికి విధేయతే ఋజువు గాని భాషలలో మాటలాడడం ఋజువు కాదని బైబిలు స్పష్టం చేస్తుంది (ఎఫెసీ 5:18).

అపో. కా.లు మరియు కొరింథీలోని భాషలు ఒకే రీతిగా ఉన్నవి. విదేశీ భాషను మాటలాడుటను "గ్లోషియా " అనే గ్రీకు పదాన్ని వాడారు. దాని అర్థం భాషను మాటలాడుట (అపో. కా. 2:6-1) అలాగే కొరింథీలో కూడాను ( 1కొరింథీ 14:21 ; 12:10). అపో. కా. లో ఇంతకు ముందు మాటలాడని భాషలో మాటలాడడం శ్రోతలు విన్నారు.. కొరింథీయుల విషయంలోకూడా అదే జరిగింది. కేవలం వారి పేరును మాత్రం ప్రస్తావించడం జరిగింది. అది శారీర సంబంధంగా వ్యవహరించడం మూలానా అనేక సంస్కరణలు అవసరమై ఉండెను ( 1 కొరింథీ 3:1-3).

**భాషల ఉద్దేశం:** దేవుని ఉగ్రత వారి మీద వున్నదని యూదులకు చూపించుటకు. వారు దేవుని సందేశాన్ని అన్యజనులకు పంచాల్సి ఉండెను గాని వారు ఆ విషయంలో విఫలమైయ్యారు. అన్యజనులకు వారి భాషలోనే దేవుడు వారికి తన వాక్యాన్ని

తీసుకొని వచ్చుట ద్వారా ఆయన వారికి తీర్పుతీర్చుచున్నాడు. యెషయా 28:9-12; 33:19; ద్వితియో 28:49 మరియు యిర్మి యా 5:15లో ఈ విషయం ప్రవచింపబడెను. భాషలు ఈ ప్రవచనాల నెరవేర్పుగా పౌలు చెప్పెను. ( 1కొరింథీ 14:21-22) యూదులు దేవుని సూచనలను గమనించి పశ్చాత్తాప పడనందున యెరూషలేము ధ్వసంచేయబడినప్పుడు దేవుని తీర్పు వారి మీదికి క్రీ.శ. 70లో వచ్చెను. క్రీ. శ. 70 తరువాత ఆదిమ సంఘంలో భాషల ప్రస్తావన లేదు. సూచనలు సంఘటనల ముందు జరిగినవి గాని తరువాత కాదు. భాషలు నిలిచి పోవునని పౌలు చెప్పెను (1 కొరింథీ 13:8-12) పావో అనే గ్రీకు పదం వాడబ డింది దాని అర్థం వాటికవే ఆగిపోతాయి తరిగి మొదలు కావు. చరిత్రలో అప్పుడప్పుడు అక్కడక్కడ భాషలు మాటలాడు సందర్భా ఆలుజరిగినట్లు చెప్పబడినవి. భాలు నిలిచిపోయాయి అనునది వాస్తవం. మళ్లీ భాలు పునప్రారంభ మవుతాయని చెప్పుటకు సూచ నలు లేవు. ఎందుకంటె భాషలు ఉద్దేశము నెరవేరింది. శ్రమల అనంతరం పరిశుద్ధాతంమ తిరిగిరావడాన్ని గురించి యోవేలు 2 వ అధ్యాయంలో చెప్పబడింది గాని భాషలలో వారు మాటలాడుతారని మాత్రం ప్రస్తావించబడలేదు.

భాషల వివరణ వరం గురించి ఏమిటి? వివరణ అనగా గ్రీకు భాలషలో వాడబడిన పదానికి అర్థం అనువాదం- ఒక భాషలోనుండి ఇంకో భాషలోనికి తర్జుమా చేయడము. యూదులకు దేవుని తీర్పును చూపించుటకు అన్యభాషలను వాడెను. యూదులు వ్యాప్తిచేయవలసిన దేవుని సువార్త . తెలియని భాషలో మాటలాడుట వలన ప్రయోజనం ఉండదు గదా, వివరణ వరాన్ని వాడుటకు అనువాదకుడు ఉండాలి అని పౌలు చెబుతున్నాడు (1 కొరింథీ 14:26-28). బలహీనులు, మంద బుద్ధిగల కొరింథీ విశ్వాసులకు ఇది అవసరం ( 1 కొరింథీ 14: 26-28), వారు దేవుని సత్యాన్ని ఎరుగని వారు (12:13). ఈ వరం అంత ప్రాముఖ్యమైనది కాదు గనకు అంత ప్రాధాన్యత నియ్యనవసరం లేదు (1 కొరింథీ 14:4) పౌలు ఒక్కసారి మాత్రమే యూ దుల సమాజమందిరంలో భాషతో మాటలాడెను (14:39)..

ఇదే ప్రమాణాన్ని భాషల విషయంలో అన్వయిస్తే (యూదులకు దేవుని తీర్పును చూపించుటకు) అప్పుడు జరిగిన దానికి ఇప్పుడు జరుగుచున్న దానికి పొంతన లేదు.

భాషలు పరలోక భాషలు కావు. అవి తెలిసిన భాషలే అని గ్రాకు పదం వివరిస్తుంది (అపొ. కా. 2:6-11; 1 కొరింథీ 14:21; 12:10) మూల్గుకు భాషలకు తేడా ఉంది ( రోమా 8:26), ఉచ్చరింప శక్యము కాని మూల్గులతో అని వ్రాయబడింది. దేవదూతల భాష (1 కొరింథీ 13:1) అనే మాట కొండలను కదిలించగల విశ్వాసం అని చెప్పినట్లు ఉజ్జాయింపుగా వాడబడిందే గాని అలాంటిదేమి లేదు. మరో విషయం, దేవ దూతలు మనుష్యులతో మాటలాడినప్పుడు వారికి తెలిసిన భాషలో వారు మాట లాడారు.

**భాషలు వ్యక్తిగత ప్రార్థన భాషలు కావు:** కృఫావరాలన్నియు స్వార్థ ప్రయోజనాల నిమిత్తం కాదు సంఘంయొక్క క్షేమాభి వృద్ధి కోసమే ఇవ్వబడినవి (1 కొరింథీ 2:7; 12, 14: 19, 27). అందుకే కొరింథీలో వివరించేవాడు అవసరమై ఉండెను (1 కొ రింథీ 14:26-28). బైబిలులో భాషల వరం ఇవ్వబడిన ప్రతిసారి, గుంపులకే ఇవ్వబడింది గాని వ్యక్తులకు ఇవ్వబడలేదు. భాషలు మాటలాడే వ్యక్తిచే నియంత్రించబడాలి, అంతేగాని ఇచ్ఛల విడిగా వాగకూడదు ( 1 కొరింథీ 14: 28-33) అంతేగాక భాషలు అవిశ్వాసులకే గాని విశ్వాసులకు సూచన కాదు (1 కొరింథీ 14:22) మనకు అర్థంకాని మాటలను మాటలాడకూడదని యేసు తానే స్వయంగా చెప్పెను ( మత్తయి 6:7). ప్రార్థన భాషలలో చేసినా తాను పలికిన మాటల అర్థం తనకు తెలుసు అని పౌలు వివరించాడు ( 1 కొరింథీ 14:15).ప్రార్థన ఎలాగు చేయాలో నేర్పమని అడిగినప్పుడు ప్రభువు ప్రార్థనను నేర్పించాడే గాని భాష లను కాదు.

**నేడు భాషలలో మాటలాడుట వలన అపాయాలు:** సాతాను నకిలీ భాషలతో మాటలాడగలడు అని పౌలు హెచ్చరిస్తున్నా డు (1 కొరింథీ 2-3) నేడు అనేక మతశాఖలలో మతాలలో ఉన్నట్లు. భాషలలో మాటలాడుట స్వార్థపూరితమైనది గనుక అది వ రాలలో తక్కువ ప్రాధాన్యత గలది ( 1కొరింథీ 14:4). అంతేగాక ఉద్వేగాల మీద ఎక్కువగా ఆధారపడినది గనుక మనుష్యుల ను ప్రక్కత్రోవ పట్టించగలదు. ( 2 కొరింథీ 6:11-12; రోమా 16:17-18). అర్థవంతంగా ప్రార్థించాలి అని మనకు చెప్పబడిం ది ( 1కొరింథీ 14:13-17), మనకివ్వబడిన కృపావరాలను నియంత్రణలో ఉంచుకోవాలి ( 1కొరింథీ 14: 28-40). ఎవరి కి ఏ వరం ఇవ్వాలో దేవుడు తన ఇష్టప్రకారం నిర్ణయిస్తాడు (1 కొరింథీ 12:7,11,18,28) ఫలాన వరం కావాలని మనం

కోరుకో కూడదు ( 1 కొరింథీ 12:31; 14:1-4). ఆధ్యాత్మికతకు భాషలు మాటలాడడం ప్రత్యమ్నాయం కాగలదు ( 1 కొరింథీ 14: 26-28) దేవుడు తమను ప్రేమిస్తున్నాడని, అంగీకరిస్తున్నాడు గనుకే తమకు భాషలు మాటలాడే వరాన్ని ఇచ్చిడని తప్పుడు భద్రతా భావనను కల్గించే ప్రమాదం ఉంది. భాషలు మాలటాడే వారిలో చాలా మంది నిత్య రక్షణ భద్రతను నమ్మరు, అందుకే భాలు మాటలాడితే తప్ప రక్షింపబడలేదు అని భావిస్తారు. మన విశ్వాసం సిలువ మీద యేసు సాధించిన దాని మీద ఉండాలే గాని భాషలు మాటలాడే మన సామార్థ్యము మీద ఉండకూడదు. ఈ వరం లేని వారు గ్రూపులో కలిసి పోకుండా ఇబ్బంది పడే ప్రమాదం ఉంది.

**భాషలలో మాటలాడుట వలన కలిగే మరో అపాయం,** పౌలు అంత ప్రాధాన్యతగల్గిన వరం కాదని పౌలు చెబుతున్నప్ప టికీ, నేడు దేవుడు బైబిలులో చెన్నే విషయాలకంటె అతి ప్రాముఖ్యమైనదిగా హెచ్చించబడినది (1 కొరింథీ 14:1-25).“ భాషల వివరణ” మరియు “ప్రవచన వరం” విషయంలో కూడా ఇలాగే జరుగుచున్నది. వారి మాటలు బైబిలులో వున్న దేవుని వాక్య మునకంటె ఎక్కువ ప్రాధాన్యతను సంతరించు కుంటుంది. ఇది శత్రువు యొక్క కుట్ర, లేఖనాలే అన్నింటికంటె అధికారికమైనవి (ప్రకటన 22:18-19).

భాషల విషయాలలో అనుభవం కలిగిన వారు చెప్పిందేమిటంటే ఈ దయ్యాలు మిగతా దయ్యాలను ఆహ్వానించు కుంటూ ద్వారపాకలులుగా వ్యవహరిస్తారు. అంతే గాక తిరిగి వెళ్లకుండా ఆపుతారు. భాషలు మాటలాడు వారు సహితం నకిలీ భాషలు మాటలాడు వారు కూడా ఉన్నారని ఒప్పుకుంటారు.

## 5. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక

నూతన నిబంధనలో పౌలు చేత వ్రాయబడిన మరో గ్రంథం కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక. సాతాను తంత్ర ములను మనము ఎరుగని వారము కాము ( 2 కొరింథీ 2:11) అని పౌలు విశ్వాసులను హెచ్చరిస్తున్నాడు. తన తండ్రి భార్యతో కలిసి జీవిస్తున్న వ్యక్తిని సంఘ సహవాసం నుండి బహిష్కరించబడెను (1 కొరింథీ 5:1-5). తరువాత పశ్చాత్తాపపడి సహవాసం లో పునరుద్దరించబడెను ( 2 కొరింథీ 2:5-6) ఆ వ్యక్తిని క్షమించమని ప్రేమతో అతనిని చేర్చుకోవాలని పౌలు వారిని ప్రోత్సాహి ంచెను ( 2 కొరింథీ 2:7-10). క్షమించక పోతే సాతాను దానిని అతనికి వ్యతిరేకంగా వాడుకుంటాడు అని పౌలు చెబుతున్నాడు ( 2 కొరింథీ 2:11)

**నేటి పాఠం:** నేడు చాలా మంది విశ్వాసులు ఆధ్యాత్మిక పోరాటం గురించి తెలియక ఉన్నారు. సాతాను దాడులకు విశ్వా సులు అతీతులు అని భావిస్తున్నారు మరికొందరు అసు ఆధ్యాత్మిక పోరాటం అనేది లేదని కొట్టిపారేస్తున్నారు. మన ధళాధిపతి సమకూర్చే ఆయుధాలను సరిగ్గా ఉపయోగించుకొనేలా మనం శిక్షణ పొందిన సైనికుల వలె ఉండాలి, అప్పుడే మనలను నాశనం చేయాలని చూసే శత్రువులను మట్టి కరిపించగలము. లేక పోతే ఇబ్బందులో పడిపోతాము. ఆధ్యాత్మిక పోరాటాన్ని నేర్చుకొను ము, ఇతరులకు నేర్పించుము, అవసరమైనప్పుడు దానిని వాడుకొనుము.

**నేటి పాఠం:** క్షమించలేకపోతే సాతాను వారి మాద దాడిచేయుటకు అవకాశంగా భావించవచ్చునని పౌలు వారిని హెచ్చ రిస్తున్నాడు. దురాత్మలబారిన పడుటకు ముఖ్యమైన కారణము ఒప్పుకొనని కోపము. కోపమనగా క్షమించలేక పోవడం, చేదు, ద్వేషం అసూయ, విమర్శ, చెవులుకొరకడం- లేనిపోనివి కల్పించి చెప్పడంల్లాంటివి. ఇల్లాంటివి అపవాదికి చోటిస్తాయని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 4:26-27). ఒకరినొకరు క్షమించుకోకపోతే సాతాను వారిని వెంటాడుతాడని కొరింథీలోవున్న విశ్వాసులకు చెబుతున్నాడు ( 2 కొరింథీ 2:10-11)ఇతరులను క్షమించనివారిని దురాత్మలకు అప్పగిస్తారని వారు పశ్చాత్తాపపడేలా వీరిని హిసింస్తారని యేసు చెప్పెను (మత్తయి 6:14-15; 18:34) కోపము తల్లిదండ్రులమీదను, వారిమీద వారికే లేదా దేవుని మీదను ఉండవచ్చును. కోపాన్ని పూర్తిగా ఒప్పుకోనంత, యేసు రక్తం క్రిందికి తీసుకొని రానంత వరకు దురాత్మలబారినుండి విడుదల కలుగదు.ప్రజలకు సలహాలిచ్చి, విడుదలకోసం ప్రార్థనచేయక ముందు చేయవలసింది ఇదే - వారి కోపాన్ని ఒప్పుకోవాలి. ఈ విషయాన్ని అంత తేలకగా తీసుకోవద్దు. దీనిని దాటి ముందుకు వెళ్లవద్దు.కోపాన్ని చూపించమని, క్షమాపణ కోసం సమయాన్ని గడపడం వృథాకాదు. (మరింత సమాచారం కోస& 7. ఎఫెసీయులకు చదవండి)

**సువార్త సత్యాన్ని చూడకుండునట్లు సాతాను అవిశ్వాసులను బంధిస్తాడు:** "దేవుని స్వరూపియైయున్న క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము వారికి ప్రకాశింపకుండు నిమిత్తము, ఈ యుగసంబంధమైన దేవత అవిశ్వాసులైన వారి మనోనేత్ర ములకు గ్రుడ్డితనము కలుగజేసెను" ( 2 కొరింథీ 4:3-4). సాతాను రాజ్యాన్ని మరియు సైనానన్ని వడి దేవుని రాజ్యంలోనికి మరియు ఆయన సైన్యంలోనకి మారుకుండ చేయుటకు సాతాను శాయశక్తుల ప్రయత్నిస్తూనే ఉంటాడు.

**నేటిపాఠం:** సాతాను మూడు స్థాయిలలో పోరాటం చేస్తాడు: విశ్వంతరాలలో పోరాటం: 1) పరలోకంలో సాతాను అతని అనుచరులు దేవునితో పోరాటం చేస్తారు (దానియేలు 10:1-14). భూమ్మీద విశ్వాసుకు వ్యతిరేకంగా (ఎఫెసీ 6:10-12).

2) దేవుని రాజ్యంలో ప్రవేశింపకుండా తన రాజ్యంలోనే బంధీలుగా ఉంచుకొనుటకు అవిశ్వాసులతో చేసే పోరాటం (అపొ. కా. 26:18). భూమ్మీద మనం చేసే యుద్ధం పరలోకంలో జరిగే యుద్ధంతో పోల్చితే వాస్తవానికి అంత తీవ్రమైనది కాదు అయితే జ్ఞాపకం పెట్టుకోవలసినదేమిటంటే నీవు పోరాడునప్పుడు కేవలం నీ ఒక్కడివే పోరాడుట లేదు దేవదూతలు నీ పక్షాన పోరాటం చేస్తున్నారు కాబట్టి నీవు గెలువబోవుచున్నావు గనుక మధ్యలో విరమించ కూడదు.

**నేటి పాఠం:** అవిశ్వాసులందరు సాతాను పిల్లలే (1 యోహాను 3:3-10; మత్తయి 13:37-39; యోహాను 8:44; వారంత సాతాను రాజ్యంలో ఉన్నారు.(కొలొ 1:12-14). వారంతా సాతానుచే బంధింపబడ్డారు మరియు గ్రుడ్డితనంతో ఉన్నారు ( అపొ. కా. 26:18; 2 కొరింథీ 4:3-4; 3: 14-15). వారంతా సాతాను ఆధీనంలో ఉన్నారు ( 1యోహాను 5:19). వారంతా సాతానుకు చెందినవారు (మత్తయి 12:22-29) వారు సాతాను నియంత్రణలోవున్న లోక వ్యవస్థకు దాసులుగా ఉన్నారు (యోహాను 12:31; 14:30; 16:11, 1యోహాను 5:19) శత్రువు భూభాగంలో నివాసం చేస్తున్న కొద్దిమందితో కూడిన గుంపు విశ్వాసులది వారు బంధింపబడిన వారికి విడుదల కలుగజేయాలని ప్రయత్నిస్తున్నారు. క్రీస్తులో వారు విడుదల పొందవచ్చునని చెబుతున్నారు. ఈలోగా మనలను వ్యరేకించే వారు మనలోవున్న వెలుగును ప్రకాశింపకుండా చేయుటకు, వారికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటం బలహీన పరచుటకు శాయశక్తుల ప్రయత్నిస్తూ ఉంటారు. మనం పోరాటంలో ఉన్నాము ఇది మన పరిస్థితి. తటస్థం గా ఎవరూ ఉండలేరు ఏదో ఒక గుంపులో చేరిపోవాలి. యేసుకు తమ జీవితాను అప్పగింపని వారు అంధకారబంధంలో వుండి, తీర్పుకోసం ఎదురుచూస్తున్నారు (యోహాను 3:16-21) వారిలో ప్రతి ఒక్కరు మనచే విడిపంపబడాల్సిందే!

**నేటి పాఠం:** అవిశ్వాసులందరు సాతాను స్వాధీనంలో ఉన్నందున వారంతా దురాత్మలచే పీడింపబడుచున్నట్లా? వారందరి జీవితాలలో దురాత్మలు ప్రవేశింపక పోవచ్చును గాని ఏదో ఒక రోజున ప్రవేశించుటకు అవకాశం ఉంది అందుకే యేసు సంరక్షణ మరియు దేవుని శక్తి వారికి అవసరం ఉంది. మనకున్నట్లే దేవుని స్వరూపం వారికి కూడా ఉంది అయితే వారు స్వచ్ఛందంగా ఎంపిక చేసుకోవలసి ఉంది. ఆ విధంగా వారు దురాత్మల బారినుండి తప్పించుకోగలరు. విశ్వాసి గాని వ్యక్తులకు కౌన్సిలింగ్ చేసేటప్పుడు మనం జాగ్రత్తగా ఉండాలి. అందుకే అవిశ్వాసలుతో విజ్జోడు కాకూడదని పౌలు వ్రాస్తున్నాడు (2 కొరింథీ 6:14-16) కేవలం వివాహం విషయంలోనే కాదు వ్యాపారం విషయంలోను , స్నేహం విషయంలోను, ఆత్మీయ బంధం విషయంలోను వర్తిస్తుంది. దురాత్మలకు దగ్గరగా ఉన్నవారితో విశ్వాసి దగ్గర సంబంధాన్ని కలిగి ఉండకూడదు.

**నేటి పాఠం:** నీవు విశ్వాసివి అయితే నీవు అంధకార సంబంధమైన సాతాను రాజ్యాన్ని విడిపెట్టాలి ( ఎఫెసీ 2: 1-10 ) అతని సైన్యం లో నుండి వైదొలగాలి మరియు దేవుని రాజ్యంలోకి ఆయన సైన్యంలోకి వచ్చి చేరాలి. అయితే అది అంత తేలిక కాదు సాతాను నిన్ను అంత ఈజీగా వదలిపెట్టడు. నీవు అంత తేలికగా తప్పించుకోలేవు (దానియేలు 10:10-21; అపొ. కా. 13:6-12; 19: 11-18) సాతాను నిన్ను పూర్తిగా నాశనం చేయుటకే కంకణం కట్టుకొనియున్నాడు ( ఎఫెసీ 6:10-18) అందుకే నీవు పోరాడుటకు నేర్చుకోవాలి తప్పదు. అంతే కాకుండా మన పాత పాపస్వభావానికి వ్యతిరేకంగా పోరాడాల్సివుంది ( రోమా 7:14-25) కాబట్టి మనం రెండు విధాలుగా పోరాడుచున్నాము : సాతానుతో మరియు మన పాత స్వభావంతో. కొన్ని సార్లు ఒకేసారి రెండు వైపులా మన మీద దాఢి చేస్తాయి అందుకే పోరాటం కష్టతరం అవుతుంది.

**నేటి పాఠం:** గ్రుడ్డివాడు సూర్యోదయాన్ని చూడ లేడు. కారణం సూర్య కాంతి ప్రతిబింబించుట లేదని కాదు గాని ఆ వ్యక్తి చూడలేని తనం. అదే ఆధ్యాత్మిక విషయాలలో కూడా నిజం. సాతాను ఈ లోక వ్యవస్థకు అధిపతి (2 కొరింథీ 4:4) దాని మీద అధికారి (లూకా 4:6) సహజంగానే తన ఆధీనంలో ప్రజలు ఉండాలని కోరుకుంటాడు ఆ విధంగా ఉండేలా చూస్తాడు.

అలా గే మన పాప స్వభావం రక్షింపబడుటకు దేవుని యొద్దకు రాకుండా చేస్తుంది. ఆయన ఆత్మ మనలను ఆయన యొద్దకు నడి పించినందువలననే మనం వచ్చాము ( యోహాను 6:37-46; 15:16;19; ఎఫెసీ 1:3-6, 11; రోమా 9:23; అపొ .కా. 16:13-15). అయినా రక్షింపబడుటకు వచ్చుటకు లేదా దూరమగుటకు స్వేచ్ఛా చిత్తం ఉన్నది ( 1 తిమోతి 2:4; 2 పేతురు 3:9; అపొ. కా. 2:21; యోహాను 3:14-16; నిర్గమ 8:15;32) దేవుని సార్వభౌమత్వం మరియు మానవుని స్వేచ్ఛా చిత్తం రెండు కూడా రక్షింపబడుటకు కీలక పాత్రను పోషిస్తాయి అయితే ఎలాగు అన్నది మానవ మేధస్సుకు గోచరం కాదు (యోహాను 6 :37;44,47,రోమా 9:1-23) దేవుని గురించి ఆయన చేసే కార్యాలను గురించి మనం అర్థం చేసుకోలేము (దానియేలు 4:4 5; యెషయా 55:8; రోమా 11:34;9:14-16; యెషయా 40:13; 2 కొరింథీ 2:16) అయినా ఆయన చేసేవన్నియు సక్రమ మే పరలోకంలో అవి తేటగా అర్థమౌతాయి ( 1 కొరింథీ 13:12)

గ్రుడ్డివారి కొరకు మనం ప్రార్థన చేయాలి, వారు సువార్త సత్యాన్ని చూచునట్లు యేసును వారు అంగీకరించునట్లు వారి మనో నేత్రాలు తెరవబడునట్లు ప్రార్థన చేయాలి.అయితే దేవుడు ఎవరిని బలవంతంగా మార్చడు. మానవుడు స్వేచ్ఛా చిత్తాన్ని వాడుకొని అంగీకరించడమో లేదా తిరస్కరించడమో చేస్తాడు. తీర్పు రోజున ఆయన ఎదుట నిలువబడి నాకు తెలియదు, నాకు అవకాశం రాలేదు అని చెప్పలేము. ఒక వ్యక్తి తన ఇష్టప్రకారమే దేవుడు అనుగ్రహించే ఉచిత రక్షణను తృణీకరిస్తాడు లేదా కృత జ్ఞతతో స్వీకరిస్తాడు. దేవుడు న్యాయవంతుడు, సత్యవంతుడు, ఆయన ఏ ఒక్కరు నరకం వెళ్లుటకు ఇష్టపడడు. ఆయన ప్రేమ, ఆయన న్యాయం అనేక మారులు ఋజువుపరచబడెను. మనకు ఆయన మంచితనం అర్థం కాకపోయినంత మాత్రాన ఆయన ఉద్దేశాన్ని అపార్థం చేసుకోకూడదు, ఉచిత రక్షణ వరాన్ని తృణీకరించకూడదు.(మరింత సమాచారం కోసం ఆది 3:1-7 పాపము మానవ జాతిలోకి ప్రవేశించింది చూడుము).

ప్రతి ఆలోచనను క్రీస్తుకు చెరపట్టాలి: ప్రతి క్రైస్తవుడు అజ్ఞాత శత్రువైన సాతానుతో మరియు అతని దురాత్మలతో నిరంత రం పోరాటం చేయాలి అని పౌలు ప్రకటించాడు. " మేము శరీరధారులమై నడుచుకొనుచున్నను శరీరము ప్రకారము యుద్ధ ము చేయము. మా యుద్ధోపకరణములు శరీరసంబంధమైనవి కావుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయజాలినంత బల ము కలవై యున్నవి" (2 కొరింథీ 10:3-4). పాపానికి నడిపించే ఆలోచనలతో మన మీద దాడులు జరుగుతాయి గనుక మనం మనఆలోచన మీద విజయం సాధించాలి.

**నేటి పాఠం:** మనలను నియంత్రించుటకు సాతాను ఆలోచనలను మన మనసులోకి పంపిస్తాడు. లోక సంబంధమైన వేదాంతం, దృక్పథాలు మన మనసులోకి పంపించి నియంత్రిస్తాయి. ఒక వ్యక్తి మనస్సులోకి దురాత్మలు ఆలోచనలను చొప్పించు ట ద్వారా మనసులను నియంత్రిస్తాయి. కొన్ని సార్లు వ్యక్తిలో నుండి మంచి ఆలోచనలను తీసివేయుట ద్వారా కూడా వ్యక్తులను తమఆధీనంలో ఉంచుకొంటాయి. అయితే దేవుడు మన మనసులమీద నియంత్రణ కలిగి ఉన్నట్లుగా దయ్యాలకు ఉండదుగాని కొంత ప్రవేశం మాత్రమే ఉంటుంది. విత్తువాడు విత్తనం అనే ఉపమానంలో యేసు ఈ విధంగా చెప్పెను -"..వారు వినిన వెంట నే సాతాను వచ్చి వారిలో విత్తబడిన వాక్య మెత్తుకొనిపోవును" ( మార్కు 4:5). దావీదు సైన్యాన్ని లెక్కించాలనే ఆలోచన దురాత్మ వలన కలిగినది (1 దిన 21:1; 2 సమూ 24:1) అలాగే అననీయా సప్పీరాల లోభము (అపొ. కా. 5:3) మరియు సౌలు అసూయ లేదా కోపము (1 సమూ 16:14-23) అందుకే ఆధ్యాత్మిక పోరాటం గురించి మాటలాడేటప్పుడు "ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టాలి" అని పౌలు చెబుతున్నాడు ( 2 కొరింథీ 10:4-5).మన మనసులో సాతాను తప్పుడు ఆలోచన లను బలవంతంగా చొప్పించచడమే కాదు మంచి ఆలోచనలను కూడా లాగేసుకొని పోగలడు ( మార్కు 4:15) అందువలన మనం మరచిపోతాము.

**నేటి పాఠం:** ఉద్వేగాలు, అనుభూతులు మంచివే, అత్యవసరమే. జీవితానికి మాధుర్యాన్ని జోడిస్తాయి. జీవితాన్ని ఆనంద మయం చేస్తాయి. దేవుడు అందుకే ఉద్వేగాలను సృష్టించాడు అంతేగాని వాటిమీద ఆధారపడి నిర్ణయాలు చేయకూడదు. మన అనుభూతులు మేథాపరమైన ఆలోచనలనకు అనుగుణంగా ఉండాలి. మన భావోద్వేగాలే ఆలోచనలకు భిన్నంగా ఉంటే సమస్యలు ఉత్పన్నమౌతాయి. నీ గురించి సరైనా అవగాహన ఉన్నప్పటికి నీకు నీవు తక్కువ వానిగా భావిస్తావు ఆ విధంగా ఆత్మన్యూనతా భావవంతో బాధపడుతుంటావు. మనం ఎదుర్కొనే ఇబ్బందులలో చాలా మట్టుకు మన భావనల ప్రభావమే, దానికి విరుగుడు, నీ ఆలోచన ప్రకారం ఉద్వేగాలు ఉండేలా చూసుకోవడమే. భావోద్వేగాలు సత్యము మీద ఆధారపడకుండా ఉంటే చాలా ప్రమాదం.

నీవు మంచివాడవైనా నీ భావన తప్పుగా ఉంటే నీవు కృంగిపోతావు. మన మనసు వాస్తవాన్ని మన భావోద్వేగాలకు వివరింప నీయాలి. ఉద్వేగాలను బట్టి మనం నడిపింపబడకుండా చాలా జాగ్రత్తగా ఉండాలి, అవి హేతుబద్ధమైన ఆలోచనలనకు అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి. మన ఉద్వేగాలకు భద్రత కావాలి.

కొరింథీయులకు పౌలు ఈ పత్రికను వ్రాస్తున్నప్పుడు దేవుని కృపను గురించిన సాక్ష్యాన్ని పంచుకోవాలనుకున్నాడు. దురాత్మలతో తన వ్యక్తిగత పోరాటాన్ని పంచుకుంటున్నాడు. " నాకు కలిగిన ప్రత్యక్షతలు బహు విశేషంగా ఉన్నందున నేను అత్యధికంగా  హెచ్చిపోకుండు నిమిత్తము నాకు శరీరములో ఒక ముల్లు, నేను అత్యధికముగా హెచ్చిపోకుండు నిమిత్తము నన్ను నలుగగొట్టుటకు సాతానుయొక్క దూతగా ఉంచబడెను. అది నా యొద్దనుండి తొలగిపోవలెనని నా విషయమైముమ్మారు ప్రభువును వేడుకొంటిని. అందుకు – నా కృప నీకు చాలును, బలహీనతలయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను. కాగా క్రీస్తు  శక్తి నా మీద నిలిచియుండు నిమిత్తము విశేషంగా నా బలహీనతలయందే బహు సంతోషముగా అతిశయపడుచున్నాను. నేనుప్పుడు బలహీనుడనో అప్పుడే బలవంతుడను గనుక క్రీస్తు నిమిత్తము నాకు కలిగిన బలహీనతలలోను నిందలలోను ఇబ్బందులలోను ఉపద్రవములలోను నేను సంతోషించుచున్నాను" ( 2కొరింథీ 12: 7–10).

విశ్వాసులు సహితం దురాత్మల దాడులకు గురౌతారు – సాతాను దూతగా ఒక ముల్లు తన శరీరంలో ఉంచబడిందని పౌలు తానే స్వయంగా వ్రాస్తున్నాడు. అయితే యోబు వలె దేవుడు నియంత్రణలో ఉన్నాడు. దేవుడు తన మహిమార్థం, పౌలు ఎదుగుదల నిమిత్తం అనుమతినిచ్చాడు. మనం ఉండావలసిన విధంగా ఉండుటకు మనలను సిద్ధపరుచుటయందు దేవుడు ఆసక్తిని  కలిగి ఉంటాడే గాని మనకు కావలసిన వాటిని ఇవ్వడంలో కాదు – తేలికపాటి, సుఖమయమైన జీవితాన్ని కాదు.

**నేటి పాఠం:** దేవుడు మనం ప్రార్థించగానే ప్రతి దురాత్మను మనలోనుండి వెళ్లగొట్టక తన ఉద్దేశం నెరవేర్చుకొనుటకే శ్రద్ధ చూపుతాడు. పౌలుకు పూర్తి విడుదల ఎలాగు కలుగలేదో ఆ విధంగా పూర్తి విడుదలను నివ్వడు, దానిని తట్టుకొనుటకు కావాలసిన కృపను ఇస్తాడు. ఆయన మీదే ఆధారపడే విధంగా ఉండుటకు నేర్చుకోవాలని దేవుడు ఆశిస్తున్నాడు ( కీర్తన 119:59,92) అయితే దురాత్మలు ప్రవేశించుటకు అనుమతినిస్తూ పోతే దేరాత్మల పీడనం కూడా అధికమగును ( కీర్తన 94:12–16;81:11–14)

**నేటిపాఠం:** పౌలు శరీరంలో ముల్లు ఏమిటని తెలుసుకొనుటకు దేవుడు అనమతినివ్వలేదు, అయితే అది నొప్పిని కలిగించేది దాని నుండి ఉపశమనం పొందాలని కోరుకున్నాడు. ఆయన యొద్దకు మనం తిరిగి వచ్చుటకు మన జీవితాలలో ముల్లులను ఉంచుతాడు. నీవు సంపూర్ణంగా విడుదల పొందలేదంటే లేదా స్వస్థత పొందలేదంటే నీకు తగినంత విశ్వాసం లేదని కాదు అర్థం, నీవు ఆయన మీద ఆధారపడడం నేర్చుకోవాలని, ఇంకా నీ సాక్ష్యం బలపడాలని అర్థం.

## 6. రోమీయులకు  వ్రాసిన పత్రిక

కొరింథీయులకు పత్రిక వ్రాసిన కొంత కాలానికే రోమీయులకు కూడా వ్రాశాడు. అనేక సంవత్సరాలుగా గొప్ప నాగరికతకు కేంద్రమైన ఈ పట్టణంలోవున్న క్రైస్తవులను చూడాలని చాలా కాలంగా తపిస్తూ ఉండెను. పడవ బ్రద్దలై పోవుట వలన చెరసాలలో వేయబడెను. వారిని దర్శించడం వీలు కాదని తెలుసుకొని పత్రికను వ్రాయుటకు పూనుకున్నాడు. రోమా పత్రిక దేవుని వాక్యంలో ఎంతో కీలకమైనది, అనేక శాతాబ్దాలుగా మానవాళి మేథస్సును పదును పెడుతూనే ఉంది. పౌలు ఏదైతే పోగొట్టుకున్నాడో అది మనకు లాభం. ఈ గొప్ప పత్రికలో ఆధ్యాత్మిక పోరాటం గురించి అనేక మారులు ప్రస్తావించాడు.

**భయం:** దేవుడు మనకు భయాన్నివ్వలేదని పౌలు తన పాఠకులకు జ్ఞాపకం చేస్తున్నాడు (రోమా 8:15). మనలకు కలిగే ఏ భయం అయినా శరీరంనుండి మరియు మన పాప స్వభావంనుండి  వస్తుంది. రక్షణ పొందక ముందు మరియు రక్షణ పొందాక కూడా మనం భయపడుతూనే ఉంటాము.

దేవుని మీద కాకా సమస్యలమీద మనం దృష్టిని నిలిపినప్పుడు భయపడతాము. పేతురు నళఅల్లమీద నడవడం మంచి ఉదాహరణ. అతని చూపు యేసుమీద ఉన్నప్పుడు అతని విశ్వాసము బలంగా ఉండెను, ఎప్పుడైతే అలల మీదికి అతని దృష్టి

మళ్లిందో, వాటి శక్తి యేసు శక్తి కంటె అధికమనిపించింది. అందుకే అతడు మునిగిపోవడం ఆరంభించాడు. అయితే తన దృష్టిని వెంటనే యేసుమీద నిలిపాడు.

నాతోపాటు ఒక నిముషంపాటు కలగనండి. నీ బాల్యంలో నీ తండ్రి నిన్ను అమితంగా ప్రేమిస్తూ ఆ ప్రేమను కనబరుస్తూ ఉన్నాడనుకోండి, నీతో నవ్వుతే సంతోషిస్తూ నిరంతరం నిన్ను కనిపెట్టుకొని ఉండేవాడు. నీకు ఏది కావలసి వచ్చినా వెంటనే సమకూర్చువాడు. అలాంటప్పుడు నీ కేమనిపిస్తుంది? ఎదుగుతూ ఉండా అలాంటి సంబంధం ఏ విధంగా ఉపయోగపడుతుంది? అన్ని వేళలా మనలను కనిపెట్టుకొని ఉండే వ్యక్తి మన దగ్గర ఉంటే ఎలాంటి భావన కలుగుతుంది? అలాంటి పరిస్థితిలో భయం అంటె ఏమిటో మనకు తెలియదు. దాని అవసరం మనకు లేదనిపిస్తుంది.

**నమ్మకం భయానికి విరుగుడు:** నమ్మకాన్ని మనం ఏ విధంగా అర్థం చేసుకోగలము? దాని అర్థం ఏమిటి? అది ఏ విధంగా పనిచేస్తుంది? కుటుంబం ఏ విధంగా పనిచేస్తుందో అర్థం చేసుకుంటే ఈ విషయం మనకు అర్థం అవుతుంది. ఈ ప్రశ్నలకు జవాబిచ్చుటకు దేవుడు కుటుంబ వ్యవస్థను ఏర్పాటు చేశాడు. ఆయన మనకు తండ్రి మనం ఆయన బిడ్డలము. నీ బిడ్డలు నిన్ను నమ్ముచున్నారా? నీ ప్రేమను పొందుటకు వారేమి చేయాల్సి ఉంటుంది? వారి నుండి నీవు ఏమి కోరుతున్నావు? దేవునికి మనకు ఉన్న సంబంధం కూడా కచ్చితంగా అలాంటిదే. విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని నేర్చుకొనుటకు మనం కూడా చిన్నబిడ్డల్లా మారాలని యేసు చెబుతున్నాడు. నీ బిడ్డతు నీకు నేర్పించనిమ్ము. వారి స్థానంలో పరిపూర్ణ తండ్రిగా నిన్ను నీవు ఉంచుకొనుము..

సాతాను దేవుని ప్రజలచే ఓడించబడెను. ప్రస్తుతానికి సాతాను గెలుస్తున్నాడని అనిపించినప్పటికీ, ఎప్పుడు అలాగు ఉండదు. సమాధానకర్తయగు దేవుడు సాతానును శీఘ్రముగా నీ పాదాల క్రింద చితుక త్రొక్కును (రోమా 16:20).

**నేటి పాఠం:** సాతాను సిలువ మీద ఇంతకు ముందే ఓడించబడెను ( హెబ్రీ 2:14–15; కొలొ 2:15; ఎఫెసీ 4:8) భవిష్యత్‌లో పూర్తిగా చితుక త్రొక్కబడి నిర్మూలం చేయబడును (ప్రకటన 20:1–3, 10) ప్రస్తుతానికి యేసు నామంలో మనకు అధికారం శక్తి అనుగ్రహించబడింది ( యోహాను 14:12; మత్తయి 28:18–20; లూకా 8:1; 10:1; 17–19; అపో. కా. 1:8) నేడుకూడా సాతానుమీద విజయాన్ని పొందాలని దేవుడు మనలను వాడుకుంటాడు. భవిష్యత్‌లో సాతాను పూర్తిగా లయమగును.

## 7. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక

కొరింథీయులకు రోమీయులకు వ్రాసిన తరువాత , పౌలు అన్యాయంగా అరెస్టు చేయబడి అనేక సంవత్సరాలపాటు చెరశాలలో వేయబడుటకు యెరూషలేముకు వెళ్లెను. చివరికి విచారణ నిమిత్తంరోమ్ నగరానికి తరలించబడెను. రోమ్‌లో చెరశాలలో ఉన్నప్పుడు పౌలు నాలుగు పత్రికలను వ్రాసెను వాటికి చెరపత్రికలు అని పేరు. అవేవనగా ఎఫెసీయులకు, కొలొస్సీయులకు, ఫిలిప్పీయులకు మరియు ఫిలేమోనుకు. రోమా పత్రిక వ్రాసిన నాలుగు సంవత్సరాలకు ఎఫెసీ పత్రిక వ్రాయబడెను.

పౌలు ఎఫెసీలో ఉండగానే ఎంతో ఆధ్యాత్మిక పోరాటం కొనసాగింది (అపో. కా. 19 అధ్యా). ఆధ్యాత్మిక పోరాటాలు జరిగి ఏడు సంవత్సరాలైంది అయినా ముగించబడలేదు. ఎఫెసీ విశ్వాసులు ఆధ్యాత్మిక పోరాటంలో కొనసాగాలని పౌలు వారిని ఉద్దేశించి వ్రాస్తున్నాడు.

సాతాను లోక వ్యవస్థ అవిశ్వాసులు దయ్యాలచే తప్పుత్రోవన నడిపింపబడడమే గాక సాతాను యొక్క దైవ వ్యతిరేక లోక వ్యవస్థను పటిష్టం చేయబడుటకు వాడబడుచున్నార ( ఎఫెసీ 2:20) “వాయుమండల సంబంధమైన అధికారి” అని పిలువబడుచున్నాడు సాతాను. అవిధేవులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతి ( ఎఫెసీ 2:2).

**నేటిపాఠం:** సాతాను యొక్క వివిధ పేర్లలను మనం అర్థం చేసుకుంటె అతని కార్యకలాపాలను అర్థం చేసుకోగలము.

**అబద్దోను** ( గ్రీకు) ,**అపొల్లోను** (హెబ్రీ) (ప్రకటన (9:11) : ఈ పదాలకు అర్థం వినాశకుడు – దేవుని మహిమను, మానవునిపట్ల దేవుని ఉద్దేశాన్ని నాశనం చేయువాడు. అలాగే సమాజాను మానవాళిని నాశనం చేయువాడు.

**సహోదరులమీద నిందమోపువాడు:** (ప్రకటన 12:10). నిందించువాడు అనే పదానికి గ్రీకు భాషలో వాడబడి న పదం –కాథోగర్. అనగా ఇతరులమీద నింద మోపువాడు వారిని శిక్షించుటకు. దేవుని మరియు ఆయన ప్రణాళికలు చెడ్డపేరు ను ఆపాదించువాడు.

**బేల్జెబూలు** (మత్తయి 12:24; మార్కు 3:22) : ఈ మాటకు అనేక అర్థాలు గలవు 1) బూల్జేబూల్ – పెంటకు రాజు అనేది ఒక భావం 2) బూల్జేబూబ్– ఈగల ప్రభువు అనేది మరో అర్థం 3) బేల్జెబూలు –నివాసాల ప్రభువు దయ్యాల పీడనం మనుష్యులలో నివాసంచేస్తూ పీడించడం.

**బెలియాలు** (2 కొరింథీ 6:15) ఈ పదానికి అర్థం వ్యర్థమైనది. నిరర్థకత మరియు నిరాశ. విగ్రహారాధన, మతం ఇలాంటి పరిణామాలకు దారి తీస్తుంది.

**అపవాది** ( మత్తయి 4:1;5,9. ఎఫెసీ 4:27; ప్రకటన 12:9; 20:2) దేవుని గుణ లక్షణాలమీద దాడిచేయుటకు ప్రయత్నం చేయడం,

**ఘటసర్పము (ప్రకటన 12:7)** పెద్ద సర్పము, డ్రాగన్. గ్రీకులో డ్రాకొన్. రక్తదాహంతోఅతి కౄరంగా దాడిచేసే సాతాను.

**దుష్టుడు** (యోహాను 17:15; 1 యోహాను 5:9) "పోనిరియోస్"అని గ్రీకులో పిలుస్తారు. మోసగాడు, దేవునికి నకిలీ.

**వెలుగుదూత (2 కొరింథీ 11:14).** సాతానుయొక్క ఉద్దేశం దౌవరహిత దేవునిగా నీవు మారతావు అని ఊదరగొట్టటం. కాబట్టి దేవుని నూటికి నూరుపాళ్లు కాపీ చేస్తాడు అయితే వక్రీకరించి, క్రీస్తు ద్వారా రక్షణ పరిశుద్ధీకరణ ప్రత్యామ్నాయ రక్షణ సూత్రాన్ని బోధిస్తాడు,

**అబద్ధమునకు జనకుడు** (యోహాను 8:44) దురాత్మల శక్తిని వాడుతూ మోసం చేసేందుకు తన నెట్‌వర్క్‌ను వాడుతుంటారు. దేవుని నామంలో అబద్దసిద్ధాంతాలను వాడుకలోనికి తెస్తాడు.

**ఈ యుగసంబంధమైన దేవత** (2 కొరింథీ 4:4) సాతాను ఈ యుగసంబంధమైన దేవత. ఆర్థికరంగంపై ఆధిపత్యం, నైతిక పతనం, మోసం ఇవి ఆ లోక వ్యవస్థ లక్షణాలు.

**లూసీఫర్ (యెషయా 14:12)** లూసీఫర్ అనగా 'మెరిసేవాడు' పతనం ముందు అతని పరిస్థితి. గర్వం వలన పతనమై పోయాడు.

**పరిపాలకుడు (యోహాను 12:31)** ఈ లోక వ్యవస్థను ఏలేవాడు. ఈ లోక వ్యవస్థను నడిపించే వాడు.

**వాయుమండల అధిపతి** (ఎఫెసీ 2:2): మన సమీప ఆధ్యాత్మిక క్షేత్రంలో దివారాత్రులు పనిచేసే పడద్రోయబడిన దురా త్మల సమూహానికి నాయకుడు.

**సాతాను** (యోబు 1:6–9; మత్తయి 4:10) సాతాను అనే మాట బైబిలులో 53 సార్లు వాడబడింది, అపవాది, అడ్డు గించువాడు అని అర్థం

**సర్పము** (ప్రకటన 12:9) ఆది 3వ అధ్యాయంలో ఏదేను తోటలో శోధన గురించి వివరించే టప్పుడు వాడబడిన పేరు.

**శోధకుడు** (మత్తయి 4:3); 1థెస్స 3:5)ఏదేను తోటలో హవ్వను శోధించినవాడు. సాతానుయొక్క ప్రాథమిక పని శోధిం చడం.(ఆది 3 అధ్యా).

దేవుడు తన గొప్ప తనాన్ని మన ద్వారా దురాత్మలకు చూపిస్తాడు: " దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్య సంకల్పము చొప్పున పరలోకములో ప్రధానులకును అధికారులకును సంఘముద్వారా తన యొక్క నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలలియబడవలెనని ఉద్దేశించెను" (ఎఫెసీ 3:11). ప్రధానులు, అధికారులు అనగా సాతాను వ్యవస్థను సూచిస్తుంది (ఎఫెసీ 6:10).

**నేటి పాఠం:** సమస్తం దేవుని ఆధీనంలోనే ఉన్నది (ఎఫె 1:22) గాని ఇంకా పూర్తిగా ఆయన స్వాధీనంలోకి రాలేదు (ఎఫెసీ 6:12). దేవుడు మానవుని స్వేచ్ఛా చిత్తాన్ని గౌరవించినట్లే దురాత్మల స్వేచ్ఛా చిత్తాన్ని కూడా గౌరవిస్తాడు. సాతాను వెంబడించుటకు లేదా తృణీకరించుటకు మానవునికి పూర్తి స్వేచ్ఛను దేవుడు ఇచ్చాడు. ఆ విషయంలో ఎలాంటి నియంత్రణను పెట్టిన స్వేచ్ఛ చిత్తానికి భంగం వాటిల్లుతుంది. అలాంటి పని దేవుడు చేయడు. మనం సాతాను చీకటి రాజ్యంలో దేవుని వెలుగు రాజ్యాన్ని నిర్మిస్తున్నాము. కాబట్టి మనం చేస్తున్నది స్పష్టంగా చూడవచ్చును.మన పనిని నాశనంచేయుటకు లతి జాగ్రత్తగా మనం చేసే పనిని గమనిస్తూ ఉన్నారు. అయితే మన జీవితాల ద్వారా, మన నమ్మకత్వాన్నిబట్టి, క్రీస్తుల్లాంటి స్వభావాన్నిబట్టి, మనం దేవుని శక్తిని మరియు గొప్పతనాన్ని ప్రకటిస్తూ ఉన్నాము. వారి మీద మన విజయం వారి ఓటమికి సూచనగా ఉంది. అనేక దురాత్మలు ఈ వాస్తవాన్ని మరచిపోయి వ్యవహరిస్తాయి. మన విజయాలు దేవుని సార్వభౌమత్వపు నియంత్రణను సూచిస్తున్నాయి. మోసపరచుటంలో దిట్టయైన సాతాను వారి ఆఖరు ఓటమి విషయంలో తన స్వంత దురాత్మలనే మోసంచేస్తున్నాడు. ఆ విధంగా మన జీవితాలు మరియు పనుల ద్వారా వాటి మీద దేవుని విజయాన్ని ప్రకటిస్తున్నాము.

**కోపము సాతానుకు అవకాశం కలిగిస్తుంది:** ఒప్పుకోని మరియు దుర్మార్గపు కోపం గురించి అనేక వచనాలు హెచ్చరిస్తున్నాయి. వాటిని ఆధారం చేసుకొని దురాత్మలు ఆ వ్యక్తిలో ప్రవేశించి తమ ప్రతాపాన్ని చూపిస్తాయి (2 కొరింథీ 2:10-11) "కోపపడుడి గాని పాపాము చేయకుడి, సూర్యుడస్తమించు వరకు మీ కోపము నిలిచియుండకూడదు. అపవాదికి చోటివ్వకుడి" (ఎఫెసీ4:26-27)

**నేటిపాఠం:** గాయాన్ని నొప్పిని సరిగ్గా అర్థంచేసుకోకపోతే కోపం పుడుతుంది.పగతీర్చుకొనుటకు పూనుకుంటాం. దీని ఆసరా చేసుకొని దురాత్మలో మనలో ప్రవేశిస్తాయి.ఎవరినైనా ద్వేషించుటకు ప్రార్థనగా ఇది ఉపయోగపడుతుంది.దురాత్మలు ఆ ప్రార్థనకు జవాబిస్తాయి. అతని చంపేంతగా దావీదు పట్ల సౌలు కోపగించుకునేలా చేసింది దురాత్మే.( 1 సమూ 18:10-11; 19: 9-10). కోపానికి దురాత్మల పీడనానికి మధ్య అతి దగ్గర సంబంధం ఉందని పౌలు చెప్పుచున్నాడు (ఎఫెసీ 4:27).

నొప్పిని బాధను అలాగే చూడాలి గాని కోపంగా మార్చుకోకూడదు. సజీవంగా దేనిని సమాధిచేయలేవు, అలా చేసి దానిని రూపుమాపానని అనుకోవద్దు.గాయాన్ని అర్థంచేసుకోవాలి,క్షమించాలి, స్వస్థత పొందాలి. సజీవంగా సమాధిచేసిన దానిని త్రొవ్వి బయటికి తీసి నాశనం చేస్తేనే దాని వలన ఆరోగ్యం లేకపోతే అది పూర్తిగా మనలను నాశనం చేస్తుంది.

నీతియుక్తమైన కోపం అవసరమే. కోపం ద్వితీయశ్రేణి ఉద్వేగం, అదే భయం ప్రాధమికమైన ఉద్వేగం.కోపం భయాన్ని లేదా నొప్పిని సరైన విధంగంగా అర్థం చేసుకోక పోవుటచే కోపం పుడుతుంది. నొప్పిని పరిశీలిద్దాం. ఒక వ్యక్తి సుత్తితో నీ వ్రేలు మీద కొడితే నొప్పి కలుగుతుంది గదా. వెంటనే కోపం వస్తుంది. కోపంతో గాయపరచిన వ్యక్తిని తిడుతాము కొడతాము. ఎందుకనగా అది అతి సాధారణ ప్రతిక్రియ. నొప్పి కలుగుతుందనే భయం వలన కూడా కోపం పుడుతుంది. కాబట్టి నొప్పి కలిగినప్పుడు కోపపడతాము గాయపరచిన వ్యక్తి మీద మన ప్రతాపాన్ని ప్రదర్శిస్తాము. కోపాన్ని నియంత్రణ పరికరంగా వాడతాము. అడ్రినలిన్ అనే హార్మోన్ మనలను బాధితునిగా కాక బాధ్యునిగా మార్చుతుంది. మన కోపంచే ఇతరులను నియంత్రించవచ్చు లేదా మన వైపు త్రిప్పుకోవచ్చు అనుకుంటాము. అందుకే భయం మీద మన విజయం సాధించాలి. అప్పుడు కోపంనుండి తేలిక గా బయటపడవచ్చును. లోపలినుండి ఆ బాధ ఆ వ్యక్తిని త్రోసివేస్తున్నంత వరకు కోపాన్ని జయించలేడు. మూలాలతో సహా పెరికివేస్తే తప్పా, మరింత సమాచారం కోసం కొరింథీ 5:2 ను చూడుము).

**<u>ఆధ్యాత్మిక పోరాటము శిక్షణ:</u>** ఈ క్రింది ప్రశ్నలకు జవాబిమ్ము:కావాలనుకుంటే సూచలన నిమిత్తం మీ జవాబులను నాకు పంపంవచ్చును.

1.విశ్వాసులకు విరుద్ధంగా సాతాను అతని అనుచరులు దాడిచేసే కొన్ని విధానాలను పేర్కొనుము?

2. అపొ.కా. భాషలలో మాటలాడే వరం అంటే ఏమిటి?

3. దాని ఉద్దేశమేమి?

4. దాని వాడుకలో పౌలు ప్రతిపాదించిన నియంత్రణలేవి?

5. ఎందుకు భయం సాతాను వాడే ఆయుధాలలో శక్తివంతమైనది?

6. ఎప్పుడు లేదా ఎక్కడ నీవు భయం గురించి ఉక్కువగా పోరాడుతావు?

7. భయాన్ని అధిగమించుటకు క్రైస్తవుడు ఏమి చేయగలడు?

8. కోపానికి మూలం ఏమిటి?

9. కోపం మీద మనం ఎలాగు విజయాన్ని సాధించగలము?

## ఆధ్యాత్మిక పోరాటం కోసం దేవుడిచ్చిన సర్వాంగ కవచము

### దేవుడిచ్చిన సర్వాంగ కవచము నేపథ్యం

పౌలు ఎఫెసీయులకు వ్రాసిన పత్రికలో ఆధ్యాత్మిక పోరాటన్ని ఏ విధంగా జయించాలో దానికి సంబంధించిన సంపూర్ణ సమాచారాన్ని వివరించారు (ఎఫెసీ 6:10-18). ఎఫెసీ సంఘంలో జరుగుచున్న విషయాలను బట్టి ఆయన ఈ విషయాలను వ్రాసాడు. రోమ్‌లో చెరసాలలో ఎదురుచూస్తూ, తనను కాపలాకాసే సైనికునితో సంకెళ్లతో కట్టబడి ప్రజలకు అర్థమైయ్యేలా ఆధ్యాత్మిక పోరాటాన్ని వివరించాలని తలంచాడు. తనను కాపలా కాస్తున్న కాపలాదారుని చూస్తూ, రోమా సైనికులు వాడే పరికరాన్ని వాడుతూ క్రైస్తవులకు అన్వయిస్తూ చెబుతున్నాడు.

సైనికులు తమ పరికరాలను తామే తెచ్చుకోరు వాటిని కమాండర్ సకూర్చుతాడు. దేవుని శక్తి మరియు బలం మనకు విజయాన్నిస్తుంది అని చెప్పుకు వచ్చాడు (ఎఫెసీ 6:10; ఫిలి 4:13; 1 యోహాను 4:4). యేసును సమాధినుండి లేపింది ఆ శక్తే (ఎఫెసీ 1:18-23; హెబ్రీ 2: 14615). మన విజయం దేవుని నుండి వస్తుంది.-దానిని సాధించుటకు అవసరమైన పరికరాలను ఆయనే సమకూర్చుతాడు.

అయితే, పరికరాలు సమకూర్చబడినంత మాత్రాన వాటిని తేలకగా వాడవచ్చును అని కాదు, సాతాను పన్నాగము, జంతువులను వేటాడే వేటగాడు వల పన్నినట్లు మనలను తికమకపెట్టి చిక్కులుపెడుతుంది (ఎఫెసీ 6:11; 2 కొరింథీ 2:11). కాబట్టి శక్తిని వాడుకోవడం మన చేతిలో ఉంది - దేవుడు సమకూర్చే సర్వాంగ కవచాన్ని.

**నేటి పాఠం:** మనం తెలుసుకోవలసిన మరో విషయం, శత్రువు నీవు చూసి నీ శక్తితో పోరాడుటకు భౌతిక సైనికుడు కాదు గాని ఆధ్యాత్మిక శత్రువు దయ్యపు శక్తి (ఎఫెసీ 6:12) – ఏలయనగా మనం పోరాడునది శరీరులతో కాదు, గాని ప్రధానుల తోను, అధికారులతోను, ప్రస్తుత అంధకారసంబంధమైన అధికారులతోను పోరాడుచున్నాము. దురాత్మలు మన మిలటరీ వ్యవస్థల వలె వ్యవస్థీకృతమై పనచేస్తారు –జనరల్స్, మేజర్స్, కెప్టెన్స్, లెఫ్టినెంట్స్, సర్జియంట్స్ మరియు ప్రైవేట్స్. జనరల్స్ మరియు మేజర్స్ పర్యవేక్షణ చేస్తారు. ప్రైవేట్స్ గ్రూపు తక్కువ స్థాయి సైనికలు –వారి పేర్లు: లోభము, కామము, గర్వము, భయం లేదా స్వీయ వినాశనం. మనం ఆధ్యాత్మిక పోరాటంలో నిమగ్నమై ఉన్నప్పుడు మనతో వ్యవహరించేవారు వీరే.

**నేటిపాఠం:** ఒక వ్యక్తి దయ్యంచే పీడింపబడుచున్నప్పుడు అధికారులుగా లెఫ్టినెంట్ లేదా సర్జియంట్ ఉంటారు వారి క్రింద దురాత్మలు పనిచేస్తాయి. ప్రతి దయ్యం ఒక నిర్దిష్టమైన పని నిమిత్తం నియమించబడతాయి, వారి మీద పర్యవేక్షణ చేయుటకు అధికారులు ఉంటారు. వారి అంతిమ లక్ష్యం ఆ వ్యక్తి చావు గాని ప్రాణం తీసుకునే అధికారం వాటికి ఉండదు. అందుకే జీవితాన్ని ఇబ్బందిగా మా ర్చుతారు. ఆ వ్యక్తిని నిష్పృహకు గురిచేసి ఆత్మహత్యకు పాలుపడేలా ప్రేరేపిస్తాయి. మరణమే వారి అధికారి, ఎందుకంటె సాతాను ఉద్దేశం విశ్వాసి మరణమే. ఆ స్థితికి వచ్చేంత వరకు ఆ వ్యక్తి సాక్ష్యం దెబ్బతినేలా చేస్తాడు. సాతాను. ఉదాహరణకు, మరణమే అధికారం చెలాయిస్తుంది ఎందుకంటె సాతాను ఉద్దేశం విశ్వాసి మరణించాలని. భయం తిరస్కారానికి గురిచేసి చివరికి ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకునేలా చేస్తాడు. లేదా ఏదైనా ఒక వ్యసనానికి బానిసగా చేస్తాడు లేదా తన్ను తాను ద్వేషించుకునేలా చేస్తాడు. మోసపరిచే, అబద్ధాలుచెప్పే, కామోద్రేకాలకు గురిచేసే, త్రాగుబోతు తనానికి గురిచేసే దురాత్మలకు అప్పగించబడతాడు.

**నేటిపాఠం:** మనం 'పోరాటంలో' ఉన్నాము అని పౌలు చెబుతున్నాడు (ఎఫెసీ 6:12) మరణమైయ్యేంత వరకు పోరాడు చున్నామని అర్థం. ప్రతి విశ్వాసిని, వారి కుటంబాన్ని, సంఘాన్ని నాశనం చేయాలని సాతాను లక్ష్యం.. మనం జీవణ్మరణ పోరాటంలో ఉన్నాము. అయితే మన శత్రువు మన నాశనం నిమిత్తం ఎంత గట్టిగా ప్రయత్నిస్తున్నాడో మనం తరచుగా గ్రహించుట లేదు.

**నేటిపాఠం:** మనం ఎదుర్కొనే సమస్యలన్నియు మరియు పోరాటాలన్నియు సాతాను వలెనే కాదు. అనవసరంగా సాతానుకు మరియు అతని దయ్యాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వకూడదు. అతని ఓడించుటకు అతని శక్తి సామార్థ్యాలను గురించి తెలుసుకోవాలి. సాతాను బంధింపబడినాక కూడా మానవుని పాపస్వభావరిత్యా అతడు పాపం చేస్తూనే ఉంటాడు (ప్రకట 20:1–3).

మనకు అందుబాటులోవున్న పరికరాలను గురించి వివరించక ముందు సాతాను చేసే ప్రతి దాఢిని స్థిరంగా నిలువబడి ఎదుర్కోవాలని పౌలు మనకు జ్ఞాపకం చేస్తున్నాడు. మూడు సార్లు ఆయన నిలువబడుడి అని నొక్కిచెప్పాడు (ఎఫెసీ 13–14వ).

**నేటిపాఠం:** జాగురూకులమై సిద్ధంగా ఉండాలి. నిద్రపోకూడదు, కూర్చోని ఉండకూడదు. భయంతోను ఓటమి భయంతో వెనుకంజ వేయకూడదు. అయితే ఒక విషయాన్ని గ్రహించాలి మనం ఎంత బలంగా సాతానును ఎదిరిస్తే పోరాటం అంత వేడిగా మారుతుంది దురాత్మలు అంత బలంగా దాడి చేస్తాయి. ఈ పోరాటం మన ప్రభువు తిరిగి వచ్చి మనలను ఇంటికి తీసుకొని పోయేంత వరకు కొనసాగుతుంది. యేసు తిరిగి వచ్చేంత వరకు లేదా మరణం ద్వారా మనం పరలోకానికి పదోన్నతి పొందేంత వరకు ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది.

తన సైనికులకు ఆయన సమకూర్చే ప్రతి పరికరాన్ని పౌలు వివరిస్తూ ఉన్నాడు. "ఏలగనగా మీ నడుమునకు సత్యమను దట్టి కట్టుకొని నీతియను మైమరుపు తొడుగుకొని పాదములకు సమాధాన సువార్తవలెనేన సిద్ధమనస్సును జోడుతొడుగుకొని నిలువబడుడి. ఇవన్నియుగాక విశ్వాసమను డాలు పట్టుకొనుడి; దానితో మీరు దుష్టుని అగ్ని బాణములనన్నింటిని ఆర్పుటకు శక్తిమంతులవుదురు. మరియు రక్షణయను శిరస్త్రాణమును, దేవుని వాక్యమను ఆత్మ ఖడ్గమును ధరించుకొనుడి. ఆత్మ వలన ప్రతి సమయమందును ప్రతి విధమైన ప్రార్థనను విజ్ఞాపనను చేయుచు, ఆ విషయమై సమస్త పరిశుద్ధుల నిమిత్తమును పూర్ణమైన పట్టుదలతో విజ్ఞాపన చేయుచు మెలకువగా ఉండుడి." (ఎఫెసీ 6:14–18)

**రక్షణయను శిరస్త్రాణము (ఎఫెసీ 6:17):** రోమా సైనికులు ధరించే  శిరస్త్రాణము ఇనుముతో తయారు చేసినది. శత్రువు తన రెండు చేతులతో 4 అడుగుల ఖడ్గాన్ని ఎత్తి రోమా సైనికుని తలమీద బాదేవాడు శిరస్త్రాణము దానినుండి కాపాడేది. లేకపోతే పుచ్చే పగిలిపోతది.

**నేటిపాఠం:** సాతాను మన తలంపుల మీద, ఆలోచనల మీద దాడి చేస్తాడు ఎందుకంటె దాని వలన కలిగే హాని చాలా ఎక్కువ. మన మనసుల్లో సందేహాలను, అనుమానాలను , కోపాన్ని , తికమకను, కామాన్ని, లోభాన్ని. గర్వాన్ని  చొప్పిస్తాడు. దేవు నిసత్యం సంరక్షణను మరియు విజయాన్నిస్తుంది. మొట్టమొదటిగా మన ఆధ్యాత్మిక పోరాటం మనస్సుల్లోనే గెలవాలి లేదా అక్కడే మనం ఓడిపోతాము.

**నేటిపాఠం:** తరచుగా మనలను ఓడించే తలంపులు మనలో ఎన్నో రోజులుగా ఉంటాయి. కొన్ని సార్లు చిన్నప్పటినుండి ఉంటాయి. తరాలుగా వచ్చే పాపాలలో ఒక భాగమై ఉంటాయి కుటుంబ కలహాలకు అవి కారణమౌతాయి (నిర్గమ 20:4–5; 34:6–7; ద్వితియో 5:8–0) (మరింత సమాచారం కోసం పాతనిబంధన, మోసే (నిర్గమ– ద్వితియోపదేశం చూడండి. అదే విధంగా మార్కు 5 దయ్యంపట్టుట గురించి కూడా చదవండి).

**నేటిపాఠం:** మన మనసులోకి చొప్పించబడిన దయ్యపు ఆలోచనల మీద విజయం సాధించుటకు మనం చేయవలసినది ఏమనగా 1) అవి దేవుని నుండి వచ్చిన ఆలోచనలు కావు కాబట్టి వాటిని ఒప్పుకొని వదలిపెట్టాలి (1 యోహాను 1:9) ఆ తలంపులు నిన్ను ఓడింపజాలవని కచ్చితంగా తెలుసుకోవాలి. నీ మనసులో అవి కలవరం కలిగించకుండ  జాగ్రత్తపడుము. ఆయన నామంలో అవన్నియు పారిపోవుటకు ఆజ్ఞాపించే అధికారాన్ని దేవుడు మనకు ఇచ్చాడు (లూకా 9:1; 10:1; 17–19)

తరువాత 2) ప్రార్థించాలి, నీవు దయ్యాలకు అవకాశం ఇస్తే తిరిగి వాపసు తీసుకోవాలి (2 కొరింథీ 5:17; యోహాను 1:12–13) ఆఖరుగా 3) ఆ తలంపులు నీ తలుపును తట్టినప్పుడు, దేవుని వాక్యాన్ని నీ మనస్సులో జ్ఞాపకం చేసుకొనుము ( కీర్తన 119:9–11) తద్వారా నీవు వాటిని ఓడించగలవు. ఆత్మయు  విజయానికి కీలకం (యెహోషువ 1:8; కీర్తన 77:12; 1దిన 28:9; మత్తయి 22: 37–38; 1 కొరింథీ 2:16; ఫిలి 4:8). యేసు సాతానును ఓడించిన విధానం అదే (మత్తయి 4:1–11).

దేవుని వాక్యాన్ని సందేహించేలా సాతాను మానవుని ప్రేరేపిస్తాడు. అవ్వ పాపంచేసింది ఇలాగే. దేవుని వాక్యాన్ని సాతానుకు అవ్వ తప్పుగా చెప్పింది. సాతాను దేవుని వాక్యానికి కలిపి చెప్పాడు అవ్వకు. దేవుడు శ్రేష్ఠమైన దానిని దాస్తున్నాడు అనిపించేలా. ఆమె తప్పును గుర్తించలేక పోయింది గనుక ఆజ్ఞను అతిక్రమించి పాపం చేసింది, సాతాను గెలిచాడు. గెలవాలంటే మనం ఖడ్గాన్ని నేర్పుతో వాడాలి.

యేసు శోధింపబడినప్పుడు దేవుని వాక్యాన్ని వాడి సాతానుఉ ఓడించాడు. మనకున్న ఒకే ఒక ఆయుధము ఆత్మఖడ్గము, దేవుని వాక్యమే., దేవుని వాక్యాన్ని వాడుకొనుట ద్వారానే మనకు విజయం చేకూరుతుందని కీర్తన 119:9,11 మనకు చెబుతుంది. దైవ వ్యతిరేక తలంపులు నీ మనసులో పుట్టగానే దేవుని వాక్యాన్ని జ్ఞాపకం చేసుకోవాలి. కంఠస్థం చేయబడిన వాక్యాలను పరిశుద్ధాత్మ దేవుడు జ్ఞాపకం లోనికి తెస్తాడు. వాటిని మరల మరల వల్లించుట ద్వారా మనకు విజయం చేకూరుతుంది.

**నీతియను మైమరుపు (ఎఫెసీ 6:14)** బాణముగాని, కత్తిగాని దూసుకొనిపోకుండా తోలుతోగాని, రేకుతోగాని చేయబడి ఛాతిభాగాన్ని కప్పేది. గుండెను మరియు ఊపిరితిత్తులతోపాటు ముఖ్యమైన అవయవాలను కాపాడుతుంది మైమరుపు. శత్రువు శరీరపైభాగమీద గాయం చేయుటకు ప్రయత్నించినప్పుడు ఇది కాపాడుతుంది. ముఖాముఖిగా పోరాటం జరిగే వేళ చాతిమీద కత్తితో దూసినప్పుడు గాయం కాకుండా ఇది కాపాడుతుంది. మైమరుపు జీవణ్మరణల మధ్య తేడాను తీసుకొని వస్తుంది.

**నేటి పాఠం:** వేడిగా ఉండడం వలననో లేదా పని తొందరలో లేదా బరువుగా ఉందనో ఒక రోజు ఉదయాని ఒక సైనికుడు మైమరుపును తొడుగుకోలేదనుకోండి ఏమౌతుంది?  మనం ధరించకపోతే ఏమౌతుంది? నీతియను మైమరుపు అపి సిలుస్తున్నాడు పౌలు.  ఎందుకంటె అది పరిశుద్ధతకు చిహ్నం. మనం పరిశుద్ధులం ఎందుకంటె సిలువమీద యేసు మన అపరాధరుసుమును చెల్లించాడు. అయితే వ్యక్తిగత పాపాలకు దూరంగా జీవించుటకు మనం నిరంతరం కృషిచేయాలి. పాపానికి మనం స్థానం

ఇస్తే అది మనం తొడుగుకున్న మైమరుపుకు చిల్లులు పడినట్లే ఆ చిరుగు ద్వారా ఖడ్గం దూసుకొనిపోయి లోపలి అవయవాలకు గాయం కలిగిస్తుంది ప్రాణహాని కూడా జరుగవచ్చును.

**నేటిపాఠం:** దయ్యాలు వాడుకునేలా నీలో ఏదైనా ప్రవేశ మార్గం ఉంటే వెంటనే ఒప్పుకొని మూసివేయుము. ద్వారం తెరచి ఎవరినైనా లోపలికి ఆహ్వానించినట్లు, ఎవ్వరూ ప్రవేశించకుండా తలుపును మూసి ఉంచాలి. ఒక వేళ ఇంతకు ముందే ఎవరైనా ప్రవేశించిన వారు ఉంటే వారిని బయటికి పంపించాలి. పాపాన్ని ఒప్పుకొని మరోసారి పొరపాటు జరుగకుండా జాగ్రత్తపడాలి. గదిని శుభ్రపరచుకోవాలి. పాపా ప్రవేశాలకు విరుగుడు :1) నీ జీవితంలో ఏదైనా పాపం ఉంటే చూపించమని దేవుని అడగాలి (కీర్తన 139:23-24) 2). పాపాన్ని ఒప్పుకొని తలుపును మూసివేయాలి ( 1యోహాను 1:9).3) నీ జీవితంలోగాని నీ కుటుంబంలో గాని దయ్యాలు పనిచేస్తూ ఉంటే యేసు నామంలో మనకున్న అధికారాన్ని బట్టి వాటిని వెళ్లిపొమ్మని ఆజ్ఞాపించాలి (యోహాను 14:12; మత్తయి 28:18-20; లూకా 9:1; 10:1; 17-19; అపొ. కా. 1:8; కీర్తన 119:9;11).

**సత్యమను దట్టి (ఎఫెసీ 6:14) :** రోమా సైనికులు ఆయుధాలను, పరికరాలను తమతో మోసుకొని పోవుటకు నడుముకు దట్టి కట్టుకొనేవారు. అలాగే ధరించిన దుస్తువులు జారిపోకుండా పట్టిఉంచుటకు దట్టిని నడుముకు కట్టుకుంటారు. చల్లటి ప్రాంతాలలో వున్న వారు వెచ్చదనంకోసం ధరించే పై కోటును స్థిరంగా ఉండుటకు ధరిస్తారు,

**నేటిపాఠం:** ఆధ్యాత్మికంగా పడిపోకుండా, తొట్రిల్లకుండా ఉంచుటకు దేవుని సత్యాన్ని తెలుసుకొనుటే సత్యమనే దట్టి కట్టుకొనుట. సాతాను తన అబద్దాలతోను, మోసంతోను సత్యాన్ని తెలుసుకోకుండా చేస్తాడు (యోహాను 8:44). ఓటమిపాలుచేసే ఆలోచనలను మనస్సులోకి సాతాను అనుచరులు దయ్యాలు చొప్పిస్తాయి. మన పాపాలు గొప్పవి గనుక దేవుడు మనలను పట్టించుకోడని అబద్ధం చెబుతాయి, మనం మనం చేసిన పొరపాట్లను బట్టి సమస్యలను ఎదుర్కొంటున్నాము, మనకు ఇది తగిన శాస్తే, యేసు దేవుడు కాడు అని మనం నమ్మేలా చేస్తాడు సాతాను. మనం ఇతరుల కంటె తక్కువ వారము, విఫలమౌతాము అని కూడా నూరిపోస్తాడు. దేవుడు తన ప్రత్యక్షతతో బయలుపరచిన దేవుని వాక్యానికి విరుద్ధంగా ఇవన్నియు ఉన్నాయి గనుక వీటిని నమ్మకూడదు. యేసు చేసినట్లు వాటిని తిరస్కరించి వాటి స్థానంలో సత్యాన్ని గట్టిగా చేపట్టాలి,

**నేటిపాఠం:** దేవుని పత్యాన్ని తెలుసుకోవడం ద్వారా సాతాను అబద్దాలను, మోసాలను జయించాలి. 1) నీవు ఏదైనా అబద్దాన్ని నమ్ముతూ ఉంటే దానిని చూపించమని దేవుని అడుగుము తరువాత 2) అబద్దాన్ని పాపమని ఒప్పుకొని దాని స్థానంలో సత్యాన్ని నమ్ముముము. దాడి జరిగిన ప్రతిసారి వ్రాసిపెట్టుకున్న సత్యాన్ని వల్లిస్తూ ఉండుము. కచ్చితంగా చేయాల్సింది 3) అబద్దాల ద్వారా నీలో ప్రవేశించుటకు నీవు దురాత్మలకు ద్వారం తెరచినట్లయితే వెంటనే తిరిగి వెనక్కి తీసుకొనుము. అలాగే 4) ప్రతి రోజు దేవుని వాక్యాన్ని చదువుతూ, నేర్చుకుంటూ కాలం గడుపుము. నీతో మాటలాడే వచనాలను నోట్ చేసుకుంటూ కంఠస్థం చేస్తూ ఉండుము.

**పాదములకు సమాధాన సువార్తవలెనైన సిద్ధమనస్సను జోడుతొడుగుకొని: (ఎఫెసీ 6:15):** నడుచుటకు మరియు పోరాడుటకు రోమా సైనికులకు గట్టి పాదరక్షలు అవసరమై ఉండేవి. ఇసుకలోను, రాళ్లురప్పల మధ్యను, జారే బండరాళ్లపైనను నడుచునప్పుడు పాదాలకు గాయం తగలకుండా కాపాడుకు చెప్పులు అవసరం. యుద్ధభూమిన ఎంపిక చేయునప్పుడు శత్రువులకు ఇబ్బంది కలిగించే ప్రాంతాన్నే ఎంచుకుంటారు. ఏదో ఒక విధంగా ప్రయోజనం పొందేందుకే ప్రయత్నం చేస్తారు.

**నేటి పాఠం:** నేడు కూడా మన శత్రువు ఇలాగే చేస్తున్నాడు. క్రైస్తవుల మీద ఏ మాత్రం ప్రయోజనం కలిగిన చాలు అనుకునేలా ప్రయత్నం చేస్తున్నాడు. మన సమాధానాన్ని తీసివేయుటకు మరియు తనకు విజయాన్ని చేకూరుటకు చేయవలసిన దంతా చేస్తున్నాడు సాతాను. తన మైదానంలోకి మనం వెళ్లేలా చేసి మన మీద తన దాడిని తీవ్రతరం చేస్తాడు, గతంలో నీవు దురాత్మలు ప్రవేశించునట్లు ద్వారం తెరచినట్లయితే దానిని ఆధారం చేసుకొని దాడి చేస్తాడు.

ఆ భూమి మీద కొన్ని సంఘటనలు జరిగి ఉంటాయి లేదా ఈ ఇంట్లు, లేదా నీవుండే నీ గదిలో, అది దుర్మార్గమైన క్రియ కావొచ్చును లేదా, అన్య మతాచారం కావొచ్చును లేదా శాపం కావొచ్చును లేదా చీకటి శక్తులకు ప్రతిష్ఠ చేయబడ వచ్చును. కొన్నిసార్లు మనం మన ప్రకంకనున్న స్థలానికి వెళ్లినప్పుడు, లేదా ఇంటికి వెళ్లినప్పుడు మన ఆత్మలో కలవరం పుడుతుంది.

న్యూఏజ్ మతానికి సంబంధించిన వస్తువులను అమ్మే స్టోర్స్‌కు నీవు వెళ్లినప్పుడు నీ ఆత్మలో కలవరం పుడుతుంది. దయ్యాలు నివశించే చోట లేదా ఇంటిలో ఇలాంటి అనుభవం కలుగుతుంది. కొన్ని దేశాలు లేదా కొన్ని ఖండాలు అదనపు అంధకారాన్ని కలిగి ఉంటాయి. విశ్వాసులు ఈ విషయాన్ని తేలికగా గుర్తించగలరు. మనం పొందే సందేశం పరిశుద్ధాత్మనుండి కీడుకు దూరంగా ఉండుమని హెచ్చరిస్తున్నాడు. (మార్కు 5 చూడండి)

**నేటి పాఠం:** ఏ విధంగా తప్పించుకోగలము : 1) ప్రార్థన చేయాలి – ఇంతకు ముందు ఏదైనా మార్గం తెరచి ఉంటే వెనక్కి తీసుకోవాలి. దురాత్మలు ప్రభావం చూపకుండ యేసు రక్తం క్రిందికి తీసుకొని రావాలి. ఎట్టి పరిస్థితిలోను దురాత్మలకు అవకాశం ఇవ్వకూడదు. దేవునికి ఘనతా మహిమ కలిగేలా ప్రతిష్ఠించాలి. సిలువ గుర్తును ఆ స్థలంలోను ఇంటిలోను గదిలోను వేయాలి. ఇది యేసుకు చెందినదని అందరికి తెలిసేలా చేయాలి.

ప్రార్థన చేసి అభిషేకించాలి ఇంటి లోపల మరియు బయట. గట్టిగా ప్రార్థన చేస్తూ నీ స్థలం ప్రహారి చుట్టూ తిరుగుము. దేవునికి చెందినదని చెబుతూ మరియు దురాత్మలకు స్థానం లేదని ప్రకటిస్తూ ప్రార్థించాలి. దేవునికి ప్రతిష్ఠ చేసి ఆయన సన్నిధిని ఆహ్వానించాలి. ఏ దురాత్మకు స్థానం లేకుండా అధికారం లేకుండా యేసు రక్తం క్రిందికి తీసుకొని రావాలి. యేసు నామంలో అధికారాన్ని ఖండించాలి, యేసు నామంలో ప్రతిష్టించాలి. దాని చుట్టూ దేవదూతల కాపల ఉండమని దేవుని అడుగుము. అన్ని గదులలో ఈ విధంగా చేయుము మరి విశేషంగా బేస్‌మెంట్‌లో కూడా. మరే చీకటి ప్రాంతంలో నైనా. తైలములో నీ వేళ్లను ఉంచి అభిషేకము చేయుము. ద్వారాల మీద, గోడల మీద వేళ్లతో సిలువ గుర్తు వేయుము. ఆ స్థలంలో నడుస్తూ ప్రార్థించుము. ఎక్కడైన ఏ చోటనైన దయ్యపు శక్తి ఉందని అనిపిస్తే అక్కడ ఎప్పుడు వెలుతురు ఉండేలా బల్బును వెలిగించుము. దయ్యాలు వెలుతురుకు భయపడతాయి, వెలుతురు వాటికి పడదు అలాగే యేసును స్తుతించుట కూడా వాటికి ఇష్టముండదు. కాబట్టి స్తుతి పాటలను నిరంతరం వినబడేలా చేయాలి. ఎంత మెల్లగా పెట్టినా దయ్యాలు వినగలవు.

**నేటి పాఠం:** దయ్యాలకు ప్రవేశం కలిగించే వస్తువు ఏదైనా మన యొద్ద ఉన్నా ఆ స్థలంలో మనం నిలువబడేము. యెహోషువ అధ్వర్యంలో యూదులు కనాను దేశాన్ని స్వతంత్రించుకున్నప్పుడు వారు స్వాధీనపరచుకున్న వస్తువులను దూరంగా ఉంచాలని ఆజ్ఞాపించబడినారు. పిల్లలను. జంతువులు సహితం నాశనం చేయాలి. ఎందుకంటె వారు సాతానుకు ప్రతిష్ఠింపబడ్డారు మరియు వారిని దయ్యాలు కోరుకుంటాయి. అవి మన యొద్దఉంటే వాటి కోసం దయ్యాలు వస్తాయి. అందుకే ఎఫెసీలోనున్న వారు తమ యొద్దనున్న మంత్రతంత్రాలకు సంబంధించిన గ్రంథాలను కాల్చి వేయాలని పౌలు చెప్పెను (అపొ. కా. 19:17 –20). ఈ నాడు ఇతర మతాలకు సంబంధించిన సాహిత్యం, హస్తసాముద్రికం, నీలి చిత్రాలకు సంబంధించిన మ్యాగజైన్స్‌లాంటివి ఏమున్న కాల్చివేయాలి, చేతబడికి సంబంధించిన వస్తువులు, బాణామతికి సంబంధించిన వాటిని దూరంగా ఉంచాలి. ఎందుకంటె వాటిని బట్టి దయ్యాలు ప్రవేశిస్తాయి.

**నేటి పాఠం:** ఈ సమస్యకు పరిష్కారం: 1) దేవుని నడిపింపును బట్టి అట్టివాటిని దూరంగా ఉంచాలి. వాటిని ఇంత కాలం కలిగివున్నందుకు క్షమించమని దేవుని అడగాలి. ఆ గదిని. ఇంటిని శుద్ధి చేయాలి 2) దయ్యాలకు ఎలాంటి ద్వారం తెరచిన వెంటనే వాపసు తీసుకొని నిన్ను నీవు మరియు ఇంటిని యేసుకు ప్రతిష్ఠించుకోవాలి. ఇంకా ఏమైనా తొలగించాల్సినవి ఉంటె చూపించమని దేవుని అడగాలి.

**విశ్వాసమను డాలు (ఎఫెసీ 6:16):** ఇంతకు ముందు చెప్పబడినవన్నియు శిరస్త్రాణము, మైమరపు, నడుముకు దట్టి, చెప్పులు ఇవన్నియు అంతరంగిక రక్షణకు సంబంధించినవి. వీటితో పాటు బాహ్యసంబంధిత రక్షణకు అవసరమైయ్యేవి కూడా ఉంటాయి అందులో ఒకటి రోమా సైనికులు ధరించే డాలు తన చేతులో పట్టుకొని తన మీద దాఢిచేసేవారి మీద తిరుగు దాఢి చేయుటకు వాడుతాడు. కొన్ని సార్లు శత్రువు సైన్యం వారు వేడి గా ఉన్న తారును పైనుండి చల్లినప్పుడు డాలుతో దానిని ఆపుతారు ఆ విధంగా తప్పించుకుంటారు.

**నేటి పాఠం:** మన విశ్వాసము మన డాలు బాహ్యంగా మనకు రక్షణనిస్తుంది అని పౌలు చెబుతున్నాడు. ఏది ఏమైనా దేవుడు సమస్తాన్ని తన నియంత్రణలో కలిగిఉన్నాడని నమ్మడమే మన ఆధ్యాత్మిక ఆరోగ్య రహస్యం. మనం ఎంత గొప్ప విశ్వాసాన్ని

కలిగి ఉంటామో అంత పెద్ద డాలును మనం కలిగి ఉంటాము అంత పెద్ద సంరక్షణను కలిగి ఉంటాము. స్వల్ప విశ్వాసం గల వారు సాతాను వారి మీదికి విసిరే చిన్న చిన్న వాటికి అనగా భయం, దోషభావం, లోభం, గర్వం, కోపం, కామం మున్నగు వాటికి లొంగిపోతారు,

**నేటి పాఠం:** పాపం ద్వారా మనం ద్వారాలు తెరవక పోయినా సాతాను తన దయ్యాల ద్వారా మన మీద దాఢి చేస్తూనే ఉంటాడు. దేవుని సైన్యంలోవున్న వారందరిని సాతాను టార్గెట్ చేస్తాడు మరి ముఖ్యంగా నాయకులను –కాపరులను మరియు మిషనరీలను, వారేమి చేయాల్సిన అవసరం లేదు కేవలం యేసు పక్షాణ నిలువబడుచున్నందుకు వారు సాతాను దాఢులకు గురౌతూ ఉంటారు. ఎందుకంటె సాతాను దైవ విరోధి. సాతాను నేరుగా యేసుమీద దాడి చేయజాలడు గనుక ఆయన అనుచరులమీద తన ప్రతాపాన్ని చూపెడుతున్నాడు. అందుకే యూదులు కొన్ని శతాబ్దాలుగా హింసింపబడుచున్నారు. మనం సాతాను సైన్యంలో ఉన్నప్పుడు లేదా తటస్థంగా ఉన్నప్పుడు సాతాను మనలను పట్టించుకొని తన సమయాన్ని వృథాచేసుకోడు. అయితే ఎప్పుడైతే మనం యేసును సేవించుటకు తీర్మాణం చేసుకున్నామో, ఆయన రాజ్యాన్ని కట్టుటకు పనిచేయడం ఆరంభించామో సాతాను మనలను నాశనం చేయుటకు కంకణం కట్టుకున్నాడు. కొన్ని సార్లు నేరుగా మరి కొన్ని సార్లు పరోక్షంగా దాడులు జరుపుతాడు. వివాహం, ఆర్థిక స్థితి, ఆరోగ్యం మీద దాడి జరుపుతాడు మనలను నిరుత్సాహ పరచుటకు. ఆ విధంగా యేసును సేవించుటకు మానుకోవాలనే ఉద్దేశంతో. యోబు విషయంలో ఇదే జరిగింది. యోబు విశ్వాసంలో ప్రభావం చూపగలిగాడు అందుకు సాతాను ఆపాలనుకున్నాడు గనుక అతని మీద దాడి చేశాడు. పౌలు శరీరంలో ముల్లు కూడా దయ్యానికి సంబంధించిందే అనిపిస్తుంది ( 2 కొరింథీ 12).

**నేటి పాఠం:** శరీరానికి సంబంధించిన సాధారణ సమస్య అని లేదా పతనమైన లోకంలో జీవితం ఇలాగే ఉంటుందని, శత్రువుయొక్క దాఢి అని ఎలాగు చెప్పగలము? దాడి నిరంతరం కొనసాగుతూ ఉంటే, ఎంత ప్రయత్నించినా విజయం చేకూరక పోతే దానికి లోతుగా అధ్యయనంచేసి కారణాలను వెదకాలి. లేదా అది నూతనమైనదియు ఆకస్మాత్తుగా మీందపడినది అయితే, నిన్నుక్కిరిబిక్కిరి చేసి ఓడించినట్లయితే, అది దయ్యపు దాఢి అని గుర్తించాలి. నిన్ను పూర్తిగా తుడిచిపెట్టాలనంతంగా తీవ్రమైన దాఢియైతే అది తప్పక ఆధ్యాత్మిక కారణం అని గుర్తించాలి.

**నేటి పాఠం:** అలాంటి పరిస్థితిలో రక్షణవకచం కోసం యోబు ప్రార్థించినట్లు ప్రార్థించాలి. (యోబు 1:45;10–11). దేవుని నడిపింపుకై దేవుని వాక్యాన్ని ఆశ్రయించుము "దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృపననుగ్రహించును అని లేఖనము చెప్పుచున్నది. కాబట్టి దేవునికి లోబడి యుండుడి, అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారి పోవును. దేవుని యొద్దకు రండి, అప్పుడు ఆయన మీ యొద్దకు వచ్చును, పాపులారా, మీ చేతులను శుభ్రము చేసికొనుడి, ద్విమనస్కులారా, మీ హృదయములను పరిశుద్ధపరచుకొనుడి " ( యాకోబు 4:6–8). అలాగే " దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలుకలుగుటకై సమస్తముసమకూడి జరుగుచున్నవని ఎరుగుదము" (రోమా 8: 28). "సాధారణముగా మనుష్యులకు కలుగు శోధన తప్ప మరి ఏదియు మీకు సంభవింపలేదు. దేవుడు నమ్మదగినవాడు; మీరు సహింప గలిగినంతకంటె ఎక్కువగా ఆయన మిమ్మును శోధింపనీయడు. అంతేకాదు సహింప గలుగుటకు ఆయన శోధనలో కూడ తప్పించుకొను మార్గమును కలుగజేయును" (1 కొరింథీ 10:13).

**నేటిపాఠం:** పాపం కారణం కాకుండా ఇలాంటి సాతాను దాఢులకు మరి గురైనప్పుడు మనం చేయాల్సింది ఏమనగా 1) మన విశ్వాసాన్ని దృఢపరచుకుంటూ యేసు మీదే దృష్టిని నిలపాలి (మత్తయి 14:28–31). అలాగే, 2) నీ కొరకు, నీ కుటుంబం కొరకు నీ సంఘం కొరకు యోబు ప్రార్థించినట్లు ప్రార్థన చేయాలి (యోబు 1:4–5).

**ఆత్మ ఖడ్గము, దేవుని వాక్యం: (ఎఫెసీ 6:17)** పౌలు పేర్కొనిన పరికరాలన్నియు మనలను మనం కాపాడుకొనుటకు వాడేవి. శత్రువు దాడినుండి సైనికుడు కాపాడుకొనుటకు వాడేవి. యితే ఇవేవియు విజయాన్ని చేకూర్చలేవు, శత్రువును ఓడించలేవు. వెనుదీయుటకు అసాధ్యము వారి వెనుక భాగాన్ని కాపాడేవి ఏవియు లేవు. వారు కేవలం ముందుకు మాత్రమే పోగలరు. వారికి దాడిచేసే ఆయుధము కావాలి. రోమా సైనికులకైతే చిన్న ఖడ్గము, దానిని వాడే వారు ప్రపంచాన్ని జయించారు.

**నేటిపాఠం:** ఈ పరికరం ఎంతో ప్రాముఖ్యమైనదని పౌలు గ్రహించి దానిని ఇక్కడ పేర్కొంటున్నాడు – దేవుని వాక్యమనే ఖడ్గము ( ఎఫెసీ 6:17). సాతాను ఓడించగలిగేది దేవుని వాక్యము మాత్రమే. సాతానుచే దాడిచేయబడినప్పుడు యేసు బైబిలులే వాడాడు. దేవుని వాక్యమే మన ఖడ్గము.:“ ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గమెకంటెను వాడిగాఉండి, ప్రాణాత్మలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపుల ను ఆలోచనలను శోధించుచున్నది” (హెబ్రీ 4:12), బైబిలును బాగా ఎరిగినవాడవై వాక్యాన్ని కంఠస్థంచేసి అవసరమైనప్పుడు వాడుతూ ఉండుము. వాక్యాన్ని వాడుట వలన మన మనస్సు సత్యమందు స్థిరపరచబడును, వాస్తవాన్ని మన ఉద్వేగాలకు వివరించ నీయాల, దేవునియొక్క అధికారాన్ని సాతానుకు మరియు దయ్యాలకు ప్రకటించాలి. సత్యము మనకు స్వతంత్రాన్ని ఇస్తుంది. (యోహాను 8:32).

దేవుని వాక్యాన్ని వాడుము: మన అనుదిన సంఘర్షణలో విజయం సాధించాలంటే మనం నిరంతరం ఆత్మ ఖడ్గాన్ని అనగా దేవుని వాక్యాన్ని వాడాలి (యెహోషువ 1:8; కీర్తన 77:12; 1దిన 28:9; మత్తయి 22:37-38; 1 కొరింథీ 2:16; ఫిలి 4:8). యేసు సాతాను ఓడించింది ఇలాగే (మత్తయి 4:1-11). మానవ మనస్సులో దేవుని వాక్యంపట్ల సందేహాలను పుట్టిస్తాడు సాతాను. హవ్వను మోసం చేసింది అలాగే. దేవుని వాక్యానికి కలిపాడు, తప్పుగా వక్కానించాడు, దేవుడు ఏదో ముఖ్యమైన దానిని దాస్తున్నాడు అనించేలా నమ్మించాడు హవ్వను, ఆ విధంగా అతడు గెలిచాడు. సాతాను మోసగాడు కుయుక్తిపరుడు గనుక మనం దేవుని వాక్యాన్ని జాగ్రత్తగా వాడుకోవాలి. ఇక్కడ కొన్ని కంఠత వాక్యాలను ఇస్తున్నానను

**బైబిలు దేవుని వాక్యము**–దేవుని వాక్యము సజీవమై బలముగలదై రెండంచులుగల ఎటువంటి ఖడ్గమెకంటెను వాడిగా ఉండి, ప్రాణ్మాలను కీళ్లను మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు, హృదయముయొక్క తలంపులను ఆలోచనలను శోధించుచున్నది” (హెబ్రీ 4:12),

**దేవుని సత్యం స్వేచ్ఛనిస్తుంది:** “మీరు నా వాక్యమందు నిలిచినవారైతే నిజముగా నాకు శిష్యులలై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును” (యోహాను 8:32)

**సాతాను ఎదిరించుటకు దేవునికి లోబడుడి:** “ దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును... కాబట్టి దేవునికి లోబడియుండుడి; అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును. దేవునియొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును” (యాకోబు 4:6-8)

**దేవుడు సాతానుకంటె గొప్పవాడు:** “మీలోవున్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు” (1 యోహాను 4:4)

**దేవుడు మీ సమస్త అవసరాలను తీర్చును:** “కాగా దేవుడు తన ఐశ్వర్యము చొప్పున క్రీస్తుయేసునందు మహిమలో మీ ప్రతి అవసరమును తీర్చును” ( ఫిలి 4:19).

**క్రీస్తుతో మీమనసును మార్పుచేసుకొనుడి**: “మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమైనై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనసుమారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి ” (రోమా 12:2).

**ప్రార్థనయొక్క శక్తి:**: “నీతిమంతుని విజ్ఞాపణ మన:పూర్వకమైనదై బహు బలముగలదై యుండును” (యోబు 5:16).

**దయ్యాల మీద అధికారం:** “ సాతాను మెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని. ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారము అనే గ్రహించియున్నాను; ఏదియు మీ కెంత మాత్రము హానిచేయదు” (లూకా 10:18-19).

**సాతానును ఎదిరించుము:** " సాతానా, నా వెనుకకు పొమ్ము? నీవు నాకు అభ్యంతరకారణమై యున్నావు; నీవు మనుష్యుల సంగతులనే తలంచుచున్నావు గాని దేవుని సంగతులను తలంపక యున్నావ,వు" (మత్తయి 16:23).

**పాపము వలన దయ్యాలు ప్రవేశించుటకు తలుపు తెరవబడును:** "దేవా, నన్ను పరిశోధించి నా హృదయమును తెలుసుకొనుము; నన్ను పరీక్షించి నా ఆలోచనలను తెలుసుకొనుము నీ కాయాసకరమైన మార్గము నాయందున్నదేమో చూడుము, నిత్యమార్గమున నడిపించుము" (కీర్తన 139:23-24)

**శాపాలు:** " క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రముయొక్క శాపమునుండి విమోచించెను. ఇందును గూర్చి -మ్రాను మీద వ్రేలాడు ప్రతి వాడును శాపగ్రస్తుడని వ్రాయబడియున్నది" (గలతి 3:13).

**పితరుల మరియు చిన్ననాటి తలుపులు తెరవబడుట:** "కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17).

**కర్ణపిశాచి:** "కర్ణపిశాచిగలవానియొద్దకు వెళ్లకూడదు. సోదెగాండ్రను వెదకి వారి వలన అపవిత్రత కలుగజేసుకొనకూడదు, నేను మీ దేవుడనైన యెహోవాను." (లేవీ 19:31).

**నవయుగ ద్వారాలు తెరచుట::** "ఏలయనగా అట్టివారు క్రీస్తుయొక్క అపొస్తలుల వేషము ధరించుకొనువారైయుండి, దొంగ అపొస్తలులును మోసగాండ్రగు పనివారునై యున్నారు, ఇది ఆశ్చర్యము కాదు; సాతాను తానే వెలుగుదూత వేషము ధరించుకొనుచున్నాడు గనుక వాని పరిచారకులును వేషము ధరించుకొనుటకు గొప్ప సంగతి కాదు, వారి క్రియల చొప్పున వారి కంతము కలుగును " ( 2 కొరింథీ 11:13-15)

**దయ్యపు పీడనం నుండి విడుదల:** "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆ యా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి. యేసుక్రీస్తు శరీరధారియై వచ్చెనని ఏ ఆత్మ ఒప్పుకొనునో అది దేవుని సంబంధమైనది; ఏ ఆత్మ యేసును ఒప్పుకొనదో అది దేవుని సంబంధమైనది కాదు. దీనిని బట్టి యే దేవుని ఆత్మను మీరెరుగుదురు" (1 యోహాను 4:1-2).

## ఆధ్యాత్మిక పోరాటానికి సంబంధించిన వాగ్దానాలు:

**మన శత్రువు ఓటమిపాలగును:** ద్వితియో 32:43; ఫిలి 1:28; ద్వితియో 33:27

**విజయం వాగ్దానం చేయబడింది:** 1కొరింథీ 15:57; 1 దిన 29: 11; సామెతలు 21:31; 1 యోహాను 5:4,18; ప్రకటన 12:11; 15:2; రోమా 8:37; 2 కొరింథీ 2:14; యోహాను 16:33)

**దేవుడు మన పక్షాణ పోరాడతాను అని వాగ్దానం చేశాడు**: 1సమూ14:47; యిర్మీయా 1:8)

**విశ్వాసికి వ్యతిరేకంగా రూపొందింపబడిన ఏ ఆయుధము వర్ధిల్లదు:** యెషయా 54:17

**యేసు మన పక్షాణ నిరంతరం విజ్ఞాపణ చేస్తున్నాడు:** 1యోహాను 2:1; హెబ్రీ 7:25

**దేవుడు నిరంతరం మనతోనే ఉన్నాడు :** మత్తయి 28:20; హెబ్రీ 13:5; మత్తయి 18: 20; యోహాను 14: 16,21; ప్రకటన 3:20

**ఒప్పుకోవడం అంటె పవిత్రపరచుట మరియు క్షమాపణ:** 1 యోహాను 1:8-9; 1 థెస్స 5:23-24; 1 తిమోతి 4:5; లూకా 11:13; 2 తిమోతి 2:21; యూదా1; రోమా 8: 33-39; తీతు 3:4-5)

**దేవుడు ప్రార్థనలను విని జవాబిస్తాడు:** మత్తయి 7:7; లూకా 11:9; యిర్మీయా 33:3

**దేవుని నుండి ఎప్పటికి మనం వేరుపరచబడము**: రోమా 8:35-39? యోహాను 10:27-29; 3:36; 5:24

**దేవుడు మీ ప్రతి అక్కరలను తీర్చును** : ఫిలి 4:19; కీర్తన 84: 11; రోమా 8:32; 1 సమూ 12:24

**చింతించనక్కరలేదు:** మత్తయి 6:25, 34; 1 పేతురు 5:7; యెషయా 40:11; మత్తయి 5:38-39; కీర్తన 37:1-9; యూదా 24

**దేవుడు మన పట్ల శ్రద్ధ మరియు సంరక్షణ చూపుతానని వాగ్దానం చేస్తున్నాడు:** ద్వితియో 33:27; ఆది 17:1; యిర్మీయ ా 23:24; 32:7

**సమస్తం సమకూడి మేలుకరముగా జరుగును :** రోమా 8:28

**దేవుని సహాయంతో నీవు సాధించలేని సమస్య అంటూ ఉండదు:** 1 కొరింథీ 10:13

**సమాధానం అందుబాటులో ఉంది ఎట్టి పరిస్థితులలోనైనా :** యోహాను 14:27; రోమా 5:1; కొలొ 1:20; యెషయా 2 6:3; ఫిలి 4:6-7; మత్తయి 11:28-30, 2 తిమోతి 1:7

**ఆధ్యాత్మిక ఎదుగుదలకై శోధనలు అవసరము:** కీర్తనలు119:67,71,75; 94:12 యెషయా 48:10;రోమా 5:3

**విశ్వాసి దేనికి భయపడవలసిన అవసరం లేదు:** సామెతలు 3:25; యెషయా 1:3 ; కీర్తన 34:4; యెహోషువ 1:9; 10:8 ; 23:9-11; లేవీ 26:8; నిర్గమ 14:13; 1 సమూ 17:45-47; 2 సమూ 22:33-35, 40-41

**శత్రువులమీద విజయం తథ్యం :** అపొ కా. 2:39

**విశ్వాసి విజేత :** 1కొరింథీ 15:57; రోమా 8:37; 1 దిన 29:11; 1 యోహాను 5:4,18, 2 దిన 32:8; ప్రకటన3:5; 21:7

**మన భారం మోయుటకు దేవుడు తోడుగా ఉంటాడు:** నెహెమ్యా 10:4; మత్తయి 11:30; కీర్తన 55:22
**దేవుడు సౌఖ్యాన్ని వాగ్దానం చేశాడు:** కీర్తన 23:4; విలాప 3:22-23; మత్తయి 5:4; 11:28-30; 2 కొరింథీ 1:3-4; 2 థెస్స 2:16-17 యోహాను 14:16, 18; రోమా 15:4

**దేవుడు మనకు ధైర్యాన్నిస్తాడు:** సామెతలు 38:1; 1 కొరింథీ 16:13; 2 తిమోతి 1:7

**నడిపింపు వాగ్దానం చేయబడింది:** కీర్తన 32:8; యెషయా 30:21; 58:11; లూకా 1:79; యోహాను 15:13

**విచారంలో దేవుడు తోడుగా ఉంటాడు:** సామెతలు 10:22; యెషయా 53:4; యోహాను 16:22; 2 కొరింథీ 6:10; 1 థెస్స 4:13; ప్రకటన 21:4

**తప్పుడు ఆలోచనలను తిరస్కరించుట:** 2 కొరింథీ 10:5; కీర్తనలు 139: 23-24; 141:3-4; యెషయా 26:3-4; రోమా 12:2; ఎఫెసీ 4:22-24; ఫిలి 3:18-21

**దేవుని వాక్యంయొక్క శక్తి:** ఎఫెసీ 6:7; హెబ్రీ 4:12; యెషయా 55:11; 59:21; కీర్తన 119:81; 105;

**అడుగువారికి జ్ఞానం వాగ్దానం చేయబడింది:** యాకోబు 1:5;3:15-17; లూకా 16:8; 21:15; 1 కొరింథీ 2:5; 3:1 9సామెతలు 30:5; విలాప 2:17; 3:37; మత్తయి 24:35; యోహాను 5:24; 8:51; 15:7; రోమా 10:17

**దేవదూతలు కల్పించుకొని సహాయపడగలవని దేవుని వాగ్దానం:** 2 రాజులు 6:17; కీర్తన 34: 6-7; 91:11; దాని 6: 22; 10:5-14; అపొ.కా.12:5

**ప్రార్థన: (ఎఫెసీ 6:18) :** దేవుని ప్రజలకు ఆయన సమకూర్చే పరికరాలను గురించి వివరించాక, పౌలుప్రార్థన గురించి మాటలాడుచున్నాడు. ఏ సైనికుడైన తన పై అధికారితో సంబంధం కలిగివుండి ఇచ్చిన ఆజ్ఞల ప్రకారము నడుచుకోవాలి. ప్రార్థన మరియు సర్వాంగ కవచాన్ని ధరించుట ఒక దానికొకటి ముడిపడిఉంటాయి. (ఎఫెసీ 6:18).

**నేటి పాఠం:** దృఢమైన క్రమమైన ప్రార్థనా జీవితంయొక్క ప్రాముఖ్యతను గురించి నొక్కిచెప్పబడింది (మత్త 7:7; లూకా 11 :9; యిర్మీయా 33:3) ఉపవాసే ప్రార్థనలో ముఖ్యమైన భాగము (మత్తయి 4- యేసు శోధనలు అనే విషయాన్ని చూడుము)

**నేటి పాఠం:** దేవుడు తన ప్రజలకు విజయాన్ని వాగ్దానం చేశాడు, తక్షణం కాకపోయినా భవిష్యత్‌లో (1 కొరింథీ 15:57 ; 2 కొరింథీ 2:14; 1 యోహాను 5:5).

**దేవుని సర్వాంగ కవచం గురించి ప్రార్థన:** పరలోకమందున్న తండ్రి; ప్రభువునందు దృఢంగా ఉంటూ, నీ శక్తిచేత నేను విధేయుడనై ఉండాలని ఆశిస్తున్నాను. ఇదే నా విషయంలో నీ చిత్తము ఉద్దేశము అని నేను చూస్తున్నాను. నీవు నాకు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని ధరించడం అత్యవసరం అని నేను గుర్తిస్తున్నాను. సాతానుకు అతని రాజ్యాన్నికి విరోధంగా నేను నిలువబడే విధంగా నీవు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని బట్టి కృతజ్ఞతలు చెల్లుస్తున్నాను మరియు స్తుతిస్తున్నాను. నాకు వ్యతిరేకంగా సాతాను పన్నుతున్న పన్నాగాలను గుర్తించుటకు కావసిన వివేచనను నాకు అనుగ్రహించుము. నీవు సమకూర్చిన సర్వాంగ కవచాన్ని బట్టి నేను సంతోషిస్తున్నాను. ప్రభావంగల ఆధ్యాత్మిక సంరక్షణగా దానిని విశ్వాసం ద్వారా ధరించి నేడు లోకంలో ఉన్న అంధకార ఆధ్యాత్మిక శక్తులను ఎదిరిస్తాను.

**నీవు నాకు అనుగ్రహించిన సత్యమనే దట్టిని ధరిస్తాను. సత్యమైన వానిని నా బలముగా సంరక్షకునిగా భావిస్తాను.** మీద ఆధిపత్యం కలిగి ఉండాలని ప్రయత్నం చేయుటకు నన్ను మోసం చేయుటకు వాడే సాతాను అబద్ధాలను నేను తిరస్కరిస్తున్నాను. సాతానుడు తన అబద్ధాలను సత్యమని నమ్మే విధంగా నమ్మించుటకు వాడే కుయుక్తితో కూడిన పద్ధతులను గుర్తించే వివేకాన్ని ఇమ్మని ప్రార్థిస్తున్నాను. నేను సత్యాన్నిబట్టి జీవించాలని, సత్యాన్నే నమ్మాలని, సత్యాన్నే వెదకాలని, సత్యాన్ని మాత్రమే తెలుసుకోవాలని ఆశిస్తున్నాను. నేను నిన్ను ఆరాధిస్తున్నాను మరియు స్తుతిస్తున్నాను, నన్ను కేవలం సత్య మార్గంలోనే నడిపించుము. సాతాను సత్యానికి వ్యతిరేకంగా నిలువబడలేనందుకు నీకు వందనాలు.

**నీవు నాకు అనుగ్రహించిన నీతియను మైమరువును బట్టి నీకు వందనాలు.** నేను నా సంరక్షణ కొరకు అనుగ్రహింపబడినదిగా భావించి వేగిరంగా ధరించుదును. నా నీతియంతయు కేవలం నీ ద్వారానే నాకు సంక్రమించినదని నాకు గుర్తుచేసినందుకు నీకు వందనాలు. విశ్వాసంద్వారా నాస్వంతమైన నీతి యేసుక్రీస్తు ద్వారా అనుగ్రహింపబడినదని స్వీకరిస్తున్నాను. నీతిమంతులుగా తీర్చబడడం అనే ప్రక్రియ ద్వారా ఆయన నీతి నాదైనది.ఎలాంటి ఇతర నీతియైన, చీపురు మురికి గుడ్డల్లాంటి నా స్వనీతిని తిరస్కరిస్తున్నాను. నా మంచితనాన్ని బట్టి నీవు నన్ను అంగీకరించావనే తలంపునుండి నాకు విడుదల కలుగజేయుము. సాతాను నాకు వ్యతిరేకంగా చేసే పోరాటానికి విరుద్ధంగా నేను నా ప్రభువు నీతిని పెడుతున్నాను. నేడు దేవుని యెదుట నీతిగా నడుచుకొనుటకు తీర్మాణము చేసుకొనుచున్నాను. నా సాధారణ జీవిత నేపథ్యంలో ఆయన నీతిని నేను అనుభవించునట్లు విశ్వాసం ద్వారా క్రీస్తు నీతిని ప్రశంసిస్తున్నాను నేడు తన పరిశుద్ధతతో నా జీవితంలోకి కాలుపెట్టాలని ఆహ్వానిస్తున్నాను. నా ప్రభువు నీతే నా సంరక్షణ గా భావిస్తున్నాను. దేవుని నీతి ఎదుట సాతాను నిలువనేరడని నాకు తెలుసును.

**నీవుసమకూర్చిన సమాధాన సువార్తవలనైన సిద్ధమనస్సు అను జోడును నా పాదములకు సమకూర్చినందుకు నీకు వందనాలు,** నీవు సమకూర్చిన దృఢమైన సమాధానపు బండపైన నా పీదాలు నిలువబడాలని నేను ఆశిస్తున్నాను. నీతిమంతునిగా తీర్చ

బడుట ద్వారా దేవునితో నేను కలిగివున్న  సమాధానం నాది అని ప్రకటిస్తున్నాను. పరిశుద్ధీకరణ మరియు ప్రార్థన ద్వారా దేవుని సమాధానం నా ఉద్వేగాలను మరియు అనుభూతులను తాకాలని కోరుతున్నాను (ఫిలి 4:6). విధేయతతో నేను నడిచినప్పుడు సమాధాన దేవుడు నాతో నడుస్తాడనే వాగ్దానాన్ని బట్టి నీకు వందనాలు (ఫిలి 4:9). సమాధాన దేవునిగా సాతానును నా పాద ముల క్రింద పెట్టినందుకు నీకు వందనాలు ( రోమా 16:20). నేడు నా జీవితంలోకి పరిశుద్ధాత్ముడు తీసుకొని వచ్చే వారందరి తో  నీవు నా కనుగ్రహించిన సమాధానాన్ని పంచుకుంటాను. నీవు నాకు పిరికితనంగల ఆత్మను ఇవ్వక ప్రేమ మరియు శక్తిగల ఆత్మను మరియు స్వస్థ బుద్ధిని ఇచ్చినందుకు వందనాలు.( 2తిమోతి 1:7). నీ సమాధానానికి వ్యతిరేకంగా సాతాను నిలువ లేనందుకు నీకు వందనాలు. వేగిరంగా, విశ్వాసమనే డాలును నేను ఎత్తిపట్టుకుంటాను దానితో దుష్టుని అగ్ని బాణములను ఆర్పి వేయగలిగినందుకు నీకు వందనాలు. నీవే నా డాలువని నీ నరావతారం మరియు సిలువమరణం ద్వార నేను ఉదుర్కొనే సాతాను  బాణాలను నీవు భరించావని గుర్తిస్తున్నాను. నా పైనక్రింద, ఇరుప్రక్కల, నా ముందు వెనుక నీ డాలు సాతాను వదిలే బాణాలను ండి  నన్ను కాపాడుతుందని నేను నమ్ముచున్నాను. నీ మహిమ నిమిత్తం మరియు నన్ను శుద్ధిచేయుటకు నీ సార్వభౌమత్వపు అధి కారం మరియు నా మీద నీ కున్న ప్రేమ కొద్ది నీవు అనుమతినిచ్చే దుష్టుని బాణాలను ఎదుర్కొనుటకు నేను సిద్ధంగా ఉన్నాను. నీ వు నాకు సంపూర్ణమైన మరియు శ్రేష్ఠమైన డాలుగా ఉన్నందుకు నీకు వందనాలు. నీ సార్వభౌమత్వపు ఉద్దేశం ఉంటేనే తప్పా సా తాను నన్ను తాకడు అనే సత్యాన్నిబట్టి  వందనాలు.

సాతాను మోసపూరిత మార్గాలకు నా మనసు లక్ష్యం అని గ్రహిస్తున్నాను.వివేచిస్తాను. నేను రక్షణ అనే శిరస్త్రాణమును ధరిస్తున్నాను. నీ రక్షణతో నామనసును, ఆలోచనలను కప్పుకుంటాను. ప్రభువైన యేసు నా రక్షణయని నేను గుర్తిస్తున్నాను. ఆయ నతో నా మనస్సును నింపుకుంటాను. ఆయన మనసు నాలో ఉండమని ఆహ్వానినిస్తున్నాను. నేను ఆయన ఆలోచనలను ఆలోచి ంచనిమ్ము మరియు ఆయన ప్రేమను, కారుణ్యాన్ని ఆస్వాదించనిమ్ము మరియు ఆయన  చిత్తాన్ని మరియు ఆయన నడిపింపును అన్ని విషయాలలో కనుగొనేలా నడిపించుము. నా జీవితం ద్వారా నిరంతరము నా ప్రభువు యొక్క ంక్షణ కార్యాన్ని గుర్తుచేసుకో నిమ్ము. నా మనస్సులో చెలరేగే సమస్త సాతాను ఆలోచనలు అధిగమించే కృపనిమ్ము.

ఆనందంతో  దేవుని వాక్యమనే ఆత్మ ఖడ్గమును చేబూనుతాను. నీ వాక్యం నమ్మదగినదని, ఎన్నటికి మారనిదని, దానితో ని సత్యంతో శక్తిఓ జీవించాలని, నమ్మాలని ఎంపిక చేసుకున్నాను. పరిశుద్ధాత్మ నుండి వచ్చే నీ వాక్యాన్ని ప్రేమించేలా చేయుము.  నీ వాక్యాన్ని నిర్లక్ష్యం చేసే పాపంనుండి నన్ను విడిపించుము.. నీ వాక్యాన్ని అధ్యయనం చేయుటకు , తెలుసుకొనుటకు నాలో ఆకలిని పుట్టించుము. కంఠస్థం చేయుటకు మరియు ధ్యానించుటకు శక్తినిమ్ము. నాకు వ్యతిరేకంగా సాతాను చేసే కుట్రపూరిత దాడులనుండి కాపాడుకునే విధంగా నా వాక్యాన్ని వాడే నైపుణ్యాన్ని అవసరానికి తగిన విధంగా వాక్యాన్ని గుర్తుచేసుకునే  సామా ర్థ్యాన్ని ఇమ్ము.  ప్రభువైన యేసు సాతానుకు వ్యతిరేకంగా వాడానట్లు. సాతాను నుండి ననున్న నేను కాపాడుకొనుటకు మాత్రమే గాక వాగ్దానాలను వాడుకొను సాతానును ఓడించుటకు సహాయం చేయుము. సాతాను స్వాధీనపరచుకున్న ప్రాతాలను కూడా తిరిగి స్వాధీనపరచుకొనే విధంగా విజయాన్ని దయచేయుము. వాక్యాన్ని వాడినప్పుడు సాతాను తోకముడుచుకొని వెళ్లిపోతాడు అందుకు నీకు వందనాలు.

ప్రియమైన ప్రభువా,  ప్రార్థనకై  నీకు వందనాలు. ప్రార్థనతో సర్వాంగకవచాన్ని సిద్ధంగా ఉంచుకొనుటకు నాకు  సహా యం చేయుము.పరిశుద్ధాత్ముడు నడిపించిన విధంగా తీవ్రంగా యథార్థంగా అన్ని వేళలా ప్రార్థించుటకు  నేను ఇష్టపడుతున్నాను.  నా ద్వారా నా కొరకు విజ్ఞాపణ చేయుటకు నేను పరిశుద్ధాత్మను నమ్ముచున్నాను.రక్తంచే కడుగబడిన పరిశుద్ధులైన దేవుని కుటుంబీకులనిమిత్తం ప్రార్థన చేయుటకు భారాన్నిమ్ము. వారి అవసరాన్ని చూడగలిగేలా మరియు వారిని శత్రువు బారినుండి కాపాడేలా పహాయ పడుటకు శక్తినిమ్ము, ఇవన్ని మనవులు, విజ్ఞాపణలు, స్తుతులు యేసు నామంలో నిజమైన సజీవుడైన దేవునికి అర్పిస్తున్నాను. ఆమేన్. (ఈ ప్రార్థన  ఫిలిప్ కేసర్ మరియు మార్క్ బుబెక్ రచించిన **“ఆధ్యాత్మిక పోరాటం కోసం ప్రార్థనలు ”** అనే పుస్తకం నుండి సేకరించబడినది)

**నేటి పాఠం**: ఎఫెసీ సంఘస్థులు సర్వాంగకవచాన్ని వాడుకొని వారి ఆధ్యాత్మిక జీవితంలో విజయాన్ని పొందారా? అవు ను, కాదు. అవును, గతంలో దయ్యాలు ప్రవేశించుటకు అవకాశం కలిగించిన పాపాలలో పడిపోకుండా చూసుకున్నారు.  లేదు,

సాతాను తన వ్యూహాన్ని మార్చుకొని అంతరంగంలో సంక్షోభాన్ని సృష్టించి విజయం సాధించాడు. (ప్ర 2:2:1-7; ఎఫెసీ సంఘం చూడుము) అబద్ధ బోధకులనుండి మోసం మరియు అబద్ధాలు విశ్వాసుల మధ్య గందరగోళాన్ని సృష్టించాయి. నేడు సాతాను బాహ్యంగాను మరియు అంతరంగంలోను దాఢి చేస్తున్నాడు. కొన్ని సార్లు మనకు ఆశ్చర్యం కలిగించేలా దాఢి జరుగుచున్నది. అందుకే ఈ విధ్వంసకరమైన దాఢి చాలా అపాయకరమైనది మరియు భయంకరమైనది. మోసపరచబడకుండా ఉండాలంటే దేవుని వాక్యాన్ని క్షుణ్ణంగా తెలుసుకొని అన్వయించుకోవాలి.

**ఆధ్యాత్మిక పోరాటము శిక్షణ:** ఈ క్రింది ప్రశ్నలకు జవాలు ఇమ్ము. నీ ఇష్టమైతే .వాబులను నాకు పంపండి, నేను స ూచలను చేసి నా అభిప్రాయాన్ని చెబుతాను. 1.దయ్యాలు ఏ విధంగా వ్యవస్థీకరించబడినావో వివరించుము?

2. ఆధ్యాత్మిక పోరాటం కోసం మనకు ఎవరు సర్వాంగ కవచాన్ని సమకూర్చుతారు?

3.సత్యమనే శిరస్త్రానము అనగా నేమి, అదెందుకు మనకు అవసరము?

4.నీతియనే దట్టి అనగా నేమి? అదెందుకు మనకు అవసరము?

5. సత్యమనే దట్టి అనగా నేమి? అదెందుకు అవసరము?

6. సమాధాన చెప్పులు ఏవి? వాటి అవసరం ఏమిటి?

7. విశ్వాసమనే డాలు ఏమిటి? లది మనకెందుకు?

8. ఆత్మ ఖడ్గము ఏమిటి? అది మనకెందుకు?

9. నీ జీవితంలో విజయం సాధించుటకు నీకు సహాయపడే కొన్ని బైబిలు వచనాలేవి?

10. ఆధ్యాత్మిక పోరాటంలో ప్రార్థన పాత్ర ఏమిటి?

**11.సర్వాంగ కవచంలో ఏ భాగం బలహీనమైనది నీ విషయంలో? దానిని మెరుగు పరచుకొనుటకు నీవేమిచేస్తావు?**

## 8. కొలొసయ్యులకు

కొలొసయ్యులకు వ్రాయబడిన పత్రిక ఎఫెసీ పత్రికవలె ఉంటుంది. ఈ రెండు పత్రికలు ఏక కాలములో వ్రాయబడినవి మరియు ఒకే సత్యాలను కలిగి వున్నవి. ఎఫెసీలో వ్రాయబడిన సర్వాంగకవచం గురించిన ప్రస్తావన లేదు ఎందుకంటె (ఎఫెసీ 6:10-18) ఎందుకంటె ఆజ్ఞేయవాదాన్ని ఖండించుటకు వ్రాయబడింది. పరలోకమందును, భూలోకమందును యేసు సార్వభౌమ త్వపు అధికారాన్ని కలిగి ఉన్నాడని ఎందుకనగా ఆయన సర్వాన్ని సృష్టించాడని, దేవదూతల మీదను మరియు దయ్యాలమీదను అధికారాన్ని కలిగి ఉన్నాడని పౌలు వ్రాశాడు ( కొలొ 1:15-20). ఆజ్ఞేయ వాదులు యేసు దేవదూతల కంటె, దయ్యాల కంటె తక్కువ స్థాయికి చెందినవాడని వాదించారు. ఆ తప్పును సవరించుటకు పౌలు ఈ పత్రికను వ్రాసెను. ఇలాంటి తప్పు వేదాంతాల తో ప్రజలను మోసంచేయుటకు సాతాను ప్రయత్నిస్తాడు. (కొలొ 2:8). ఈ అబద్ధాలను కొలొస్సయులు నమ్మడం ఆరంభించి నప్పుడు తిరిగి వారు బంధకంలోకి వెళ్లిపోయారు .

**నేటిపాఠం:** సాతాను నేరుగా దాఢిచేయకుండా మోసంతోను మరియు అబద్ధాలతోనే విజయం సాదిస్తున్నాడు. (యోహాను 8:44) నేరుగా దాఢికి గురైతే సంఘం దృడంగా మారుతుంది, మూడవ ప్రపంచ దేశాలవలె, చైనావలె. సగం సత్యాలు మరియు మోసాలు సంఘాన్ని బలహీనపరుస్తాయి, అమెరికా, ఐరోపాలవలె. యేసు సంపూర్ణ దేవుడని నిశ్చయంగా ఎరిగి ఉండాలి (కొలొ 2:9) బుద్ధిజ్ఞాన సర్వసంపదలు ఆయనలో గుప్తములై యున్నాయని ఎరగాలి (కొలొ 2:3).

పౌలు మొదటిసారి చెరశాలలో బంధింపబడినప్పుడు వ్రాయబడిన మరి రెండు పత్రికలు – ఫిలమోను మరియు ఫిలిప్పి యులకు, ఆధ్యాత్మిక పోరాటం గురించిన విషయాలను నేరుగా వీటిలో చెప్పబడలేదు.

## 9. తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక

చెరసాలలోనుండి పత్రికలను వ్రాసిన రెండు సంవత్సరాలకు, విడుదలపొంది తిరిగి ప్రయాణం చేయుటకు ప్రారంభించిన అనంతరం పౌలు తిమోతికి మొదటి పత్రికను వ్రాసెను. ఆది సంఘంలో ముఖ్య కేంద్రమైన ఎఫెసీలో తిమోతి ఉండెను. అక్కడ కాపరిగా పరిచర్య చేస్తూ అనేక సమస్యలను ఎదుర్కొనుచూ ఉండెను. ఆ సంఘంలో కొందరు ఆజమాయిషీ చేయాలనుకునేవారుండిరి మరియు తాను యవ్వన ప్రాయంలో ఉండి బిడియంతో సవాలును ఎదుర్కోలేక సతమతమౌతూఉండెను.

సంఘ క్రమశిక్షణ:పశ్చాత్తాపపడకుండా పాపంలో జీవిస్తున్న ఇద్దరు వ్యక్తులను గురించి ప్రస్తావించాడు, సంఘ సహవాసానికి వారి దూరం చేయాలని క్రమశిక్షణ చర్యను గురించి వ్రాశాడు పౌలు ( 1 తిమోతి 1:18–20). కొరింథీ సంఘంలో జరిగినట్లుగా (1 కొరింథీ 5:1–5). క్రైస్తవ సహవాసాన్ని నిరాకరించుటకు మరియు లోకపు దాఢులకు గురిచేయుటలో ఉద్దేశం, వారు పశ్చాత్తాపపడి పాపంనుండి తప్పుకొనేలా చేయటకే. నిత్య రక్షణ గురించి ఇక్కడ చెప్పడం లేదు. గాని క్రైస్తవ జీవితంలో దేవునితో మరియు ఇతర విశ్వాసులతో సహవాసం గురించిన విషయాన్ని ప్రస్తావించాడు పౌలు.

**సాతాను గర్వంతో శోధిస్తాడు:** సంఘ నాయకునిగా ఎవరిని నియమించాలో తిమోతికి సలహా నిస్తూ, నాయకునిగా నూతన విశ్వాసిని నియమించకూడదు అని వ్రాశాడు –“ అతడు గర్వాంధుడై అపవాదికి కలిగిన శిక్షా విధికి లోబడకుండునట్లు క్రొత్తగా చేరిన వాడై యుండకూడదు” ( 1 తిమోతి 3:6). సాతాను కూడా గర్వం వలననే పడిపోయెను ( యెషయా 14; యెహె 28). నేటికి విజయవంతంగా వాడబడుచున్న పరికరం గర్వం. సంఘంలో అధికారం ఇవ్వబడినవారు నాయకులుగా నియమింపబడినవారు గర్వాంధులగుట సాధారణ విషయం. కాబట్టి ఆధ్యాత్మికంగా అపరిపక్వతగలవారు నాయకులుగా నియమింపబడుటకు యోగ్యులు కారు. వారు గర్వాంధులయ్యేలా శోధింపబడుతారు అని పౌలు హెచ్చరిస్తున్నాడు. “ మరియు అతడు నిందపాలై అపవాది ఉరిలో పడిపోకుండునట్లు సంఘమునకు వెలుపటి వారి చేత మంచి సాక్ష్యం పొందినవారై యుండవలెను” (1 తిమోతి 3:7). సాతాను వలలు పన్ని ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాడు నాశనం చేయటానికి మోసం చేయుటయే అతని ప్రణాళిక.దావీదును నాశనం చేయుటకు బత్షెబ పట్ల కామాతురత కలిగేలా సాతాను చేశాడు ( 1 సమూయేలు 11–24).

**సాతాను మరియు దయ్యాలు మోసాన్ని వాడతాయి:** ఆధ్యాత్మికంగా పరిపక్వతలేనివారికి దురాత్మల బోధ ఇంపుగా అనిపిస్తుంది, తద్వారా నిజమైన విశ్వాసంనుండి దారితప్పించుటకే దురాత్మలు ఉద్దేశం అని పౌలు తిమోతిని హెచ్చరిస్తున్నాడు ( 1 తిమోతి 4:1) తిమోతి మొదటి రెండు పత్రికలు అబద్ద బోధకులు మరియు అబద్ధ బోధలకు సంబంధించి అనేక విషయాలను కలిగివున్నవి. నేటి వలెనే సాతాను వాటి వెనుకాల కచ్చితంగా ఉన్నాడు.

**ఒకడు దేవుని వెంబడిస్తాడు లేదంటే సాతానును వెంబడిస్తున్నాడని అర్థం:** విశ్వాసి జీవితంలో ఏదైన పాపం ఉంటే, దానిని ఇతరులకు తెలియజేసేలా దురాత్మలు ప్రయత్నం చేస్తాయి, దానిఇ ఆసరా చేసుకొని ఆ వ్యక్తిని , యేసు నామాన్ని అగౌరవపర చాలని ప్రయత్నం చేస్తాయి ( 1 తిమోతి 5:14). మనం దేవుని అనుసరించకపోతే సాతానును మరియు అతని సైన్యాన్ని అను సరిస్తాము, మనం గుర్తించిన గుర్తించక పోయినా ( 1 తిమోతి 5:15). తటస్థ స్థితి లేదు మరియు ఏదైనా ఒకటి.

## 10. తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక

కొన్ని సంవత్సరాల అనంతరం, క్రీ. శ. 64 ప్రాంతంలో పౌలు తిమోతికి రెండవది మరియు ఆఖరు పత్రికను వ్రాశాడు. అది పౌలు వ్రాసిన చివరి ఆత్మప్రేరిత పత్రిక. విశ్వాస విషయంలో కుమారుడు, అతి సన్నిహితుడైన తిమోతికి వ్రాసిన ది.ప్రజలనం బంధించి తన వైపున ఆకట్టుకునేందుకు సాతాను మరియు దురాత్మలు ఎన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తాయో చక్కగా వివరించాడు ( 2 తిమోతి 2:26) దేవుని చిత్తాన్ని నెరవేర్చని ప్రతి వాడును సాతానును అనుసరిస్తూ సేవిస్తున్నాడు ( 1తిమోతి 5:15).

## సి. పేతురు రచనలు (పత్రికలు)

### 1. పేతురు

క్రొత్త నిబంధనలో పౌలు అనేక పత్రికలను వ్రాసినప్పటికి, ఆయన ఒక్కని పత్రికలే దేవుని వాక్యంలో చేర్చబడలేదు, పేతరు కూడా ఆధ్యాత్మిక పోరాటానికి సంబంధించి అనేక మంచి సలహాలుగల రెండు పత్రికలను వ్రాసెను. పౌలు తిమోతికి సత్రిక వ్రాసిన సమయంలోనే, మొదటి పత్రికను క్రీ. శ. 63లో పేతురు వ్రాసెను.

సిలువను తప్పించుటకు పేతురు యేసును నివారించెను. ( మత్తయి 16:23; మార్కు 8:33). యేసును ఎరుగనని బొంకి తరువాత తీవ్రమైన దోషభావనకు గురైయ్యేలా చేయుటకు పేతరును గోధుమలవలె జల్లించుటకు సాతాను దేవుని అనుమతించమని కోరెను (లూకా 22:31). నీ నమ్మిక తప్పిపోకుండునట్లు నేను మీ కొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని యేసు చెప్పెను ( లూకా 22:32).

సాతాను మరియు అతని సైన్యం వాస్తవమని పేతురు ఆరంభంనుండి ఎరిగియుండెను. కాబట్టి తాను వ్రాస్తున్నది ఎరిగి వ్రాయుచుండెను. " నిబ్బరమైన బుద్ధిగలవారై మెలకువగా ఉండుడి; మీ విరోధియైన అపవాది గర్జించు సంహంవలె ఎవరిని మ్రింగుదునా అని వెదకుచు తిరుగుచున్నాడు. లోకమందున్న మీ సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని ఎరిగి విశ్వాసమందు స్థిరులై వానిని ఎదిరించుడి. తన నిత్యమహిమకు క్రీస్తునందు మిమ్మును పిలిచిన సర్వకృపానిధియగు దేవుడు, కొంచెము కాలము మీరు శ్రమపడిన పిమ్మట, తానే మిమ్మును పూర్ణులనుగా చేసి స్థిరపరచి బలపరచును. యుగయుగములకు ప్రభావమాయనకు కలుగును గాక" ( 1 పేతురు 4:8-11).

**నేటిపాఠం:** నిబ్బరమైన బుద్ధిగలవారై యుండాలని పేతురు తన పాఠకులకు సవాలువిసురుతున్నాడు. మెలకువగా ఉండుడని కూడా హెచ్చరిస్తున్నాడు. సాతానుతో యుద్ధానికి ఎల్లవేళలా సిద్ధంగా ఉండాలని చెబుతున్నాడు. సాతాను "ఎవరిని మ్రింగుదునా" అని "గర్జించు సింహం" వలె తిరుగుచున్నాడని హెచ్చరిస్తున్నాడు. దేవునికి వారికిగల ప్రాణాధారమైన సంబంధాన్ని విడగొట్టే ప్రయత్నం సాతానుడు నిరంతరం చేస్తుంటాడు. పేతరు విశ్వాసాన్ని నాశనం చేయుటకు ప్రయత్నించినట్లే ( లూకా 22:31-32) మన విశ్వాసాన్ని కూడా నాశనం ఏయుటకు ప్రయతిస్తుంటాడు. భయపడుటకు, పాపంచేయుటకు మరియు నిరుత్సా హపడుటకు కారణమయ్యేలా మన <u>విశ్వాసాన్ని నాశనం</u> చేయుటకు సాతాను ప్రయత్నిస్తాడు. కాబట్టి మనము సాతానును ఎదిరించాలి అని ఆజ్ఞాపించబడుచున్నాము. ఈ దాఢులను దేవుడు వాడుకొని మనలను విశ్వాసంలో దృఢపరుస్తాడు (1 పేతురు 5:11). దాఢులను ఆపడు లేదా వాటికి మనలను అతీతులుగా చేయడు గాని ఎదిరించి నలద్రొక్కుకొని నిలువబడుటకు శక్తినిస్తాడు (1 కొరింథీ 10:13)

**2. పేతురు వ్రాసిన రెండవ పత్రిక** ఒక సంవత్సరం తరువాత ఒక వింతైన విషయాన్ని వ్రాశాడు- " దేవదూతలు ఎాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక, పాతాళ లోకమందలి కటిక చీకటిగల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలి ఉంచబడుటకు వారిని అప్పగించెను " (2 పేతురు 2:4). యూదా 6వ -" మరియు తన ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలమును విడిచిన దేవదూతల ను, మహా దినమున జరుగు తీర్పు వరకు కటిక చీకటిలో నిత్యపాశములతో ఆయన బంధించి భద్రపరచెను." దేవుడు దుష్ట ఆత్మల భారి నుండి లోకాన్ని కాపాడుటకు అనేక పతనమైన దూతలను నరకంలో బంధించాడు, వారు నిత్యం నరకంలోనే గడిపే విధంగా తీర్పు తీర్చబడతారు ( ప్రకటన 20:1-3, 10వ).

## డి. ఇతర రచనలు (పత్రికలు)

**1. యాకోబు** పౌలు, పేతరువలె పత్రిక వ్రాసిన వారిలో యాకోబు ఒకడు. యేసు సహోదరుడు - తల్లి మరియ, తండ్రి యోసేపు) వరుస క్రమంలో చూస్తే నూతన నిబంధనలో ఆత్మావేశంతో వ్రాయబడిన మొదటి గ్రంథం. ఈ గ్రంథం యూదా

క్రైస్తవులను ఉద్దేశించి వ్రాయబడినది. దేవుని కొరకు జీవించాలని మరియు అలాంటి జీవితం ఆధ్యాత్మిక పోరాటంతో కూడికొని యున్నదని యాకోబు వ్రాసెను.

యాకోబు మాటలు ఎంతో ఆసక్తికరంగా ఉంటాయి ఎందుకంటె నూతన నిబంధనలో ఆధ్యాత్మిక పోరాటం గురించి మొదటిసారి వివరించాడు. మొదట పాపాన్ని గురించి వివరిస్తూ, పాపము అంతరంగంలో పుడుతుందని తరువాత బాహ్యంగా లోక ప్రభావం వలన ప్రలోభానికి మనిషి గురైతాడని వ్రాశాడు (యాకోబు 4:1–3). దీనులైన వారికి దేవుని కృపను అనుగ్రహించును (యాకోబు 4:5–6). ఇందులో మూడు ఆజ్ఞలను మరియు రెండు వాగ్దానాలను యాకోబు ఇస్తున్నాడు. మొదటి ఆజ్ఞ – దేవునికి లోబడి యుండుడి (యాకోబు 4:7); సంపూర్ణముగా యేసుక్రీస్తుకు సమర్పించుకోవాలి (రోమా12:1–2); ఈ మొదటి షరతును పాటించకుండా క్రైస్తవ జీవితంలో విజయం ఉండదు. అనగా ప్రతి పాపాన్ని ఒప్పుకోవాలి ( 1 యోహాను 1:9; యాకోబు 5: 13 –16).

తరువాత ఆజ్ఞ– అపవాదిని ఎదిరించుడి (యాకోబు 4:7). ఎదిరించుట అనగా అవకాశమివ్వకుండుట, రాజీలేని విధంగా పోరాడుట. కఠినమైన సంఘర్షణ ఉన్నప్పటికి స్థిరంగా ఉండుట. ఏ విధంగా ఎదిరించగలము? యేసు ఎదిరించినట్లుగా – లేఖణాలను ఉటంకించాలి ( మత్తయి 4:1–11; లూకా 4:1–13) మరియు సర్వాంగకవచాన్ని వాడాలి (ఎఫెసీ 6: 10–18)

**నేటి పాఠం:** ఎప్పుడైతే మనం అపవాదిని ఎదిరిస్తామో, అతడు పారిపోతాడు అని దేవుడు సెలవిస్తున్నాడు (యాకోబు 4: 7); అతడు పారిపోతాడు అని యాకోబు సెలవిస్తున్నాడు. ఎందుకంటె దేవుడు పారిపోయేలా చేస్తాడు. కొన్ని సార్లు దేవుడు అపవాదిని తక్షణమే పారిపోయేలా చేస్తాడు. మరికొన్ని సార్లు క్రమక్రమంగా ఆ వ్యక్తి అనుభవంతో ఎదిరించడం నేర్చుకొంటూ ఉండగా పారిపోయేలా చేస్తాడు. అందుకే విడుదల పొందాక కూడా నిరంతరం కౌన్సిలింగ్ అవసరం ఉంటుంది. దురాత్మలు పోరాడి కొంత అలసట తీర్చుకొని మరలా పోరాడుతాయి గాని దేవుడు మాత్రమే దురాత్మలను త్రోలివేయగలడు. మరికొన్ని సార్లు మన ఆధ్యాత్మిక అభివృద్ధికోసం మరియు ఆయన మహిమార్థం వారిని వాడుకోవాలనుకున్నప్పుడు మాత్రమే ఆయన ఉండనిస్తాడు. పౌలు తన శరీరంలోవున్న ముల్లువలె (1 కొరింథీ 12:7–10). దురాత్మల పీడనంనుండి దేవుడు మనలను విడించకపోతే దానిని భరించుటకు ప్రత్యేకమైన కృపను ఆయన వాగ్దానం చేస్తున్నాడు. యేసువలె మనలను మార్చుటకు ఆయన ఎంపిక చేసుకున్న సాధనంగా అతడు వాడుతాడు.

2. **హెబ్రీయులకు వ్రాసిన పత్రిక** యాకోబు వ్రాసిన తరువాత ఇరవై ఏండ్లకు, పౌలు మరియు పేతురుకు వారి చివరి పత్రికలు వ్రాసిన తరువాత, హెబ్రీ గ్రంధకర్త ఈ విషయం వ్రాస్తున్నాడు – "….. మరణము యొక్క బలముగల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన ఎవారిని విడిపించుటకు ఆయన కూడా రక్తమాంసములో పావాడాయెను" (హెబ్రీ 2:14–15). దేవుడు మరణాన్ని జయించెను మరియు యేసు నిరంతరం దానిమీద విజేతగా నిలబడియున్నాడు (1 కొరింథీ 15).

3. **యూదా** హెబ్రీ పత్రిక మరియు పేతురు రెండవ పత్రికను వ్రాసిన 5 లేదా 6 ఏండ్లకు, పేతురు వ్రాసిన విషయాన్నే యూదా కూడా వ్రాసెను (2 పేతురు 2:4). కొన్ని దురాత్మలు తీర్పుకోసం ఎదురుచూస్తూ పాతాళములో కటిక చీకటిగల బిలములోనికి త్రోసి తీర్పుకు కావలిలో ఉంచబడుటకు వారిని అప్పగించెను! (యూదా 6వ ) మరికొన్ని వచనాల అనంతరం, ఇతరులను దూషించుల అపాయాన్ని గురించి మాట్లాడుతూ, ప్రధాన దూతయైన మిఖాయేలు అపవాదిలో వాదించుతూ మోషె యొక్క శరీరమును గూర్చి తర్కించినప్పుడు, దూషించి తీర్పు తీర్చ తెగింపక – ప్రభువు నిన్ను గద్దించును గాక! అనెను ( యూదా 8:9)

**నేటి పాఠం :** మనం దురాత్మలను బట్టి భయపడాల్సింది లేదు, వారికున్న శక్తులు మనకంటే ఎక్కువే, ఆ వాస్తవాన్ని మనం పరిగణలోకి తీసుకోవాలి, ఎక్కువ వినాశనాన్ని సృష్టించగలవు. అలాంటి దురాత్మలకు వ్యతిరేకంగా మనం చేసే పోరాటం జాగ్రత్తగా మనకోసం ఇతరులు ప్రార్ధిస్తుండగా, దేవుని యందే సంపూర్ణంగా ఆధారపడుతూ చేయాలి.

4. **యోహాను మొదటి పత్రిక** యాకోబు సహోదరుడైన యోహాను, యేసుకు అతి సన్నిహితుడు, బైబిలులోని ఆఖరు నాలుగు పుస్తకాలను వ్రాసెను. మొదటిపత్రిక క్రీ. శ 90 లో వ్రాసెను, పౌలు పేతురులు వ్రాసిన 25 ఏండ్ల తరువాత, వారు హతసాక్షులైయ్యాక – **కీడును జయించినారు మీరు** అని పాఠకులను అభినందిస్తున్నాడు (1యోహాను 2:13–14) శత్రువు ఎంతగా వ్యతిరేకించినప్పటికి వారు సాతాన్ను నాశనం చేయలేదు, క్రీస్తు నందు విశ్వాసాన్ని కొనసాగించారు.

యోహాను కూడా మన అనుదిన ఆధ్యాత్మిక పుఆటంలో ఉపమోగపడే సలహాలను ఇస్తున్నాడు – **"ఆత్మలను పరీక్షించుడి "** (1యోహాను 4:1) అని చెబుతున్నపుడు "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలువెళ్ళియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (1యోహాను 4:1). బోధ లేదా వేదాంతం వెనుకాల దురాత్మ ఉన్నప్పుడు, అది యేసు దేవుడని గుర్తించదదు, శరీర ధారిగా వచ్చెనని, మన పాపాలకు రుసుము చెల్లించుటకు వచ్చెనని గుర్తించదు (1యోహాను 4:2–3). వారిని భయపడాల్సిన అవసరం లేదు ఎందుకనగా దేవుడు వారికంటే గొప్పవాడు ఆయన మనలను ఏ దురాత్మకంటెను గొప్పవానిగా చేయగలడు (1యోహాను 4:4–6).

**నేటి పాఠం :** మరోమాటలో, నీవు వింటున్న ప్రతి దానికి నమ్మవద్దు – **"ఆత్మలను పరీక్షించాలి"** దేవుని ఆత్మ గాక మరే ఆత్మయైన మాట్లాడగలడు లోకస్తుల ద్వారా పరోక్షంగా, నేరుగా దురాత్మలు మన ఆలోచనలను చర్యలను ప్రభావితం చేయుట ద్వారా సాతాను తన సత్యాన్ని వ్యాప్తిచేయగలడు .

**'ఆత్మలను పరీక్షించుట' అనగా నేమి?"** పరీక్షించుట అనగా పరిశీలించుట, నిరూపించుట, నీవు వింటున్న దాని మూలాలను కనుగొనుట (1థెస్స 5:21–22). ఇది అత్యవసరం ఎందుకంటే అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకము లోనికి బయలు వెళ్లి యున్నారు (1యోహాను 1:1). సత్యమేమనగా నేడున్న **అనేక** మంచి బోధకులు అబద్ధబోధకులే, క్రైస్తవ బోధకులతో సహా, (యోహాను 8:42–44). బైబిలు సత్యాలను పంచుకుంటున్నామని నటిస్తారు గాని వారు నకిలీ బోధకులు (2కొరింథీ 11:14). వారు యేసు యొక్క సార్వభౌమత్యం మరియు ప్రభుత్వాన్ని తేలిక చేసి చెబుతారు (2పేతురు 2:2) ఈ బోధకుల బోధ వెనకాల తరచుగా సాతాను అతని అనుచరులు ఉంటారు.

**మనం వినే మోసపూరితమైన స్వరాలేవి?** సంఘం బయటి వారిద్వారా వినే విషయాలు – "అన్ని నీ గురించే" , "ఇది నీకు తగినది", "నీ హృదయాన్ని అనుసరించుము", "ప్రేమతో ఏమి చేసిన చెల్లుతుంది", "నాకు నేనే సత్యము", "కచ్చితమైన సత్యం అని లేదు", "దేవుడు నన్ను ఇలాగే చేసాడు", "నా లైంగిక గుర్తింపును మార్చుకుంటే బాగుంటుంది", "లైంగిక సంపర్కం ఎప్పుడైన, ఎవరితోనైనా, మగైనా, ఆడమైనా, పెండ్లియైన కాకపోయినా ఫర్వాలేదు". "ప్రజలకు కావలిసిన డబ్బును ఇమ్ము సమస్మలు తీరిపోతాయి", "నా జీవిత బాగస్వామి నన్ను సంతృప్తి పరచకపోతే, క్రొత్తవారిని వెతుక్కొవాలి", "గర్భస్రావం కొన్నిసార్లు తల్లికి పిండానికి కూడా మంచిదే".

**సంఘంలోవున్న అబద్ధబోధకుల ద్వారా వినే అబద్ధ ప్రవచనాలు** – యేసు దేవుడు వాడుకున్న మానవుడు మాత్రమే – "దేవుడు అందరూ స్వస్థపడాలి, ఆరోగ్యంతో ఉండాలి, సంపన్నులై ఉండాలి, ఆనందంగా ఉండాలని కొరుతున్నాడు". మనం క్రైస్తవులముగా నిరూపించుకోవాలంటే కొన్ని వరాలు కొంత అనుభవం అవసరం " దేవుడు అందరిని ప్రేమిస్తున్నాడు గనుక, అందరు పరలోకం వెళ్తారు – నరకం అంటూ లేదు", "నీ రక్షణ పోయే ప్రమాదం ఉంది కాబట్టి జాగ్రత్త", "త్రిత్వము వాస్తవం కాదు, దానిని అంతగా పట్టించుకొవద్దు. కన్యక కుమారుని కనడం తప్పు అయినా అది అంత ప్రాయుఖ్యం కాదు. యేసు తిరిగి రావడం లేదు, లోకాన్ని మార్చె అవకాశం మనకుంది.

ఇతరుల నుండి స్వరాన్ని మాత్రమే మనం వినం, **మనలోనుండి వినబడే స్వరాలే మోసపూరితమైనవి.** అరణ్యంలో నలబై రోజులు ఉపవాస దీక్ష తరువాత యేసు సాతానుచే శోధింపబడెను (మత్తయి 4). సాతాను మనుష్యుల హృదయాలలో మోసాన్ని విత్తుతాడు అని పౌలు చెబుతున్నాడు (2కొరింథీ 11:3) అననీయ దేవుని స్వరాన్ని కాక సాతాను స్వరాన్ని విన్నాడు. భూ

మిని అమ్మగా వచ్చిన మొత్తాన్ని విరాళంగా ఇస్తున్నానని చెప్పినప్పుడు – వాస్తవానికి భూమిని అమ్మగా వచ్చిన డబ్బులో నుండి కొంత మొత్తం మాత్రమే అతడు ఇచ్చింది (అపో.కా 5:3). సాతాను వ్యక్తి మనసులోనికి ఆలోచనలను ఉంచగలడు (మార్కు 8:33). ఆదనంగా సాతాను ఆలోచనలను మనసులో నుండి తీసివేయగలడు కూడా (మత్తయి 13:19). ఆదాము హవ్వల విషయంలో వలె, మానవునితో సాతాను సంభాషణ ఎల్లప్పుడు మోసపూరితమే – వినాశనమే. పరిశుద్ధాత్ముడు మాట్లాదినట్లే వ్యక్తితో నేరుగా మాట్లాడగలడు (1పేతురు 5:8)

**మన ఆలోచనలో, భావాలలో పలికే కొన్ని విషయాలు** :ఇలాంటి అబద్ధాలు నిజాలని నమ్మే విధంగా ఉంటాయి. మళ్లీ మళ్లీ వాటినే వింటూ ఉండే సున్నితత్వము పోతుంది – కాబట్టి నీవు ఏమి వింటున్నావో జాగ్రత్త సుమీ! నీవు వినే ప్రతి విషయాన్ని నమ్మవద్దు.

**ఆత్మలను ఏ విధంగా పరీక్షించ వచ్చును? 1.** యేసు క్రీస్తు శరీర ధారియై వచ్చెనని ఏ ఆత్మ గుర్తించునో ఆ ఆత్మ దేవుని యొద్దనుండి వచ్చినది (1 యోహాను 4:2) . గుర్తించుట అనగా ఒప్పుకొనుట అని అర్థం (1యోహాను 1:9) యేసు నూటికి నూరు శాతం దేవుడు, నూటికి నూరు శాతం మానవుడు అని ఆమోదించాలి. ఈ విషయాన్ని యోహాను పదేపదే నొక్కి చెబుతున్నాడు (యోహాను 1:1–14, 1యోహాను 1:1–2, 2:1–2, 3:22, 2యోహాను7:9) దేవుని యొద్దకు చేరుటకు యేసు మాత్రమే మార్గము (యోహాను 14:6, అ.కా 5:12). ఎవరైతే దేవునికి చెందిన వారో , వారు యేసు గురించి ఏమి నమ్ముచున్నారో దానిని బట్టి ఎరుగబడతారు. నరావతారం యొక్క వాస్తవానికి సంబంధించిన జ్ఞానము మాత్రమే కాదు అంతకు మించినది. దయ్యాలు కూడా ఇది నిజమని నమ్ముచున్నవి (యాకోబు 2:19)

2. "యేసు" " ప్రభువు" అని నీ నోటితో ఒప్పుకుంటే దేవుడు ఆయనను మృతులలో నుండి లేపెనని హృదయంలో విశ్వసిస్తే నీవు రక్షింపబడతావు (రోమా 10:9) హృదయంలో విశ్వసించు యేసు దేవుడని ఎరిగిన వెంటనే మనం స్పందించాల్సిన విధం– హృదయంలో విశ్వసించాలి తరువాత "నోటితో ఒప్పుకోవాలి" అలా ఒప్పుకున్నపుడు మన మాయన బిడ్డలమని చూపిస్తున్నాము (లూకా 10:16, యోహాను 8:42). ఒక వ్యక్తి నమ్మి, ఒప్పుకోకపోతే వారు దేవుని వారు కారు (1యోహాను 4:3). వాస్తవానికి, దేవుని వ్యతిరేకులు, క్రీస్తు విరోధులు (1యోహాను2:18,19) వీరు అబద్ధీకులు (1యోహాను 1:22) కాబట్టి వారు చెప్పే దానిని మనం నమ్మకూడదు.

మనం వినే స్వరాలను ఏ విధంగా పరీక్షించాలంటే ఆ స్వరాన్ని వినిపించేవారు యేసును దేవుడని నమ్మువారై ఉండాలి. ఆయన దేవుని అవతారం– సంపూర్ణ మానవుడు, సంపూర్ణ దేవుడు. అంతేగాక యేసు మన జీవితాలకు ప్రభువు, ఆయనను మాత్రమే సేవించాలి అనే నమ్మకం విశ్వాసంలో ఆయన యొద్దకు ఎవరైతే వస్తారో వారిలో ఆయన ఆత్మఉంటుంది.అంత మాత్రాన వారు చెప్పేది, చేసేది పరిపూర్ణత కాదు, దేవుడు వారి ద్వారా మాట్లాడుచుండగా వారు చెప్పే దానిని నమ్మవచ్చును

ఎవరైతే విశ్వాసులు కారో, దేవుని పక్షాన మాట్లాడుతున్నట్లు నటిస్తారో వారు అబద్ధప్రవక్తలు. అలాంటి వారికి దూరంగా ఉండాలి. అంత మాత్రాన అవిశ్వాసులు సత్యాన్ని మాటలాడరని కాదు, వారికి తెలివిలేదని కాదు, సైన్స్, మాథ్స్, మెడిసిన్, ప్రభుత్వం వారు సత్యన్ని తెలుసుకొని మాట్లాడగలరు. ఎందుకనగా సత్యాలన్నియు దేవునివే. సమస్య ఎప్పుడొస్తుందంటే వారు దేవుని వాక్యానికి విరుద్ధంగా మాట్లాడినప్పుడే, కొద్దిపాటి తేడాతో అయినా.

**సారంశం** – రెండు మాటలను జ్ఞాపకం పెట్టుకోవాలి **1. నరావతారం** – యేసు తానే దేవుడై మానవునిగా ఈ భూమ్మిదికి వచ్చాడు. **2. పునరుజ్జీవం** – నిత్యజీవానికై యేసు నందు మరియు ఆయన సమకూర్పు నందు విశ్వాసం గల్గి ఉండాలి. నీవు ఈ విషయాలను నమ్ముచున్నావా? నీవు వింటున్న సత్యాల వెనకాల వున్న మూలాలు వీటిని నమ్ముచున్నావా?

**నేటిపాఠం :** 1యోహాను 4:4 వచనం – ప్రతి విశ్వాసి **కంఠస్థం** చేయాలి. లేఖనాలను అవసరానికి వల్లించడం "ఆత్మఖడ్గం" ( ఎఫెసీ 6:10–18. యేసు సాతాను శోధనలను వాక్యంతోనే జయించాడు (మత్తయి 4:1–11). భయాన్ని జయించుటకు ఉపయోగపడే అతిగొప్ప వచనం. అసలు శక్తి ఎక్కడుందో ఈ వచనం మనకు గుర్తు చేస్తుంది. అదే ఆలోచన ప్రకారం, పాపం వలన వచ్చే శిక్ష నుండి విశ్వాసులు తప్పింపబడ్డారు అని యోహాను నిశ్చయతను కలుగజేస్తున్నాడు. (1యోహాను 5:18, రోమా8:1) అంతమాత్రానా, విశ్వాసి పాపం చేయడు అని కాదు. పాపం చేస్తాడు కాని వారు పాపాన్ని ఒప్పుకుని, దానినుండి పవిత్రపరచుకుంటే తప్ప సాతనుడు వారిని పాపంచేశాడని నాశనం చేయకుండా ఉండలేడు. పాపానికి రుసు ముచెల్లించబడింది– సాతానుకు వారికి హాని తలపెట్టే అవకిశం లేదు. ఒకడు దేవుని బిడ్డ అయితే, సాతాను, అతని దయ్యాలుదేవుడు ఎంత మట్టుకు అనుమతిస్తాడో అంతవరకు మాత్రమే హాని చేయగలరు (యోబు 12 అద్యా). 'హాని' అనే మాట గ్రీకు మూలం నుండి వచ్చినది దాని అర్థం – క్రీస్తుకు, విశ్వాసికి మధ్యవున్న ప్రాణాధారమైన సంబంధాన్ని తెంచుటకు చేసేదాఢి. క్రీస్తు నుండి మనలను సాతాను వేరు చేయలేడు – విశ్వాసిని ఏది కూడా క్రీస్తు నుండి వేరుపరచజాలదు ( రోమా 8:31–39)

## ప్రకటన గ్రంథం

బైబిలులో ఆఖరు గ్రంథం, 1యోహాను పత్రిక వ్రాయబడిన ఆరు సంవత్సరాలకు యోహాను ప్రకటన గ్రంధాన్ని వ్రాసెను. ఇందు లో ఆధ్యాత్మిక పోరాటానికి సంబంధించిన అనేక విషయాలు గలవు. లోకం సృష్టింపబడక ముందే ఆరంభమైన దేవునికి, సాతానుకు జరుగుచున్న పోరాటంలో, ఆదాము పాపం చేయడంలో మొత్తం మానవజాతి పాల్గొనుచున్నది (ఆది కాం 3:15) ఇప్పుడు సుఖాంతం కాబోతుంది.

యోహాను సాతానును వివరించుటకు అనేక పదాలను వాడాడు – 'అపవాది' అని ఆరుసార్లు, 'దుష్టుడు' అని ఆరుసార్లు, అబద్దికుడు, అబద్దములకు జనకుడు అని మూడు సార్లు, 'నరహంతకుడు' అని ఒక్కసారి, 'దొంగ' అని ఒక్కసారి, తోడేలు అని ఒక్కసారి మోసగాడు అని ఒక్కసారి, లోకాధికారి అని మూడుసార్లు, లోకంలో ఉన్నవాడు అని ఒక్కసారి.

అదనంగా, యోహాను ఆయా ప్రాంతాలలో వున్న ఆత్మలు, ఉన్నత శ్రేణి దురాత్మలు, కొన్ని దేశాలను, ఖండాలను పర్యవేక్షిస్తూ నియంత్రించే – ప్రకటన గ్రంథంలో "సాతాను సమాజ మందిరాలు" 2:9, 3:9, అపవిత్రాత్మల నివాస స్థలాలు 18:2, బబులోను లేచుట వెనుక దాగివున్న శక్తులు (ప్రకటన 17–18) .

**నేటి పాఠం :** దురాత్మలు <u>దేశాలను</u> ప్రభావితం చేసి నియంత్రిస్తాయి (దాని 10:13,20), ఎఫేసి 6:12) వారిని నాశనం చేయుటకు దారితప్పిస్తాయి (యోహాను 9:14). దేవుడు సార్వభౌముడని మనసులో పెట్టుకోవాలి. సర్వం ఆయన ఆధీనంలో ఉంటుంది. దేవుని అనుమతి లేకుండా దురాత్మలు ఏమి చేయలేవు (యోబు1:6–12).

దురాత్మలు దేవుని, యేసుని నేరుగా ఎదుర్కోలేవు గనుక, దేవునికి సమీపంగా వున్నవారిని, ఆయన బిడ్డల మీద దాఢి చేస్తాయి. యూదులకు మరియు క్రైస్తవులకు హాని చేయుటకు, వారిని ద్వేషించుటకు దృష్టిని నిలుపుతారు (ప్రక 2:10, 13:7, 14–15, దాని 12:7)

**నేటి పాఠం :** <u>దేవుని ప్రజల మీద దాఢి జరుపుటకు సాతాను తాను చేయగల్గినంత చేస్తాడు</u>. కొన్నిసార్లు దేవుని బిడ్డల మీద అధికారాన్ని చెలాయించుటకు శత్రువుకు అనుమతి ఇవ్వబడును (యోబు విషయంలో జరిగినట్టు శోధింపబడుటకు ) కొన్ని సార్లు శరీరం మీద దాఢి చేయుటకు (యోబు, పౌలు విషయంలో వలె), కొన్నిసార్లు వ్యక్తుల ప్రాణాల మీద దాఢికి సహితం దేవుడు అనుమతినివ్వగలడు. గాని తెరవెనుక దేవుని హస్తం పనిచేస్తు ఏ విధంగానైనా, ఎవరినైనా వాడుకొని తన ఉద్దేశాన్నినెరవేర్చుకుంటాడు. ప్రకటన గ్రంథం సాతాను మరియు అతని సైన్యంయొక్క ఆఖరు ఓటమి గురించి నమోదు చేస్తుంది గనుక, దేవునికి వ్యతిరేకంగా వారు చేసే పోరాటంలో, ఈ సుదీర్ఘ పోరాటంలో ఫలితాన్ని అందరు గుర్తు చేసుకుంటారు. "అంతట పరలోకమందు యుద్ధం జరిగెను. మిఖాయేలు అతని దూతలును ఆ ఘట సర్పముతో యుద్ధం చేయవలెనని యుండగా, ఆ ఘటసర్పము దాని దూతలును యుద్ధం చేసిరి గాని గెలువ లేకపోయిరి. గనుక పరలోకమందు వారికిక స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాది యనియు, సాతాను అనియు పేరుగల ఆదిసర్ప మైన ఆ మహా ఘటసర్పము పడద్రో

యబడెను. అది భూమి మీద పడ్రద్రోయబడెను. దాని దూతలు దానితో కూడా పడ ద్రోయబడిరి" (ప్రకటన 12:7-9, దానియేలు 12:1 చూడుడి)

సాతాను పరలోకంలో ఓడిపోయెనని పైన పేర్కొనబడిన భాగంలో స్పష్టంగా కనబడుచున్నది. ఆరంభంలో, మానవుడు సృష్టింపబడక ముందు. పరలోకంలో ఓడిపోయాడు గనుక ఈ భూమి అతనిదాయెను (ఎఫేసి 6:12, యోహాను 14:30, 16:15, 12:31) ఇప్పుడు ప్రకటన గ్రంథంలో భూమ్మిద ఓటమి దగ్గర పడింది. సంఘం కాళ్లక్రింద సాతానుడు ఓడిపోయా డు ( రోమా 16:20) మరియు దేవుని పరిశుద్ధ దూతలు ప్రకటన 20:1-3,10

ఈ ఆఖరు ఓటమి సంపూర్ణంగా సమూలంగా జరిగేది. సాతాను అతని సైన్యం అగ్నిగుండంలో రాత్రింబగళ్లు యుగయుగములు బాధింపబడతారు (ప్రకటన 20:10). వారి ఓటమి వేగవంతంగా సంపూర్ణంగా జరుగును. వ్యక్తిగత తీర్పు కోసం దేవుని సింహాసనం ఎదుట నిలువబడే అవకాశమే వారికి ఉండదు. సిలువ మీద వారికి తీర్పు తీర్చబడెను. ఆది కాం 3:15 లో ప్రారంభంలో ఇవ్వబడిన గొప్ప వాగ్దానంలో ఆ తీర్పు నెరవేర్చబడింది. సాతాను శిరస్సు ఖతము చేయ బడింది. యేసు విజేతగా నిలిచాడు, ఆయనతో మనం కూడా!

**నేటి పాఠం :** ఈ పోరాటంలో ఎవరు అంతిమ విజేతలో ఎల్లప్పుడు జ్ఞాపకం పెట్టుకొనుము. మన విశ్వాసం దాని మీదే ఆధారపడి ఉన్నది, అలాగే మన ధైర్యం సాహసం కూడా. మనం భయపడాల్సిందేమి లేదు ఒక రోజున సంపూర్ణ విజయం మనదే. అప్పుడు విజేతలమై నిత్యం జీవిస్తాము!

**ఆధ్యాత్మిక పోరాటము – శిక్షణ :** ఈ క్రింది ప్రశ్నలకు జవాబులనిమ్ము. నేను సూచనలు, సవరణలు చేయాలనుకునేవారే జవాబులను నాకు పంపించండి

1. సాతాన్ను 'ఎదిరించండి' అని యాకోబు చెప్పడంలో అర్ధమేమి?
2. ఎలాగు ఎదిరించాలి?
3. ఆధ్యాత్మిక పోరాటంలో యోహాను 4:4 ఎందుకంత ప్రయోజనకరమైన వచనము?
4. సాతాను, అతని అనుచరులు భవిష్యత్తు ఏమిటని ప్రకటన గ్రంథం చెబుతుంది?
5. ఇది మన అనుదిన జీవితాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?
6. అ.కా లు మరియు పత్రికలలో ఆధ్యాత్మిక పోరాటం గురించి నీవు నేర్చుకున్న క్రొత్త సత్యాలు ఏవి?
7. నీ అనుదిన జీవితంతో ఇవి ఎలాగు నీకు సహాయపడగలవు?

# 4. సంఘ చరిత్ర

నూతన నిబంధన వ్రాయబడినప్పటినుండి – అనేక శతాబ్దాలుగా బైబిలు అంతటిలో ఆధ్యాత్మిక పోరాటాన్ని గురించిన అవగాహన పరిపూర్ణం కాదు, ఏ విధంగా రూపాంతరం చెందుతారో సమీక్షింపబడకుండా. ఆధ్యాత్మిక పోరాటానికి సంబంధించిన లేఖన భాగాలను ఎవరెవరూ ఏ విధంగా వివరించారో , అన్వయించుకున్నారో దానిని గమనిస్తే మనకెంతో ప్రోత్సాహకరంగానూ, ప్రేరణగాను ఉంటుంది. మనం పోరాడుచున్న పోరాటాన్ని మరచిపోకుండా వారినుండి జ్ఞానాన్ని, అనుభవాలనుమనం పొందవచ్చును.

గ్యారి హాల్గ్రాఫ్ వ్రాసిన " కన్ ఎ క్రిస్టియన్ కేర్ ఆన్ అన్క్లీన్ స్పిరిట్? " అనే గ్రంథం ఎంతో నాకు ఉపయోగపడింది. పరిశోధనాత్మకంగా ఆధ్యాత్మిక పోరాటం మీద వ్రాయబడిన గ్రంథమది. సంఘచరిత్రలో శ్రేష్టమైన చక్కగావ్రాయబడిన చదువుటకు యోగ్యమైన గ్రంథం.

## ఎ. చర్చ్ ఫాదర్స్ (సంఘ పితరులు) (క్రీ.శ 100 – 500)

సంఘ ఆవిర్భవించిన కొన్ని శతాబ్దాల కాలంలో ప్రారంభ క్రైస్తవుల జీవితాలలో ఆధ్యాత్మిక పోరాటం ప్రాముఖ్యమైన పాత్రను పోషించింది. విశ్వాసులు, అవిశ్వాసులు ఏ విధంగా దురాత్మలచే పీడింపబడ్డారు వారి అనుభవాలను వ్రాసి ఉంటారు. ఇగ్నిషి

యస్, బర్నబస్, హెర్మాస్, హిప్పోలైటస్, యేసు నామంలో ప్రార్థన చేసినప్పుడు విడుదల కలిగెను. దయ్యాలను వెళ్లగిట్టుట కు కావలిసిన శక్తి పరిశుద్ధాత్ముడు నేరుగా అనుగ్రహించిన వరంగా ఆదిమ సంఘం భావించింది. ఎలాంటి మానవ ప్రతి ష్ఠతతో పని లేకుండా. జస్టిన్ మార్టిర్, టర్టులియన్, ఒరిజెన్ మిగతావారు విడుదల సామాన్య విశ్వాసులు సహితం చేయునది అని భావించారు. సైనికులు, స్త్రీలు, ప్రార్ధన మరియు యేసు నామంలో ఉచ్చాటన (మంత్రించుట) చేత విడుదల కలిగెను. దయ్యాల బారిన పడకుండా ఉండాలంటే దేవునికి ఇష్టమైన జీవితాన్ని జీవించుటకు నిరంతరం కృషి చేయుట ద్వారా విశ్వా సంలో ఎదుగాలి అనేది ముఖ్యమైనది.

**రోమ్ సామ్రాజ్యం అంతటిలో దయ్యాల బారిన పడడం అతిసాధారణ విషయం.** విడుదల చేయుటకు అనేక విధాలుగా ప్రయత్నించినప్పటికి సఫలం కాలేకపోయారు. కేవలం క్రైస్తవులకు మాత్రమే దయ్యాలను వెళ్లగొట్టే శక్తి ఉందని అంతట తెలిసి పోయింది. దేవుడు దీనిని వాడి తెలియని ప్రాంతాలకు సువార్తను వ్యాప్తి చేయుటకు వాడుకున్నాడు. యేసు కాలంలో కూడా ఇలాగే జరిగింది.

**జస్టిన్ మార్టిర్ (క్రీ. శ 110 – 165)** – భయంకరమైన హింసలు క్రైస్తవుల పట్ల జరుగకుండా చూడాలని రోమా సెనేట్ క్రీ.శ 150లో క్రైస్తవ్యాన్ని సమర్ధిస్తూ ఈ వాస్తవాలను వ్రాసెను. ప్రపంచవ్యాప్తంగా అసంఖ్యాకమైన దురాత్మలచే పీడింపబడు చున్నవారికి, క్రైస్తవులు యేసుక్రీస్తు నామంలో విడుదల కలుగజేస్తున్నాడు, పొంతిపిలాతు కాలంలో సిలువ వేయబడిన, అనేక మందికి స్వస్థత చేకూర్చాచు, నిస్సాహాయులకు సేవలనందిస్తున్నారు, దయ్యాలను వెళ్లగొట్టుచున్నారు, ఎవ్వరు చేయని పనిని క్రైస్తవులు చేస్తున్నారు, మందుల వలన సాధ్యపడని స్వస్థతలను యేసు నామంలో కలుగజేస్తున్నారు. జస్టిన్ తరువాత రెండు శతాబ్ధాల వరకు ప్రతి క్రైస్తవుడు దురాత్మల పీడనాన్ని గురించి వ్రాశారు, క్రైస్తవ విడుదలను గురించి.

**నేటి పాఠం :** దురాత్మల నుండి విడుదల పొందడం చాలా తేలికే, మరియు పొందిన వ్యక్తుల ద్వారానే కాదు, ఉద్వేగంతో ఊగాల్సి న పనిలేదు, ప్రత్యేక ఉచ్చాటన అవసరం లేదు, ఏ విధమైన కర్మకాండ అవసరంలేదు. కేవలం యేసు నామంలో వున్న శక్తి, ప్రతి విశ్వాసిలో వున్నది లోకంలో వున్నవానికంటె బలమైనది – అదే విడుదలను కలుగజేస్తుంది. అయితే దురాత్మలు ప్రవే శించే మార్గాలను గుర్తించి మూ.... ముందుగా. అది కూడా యేసు శక్తితోనే.

**మనూసియస్ ఫెలీక్స్ ( క్రీ.శ 210)** – ఒక ఆది సంఘ రచయితలలో ఒకరు, క్రైస్తవుల మాటలు, ప్రార్ధనలు వింటే దు రాత్మలు వనికిపోతాయి, విలవిలలుడుతాయి అని వ్రాసెను. సత్యవాక్కులు వారిని బాధించాయి, దహించాయి విశేషంగా లేఖ నాలను వ్యాఖ్యానించినప్పుడు.

**నేటి పాఠం :** ఇది నేటికి నిజం దయ్యము పట్టిన వానిని మృదువుగా తాకినా సరే, వానిలోవున్న దురాత్మ విలవిల లాడి పో తుంది. చేతులుంచి, లేఖనాలను వ్యాక్యానించడం, స్తుతి సంగీతాన్ని వినిపించడం విశేషమైన విజయాన్ని ఇస్తుంది. ద య్యం దెబ్బకు వదిలిపోతుంది.

హింసలు చెలరేగినప్పటికీ, ఆదిమ సంఘం ఎదుగుతూ విస్తరిస్తూ ఉండగా, సాతాను మరోవ్యూహాన్ని కనుగొని విజయవ ంతంగా సంఘాల విస్తరణను నియంత్రించగలిగాడు అదే – **"అబద్ధ బోధ"** తన పరిచర్య ముగింపులో అనేకమైన పత్రికలన ం పౌలు వ్రాశాడు, అబద్ధ బోధకు వ్యతిరేకంగానే . అలాగే ఇతర మతాల బోధకూడా క్రైస్తవ్యంలోకి చొరబడడం జరిగింది శ తాబ్ధాల కాలంలో రోమన్ కాథలిక్ చర్చ్‌గా, మధ్యయుగంలో అవతరించింది. ఆధ్యాత్మిక పోరాటం విషయంలో ఆచారా లను, నూతన బోధను ప్రవేశ పెట్టింది.

చాలా కాలం క్రితమే సంఘం లక్ష్యము కోసం కొన్ని సాధనాలను వాడింది గాని సాధనాలే లక్ష్యంగా తరువాత కాలంలో మారిపోయాయి. బాప్తిస్మం కోసం వాడబడిన నీరు ప్రత్యేక అక్షనాలను కల్గిఉందని భావించారు, అది కేవలం నూతన జన్మకు సాదృశ్యం అనే విషయాన్ని మరచిపోయారు. ఆ నీటిని దయ్యాలను వెళ్లగొట్టుటకు వాడేవారు. నీటిలో కొంత ఉప్పును కలిపి ఆ నీటిని దయ్యం పట్టిన వ్యక్తి మీద చల్లేవారు. ఆ నీటికి ఏదో శక్తి ఉందని భావించేవారు.

**ఆధ్యాత్మిక పోరాటం** అనేది అనేక ఆదిమ సంఘ పితరుల రచనలో ముఖ్యమైపోయింది. క్లేమెంట్ ఆఫ్ అలెగ్జాండ్రియా, సిప్రాన్, లాక్టానియస్, సిరిల్ ఆఫ్ జెరూసలేము, ఆంబ్రోస్, జాన్ కాస్పియన్ మరికొంత మంది నమ్మక ఏమంటే అవిశ్వాసులందరూ దయ్యాల పీడితులే అని. వారికి బాప్తిస్మం ఇయ్యక ముందు, సంఘాలలో చేర్చుకొనక ముందు దయ్యాలను వెళ్లగొట్టాలని భావించారు. నూతన విశ్వాసులు మూడు సంవత్సరాల సిద్ధపాటు – "కాటెకిజం" హాజరు కావాలని, ఈకాలంలో ప్రార్ధనలు , ఉపవాసం, ఆధ్యాత్మిక విడుదల, సూచనల నేర్చుకోవాలని స్థానిక సంఘాలో నియమము ఉండేది.

**బాప్తిస్మము మరియు, ఆధ్యాత్మిక విడుదల కార్యక్రమాన్ని నిర్వహించి, అనేక ఆచార కర్మకాండలను విధించెవారు.** సిలువ గుర్తును వేయడం, దయ్యాలను వెళ్లట్టుటకు సిలువ గుర్తు ఉపయోగపడుతుందని భావించేవారు. తరువాత కాలంలో ఉప్పును, నూనెను వాడే వారు అపవిత్రాత్మలు నీటిలో జీవిస్తాయని, బాప్తిస్మమిచ్చే నీటిని సహితం దయ్యాలను వెళ్లగొట్టే కార్యక్రమాన్ని జరిపేవారు. దురాత్మాలు లైంగిక సుఖాన్ని ఆస్వాధించుటకు వ్యక్తిలోకి ప్రవేశించాయని, దానికి వ్యతిరేకమైన చికిత్సను వాడి వెళ్లగొట్టే ప్రయత్నం చేసేవారు. కాబట్టి దురాత్మల నుండి దూరంగా ఉండాలంటే **లైంగిక సంపర్కానికి దూరంగా ఉండాలి, ఉపవాసం చేయాలి, బాధలను సహించాలని** భావించేవారు. దయ్యం పట్టిన వ్యక్తి శారీరక బాధలను భరిస్తే అతనికి పట్టిన దయ్యం ఆ బాధను సహితం అనుభవిస్తుందని భావించేవారు, అప్పుడు ఆ బాధను తట్టుకోలేక దయ్యలు ఆ వ్యక్తినివదిలిపోడుతుంది. స్వయంగా బాధను కొనితెచ్చుకునేలా ఇది తయారైంది. మధ్యయుగంలో ఈ రకమైన చికిత్స విపరీత ధోరణిని కలిగి ఉండేది

**నేటి పాఠం :** మన పాపానికి అపరాద రుసుమును చెల్లించాలని భావించాడం సామాన్య విషయం. చిన్నప్పటి నుండి మనం నేర్చుకుంటున్నదే – తప్పుచేస్తే శిక్ష భరించాల్సిందే. ఆ కాలంలో చరిత్రలో సన్యాసి మఠాలు వెలిసాయి ఇందుకే స్వీయ శిక్ష, తన్నుతాను ఉపేక్షించుకోవడం కోసమే. రక్షణ, శుద్ధీకరణ లేదా విజయం కోసం తన వల్ల కాదని తెలిసి కూడా ప్రజలు ప్రయత్నిస్తూనే ఉండేవారు. కేవలం యేసు రక్తం మాత్రమే రక్షిస్తుంది, పవిత్ర పరుస్తుంది. దయ్యాలు బాధను కల్గించుటకు ఇష్టపడగాయి ఉపేక్షన వెనుక దయ్యాలు ఉంటాయి. అలాంటి స్వీయ అబ్యాసాలు దురాత్మలనుండి విడుదల పొందుటకు ఏ మాత్రం ఉపమోగపడవు గాని అవి ఇంకెక్కువగా వాటి బారిన పడేలా చేస్తాయి. దేవుడు చేసేది చేయుటకు నీ వంతు సమాయం చేయగలను నేను అని ఎప్పటికి అనుకొవద్దు. నీవేది చేసిన అది నీ మెడకే చుట్టుకుంటుంది.

వీరి ప్రకారం దయ్యాలను వెళ్లగొట్టే శక్తి కేవలం ప్రత్యేక వరం గల వారికే ఉంటుందని నమ్మక ప్రతి విశ్వాసి యేసు నా మంలో ప్రార్ధన చేస్తే దయ్యాలు వెళ్లిపోతాయని నమ్మాలి. అయితే మూడవ శతాబ్ధం మధ్యకాలంలో (క్రీ.శ 250) దయ్యాలు వెళ్లగొట్టులకు ఒక ప్రత్యేక బృందంను ఏర్పాటు చేశారు. కాబట్టి ఇప్పుడు దయ్యాలను వెళ్లగోట్టే సామర్థ్యం దేవుడే ఇవ్వబడిన వరంగా కాక సంఘ నియామకం ద్వారా చేకూరినదని భావిస్తున్నారు. సంఘం ఎవరిని నియమిస్తే ఆ వ్యక్తి దయ్యాలను అధికార పూర్వకంగా వెళ్లగొడతాడని భావించారు. అలాంటి వారు మత్రమే దయ్యాలను వెళ్లగొట్టగలరు అని భావించారు.

**నేటి పాఠం :** దేవుడు అనుగ్రహించక పోతే ఎవరికి దయ్యాలను వెళ్లగొట్టే శక్తిని కలిగి ఉండరు. అనేక మంది క్రైస్తవుల భావన ఏమిటంటే "దయ్యాలను వెళ్లగొట్టే సేవకుడు" ప్రతి సంఘంలోను ఉండాలని అప్పుడే ఆ సంఘం విజయపథంలో నడుస్తుందనిఅనుకునేవారు. కొందరు ఆధ్యాత్మిక పోరాటంలో శిక్షణ మరియు అనుభవం గలవారుంటారు సాతానును అతని సైన్యాన్ని ఏ విధంగా ఎదుర్కొవాలో తెలుసుకొని ఉంటారు వారి సలహాలు క్రొత్తవారికి ఉపమోగకరంగా ఉంటాయి. దయ్యాలనుండి దూరంగా ఉండాలంటే ఏమి చేయాలో వివేచించే వరాలుగల వారి సలహాలు సూచనలు మనకెంతో అవసరము. అయితే ఎంత వరం పొంది వారైనా, ఎంత సుశిక్షితులైన దయ్యాలను లెళ్లగొట్టలేరు, ఆ వ్యక్తి తెరచిన ద్వారాలను మూసివేయక పోతే. బాధితుడు ఎందుకు దయ్యాలు చేరలోకి పోయాడో తెలుసుకొని ద్వారాలను పశ్చాత్తాపపడి, పాపాన్ని ఒప్పుకొని ఉంటే తప్ప. దయ్యాలు విడిచి వెళ్లవు, అలా చేయకపోతే తిరిగి అనేక దయ్యలతో ఆ వ్యక్తిలోకి వచ్చి చేరుతాయి. (మత్తయి 12:44-46).

**హిలారిమోన్ (క్రీ.శ 291 – 371)** – మధ్యధరా సముద్రతీరాల ప్రాంతాల్లో తన విశ్వాసం మరియు శక్తితో అనేకమైన స్వస్థతా అద్భుతాలనూ, ఆధ్యాత్మిక విడుదలను కటుగజేసిన వ్యక్తి ఈయన. ఒక క్రైస్తవ యువతి దయ్యాలచే పీడింపబడుచున్న ఒక ఉదాహరణను ఇచ్చాడు. గాజాకు చెందిన యువకుడు ఆమెను ప్రేమించాడు అయితే ఆ యువతి ఈ యువకుని ప్రేమించలేదు. ఆ యువకుడు మోరీషస్‌కు వెళ్లి మంత్ర విధ్యను నేర్చుకున్నాడు. అనేక సంవత్సరాలు విక్షణ అనంతరం తిరిగి వచ్చి ఒక మంత్రంతో ఒక బొమ్మను చెక్కి ఆ ఫలకాన్ని ఆ యువతి ఇంటిలో పాతిపెట్టాడు. కొద్దికాలానికే ఆ యువతి మానసిక పరిస్థితి విషమించి పిచ్చిదానిటా మారిపోయింది. తన తనపైనున్న దుప్పట్టను పారవేసేది, జుట్టును పీకేసుకునేది, పండ్లుకొరికేది, చుట్టుప్రక్కలవున్న కుర్రాలను గట్టిగా పిలిచేది, ఈ స్త్రీని హిల్లేరిమోన్ యొద్దకు తీసుకొని వచ్చినప్పుడు, ఆమె లో వున్న దురాత్మ కేకలువేస్తూ మాట్లాడింది. దేవుకికి చెందిన ఈ యువతిలోకి ప్రవేశించుటకు నీకు ఎంత ధైర్యము అని అన్నాడు. ఆమె కన్యత్వాన్ని కాపాడుటకు అని దురాత్మ బదులిచ్చింది. తరువాత ఆమెను విడుదల చేయుటకు ప్రక్రియను మొదలు పెట్టాడు, ఆమె ప్రవర్తన వలననే దురాత్మ ప్రవేశానికి అవకాశం ఇచ్చిందని తెలుసుకొని దురాత్మను వెళ్లగొట్టాడు. ఆ విషయం దురాత్మ ప్రవేశానికి తన కన్యత్వాన్ని కాపాడుకొవలనే ఉద్దేశంతో ఆ యువకుని ప్రేమను తిరస్కరించినందువల్ల కారణమైయుంది.

**నేటి పాఠం :** దేవుడు కొన్ని సందర్భాలలో దురాత్మలు ప్రవేశించుటకు అనుమతినిస్తాడు, యోబు, పౌలు వలే. ఒక వ్యక్తి తనంతట తానుగా దురాత్మలు తెరవకపోతే దూరాత్మ ఏ వ్యక్తిలోకి ప్రవేశించదు. అది అతని జీవితంలో పాపం కావచ్చును ద్వారాన్ని తెలుసుకొని మూసివేస్తే తప్ప దయ్యం వెళ్లిపోదు. అప్పుడే ఒక వ్యక్తి క్రీస్తు సారూప్యంలోనికి మారగలడు.

క్రైస్తవుని రోగాలపాలుచేసే అవకాశం ఉందని హిల్లేరియన్ నమ్మాడు. 'పరిశుద్ధులు కూడా' సన్యాస మఠంలో వున్న పరిశుద్ధులు సహితం దయ్యాల బారిన పడి దురాత్మలచే కొట్టబడవచ్చునని ఆరోజుల్లో నమ్మేవారు. ఈయనకు ఇలాంటి అనుభవాలు ఎన్నో జరిగాయని చెప్పుకున్నాడు.

హిల్లేరియన్ దయ్యాలను వెళ్లగొట్టే విధానం – ఎర్ర సముద్రం తీరానవున్న ఏయిలా అనే ప్రాంతానికి చెందిన ప్రముఖుడు, ధనవంతుడైన వ్యక్తి దయ్యాలచే పీడింపబడుచూ ఉండెను. హిల్లేరియన్ యొద్దకు తేబడెను, ఇనుప గొలుసులతో బంధించబడి. ఆ వ్యక్తి హిల్లేరియన్ ను చూడగానే ఇనుప గొటుసులను త్రెంచుకొని ఇతని పట్టుకున్నాడు. పైకి ఎత్తి పట్టుకున్నాడు. ప్రార్థన చేయడంలో ఆ వ్యక్తి విడుదలపొంది బాగయ్యాడు. మరో సందర్భంలో కాన్‌స్టాన్టన్ ఆఫీసులో పని చేసే ఒక వ్యక్తి దురాత్మలచే పీడింపబడుచు హిల్లేరియన్ యొద్దకు వచ్చాడు. చిన్నప్పటి నుండే మూల్గడం, అరవడం, పండ్లుకొరకడం చేసేవాడు. (ఆ వ్యక్తికి అర్థంగాని) అన్య భాషలో దురాత్మ ముట్లాడుచుండెను. యేసునామంలో విడిచివెళ్లమనే మాటతో హిల్లేరియన్ ఆ వ్యక్తిని బాగుచేసెను.

**నేటి పాఠం :** దురాత్మలు ఒక వ్యక్తిలో ప్రవేశించుటకే ద్వారాలు తెరవబడాలి, కొన్ని సార్లు అకారణంగా కూడా దాఢి చేయగలవు. యేసు నామంలో గద్దిస్తూ వాటిని ఎదిరించవచ్చును. అప్పుడు వదలివెళ్తయి (యాకోబు 4:7). ఆ వ్యక్తికి వ్యతిరేకంగా పని చేయుటకు దురాత్యలకు చట్టబద్దమైన అధికారం ఉంటే తప్ప – తెరువబడిన ద్వారం. దురాత్మలు విడిచివెళ్లకపోతే అప్పుడు ప్రవేశానికి సంబంధించిన విషయాలను వెదకాల్సిన అవసరం ఏర్పడుతుంది.

మధ్య యుగాలకు ప్రవేశింపక ముందు, సంఘ పితరులను గురించి మనం ఏమి నేర్చుకున్నామో **సారాంశీకరిద్దాం**. క్రైస్తవుడు అపవిత్రాత్మను కలిగి ఉందగలడా. లేదా అనే ప్రశ్న విషయంలో, ఆదీమ సంఘ నాయకులలో అధిక శాతం మంది నమ్మారు, భావించారు అవుననీ. విశ్వాసులందరు చేయగల్గినది, 'దయ్యాలను వెళ్లగొట్టడం' (ఆధ్యాత్మిక విముక్తి) సంఘం అనుమతించిన అధికారిక పరిచర్య. తరువాత క్రమంలో యేసు నామంలో ప్రార్థన చేయడం పోయి అనేక ఆచారాలు ఉనికిలోకి వచ్చాబి. మొదటి ఐదు శతాబ్ధాల కాలంలో జరిగినది – దురాత్మల నుండి విముక్తి, అసలు నూతన విబంధన విధానం నుండి దూరంగా జరిగిపోయింది. తరువాత మధ్యయుగాలలో పునరుజ్జీవనంలో జరిగిన పరిణామాలకు వేదికను ఏర్పరచింది.

రోమా సంఘం అభివృద్ధి చెందుచుండగా, రక్షణ, క్రైస్తవ జీవనం, దురాత్మల నుండి విజయానికి సంబంధించిన స్పష్టమైన బైబిలు బోధకు దూరంగా వెళ్లిపోయింది. యాజకులు జరిగించే ఆచార సాంప్రదాయాలు ఏర్పడినవి. ఆధ్యాత్మిక పోరాటంలోను, దైవజ్ఞాన శా స్త్రంలోను, సిద్ధాంతాల విషయంలోను సంఘం దారితప్పిపోయింది.

## బి. మధ్య యుగాలు (క్రీ. శ 500-1300)

క్రీ. శ 500 – 1300 కాలంలో ఆధ్యాత్మిక పోరాటం కొనసాగింది – నర్షియా బెనెడిక్ట్, గ్రేగోరి ది గ్రేట్, ఇతరులు సమ్మతించి నట్లు.

**గ్రేగోరి పోప్ 1** (గ్రేగోరి ది గ్రేట్ – క్రీ.శ 540-604) : ఒక యాజకుడు ఒక స్త్రీకి పట్టిన దయ్యాన్ని వదలగొట్టుటకు ప్రయత్ని స్తూ తానే దురాత్మరే పట్టబడెను. కారణం ఆ యాజకుడు తన స్వంత బలంచే ప్రయత్నించెను, యేసు శక్తితో కాకుండా. ఇలాంటిదే మరో కేస్ గురించి గ్రేగోరి పేర్కొనెను– " ఒక రోజు కాన్వెంట్ అవసరం కోసం వస్తువును కొనుటకు ఇద్దరు సహోదరులను మార్కె ట్‌కు పంపిం చారు. ఇద్దరిలో చిన్నవాడు తెలివైనవాడు, పెద్దవాడు పర్యవేక్షణ నిమిత్తం పంపబడెను. వారు ఆ పని కోసం వళ్లి, చిన న్నవాడు వారికివ్వబడిన డబ్బులో కొంత తనకోసం దాచుకొనెను. వారు కాన్వెంట్‌కు తిరిగి రాగానే, గుమ్మం దగ్గరనే చిన్నవాడు (డబు బ్బను దొంగిలించిన వాడు) నేలన పడి కొట్టుకొనుచుండెను, దురాత్మ అతనిలో పని చేయుచుండెను. దురాత్మ అతని విడిచి వెళ్లగానే, అక్కడికి పరుగెత్తుకొని వచ్చిన సన్యాసులందరూ ఆ చిన్నవాడిని ప్రశ్నించారు. డబ్బును ఏమైనా దొంగిలించావా అని. ఒప్పుకొలేదు వెంటనే మరోసారి దురాత్మ పీడనానికి గురైయ్యాడు. దురాత్మ వెళ్లిపోగానే మరల ప్రశ్నిచారు మళ్లీ దొంగిలించ లేదని చెప్పగానే మూ డవ సారి దురాత్మచే పీడింపబడెను. ఇట్లు ఎనిమిది మారులు అబద్దమాడితే ఎనిమిది మారులు అలాగే మూర్ఛ వచ్చిన వానివలే నే లన పడి కొట్టుకొనుచుండెను. తురువాత తను డబ్బును దొంగిలించిన సంగతిని ఒప్పుకొన్నాడు. తన పాపాన్ని ఒప్పుకొని, సాస్టాం గపడి నమస్కరిచాడు, ఆ తరువాత దురాత్మ ఎన్నడు అతనిని బాధించలేదు."

**నేటి పాఠం :** పాపం ద్వారా దురాత్మలు ఏ విధంగా ప్రవేశిస్తాయో అని చెప్పుటకు ఇదొక ఉదాహరణ, అయితే ఎప్పుడైతే పాపాన్ని ఒప్పుకుంటావో దురాత్మ విడిచి వెళ్లిపోతుంది (1 యోహాను 1:9).

5వ శతాబ్దంలో "దురాత్మలను వెళ్లగొట్టే గ్రంథం" అని చర్చ్ రెఫరెన్స్ చెప్పినా, అందులో ఏముందో వానికి ఎలాంటి ఆన వాళ్లు లేవు. అయితే 8వ శతాబ్దం ఆరాంభంలో నమోదు చేయబడిన సూత్రం ఒకటి ఉండేది. "నేను నీకు వ్యతిరేకంగా వస్తున్నా, అపవిత్రాత్మ! కీడు విషయంలో నీవు ముసలి దానివి, నేరాలకు మూలం నీవు, పాపానికి మూలం నీవు, నీవు మోసంతో , దైవదూష ణను, అపవిత్రతను, హత్యలను బట్టి సంతోషిస్తావు. యేసుక్రీస్తు ప్రభువు నామంలో నిన్ను గద్దిస్తున్నాను, ఆయన మహిమ, శక్తిని బట్టి, ఆయన శ్రమలు, పునరుత్థానాలను బట్టి, ఆయన రాకడ తీర్పును బట్టి నీవు వ్యక్తి ఏ శరీర భాగంలో దాగివున్నా, నీవు ఒప్పుకొ నుట ద్వారా బయటకి రా, విలవిలలాడుతా, ఆధ్యాత్మిక అగ్ని జ్వాలలో, ఆ వ్యక్తి నుండి బయటికి వచ్చి పారిపో.... నీది అనుకున్న ఆ నివాస స్థలాన్ని ఖాళీ చేసి వెళ్లిపో.. వెళ్లిపో, వెళ్లిపో ఎక్కడున్నా సరే, దేవునికి ప్రతిష్టించబడిన శరీరంలోకి తిరిగి ప్రవేశించకు, ఎ న్నటికి కూడా, తండ్రీ, కుమార, పరిశుద్ధాత్మ నామంలో, ఆమేన్!

**నేటిపాఠం :** వ్రాయబడిన ప్రార్థనలు, ఉపయోగకరంగా ఉంటాయి. ఎలాగు ప్రార్థించాలో అవి మనకు తెలుపుతాయి. అందుకే శిష ్యలకు యేసు ప్రభువు ప్రార్థన నిచ్చాడు. అయితే అవే మాటలను వాడాల్సిన అవసరం లేదు, విశ్వాసంతో ప్రార్థించినప్పుడు దేవుని శ క్తి చేతనే ప్రభావం కలుగుతుంది. మాటలను నమ్మద్దు, ప్రార్థనలను కాదు. దేవుడు నీ హృదయాన్ని చూస్తాడు వింటాడు, నీ నోటిను ండి వచ్చే మాటలను కాదు.

మధ్య యుగాల మొదటి భాగంలో, దురాత్మలచే పీడింపబడేవారు సరిగానే చూసేవారు. ఆధ్యాత్మిక విడుదలకు వడే విధానం – ఆ వ్యక్తిలోకి వాయువును ఉదడం, ప్రార్థనలను చదవడం, పరిశుద్ధ జలాన్ని చిలకరించడం, సిలువ గుర్తును వేయడం, ఉప్పును వాడడం, నూనెను వాడడం, శరీరాన్ని కొట్టడం మున్నగునవి ఉన్నవి. తరువాత కాలంలో మిగతా పద్దతులు వాడుకలోకి తేబడినవి

– పరిశుద్ధపరచబడిన మలము, యాజకుల ఉమ్మి, పరిశుద్ధ స్మారక గుర్తులు, ముఖ్య క్షేత్రాలను దర్శించడం, మిశ్రిత ద్రావకాలు మున్నగునవి. స్మారక గుర్తులను వాడి దురాత్మలచే బాధింపబడే వ్యక్తి స్పందన గ్రహించేవారు, (ఫిర్యాదులు, వ్యతిరేకతలు, నిష్ఫ్రప ాలో). పుణ్య క్షేత్రాలను దర్శించడంతో పాలు ఇలాంటి ప్రక్రియను క్రైస్తవ తాయత్తులు వాడేవారు. ఇవన్నియు దురాత్మల సూచనల ప్రకారమే జరిగేవి కాని నాగరికతల ప్రభావం వలన కాదు, బైబిలులో వాఖ్యయం వలన కాదు – అయినా ఇలాంటి మిశ్రిత ద్రవణాల వాడుక చేతబడిలో వాడే పాత పద్దతిని పునరుద్దరించడంల్లాంటిది.

## సి. సాంస్కృతిక పునరుజ్జీవం (క్రీ.జవ 1300–1500)

చీకటి యుగాలకు బయట మేల్కొల్పే కాలంలోకి నాగరికత అడుగిడినప్పుడు సంఘం బయట మరియు లోపల అనేకమైన మార్పులు జరిగాయి. అయినప్పటికీ, సహజ ప్రవృత్తితో కూడిన విధానం పునర్జీవంవలన ఆధ్యాత్మిక పోరాటం ముగిసిందని చెప్పుటకు సూచిక కాదు. అనేక శతాబ్ధాలుగా మానవుడు ఎదుర్కొంటున్న రుగ్మతలకు పరిష్కారం దొరికిందని అనేకులు భావిస్తున్నారు. నిజానికి ఆధ్యాత్మిక పోరాటం అమితముగా భవిష్యత్‌లో రాబోవుచున్నది.

15వ శతాబ్దానికి ముందు రెండు రకాలైన దయ్యాలు పట్టే వారుండేవారు – ఇష్టపడేవారు, అయిష్టత చూపే వారు. ఇష్టపడే వారు అనగా – మంత్రాలు, చిల్లంగితనం జరిగించేవారు – వ్యక్తులు తమకు తామే ఇష్టపూర్వకంగా తాత్కాలిక దయ్యాల బారిన పడుటకు ముందుకొచ్చేవారు – అయిష్టత చూపువారు, పాపాలకు దేవుడు విధించే శిక్షను భరించుటకు దయ్యాలకు అప్పగించుకునేవారు. అయితే కాలక్రమేణా ఈ తేడా తగ్గిపోయింది. దయ్యాల బారిన పడే ప్రతివాడు తమకు గాము ఇష్టపడినవారు, చిల్లంగితనాన్ని అభ్యాసం చేయుట ద్వారా సంక్రమించినది – పర్యవసానంగా. ఆ విధంగా బాధపడేవారంగా చిల్లంగి తనాన్ని కోరుకున్నవారే అని భావించారు.

**నేటి పాఠం :** దయ్యాల బారిన పడిన వ్యక్తి దేవునిచే తిరస్కరించబడ్డాడు లేదా పాపిష్టివాడు అని పరిగణించకూడదు. పౌలు, దావీదు మరియు అనేకులు దయ్యాలచే పీడింపబడినవారే. తన మహిమార్ధం, వ్యక్తి ఎదుగుదల నిమిత్తం దేవుడే అనుమతినిచ్చాడు.

పదుహేనవ శతాబ్ధం చివరి భాగంలో, ఐరోపా అనేక ప్రకృతి వైపరిత్తాలను ఎదుర్కుంది. తుఫానులు, వరదలు, తెగుళ్లు (నల్లప్లేగుల్లాంటిది). దానికి స్పందనగా ఈ వైపరిత్యాలన్ని మంత్రతంత్రాలవలన కలిగినవే అని సమాజం భావించడం జరిగింది. చాటా కాలం మట్టుకు వ్యక్తులలో సమస్యలు కూడా చిల్లంగితనం వలన కలుగుచ్నువని భావించారు. కాబట్టి క్రీ.శ 1484 లో పోప్ ఇన్నోసెంట్ ఒక శాసనాన్ని చేశాడు – చిల్లంగి తనాన్ని నిర్మూలించుటకు ఎవరెవరి ద్వారా చిల్లంగితనం చేయబడుతుందో అనేది వెదకడం గాలించడం మొదలుపెట్టారు – క్యాథోలిక్స్, ప్రొటేస్టెంట్ మరుయు లౌకికవాదుల ద్వారా రెండు శతాబ్దాలుగా ఈ గాలింపు కొనసాగింది. వేలాది మంది ఈ గాలింపులో నాశనం అయ్యారు, అనేకులు పట్టుబడి హింసలను అనుభవించారు, ఇందులో కొంత సత్యమున్నప్పటికీ చాలా మట్టుకు అతిగా స్పందించడం వలనే నాశనం జరిగింది. అమాయకులు బలైపోయారు. ఇది ఇగ్లాండు మరియు అమెరికా దేశాలకు కూడా వ్యాప్తి చెందింది.

**నేటి పాఠం :** విపరీత ధోరణి కారణంగా, సాతానుడు ప్రజలు అంతగా స్పందించేలా చేస్తాడు. సాతాను, దురాత్మలు అనే మాట వినబడగానే ప్రజలు అతాగా స్పందిచడం మొదలు పెడతారు. సాతాను తన పనిని కొనసాగించుటకు ఇలాగు ప్రజలను వాడుకుంటాడు. మిగతా విధాలుగా తన ప్రభావాన్ని కుయుక్తితో కొనసాగిస్తాడు.

అయినా, ఈ కాలంలో దయ్యాలచే పీడింపబడుతూనే ఉండేవారు. 16వ శతాబ్ధంలో ఒక కేసును ఉదాహరించవచ్చును. – "ఒక అమ్మాయి తరచుగా నేల మీద పడి విలవిలలాడేది దురాత్మచే పీడింపబడి. అమ్మయి మాట్లాడినట్టు దురాత్మ మాట్లాడేది పునరుచ్చరించుటకు వీలుపడని మటలను పలికేది. ఆ బాలిక ఒక రోగిలా ఎప్పుడు కనబరచుకునేది, దేవునికి తరచుగా ప్రార్ధించునప్పుడుదురాత్మ ఆమెలో ప్రవేశించి కండ్లు తేరిపోయి, నాలుకను 8 అంగుళాలు బయటకుచాపి, మెడను త్రిప్పి ఎంతో దీనంగా కనబడేది, రాళ్లు సహితం కరిగిపోయేలా. ఆ చుట్టూ ప్రక్కన ఉన్నయాజకులందరు వచ్చి ఆమెతో మాట్లాడేవారు గాని దయ్యాలు వారందరికి జవాబిచ్చేది. యేసు గురించి ప్రశ్నించినప్పుడు ఎగతాలిగా బదులిచ్చేది ఆమెలో

ఉన్న దురాత్మ. దురాత్మమలచే పీడింపబడే విధానం ఒక మహమ్మారిగా మారిపోయింది. ప్రపంచ వ్యాప్తంగా, ఆయా ప్రాంతాలలో, ఈ యుగంలో కూడా అనేక చోట్ల. కొంత మందికి లేదా జనసమూహాలకు, పట్టణాలకు వ్యప్తిచెందుతూ, నగరాలకు, ప్రాంతాలకు వ్యాప్తి చేందేది. కొందరు అవిశ్వాసులు మరికొందరు విశ్వాసులు, మధ్యయుగాలలో జరిగిని ఒక సంఘటన తూర్పు ఆఫ్రికిలో 1916లో "పేపో సికానెస్" అని ఈ రుగ్మతకు పేరుపెట్టారు. ఇది కేవలం మహిళలలో మాత్రమే కనిపించేది. ఈ వ్యాధిభారిన పడిన స్త్రీలు వారు నేర్చుకొనని భాషలో మాటలాడేవారు ఇంగ్లిషు లేదా ఇతర భాషలలో. ఆహారం, మిరియాల ను ఎక్కువగా తినాలనే తాపత్రయం కలిగి ఉండేవారు. అలాగే మెరిసిపోయే దుస్తులను ఇష్టపడేవారు, వారికికి మనవి చేసినప్పుడు వారి జీవిత కథను చెడ్డమాటలతో వివరించేవారు. తరువాత వారు మూర్ఛిల్లేవారు. బాజాలు బజంత్రీలు మ్రోగినప్పుడు నాట్యం చేసేవారు. "భయంకరంగా, పిచ్చిపిచ్చిగా" అలసి పోయేంత వరకు. ఆ ప్రాంతమంతా వ్యాపించేది, క్రైస్తవులు మాత్రం తీరి బారిన పడకుండా, ఇతరులకు తమ మాటలచేత వినిపించేవారు. ప్రార్థన ద్వారా మరియు మంచి జీవన విధానంలో అలా భారినపడిన వారిని నడిపంచుల ద్వారా.

**నేటి పాఠం** : ప్రాంతీయ ఆత్మలు ఆ ప్రాంతాన్ని తమ స్వాధీనంలో ఉంచుకొని పని చేస్తాయి (దానియేలు 10-17) ఎవరైన వారి ప్రాంతంలోకి వెళ్లితే, విశ్వాసియైన సరే ఆత్మలు దాఢిచేయగలవు, దాఢిచేస్తాయి కూడాను. వారు ఆ ప్రాంతాన్ని అంధకారంలో ఉంచి తమ ప్రతాపాన్ని చూపిస్తాయి. వెలుగును దరిచేరనీయకుండా తమ శక్తులను ప్రయోగిస్తాయి.

**నేటి పాఠం :** నేడు భాషలు మాట్లాడే సందర్భాలన్నియు దురాత్మలే అని చెప్పుటకు నేను సాహసం చేయను గాని ఉదాహరణలను చూపగలను. మరోకరు తమకు తెలియని భాషలో మాటలాడుటకు అభ్యాసం చేస్తారని నేను విన్నాను అది ఖచ్చితంగా దేవుని ఆత్మ కార్యం కాదు. జాగ్రత్త!

ఈ సమయంలోనే ఆధ్యాత్మిక విడుదల పీడన కాముకత సాంకేతికత విస్తరించింది, హింసించడం, దయ్యం పీడితులను చంపివేయడం, ఇప్పుడు సాధారణ ప్రజలలో ఆరోగ్యంగా ఉన్న ప్రజలకు అన్వయించ బడుతుంది. మధ్య యుగంలో వాడబడిన విధానంతో పాటు కొన్ని నూతన విధానాలు కూడా వాడుకలోకి వచ్చాయి. మల విసర్జన కోసం మందులు వాడి తద్వారా దయ్యాలను వెళ్లగొట్టే విధానం ఎంతగా దిగజారుడు తనాన్ని చూపిస్తుందో. క్రైస్తవ విడుదల కూడా ఈ కోవకు చెందినదని భావించబడింది.

**నేటిపాఠం :** సత్యానికి మూలం ఒకే ఒక అధికారం దేవుని వాక్యాన్ని విడిచి మూఢనమ్మకాలవైపు, ఆచార కర్మకాండల వైపు మరియు బాహ్యమైన చర్యల వైపు మళ్లినప్పుడు, అవి ఏవియు విడుదలను ఇవ్వలేవు వాస్తవానికి, మరింత పీడనానికి అవి ద్వారాలు తెరుస్తాయి ఎందుకంటే వాటి వెనుకాల వున్న భయము మరియు యేసును తిరస్కరించినందుకు, సంరక్షకునిగా, విమోచకునిగా. కేవలం దేవుని వాక్యాన్ని మత్రమే అనుసరించుము. ఆయన తన వాక్యం ద్వారా నడిపిస్తాడు, ఆయన శక్తిని ఎలాంటి అద్భుతాలు, ఆచారాలు లేదా ప్రత్యేక ప్రార్థనలు లేదా గొప్పకార్యకలాపాలు సాటిరావు. ఆరాధన శక్తివంతంగా సాగతున్నప్పుడు విడుదల కలుగ వచ్చును అయినా వ్యక్తిగత ప్రార్థన ద్వారా కూడా కలుగ వచ్చును. బాహ్యంగా చేసే క్రియలు విడుదలను ఖాయపరచలేవు, దేవుని చిత్త ప్రకారం యేసు మార్గంలో ప్రార్థంచి నప్పుడు విడుదల కలుగును. వ్యక్తి మీద విశ్వాసముంచకూడదు (విడుదల కల్గించే వ్యక్తి), సంఘం లేదా ఆఛార కర్మకాండల కాక యేసు నందు మాత్రమే విశ్వాసముంచుము.

### డి. సంస్కరణ యుగము (క్రీ. శ 1500 – 1700)

క్రైస్తవుడు అపవిత్రత్మాచే పీడింపబడగలడా, లేదా అనే దాని మీద సంస్కరణకర్తలు విడిపోయారు. కాని లూథర్ బారిన పడవచ్చును అని వాధించాడు. అయితే కాల్విన్ తిరస్కరించాడు.

**మార్టిన్ లూథర్ (క్రీ.శ 1483 – 1546) –** 'పిచ్చి' మానసిక దౌర్భల్యం అపవిత్రాత్మల పీడన వలన కలుగులాయి

అని నమ్మాడు. మూగతనం, చెవిడితనం, కుంటితనం, తెగుళ్లు, జ్వరం మిగతా తీవ్రమైన వ్యాధులు సహితం దురాత్మల వల న వస్తాయని నమ్మాడు లూథర్. క్రైస్తవులు చిల్లంగి తనానికి చేతబడులకు గురౌతారా అని ఒక విధ్యార్థి లూథర్‌ను అడిగిన ప్పుడు– అవును పడగలరు అని లూథర్ బదులిచ్చెను.మన శరీరాలలు సాతాను దాఢికి నిరంతరం గురౌతూనే ఉంటాయి. నే ను ఎదుర్కొంటున్న రుగ్మతలు సహజమైనవి కావు గాని, దురాత్మల ప్రభావం వలన కల్గేవి. అయితే దైవిక అనుమతి లేకుండ ా జరుగవు. అందుకు యోబును ఉదాహారణంగా పేర్కొనెను.

క్రైస్తవుడు శత్రువు దాఢికి అతీతుడు కాదు అని తన వ్యక్తిగత అనుభవంలో చెప్పెను. లూథర్ కూడా తరచుగా శరీరకంగా మానసికంగా మరియు ఆధ్యాత్మికంగా సాతాను దాఢికి గురైయ్యేవాడు కృంగుదలకు గురైయ్యేవాడు. నన్ను ప్రేమించే ప్రభువు ని, రక్షకుడైన యేసుక్రీస్తుని మరిచిపపోయేలా సాతాను ఎంతో బలంగా నా మీద దాఢి చేసేవాడు. తరుచుగా, భయంకర మైన తలంపులతో, భారమైన దోషభావంలో కృంగదీసేవాడు.

**నేటి పాఠం :** అన్ని విషయాలలో తీవ్రంగా స్పందించే వారము – కొందరు సాతాను శక్తిలేదని నమ్మేవారున్నారు, మరికొంద రు ప్రతి ఆలోచన మరియు చర్య వెనుక దురాత్మ ప్రమేయం ఉందని నమ్ముతారు. ప్రతి దానికి దయ్యమే కారణం అని చెప్పి తప్పించుకోవాలని చూస్తాం. మనం గ్రహించిన దానికంటే తక్కువగానే దురాత్మలు బాధ్యులు కావచ్చును, దాని వలన వారి మీదికి మనం దృష్టిని మళ్లిస్తాము మన జీవితాలు ప్రభావితం అయ్యేలా దురాత్మల మీద దృష్టిని నిలపడం ఆరాధ ను చేసినట్ట వుతుంది. వారి శక్తిని చర్యలను గుర్తించినట్లవుతుంది. యేసు మీది నుంది మన దృష్టి మళ్లింపబడుతుంది, వారి మీదికి మళ్లించబడుతుంది. అలాంటిదే దురాత్మలకు కావలసింది. ఇలాంటి విపరీత దృక్పధాన్ని మానివేయవలెను.

**మార్టిన్ లూథర్ –** "కొన్ని ఆచారాల వలన లేదా మాటల వలన మనం దురాత్మలను వెళ్లగొట్టలేము , యేసు క్రీస్తు నా మములోనే మనం వెళ్లగొట్టగలము. ప్రభువైన దేవునికి ప్రార్థన చేమాలి, ఆయన అనంత కనికరాన్ని బట్టి దురాత్మ పీడితునికి విడుదల కల్గించాలి. సంపూర్ణ విశ్వాసంతో మన ప్రార్థనలను అర్పంచినప్పుడు క్రీస్తు తానే మనకు నిశ్చయత నిచ్చాడు మన ం బలవంతులమౌతాం, దురాత్మలను జయించ గల్గుతాము (యోహాను 16:23). ఇలాంటి సంఘటనలు ఎన్నింటినో నేను చెప్పగలను అయితే మనకు మనమే దురాత్మలను వెళ్లగొట్టలేము అలా చేయుటకు ప్రయత్నించ కూడదు కూడాను" అని వ్రాసెను. ఆంద్రూ ఏబర్ట్ ఆఫ ఫాన్క్‌ఫర్ట్ 1536 లో లూథర్‌కు లేఖ వ్రాసి. మానసికంగా అనేక ఏండ్లుగా పీడితులందరిలో న ుండి అపవిత్రాత్మను ఏ విధంగా వెళ్లగొట్టాలో సలహా ఇమ్మని అడిగెను. కొంత సేపు బాగున్నట్టు అనిపిస్తుంది గాని వెంటనే పరిస్థితి విషమిస్తుంది. నాణేలను చప్పరిస్తూ మ్రింగేస్తుంది, తెలియని బాషయైన జర్మనీ భాషలో మాట్లాడుతుంది. నగరాకి వ చ్చిన కాథోలిక్ యాజకుడు దురాత్మను వెళ్లగొట్టుటకు కషాయాల ద్వారా ప్రయత్నించాడు, కొన్ని ఆచారాల ద్వారా పవిత్ర జ లం ద్వారా గాని ఫలితం లెకపోయెను. లూథర్ తిరిగి వ్రాస్తూ, ఆ అమ్మాయి గురించి ప్రార్థన చేసాడు, ఎలాంటా ఆచారకర్మ కాండలను వాడకూడదని హెచ్చరించాడు. ఇలాంటా వాటిని చూసి దురాత్మ నవ్వుకొంటుంది. ఎలాంటి మోసాలకు తావివ్వకూడదు మంత్ర తంత్రాలకు చోటు కల్పించకూడదు. ఆ అమ్మాయి మ్రింగిన నాణెమును పరిశీలించాలని కూడా మాయల నుండి దూరంగా ఉండమని) సలహా ఇచ్చాడు.

**నేటి పాఠం** : మార్టిన్ లూథర్ చక్కటి సలహాను వ్రాశాడు. ప్రతి దానిని నమ్మవద్దు మాయలుచేయడంలో దురాత్మలు ఆరుతేరి ఉంటాయి. ఫరో ఆవరణములో మనము చూశాము. మోషే ( జానీస్ మరియు జాంబ్రీస్ (నిర్గ. కాం 7:11–12,22) నీవు వినే ప్రతి దానిని నమ్మకు, నీవు చూసే ప్రతి దానిని నమ్మకు, క్రైస్తవునిగా చెప్పుకునే వాడు చేసినా (మత్తయి 7:21–24).

**జాన కాల్విన్ (క్రీ.శ 1509 – 1564) –** ఆధ్యాత్మిక పోరాటం విషయాల్లో అందరు నమ్మిన విషయ ాలను అంగీకరించువాడు, దురాత్మలపీడనం, దురాత్మల భౌతిక శక్తని నమ్మడు. అయితే తమకు తాము అప్పగించుకొన్న వారి విషయంలో, క్యాథోలిక్ వారు దురాత్మ ఆధీనంలో ఉన్నారనే సాధారణ ప్రొటేస్టేంట్ నమ్మకానికి కూడా ఆమోదించాడు. మంచి చేసే ఆత్మలు, దురాత్మలు ఉన్నాయని ఆయన నమ్మి వాదించాడు, లౌకిక వాదులు తిరస్కరించారు దానిని.విడుదల నిమిత్తం లూథర్ ప్రార్తనను మాత్రమే వాడెను. కాల్విన్ దేనిని వాడలేదు.

## ఈ. జ్ఞానోదయ యుగము (క్రీ.శ 1700–1800)

మానవుడు ఎదుర్కొంటున్న సమస్యలన్నిటికి పరిష్కారం హేతువాదం ఇవ్వగలదని పద్దెనిమిదొవ శతాబ్ధం జ్ఞానోదయ కాలములో ఉనికిలోకి వచ్చంది. అన్నింటికి అనుమానించడం మొదలుపెట్టిన కాలము. నేటికి హేతువాదం తన ప్రభావాన్ని కొనసాగిస్తూనే ఉంది. అయితే జ్ఞానోదయ యుగంలో దేవుడ తన స్వంత ఉద్యమాన్ని కలిగి ఉండెను. వెస్లీ పరిచర్య వలన ఇగ్లాండు సంఘంలో మెథడిస్ట్ ఉద్యమం ఉబికి వచ్చింది. ఈ ఉజ్జీవంలో తనంతట అదే దేవుని శక్త ప్రదర్శించబడింది.

**జాన్ వెస్లీ (క్రీ. శ 1703–1791)** – చేగబడికి విరుద్దంగా ఏర్పాటు చేయబడిన చట్టాలు తొలగించబడిన కాలం . 1768లో అలాంటి మార్పును బహిరంగంగానే వ్యతిరేకించారు . చేతబడి చేసే వారిని వదిలివేయడం అంటే బైబిలు వదిలి వేసినట్లే. వెస్లీ అద్భుత స్వస్థత కూటాలు జరుగుచున్న సమయంలో ఆధ్యాత్మిక విడుదల తక్షణమే జరిగేవి. ఆ విధంగా అద్భుతాల యుగం ముగియలేదని తేటపరిచాడు. విధ్యావంతులతో ఆయన వాధించాడు, అలాంటి యుగం ముగిసిందని లేఖనాల ద్వారా లేదా హేతువు ద్వారా నిరూపించాలని సవాలు విసిరాడు.

వెస్లీని మెథడిస్ట్ ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు కాథలిక్ వారు. అయితే అతనికి వ్యతిరేకంగా మట్లాడిన వారు దురాత్మల బారిన పడ్డారు. దేవుని తీర్పుగా వారు దురాత్మల బారిన పడ్డారు. దేవుని సత్యాన్ని తిరస్కరించి, దేవుని ప్రజల మీద దాఢి చేయుట ద్వారా దురాత్మలకు ద్వారం తెరిచారు. దురాత్మలను వెళ్లగొట్టాలంటే లూథర్ చెప్పినట్లు వెస్లీ ప్రార్థన ఒక్కటే మార్గమని చెప్పాడు – ఆచారకర్మకాండలను వాడకూడదన్నాడు.

1962, నవంబర్ మాసంలో వెస్లీ ఒక ఉత్తరంలో ఈ విధంగా వ్రాశాడు – ఇద్దరు యువతులు అపవాది చేత పీడింపబడుచూ వింతగా ప్రవర్తిస్తూ ఉంటే వారి నిమిత్తం ప్రార్థంచమని నా యొద్దకు తీసుకొని వచ్చారు, నేను మరికొంత మంది ప్రార్థించాక వారు విడుదల నొందారు. అయితే రోమన్ కాథొలిక్ వారు వాడే దురాత్మలను వెళ్లగొట్టే పద్దతులను వాడకుండానే ప్రార్థనతోనే వారికి విడుదల కల్గింది. నేను ఆ పద్దతులను ఎన్నడు వాడలేదు, వాటిని చూడ లేదు, వాటిని గురించిన నాకు బొత్తిగా ఏమి తెలియదు.

రోగాలు, దురదృష్టకరమైన సంగతులు దురాత్మల వలన కలుగుతాయి అని వెస్లీ నమ్మాడు. అన్ని ప్రమాదాలు మరియు ప్రకృతి వైపరిత్యాలు అపవాది వలననే కలుగుతాయని భావించాడు. లూథర్ ఆలోచనకు, వెస్లీ ఆలోచనకు గల తేడా ఏమంటే, లూథర్ రోగాలు, ప్రకృతి వైపరిత్యాలు సహజంగా కొన్ని వ్యాప్తి చెందుతాయని లూథర్ భివించాడు. క్రైస్తవులు సహితం దురాత్మలనే పీడింపబడవచ్చునని వెస్లీ నమ్మెను. అయితే దైవిక అనుమతి ద్వారా మాత్రమే ఇది సాధ్యమౌతుంది. మూర్ఛ వ్యాధి దురాత్మల వలన కలుగుతుంది. అనేక ఉదాహారణలను ఇచ్చాడు – ఆధ్యాత్మిక విడుదల వలన వారు పూర్తిగా కోలుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు.

శత్రువు క్రైస్తవులను కూడా వదలిపెట్టడని వస్లీ నమాడు అని అతని రచనల ద్వారా విశదమగుచున్నది. అపవిత్రాత్మలను వారు మోసుకొని వస్తారని కూడా తెలిపెను. ఎలిసబెత్ బూట్ అనే పది సంవత్సరాల క్రైస్తవ యువతి మూడు రోజులుగా ఛాతిలో నొప్పితో బాధపడుచుండెను. తరువాత ప్రతిరోజు మూర్ఛతో బాధపడుచుండెను. గట్టిగా నవ్వడం, మూర్ఛిల్లి పడిపోవడం, శరీరమంతా గట్టిగా మారిపోవడం – శవంటా. ఒక గంట వరకు ఇలాంటి లక్షణాలతో బాధపడుచుండెను. తరువాత ఆకస్మికంగా ఏమి తెతియదన్నట్టుగా పరిస్థితి మారిపోయేది. ఈ మధ్యకాలంలో కనికరించమని దేవుని ప్రర్థించేది, గోజాడేది , ఆత్మలో మూల్గుచూ. ఆమె విశ్వాసం ఎంతగా హెచ్చుతూ ఉంటే మూర్ఛ అంత తీవ్రమగుచుండెను. దేవుని స్తుతిస్తూ ప్రార్థిస్తున్న సమయంలో మధ్యలో ఇలాంటి లక్షణాలు ఆకస్మికంగా చోటుచేసుకునేవి. కిటికీల్లోంచి మంటలోకి దూకేస్తుందా అన్నట్టుగా ఉండెను. బైబిలు, మరియు వెస్లీ ఎల్లప్పుడు ఆమె తలంపులలో మారుమ్రోగేది. వెస్లీ ఎక్కడ ఉన్నది ఇట్టే చెప్పేసేది. మధ్య మధ్యలో ప్రార్థన చేసేది. ఆమె ద్వారా దురాత్మ మాటలాడేది. దర్శనాలుగా పరలోకం, నరకం గురించి లేదా భవిష్యత్ ను గురించి చూచేది. మూడు మాసాల అనంతరం వాటికవే రోగ లక్షణాలు అదృశ్యమైయ్యాయి. మరలా తిరిగి కనిపించలేవు.

**నేటి పాఠం :** దురాత్మలు ఒకరి నుండి వేరొకరికి తమ నివాసాలను మార్చుతూ ఉంటాయి. కొంత కాలం తరువాత మొదటి వ్యక్తిలోకి తిరిగి వస్తాయి. అయితే ఈ యువతిలోనికి తిరిగి దురాత్మ రాలేదు ఏ కారణం చేతనో గాని. బహుశా దేవుడు ఆమెపట్ల కనికరాన్ని చూపాడేమో, లేదా మరో వ్యక్తి దొరికిందేమో!

### అల మారింది – (16–19 శతాబ్దాలు )

మానవులు ఎదుర్కొనే రుగ్మతలు, బలహీనతలు సాతాను మరియు దురాత్మలకు అంటగట్టడం పశ్చిమ దేశాలు నమ్మలేదు. కాలక్రమేనా వైఖరి మారింది – ఆధ్యాత్మిక పోరాట ఓటమిని అర్ధం చేసుకొనుటలో సహజ వివరణతో ఆ నమ్మకం వెనుకబడిపోయింది అయితే ఇదంతయు 3–4 శతాబ్ధాల కాలంలో జరిగింది.

**కాథోలిక్ సంఘం** ప్రోటెస్టెంట్ మరియు లౌకిక వాదులచే వారి ఆచార సంప్రాదాయలపై దాఢి జరిగింది. ప్రతి సంస్కరణ ఉద్యమం ఆరంభమైంది. ఈ ఉద్యమంలో భాగంగా “దయ్యాలను ఎళ్లగొట్టుట” ఎలాగో ఒక అధికారిక చేతిపుస్తకం విడుదలైంది (1614లో). యాజకులకు మాత్రమే గాక, దయ్యం పట్టిందా లేదా అని నిర్ధారించుటకు యూడా ఈ పుస్తకం వాడుటకు, దురాత్మచే పీడింపబడుచున్న వ్యక్తి తెలియని భిషను మాట్లాడితేనే నిర్ధారించే వారు. అంతేగాక ఎదుటి వ్యక్తిలో భావనను చెప్పగల్గాలి.

స్థానిక బిషప్ అనుమతి లేకుండా ఎవ్వరూ కూడా దురాత్మలను వెళ్లగొట్టే ప్రయత్నం చేయకూడదని ప్రతి–సంస్కరణ ఉదృమం లో ఒక భాగమైంది (చర్చ్ ఆఫ్ ఇగ్లాండులో). అందువలన వాథోలిక్ సంఘంలో దయ్యాలను వెళ్లగొట్టే ప్రక్రియ తగ్గువఖం పట్టింది. అయితే ఇగ్లాండ్‌కు చెందిన జూసూట్స్, పూరిటన్స్ ఆఫ్ ఇంగ్లాండు వారు యధావిధిగా దయ్యాలను వెళ్లగొట్టే పనిని కొనసాతించారు.

**18 మరియు 19వ శతాబ్దాలలో ఆధ్యాత్మిక పోరాటం కొంత మందికి మాత్రమే అర్ధమైయ్యేది**. తత్ఫలితంగా కొందరు ప్రముఖులు ఆధ్యాత్మిక పోరాటానికి వ్యతిరేకంగా మాట్లాడేవారు, వివిధ సంఘాలు ఆధ్యాత్యిక విడుదలకు అంత ప్రాధాన్యత నిచ్చేవారు కాదు. సైన్స్ అభివృద్ధి కావడంతో ఆధ్యాత్మిక పోరాటాన్ని ఎవరు పట్టించుకోలేదు. ఇప్పుడు అల సహాజాతీత శక్తినుండి లౌకికవాదం వైపు మారింది.

**నేటి పాఠం :** ఈ సమయంలో <u>సాతాను ఆజ్ఞాతంలోకి వెళ్లిపోతాడు.</u> తన పనిని దీనికి వేశాడు. నేడు కూడా ఆ విధంగా చేసత్నున్నాడు. మానవుడు గర్వంతో సాతాను లేదా దురాత్మలను నమ్మేటంత తెలివి లేని వాడిని కాదని తలంచుచున్నాడు. దీని వలన అనేకులు గర్వం వలన సాతాను పన్నాగంలోకి పడిపోతున్నారు అతని ఆలోచనలకు దాసులౌతున్నారు.

### యఫ్ – 19వ శతాబ్ధము (క్రీ. శ 1800–1900)

19వ శతాబ్ధంలో ఆధ్యాత్మిక పోరాటం గురించి ఎవరు ఎక్కువగా మాట్లాడ లేదు. సమస్యలకు మిగతా కారణాలను ఆపాదించారు. అవి అన్నియు సహజ ప్రవృత్తి వలన కలుగుచున్నవని, అందులో సహజాతీతం ఏమి లేదని భావించారు. జస్టీనస్ కార్నన్ (క్రీ. శ 1786 – 1862) క్రైస్తవులు ఎందరో ఆయా కాలాల్లో సహజంగా అనిపించని అనేక మారులు విపరీతమైన వికృత చేష్టలకు, అణచివేతకు గురైయ్యరని చెప్పారు. క్యాథోలిక్ చర్చ్‌లో చాలామంది దయ్యాల పీడనంతో బాధపడ్డారు. కొందరు విడుదల పొందారు మరికొందరు మానసిక ఆసుపత్రికి వెళ్లి కొంత ఉపవమనాన్ని పొందారు.

### జి. 20వ శతాబ్ధం (క్రీ. శ 1900–2000)

### 1. కాథోలిక్ సంఘంలో ‘దయ్యాలను వెళ్లగొట్టడం’

రోమన్ కాథోలిక్ సంఘాలలో నేడు అధికారం పొందిన వారు “దయ్యాలను వెళ్లగొట్టుచున్నారు”. కాథోలిక్ సభ్యులకు, కాథోలిక్ ఏతరులకు, మరియు సంఘం నుండి వెలివేసిన వారికి. అలాగే బాప్తిస్మం ద్వారా దయ్యాలను వెళ్లగొట్టే పద్ధతిని ఇలాగే వాడుతూ ఉంటారు. 1969 లో ఉప్పు, నీటితో దయ్యాలను వెళ్లగొట్టే విధానానికి స్వస్తి పలికారు. అయితే కాథోలిక్

సంఘం వారు దురాత్మలను వెళ్లగొట్టే విధానాన్ని కొనసాతించారు. అయితే క్రైస్తవుడు అపవిత్రాత్మను కలిగి ఉండవచ్చును అని కూడా నమ్ముతారు.

అయితే కాథోలిక్ దయ్యాలను వెళ్లగొట్టే ప్రక్రియ కేవలం థియరీగానే మిగిలి పోయింది, ఆచరణ అంతగా గుర్తింపబడుటలేదు. పీడుతుడు అన్య భాషలో మాట్లడితే తప్ప దయ్యపు పీడితుడని నిర్ధారించుటలేదు. అలాగే ఇతరులు ఏమనుకుంటున్నారో ముందే ఊహించి చెబితే తప్ప (ఎక్స్ట్రా పర్సెప్షనల్ పవర్స్ పంచేంద్రియాలకు అతీతమైన శక్తి ) ఈ నిర్వచనాల ప్రకారం చూస్తే క్రొత్త నిబంధనలో బహుకొద్ది మాత్రమే దయ్యాల పీడితులు. అందుకే ఆచరణీయమైన నిర్వచనం కోసం సంఘం ఎదురుచూస్తుంది. ఫలితంగా మనోవ్యాకులతకు గురైన వారిని దయ్యాలను వెళ్లగొట్టేవారి యొద్దకు కాకుండా మానసిక రోగాల స్పెషలిస్ట్ల యొద్దకు పంపిస్తున్నారు.

నేడు 1614 లో రూపొందించబడిన విధ్యావిధానాలనే నేటికి వాడుతున్నారు. ఈ చేతి పుస్తకంలో ఏడు పేజీలు, అందులో ప్రార్థనలు, లేఖన భాగాలు, ఆచార కర్మకాండలు, సంఘం సందేశాలు, సిలువ గుర్తులు, పవిత్ర జలాన్ని వాడడం గురించి ఉంటుంది. కొన్ని గంటలో లేదా అవసరమైనంత మరలా మరలా ఈ ప్రక్రియనే చేస్తూ ఉంటారు. ఈ మద్యకాలంలో కాథోలిక్ సంఘంలో దయ్యాలను వెళ్లగొట్టడం, వెళ్లగొట్టేవారు తక్కువైపోయారు.

## 2. ఈస్టరన్ ఓర్థోడాక్స్ సంఘంలో దయ్యాలను వెళ్లగొట్టడం

ఇందులో గ్రీకు, రష్యా, ఇతర ఐరోపా దేశాలలో రోమన కాథోలిక్ సంఘంలో వలే జరుగుచున్నది. బాప్తిస్మం తీసుకునే వ్యక్తిలో ఆధ్యాత్మిక విడుదల కార్యక్రమాన్ని నిర్వర్తిస్తారు. వీరికి కూడ తమ స్వంత చేతి పుస్తకం ఉంది. ఇందులో 21 రూపాలలో దయ్యాలను వెళ్లగొట్టవచ్చునని వ్రాయబడి ఉంది. అయితే దయ్యాలను వెళ్లగొట్టే పరిచర్య సంఘ పరిచర్యలో ఒక్కటి అని నమ్ముతారు.

## 3. ప్రోటెస్టేంట్ సంఘాలలో దయ్యాలను వెళ్లగొట్టడం :

ఆధునిక కాలంలో అనేక ప్రోటేస్టేంట్ సంఘాలలో దయ్యాలను వెళ్లగొట్టే ప్రక్రియను చేపట్టడం లేదు. చాలామంది ఆధ్యాత్మిక పోరాటం లేదనడం మాత్రమే కాదు దురాత్మలు లేవని నమ్ముతారు, సాతాను అనే భావన కూడా మిధ్యే అంటారు. మానసిక పీడిత రోగుల చికిత్స విషయంకొస్తే, వారిని క్యాథోలిక్ సంఘం వలే మానసిక రోగులను చూసే సైక్యట్రిస్ట్ యొద్దకు పంపిస్తున్నారు.

ఆ విధంగా మానసిక శాస్త్రం ప్రకారం మానసిక రోగాన్ని గుర్తించి, చికిత్స చేస్తున్నారు. అయితే, కొన్ని ప్రోటేస్టేంట్ సంఘాలు మానసిక రుగ్మతలను ఆధ్యాత్మిక దృష్టికోణంలో చూస్తున్నారు. చర్చ్ ఆఫ్ ఇంగ్లాండు, ఆంగ్లికన్ చర్చ్ ఆధ్యాత్మిక పోరాటం గురించిన నమ్మకాలు కాథోలిక్ సంఘం వలె ఉంటాయి. పెంతుకోస్తు డినామినేషన్ సంఘాలు మాత్రం ఆధ్యాత్మిక పోరాటాన్ని గుర్తించి ఆధ్యాత్మిక విడుదలను కొనసాగిస్తున్నారు. ఇతర ప్రోటేస్టేంట్ సంఘాలలో కొంత వరకు ఆధ్యాత్మిక విడుదల కొనసాగుతుంది కాని తక్కువ మోతాదులో.

ఆ విధంగా, 20వ శతాబ్ధంలో క్రైస్తవ ఆధ్యాత్మిక పోరాటం విడుదల ఉన్నప్పటికి తక్కువగా ఆచరించబడుతుంది. చాలా ఎవాంజిలికల్ క్రైస్తవులు, సంఘాలు ఆధ్యాత్మిక పోరాటం గురించి బైబిలు ఏమి చెబుతుందో గ్రహించి నమ్ముచున్నారు.

21వ శతాబ్ధంలో మరింత ఎక్కువగా, తీవ్రంగా ఆధ్యాత్మిక పోరాటాన్ని ఆచరిస్తున్నారు. ఇది చాలా అవసరం ఎందుకంటే శత్రువు దాఢి ఎక్కువైంది ఇంకా బలంగా జరుగుచున్నది. రాబోయే రోజుల్లో ఇంకాఎక్కువగా పేట్రేగి పోతుంది. యేసురాకడ దగ్గర పడుతున్న కొద్ది దాఢి తీవ్రత అధికమగును. మనం సుశిక్షితులమై, సన్నద్ధులమై సిద్ధపడాలి. ఇంకా వ్రాయవలిసింది ఉంది కాని ప్రకటన గ్రంథాన్ని చూస్తే ముగింపు స్పష్టంగా కనిపిస్తుంది. దేవుడే విజేత (ఇంతకు ముందే విజేయుడు).

**ఆధ్యాత్మిక పోరాటం శిక్షణ :** ప్రతి విభాగం ముగింపులో నీవు గుర్తు పెట్టుకొనుటకు నీవు నేర్చుకున్నది అన్వయించుకొనుటకు సహాయపడు నిమిత్తం ప్రశ్నలుంటాయి, అవసరమైతే జవాబులకై తిరిగి చదువుకొన వచ్చును. బైబిలు, నోటుబుక్, పెన్ను అవసరముంటుంది.

1. చరిత్రలో క్రైస్తవులు ఆధ్యాత్మిక పోరాటాన్ని చేసిన బైబిలు విధానాలేవి?
2. వారు చేసిన దాని నుండి నీవు ఏమి నేర్చుకొని అన్వయించుకో గలవు?
3. చరిత్ర అంతటిలో క్రైస్తవులు ఆధ్యాత్మిక పోరాటానికి వాడిన బైబిలేతర విధానాలేవి?
4. ఆధ్యాత్మిక పోరాటంలో వేటికి దూరంగా ఉండాలి?

## ఆధ్యాత్మిక పోరాటంలో విజయం కోసం

1 యోహాను 4:4 –"చిన్నపిల్లలారా, మీరు దేవుని సంబంధులు; మీలో ఉన్నవాడు లోకములో ఉన్నవానికంటె గొప్పవాడు గను క మీరు వారిని జయించి ఉన్నారు"

లూకా 9:1–2 "ఆయన తన పండ్రెండు మంది శిష్యులను పిలిచి సమస్తమైన దయ్యము మీద శక్తిని అధికారమును రోగములను స్వస్థపరచు వరమును వారికనుగ్రహించి దేవుని రాజ్యమును ప్రకటించుటకును రోగులను స్వస్థపరచుటకును వారిని పంపెను "

లూకా 10:17–20– ఆ డెబ్బది మంది శిష్యులు సంతోషముతో తిరిగి వచ్చి –ప్రభువా, దయ్యములు కూడా నీ నామములో మాకు లోబడుచున్నవని చెప్పగా ఆయన సాతాను యెరుపువలె ఆకాశమునుండి పడుట చూచితిని. ఇదిగో పాములను తేళ్లను త్రొక్కుటకును శత్రువు బలమంతటిమీదను మీకు అధికారమును అనుగ్రహించియున్నాను. ఏదియు మీకెంత మాత్రము హాని చేయదు. అయినను దయ్యములు మీకు లోబడుచున్నవని సంతోషింపక మీ పేరులు పరలోకమందు వ్రాయబడివున్నవని సంతోషించుడని వారితో చెప్పెను"

కొలొస్సయిలకు 1:13 –"ఆయన మనలను అంధకారసంబంధమైన అధికారములోనుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారునియొక్క రాజ్య నివాసులనుగా చేసెను"

ప్రకటన 12:7–11– "అంతట పరలోకమందు యుద్ధం జరిగెను. మిఖాయేలును అతని దూతలును ఆ ఘటసర్పముతో యుద్ధం చేయవలెనని యుండగా, ఆ ఘట సర్పము దాని దూతలును యుద్ధం చేసిరి గాని గెలువలేక పోయిరి గనుక పరలోకమందు వారికి స్థలము లేకపోయెను. కాగా సర్వలోకమును మోసపుచ్చుచు, అపవాదియనియు, సాతాను యనియు పేరుగల ఆది సర్పమైన ఆ మహా ఘట సర్పము పడద్రోయబడెను. అది భూమ్మీద పడద్రోయబడెను. దాని దూతలు దానితో కూడ పడద్రోయబడిరి. మరియు ఒక స్వరము పరలోకమందు ఇలా చెప్పుట వింటిని – రాత్రింపగళ్లు మన దేవుని యెదుట మన సహోదరులమీద నేరము మోపువాడైన అపవాది పడద్రోయబడియున్నాడు గనుక ఇప్పుడు రక్షణయు శక్తియు రాజ్యమును మన దేవునివాయెను, ఇప్పుడు అధికారము ఆయన క్రీస్తుదాయెను. వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణమును ప్రేమించిన వారు కారు"

హెబ్రీ 2:14–15– " కాబట్టి ఆ పిల్లల రక్తమాంసములుగలవారైనందున ఆ ప్రకారమే మరణము యొక్క బలముగలవానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకు జీవితకాలమంతయు మరణ భయముచేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకు ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను"

ఫిలి 4:13–" నన్ను బలపరచువానియందే నేను సమస్తము చేయగలను"

2 కొరింథీ 5:17–"కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను"

2 కొరింథీ 10:5–" మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును పడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి...

యోహాను 1:1–5–"ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవునియొద్ద యుండెను; వాక్యము దేవుడై యుండెను. ఆయన ఆదియందు దేవుని యొద్ద ఉండెను.... ఆ వెలుగు చీకటిలో ప్రకాశించుచున్నది గాని గాని చీకటి దానిని గ్రహింపకుండెను"